ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

18-12-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 318, పేజీలు : 10+6 వెల : 8.00

## మేఘాలయ, త్రిపురలో ప్రచారానికి ప్రధాని సిద్ధం

5లో

## గుజరాత్ ఫలితాలపై బిజెపిలో అసమ్మతి!

# రైతుకు నష్టం రానివ్వం

## వ్యవసాయ ఉత్పత్తుల్లో అత్యధిక భాగం ప్రభుత్వమే కొంటోంది

## వ్యవసాయ మార్కెటింగ్ బలోపేతానికి రూ.4వేలకోట్లు

## ప్రతి మండలానికి శీతల గిడ్డంగి: సిఎం జగన్



**విజయవాడ.డిసెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయ ఉత్పత్తుల్లో అత్యధిక భాగం ప్రభుత్వమే కొనుగోలు చేసేందుకు ప్రత్యేక కార్యచరణను చేపట్టింది.ఇప్పటికే ధాన్యం ఏ స్థితిలో ఉన్నా మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్న ప్రభుత్వం చిరు ధాన్యాలు,ఉద్యాన పంటలను కొనుగోలును చేపట్టింది.మిల్లెట్స్ బోర్డును ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు అండగా నిల్వనున్నది.రైతులు తమ ఉత్పత్తులు మార్కెట్‌లేక నష్టపోయామనే మాట రాకూడదని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించిన నేపథ్యంలో ఆ దిశలో అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో నిమగ్నమై చర్యలు చేపట్టింది.రాష్ట్ర సమాచార శాఖ అధికారుల ద్వారా లభించిన బట్టి సీఎం జగన్ వ్యవసాయరంగంపై పూర్తి దృష్టిని కేంద్రీకరించారు. వ్యవసాయధరలకు గిట్టుబాటు ధర కల్పన విషయంపై అధికారులను శ్రద్ద పెట్టాలని సూచిస్తున్నారు.రైతులకు వ్యవసాయ ఉత్పత్తులకు ప్రభుత్వమే మార్కెట్ కల్పిస్తోందని వారికి అవగాహన కల్పించాలని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టీకరించారు.వ్యవసాయ ఉత్పత్తులకు 70శాతం మార్కెట్ కల్పనతో పాటు 30శాతం పంట విక్రయాలు స్థానికంగా చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్రంలోని ప్రతి మండలానికి ఒక శీతలగిడ్డంగి(కోల్డు స్టోరేజీ) నిర్మిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేసారు.రైతులు ఆర్థికంగా నిలద్రొక్కునేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చుకైనా వెనుకంజ వేయ దని స్పష్టం చేసారు.రాష్ట్రంలో అతిపెద్ద ఆదాయవనరుగా వున్న వ్యవసాయాన్ని అభివృద్ది చేయడమే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు., రైతులకు ఉద్యానపంటలతోపాటు అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటుధరను అవసరమైతే ప్రభుత్వమే అందిస్తుందన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు.వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ గోదాములు,శీతల గిడ్డంగుల నిర్మాణం,రైతు భరోసా కేంద్రాల.పనుల పురోగతిపై సీఎం జగన్ అధికారుల నివేదికలు వాస్తవికతకు దగ్గరగా ఉండాలన్నారు.రైతుల ఉత్పత్తులలో స్థానిక మార్కెట్లు,30శాతం విక్రయాలు జరగాలని సీఎం జగన్ అన్నారు.మిగిలిన 70శాతం పంటలను విక్రయించేందుకు మార్కెటింగ్‌శాఖ కృషి చేయాలన్నారు.రైతుల ఉత్పత్తులకు డిమాండ్ తీసుకురావడం వాటి కొనుగోలు జరిగేలా చేయడం ఆ శాఖ బాద్యత అని ఆయన స్పష్టం చేసారు.దేశ వ్యాప్తంగా ఏయే పంటలకు ఎక్కడెక్కడ డిమాండ్ ఉంది అన్న వివరాలతో పాటు,అన్ని చోట్ల వ్యాపారులకు సంబంధించిన పూర్తి సమాచారం సేకరించాలన్నారు,. ఆ మేరకు డేటా బేస్ రూపొందించాలని సీఎం జగన్ సూచించారు.రైతులు తమ ఉత్పత్తుల వివరాలను ఆర్‌బికెల్లో అంది వ్వగానే అది మెయిన్ సర్వరుకు చేరుతుందన్నారు.ఈ విషయంలో అధికారులు పూర్తి శ్రద్దను చూపించాలన్నారు.మనం ముందే అనుకున్నట్లు రైతులకు పంటలకు ఎక్కడెక్కడ ఎంత ధర పలుకుతుందన్న విషయంలో అధికారులు రైతులకు సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు.వ్యాపారుల వివరాలు కూడా రైతులకు వెంటనే ≫2



శనివారం నిర్మానుష్యంగా మాచర్ల పట్టణం

# మాచర్ల ఉద్రిక్తం

● 144 సెక్షన్ విధింపు ● నిర్మానుష్యంగా రహదారులు ● తిరగని ఆర్టీసీ బస్సులు

**మాచర్ల (పల్నాడుజిల్లా), డిసెంబరు 17, ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో శుక్రవారం రాత్రి చెలరేగిన మంటల వేడి ఇంకా తగ్గనే లేదు.. ఇరు పార్టీల వర్గీయులు పరారవ్వగా పోలీసులు భారీగా మోహరించారు.. ఎవరిని రోడ్డుపైకి రానివ్వలేదు. దీంతో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారాయి. బస్టాండ్ నుంచి ఆర్టీసీ బస్సు తిరగలేదు. దుకాణాలు, పాఠశాలలు, కళాశాలలు మూతపడ్డాయి. అడుగడుగునా పోలీసులు పహారా కాశారు. ఎటువంటి ఘర్షణ సంఘటనలు చోటుచేసుకోలేదు. పుర ప్రజలు మాత్రం ఇంకా బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. అకస్మాత్తుగా 144 సెక్షన్ విధించేసరికి చాలా మంది తీవ్ర ఇబ్బందులు పడ్డారు. హోటళ్లు, తినుబండారాలు, భోజన శాలలు మూతపడడంతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొన్నారు.

**రాత్రి వేళ రచ్చరచ్చ :** రాత్రి వేళ వైసీపీ కార్యకర్తలు రచ్చ చేశారు. సుమారు 200 మంది గుంపుగా ఏర్పడి అరుపులు, కేకలు వేస్తూ వీరంగం సృష్టించారు. టీడీపీ కార్యకర్తల గృహాలపై విరుచుకుపడ్డారు. టీడీపీ కార్యాలయానికి వెళ్లి ఫర్నీచర్‌ను దగ్ధం చేసి గృహోపకరణాలను నాశనం చేశారు. అపార్టుమెంట్ల వద్ద నిలిచిన వాహనాలను ధ్వంసం చేస్తూ రాక్షసత్వం చూపారు. టీడీపీ కార్యకర్తల గృహాల్లోకి చొచ్చుకుపోయి మహిళలను పక్కకు తోసి ఫర్నీచర్, గృహ సామాగ్రిని ధ్వంసం చేశారు. ఓ మహిళ గృహంలో తలుపులు వేసుకొని ఉండగా, మర్యాదగా బయటకు రాకపోతే నిన్ను కూడా కొడతామని బెదిరించడంతో బిక్కుబిక్కుమంటూ ఆమె బయటకు రాగా ఆమెను పక్కకు తోసి భీబత్సం చేశారు. మరో బాధిత మహిళ ఇంట్లో బీరువాను పగులకొట్టి కొన్ని డాక్యుమెంట్లను చించడం, నీటిలో తడపడం చేసి పైశాచికత్వం ప్రదర్శించారు. వీరి అరుపులు, కేకలకు సమీప గృహస్తులు బెంబేలెత్తిపోయారు. మరికొందరు తమ గృహాలను వదిలి పారిపోయారు. అపార్టుమెంట్లలో నిలిపి ఉన్న వాహనా ≫2

## సత్తెనపల్లిలో టిడిపి నేతల గృహనిర్బంధం

### అరెస్ట్‌ల నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితి

**సత్తెనపల్లి (పల్నాడుజిల్లా), డిసెంబరు 17 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో శుక్రవారం రాత్రి జరిగిన సంఘటన నేపథ్యంలో సత్తెనపల్లి పట్టణంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ కోడెల శివరామ్ ఛలో మాచర్లకు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు ఉదయాన్నే ఆయన గృహానికి చేరుకొని గృహ నిర్బంధం చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతానికి చెందిన పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు శివరామ్ గృహ నిర్బంధం విషయాన్ని తెలుసుకొని ఆయన నివాసం వద్దకు చేరుకున్నారు. కనీసం నాయకులను కూడా శివరామ్ గృహంలోకి వెళ్ళకుండా అడ్డుకున్నారు. అనంతరం కార్యకర్తలు, నాయకులు మెయిన్‌రోడ్డులోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద శివరామ్ గృహ నిర్బంధానికి వ్యతిరేకంగా రోడ్డుపై బైటాయించారు. ఈ సందర్భంగా శివరామ్ మాట్లాడుతూ అధికారపార్టీ ≫2



పోలీసులతోపులాటలో కోడెల శివరామ్ చేతికి గాయమైన దృశ్యం

# దద్దరిల్లిన 'అమరావతి' ధర్నా

## రాజధానిగా అమరావతినే కొనసాగించాలని ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నినదించిన రైతులు



ఢిల్లీ జంతర్‌మంతర్ దగ్గర ఆందోళన చేస్తున్న అమరావతి రైతులు

**విజయవాడ,డిసెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధానిగా అమరావతినే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఆ ప్రాంత రైతులు ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అమరావతిని రాజధానిగానే ఉంచాలనే డిమాండ్‌పై ఆ ప్రాంత రైతులు చేస్తున్న ఆందోళన మూడేళ్ళు పూర్తయింది. ఈ సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో రైతులు మూడు రోజుల పాటు "ధరణి కోట నుంచి ఎర్రకోట" అనే నినాదంపై నిరసన కొనసాగించాలనే నిర్ణయంతో శనివారం తొలిరోజు జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టారు.రైతుల నిరసనకు కాంగ్రెస్, సీపీఐ,జెఎస్పీ, టీడీపీ మద్దతు తెలిపారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా,రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్,కింజరపు రామ్మోహన నాయుడు, ఏఐసీసీ కార్యదర్శి జెడీ శీలం, ఏపీపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మ,ఎంపీ కె.ఆర్ఆర్‌కె రాజు మాజీ ఎంఎల్ఏ శ్రావణ్‌కుమార్. జెస్పీనేత హరికుమార్ తదితరులు రైతుల ఉద్యమానికి సంఘీభావం తెలిపారు.అమరావతినే ఎకైక రాజధాని ఉండాలని తమ,తమ పార్టీలు ఆశిస్తున్నాయని వారు స్పష్టం చేసారు.తమ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వడంతో పాటు రాజధాని విషయంలో స్పష్టత తెలియజేస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఆందోళన సందర్భంగా రైతులు ఏపీ ప్రభుత్వ విధానాలపై విరుచుకుని పడ్డారు.రాజధాని కోసం ఆస్తులు త్యాగం చేసిన తమను నిలువునా ముంచే దిశలో ఏపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. పరిపాలనా వికేంద్రీకరణ పేరిట రాష్ట్రంలో రాజధానులు సంఖ్య పెంచుతున్నట్లు చెబు ≫2

## ఇక పాఠశాల విద్యలో సెమిస్టర్ విధానం

**విజయవాడ,డిసెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పాఠశాల విద్యలో నూతన విధానాన్ని అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇకపై పాఠశాల విద్యలోను సెమిష్టర్ విధానాన్ని అమలులోకి తీసుకుని వచ్చింది.2023-24 విద్యా సంవత్సరం నుంచి 1-19 తరగతి వరకు రెండు సెమిష్టర్ల విధానాన్ని అమలు తీసుకురానున్నారు. 2024-25 నుంచి పదో తరగతిలోను సెమిష్టర్ విధానం అమలు చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. దీని వలన ప్రతి పాఠ్యంశానికి చెందిన సమాచారాన్ని బోధన సౌలభ్యత కోసం,విద్యార్ధులకు సులభ గ్రాహ్యం కోసం పాఠ్య పుస్తకంలో ఒక పేజీలో ఇంగ్లీషు పాఠం, పక్క పేజీలో తెలుగు పాఠం ఉంటుంది,దీని వలన విద్యార్థికి ఆంగ్లంతో పాటు పాఠ్యంశం తెలుగులోను తెలికగా గ్రాహ్యం అవుతుంది.ఇలా ద్విభాషాపాఠ్యపుస్తకాల వలన విద్యార్థి అవసరతను దృష్టిలో ఉంచుకుని రెండు,రెండు చొప్పున పాఠ్యపుస్తకాలు ఉంటాయి.మొదటి అయిదునెలలు ఒక పుస్తకం,చివరి అయిదునెలలు ఒక పుస్తకం అందుబాటులోకి వస్తాయి,ఈ పరిస్దితి దృష్ట్యా విద్యార్థికి భారీ సిలబస్ భారం కాకుండా సెమిష్టర్ విధానం అమలులోకి తెచ్చింది.



## ఉమ్మడి పౌరసత్వ బిల్లు దేశానికే ముప్పు!

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్,డిసెంబరు 17 ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో ప్రతిపక్షపార్టీలు వ్యతిరేకించినప్పటికీ ఉమ్మడి పౌరసత్వ బిల్లును ప్రైవేట్ బిల్లుగా బిజెపి సభ్యుడు రాజ్యసభలో ప్రవేశపెట్టడం మోడీ నియంతృత్వానికి నిదర్శనమని సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ అన్నారు.శనివారం స్థానిక బైరాగి పట్టెడలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పౌరసత్వ బిల్లు అమలు జరిగితే దేశానికే ప్రమాదం వాటిల్లుతుందన్నారు.దేశంలో మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు లౌకికవాదం, ప్రజా స్వామ్యానికి పెనుప్రమాదం తప్పదన్నారు.ఈ బిల్లుపై ఏపి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన వైకరేంటో,తన ఎంపిలకు ఏం సూచనలు చేశారో తక్షణం వెల్లడించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని కెసిఆర్ జాతీయ పార్టీగా ఏర్పాటు చేయడాన్ని తాము స్వాగతిస్తున్నామని, అయితే..బిజెపిని సాగనంపాలంటే బిజెపి వ్యతిరేక కూటమిలో కెసిఆర్ భాగస్వామ్యం కావాలన్నారు. కడప ఉక్కు ≫2

## బిల్కిస్ బానో రివ్యూ పిటిషన్ కొట్టివేత

**న్యూఢిల్లీ,డిసెంబర్ 17:** 2002 గుజరాత్ అల్లర్లలో సామూహిక అత్యాచారానికి గురైన బిల్కిస్‌బానో రివ్యూ పిటిషన్ ఒకదానిని సుప్రీంకోర్టు కొట్టివేసింది. తనపై దారుణానికి పాల్పడిన నిందితులను శిక్ష పూర్తి కాకముందే విడుదల చేయడాన్ని ప్రశ్నిస్తూ వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ సమాచారాన్ని బిల్కిస్ బానో తరఫు న్యాయవాదికి కోర్టు తెలియజేసింది. ఈ కేసులోని 11మంది దోషులను 1992నాటి రెమిషన్ పాల సీమేరకు విడుదల చేయడానికి గల ≫2

# మేనిఫెస్టో 98% పూర్తి

## ఒక్క రూపాయికే 300 చ.అడుగుల ఇళ్లు ఇచ్చాం: మంత్రి విడదల రజని



శనివారం చిలకలూరిపేటలో టిడ్కో గృహాలను ప్రారంభిస్తున్న మంత్రి విడదల రజని

**చిలకలూరిపేట,డిసెంబర్17,ప్రభాతవార్త:** అక్కచెల్లెళ్ల ఆత్మగౌరవం నిలబెట్టిన ఘనత జగనన్నదేనని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. శనివారం పట్టణంలో మంచినీటి చెరువువద్ద 52 ఎకరాలలో నిర్మిం చిన టిడ్కో గృహాలను ఆమె ప్రారంభించారు. మొదటగా ఎంపిక చేసిన ఇళ్లను ఆమె ప్రారం భించి ఆయా గృహలలో సర్వమత ప్రార్దనలు జరిపించారు. అనంతరం జరిగినలబ్దిదారుల సభలో ఆమెముఖ్య అతిధిగా పాల్గొని ప్రసం గించారు. ఈ సభకు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత వహించారు. ఈ సందర్బంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ 300 చదరపు అడుగుల గల ఇళ్లు కేవలం 1రూపాయికే ఇవ్వటం జగనన్నకు పేదలపై ఉన్న ప్రేమను తెలియపరుస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మహన్‌రెడ్డి రాష్ట్రంలో సదీర్ఘ పాదయాత్రచేసి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటన్నింటిని కలిపి మ్యానిఫెస్టో తయారు చేయటం జరిగిందన్నారు. మూడున్నర సంవత్సరాల కాలంలో 98శాతం మ్యానిఫెస్టోలో ఉన్న అంశాలను పూర్తి చేయటం జరిగిందన్నారు. టిడ్కో గృహాలను అన్ని వసతులతో పూర్తి చేసి ఇవ్వటం జరిగిందన్నారు. లబ్దిదారులు నిరభ్యతరంగా నివసించవచ్చునని తెలిపారు. నియోజకవర్గంలో 365 చదరపు గజాల ఇళ్లు 448 430 చదరపు గజాల ఇళ్లు 896 ఫేజ్ 1లో 4,512 ఇళ్లు లబ్దిదారులకు దశలవారీగా అందచేస్తున్నామన్నారు. ఫేజ్2 లో 1000 ఇళ్లకు సంబందించి పనులు నడుస్తున్నాయన్నారు. 52 ఎకరాలు భూమి ఆనాడు రాజశేఖరరెడ్డి ప్రభుత్వంలో పేదలకు కొనుగోలు చేశారని ఆనాడు ≫2

## ఇక ప్రభుత్వ స్కూళ్లలో

# 1 నుంచే సిబిఎస్‌ఇ సిలబస్

## పాఠశాల విద్యలో వినూత్న సంస్కరణలు: సిఎం జగన్

విజయవాడ,డిసెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి: ప్రభుత్వ పాఠశాలల్లో ఇకపై ప్రాథమిక విద్యా స్థాయి నుంచి సీబీఎస్ఈ సిలబస్ అందుబాటులోకి రానున్నది.ఆ మేరకు ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది.ఈ విద్యా సంవత్సరం నుంచి ఎనిమిదవ తరగతి నుంచి సీబీఎస్ఈ సిలబస్ అమలులోకి వచ్చింది.2023-24 విద్యాసంవత్సరం నుంచి 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు సీబీఎస్ఈ సిలబస్‌ను అమలు చేస్తారు.పాఠశాల విద్యలో వినూత్న సంస్కరణలు తీసుకుని వస్తున్నట్లు సీఎం జగన్ ప్రకటించారు.ఆ దిశలో ప్రభుత్వం ప్రణాళికయుతంగా చర్యలు అమలు చేస్తోంది.ఈ ఏడాదిలో సీబీఈఎస్ సిలబస్ అమలులోకి రావడంతో పాటుగా డిజిటల్ బోధన అందుబాటులోకి రానున్నది.బిజూస్ బోధనాంశాలతో ఈ నెల 21 నుంచి 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందచేస్తున్నారు. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం వలన ఇకపై సీబీఎస్ఈలో ఉండే 1 నుంచి 7వ తరగతి విద్యార్థులకు లెక్కలు,ఇంగ్లీషు పాఠ్యంశాల్లోను,ఆరు,ఏడు తరగతి విద్యార్థులకు సైన్స్‌కు సంబంధించి నూతన పాఠ్యంశాలు అందుబాటులోకి వస్తాయి. సాంఘిక శాస్త్రానికి సంబంధించి స్టేట్ సిలబస్ అందుబాటులోకి ≫2





ధ్వంసమైన టీడీపీ కార్యాలయం, దాడిలో ధ్వంసమైన టీడీపీ కార్యకర్తల వాహనాలు, నీటిలో తడిసిన డాక్యుమెంట్లు

## మాచర్ల ఉద్రిక్తం

≫ లను ధ్వంసం చేసి భయోత్పాతం సృష్టించారు. తమ గృహాల్లో డబ్బులు, నగలు అపహరణకు గురయ్యాయని బాధిత మహిళలు చెబుతున్నారు. కాగా తెల్లవారేసరికి ఇరు పార్టీలవర్గీయులు పరారయ్యారు. ఎప్పుడు ఏం ముంచుకొస్తుందా అని మాచర్ల భయం గుప్పిట మగ్గుతోంది.





శనివారం మీడియాతో మాట్లాడుతున్న పల్నాడుజిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

## ఫ్యాక్షనిస్టులే ఘర్షణకు కారణం

### పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

**మాచర్ల, డిసెంబరు 17 ప్రభాతవార్త:** గతంలో ఫ్యాక్షన్‌లో ఉన్న వారే శుక్రవారం రాత్రి మాచర్ల పట్టణంలో జరిగిన ఘర్షణకు కారణమని జిల్లా రూరల్ ఎస్పీ రవిశంకర్‌రెడ్డి అన్నారు. శనివారం మాచర్ల పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఘర్షణకు సంబంధించి పోలీసుల వైఫల్యమేమీ లేదన్నారు. ఘర్షణకు పాల్పడిన ఇరువర్గాల వారు పరారీలో ఉన్నారన్నారు. శుక్రవారం ఉదయం పట్టణంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించగా మారణాయుధాలేమీ దొరకలేదన్నారు. సాయంత్రానికి పరిస్థితిలో మార్పు వచ్చిందన్నారు. ఘర్షణ జరిగే సమయానికి తమ సిబ్బంది వెళ్లి అక్కడి నుండి వారిని పంపే ప్రయత్నం చేయగా వారు మార్గంలో అక్కడి నుండి కదలలేదన్నారు. ఘర్షణకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇరు వర్గాలపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ఆయన వెంట అడిషనల్ ఎస్పీ బిందు మాధవ్ ఉన్నారు.

# సత్తెనపల్లిలో టిడిపి నేతల గృహనిర్బంధం

≫ చేస్తున్న ఆగడాలు, తప్పులను ప్రశ్నిస్తే కేసులు పెడతారా అని ప్రశ్నించారు. అదే విధంగా రాష్ట్రం లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. ముఖ్యంగా శుక్రవారం రాత్రి మాచర్ల పట్టణంలో జరిగిన సంఘటనలో పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ వారైనా ప్రచార చేసుకునే హక్కు ఉందన్నారు. ఈ నేపథ్యంలో తమ నాయకులు, కార్యకర్తలు ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మాచర్ల పట్టణంలో పర్యటిస్తుండగా పథకం ప్రకారం అధికారపార్టీ గూండాలు తమ కార్యకర్తలపై దాడి చేయడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. భవిష్యత్తులో ఈ విధమైన సంఘటనలు పునరావృతమైతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ సయ్యద్ పెద్ద కరిముల్లా, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్.మస్తాన్‌వలి, టిడిపి నాయకులు యర్రా వెంకటేశ్వర్లు, మల్లాల నరసయ్య, రాంబో బుడే, గుళ్ళపల్లి సైదా, కామేపల్లి శ్రీను, భీమవరం మల్లి, పాపారావు, పూజల వెంకట కోటయ్య, అంచుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



తెలుగుయువత రాష్ట్ర నాయకుడు మన్నెం శివనాగమల్లేశ్వరరావును పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తున్న దృశ్యం

**టిడిపి నాయకుడు మల్లిని అదుపులోకి తీసుకున్న పోలీసులు:** మాచర్ల సంఘటన నేపథ్యంలో పట్టణ తెలుగుదేశంపార్టీ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర తెలుగు యువత నాయకులు మన్నెం శివనాగమల్లేశ్వరరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టిడిపి కార్యాలయం నుండి మల్లి తన అనుచరులతో నరసరావుపేట వెళ్లి జిల్లా ఎస్పీని కలిసేందుకు వెళ్తుండగా పట్టణ సి.ఐ.శోభన్‌బాబు ఆధ్వర్యంలో పోలీసులు ఆయనను అడ్డుకొని అదుపులోకి తీసుకొని రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా శివనాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలపై వైకాపా గూండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. ప్రచారం చేసుకుంటున్న తమ కార్యకర్తల్లపై పక్కా పథకం ప్రకారం దాడి జరిగిందని ఆరోపించారు. వైకాపా నాయకులు దమ్ముంటే ఎక్కడైనా సరే దాడులు చేసుకునేందుకు సిద్ధమేనా అని ఆయన సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఆళ్ల సాంబయ్య, పక్కపాటి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.



శనివారం ఢిల్లీలో ఆందోళన చేస్తున్న అమరావతి మహిళా రైతులు

# రైతుకు నష్టం రానివ్వం

≫ తెలుగు భాషలో తెలియజేసేలా సదుపాయం కల్పించాలన్నారు.ఆర్‌బికెలను అందుకు అనుగుణంగా రూపొందించాలన్నారు.వీటిన్నింటి వల్ల రైతుల ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. ఉద్యాన పంటలను సాగు చేసే రైతుల ఉత్పత్తులకు కనీస గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడే పరిస్థితి ఉండకూడదని సీఎం వైఎస్ జగన్ అన్నారు.ఇందుకు సంబంధించి ఒక ప్రణాళికను రూపొందించి నెల రోజుల లోపు అమలులోకి తీసుకురావాలన్నారు. అరటి,చీని,టమోటా,ఉల్లి,నిమ్మ,పసుపు,మిర్చి తదితర పంటలకు మార్కెట్ లేక,కనీస గిట్టుబాటు ధరలు లభించక ఆందోళన చెందుతున్నారన్నారు. పంటలు అమ్ముకునేందుకు ఏ రైతు ఇబ్బంది పడకూడదన్నారు.ఆయా పంటల విషయంలో ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించాలన్నారు.పంటల అమ్మకాల కోసం రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి రావొద్దన్నారు.మళ్ళీ అలాంటి పరిస్థితులు ఎక్కడా కన్పించలేదన్నారు.రైతుల ప్రయోజనాలు కాపాడాలంటే ఏ పంట,ఎంత వరకు కొనుగోలు చేయాలి.,ఎంత ఫుడ్ ప్రాసెసింగ్‌కు తరలించాలన్న దానిపై అధికారులు దృష్టిపెట్టాలన్నారు.ఈ సీజన్‌లో మళ్ళీ అలాంటి పరిస్థితులు రాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు.దీని కోసం ఖర్చు ఎంతైనా పర్వాలేదన్నారు రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు.ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా,మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు.వచ్చే సీజన్‌నాటికి రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. టమోటో ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు.టమోటోలను నిత్యావసర వినియోగంతో పాటుగా,ప్రాసెసింగ్ వీలుగా కూడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎంపిక చేసి సాగు చేయాలన్నారు. కనీస గిట్టుబాటు ధర రాని పక్షంలో ధర స్థిరీకరణ నిధితో ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించే ప్రక్రియలో వాటిని నిల్వచేయడం కోసం విధిగా ప్రతిమండలంలో శీతల గిడ్డంగి,శీతల గదులు ఉండాలన్న మన లక్ష్యం ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. శీతల గదుల నిర్మాణం,ఇతర సదుపాయాలకు మనం రూ.నాలుగువేల కోట్లు కేటాయిస్తున్నందున ఆ మేరకు వెంటనే సమగ్ర ప్రాజెక్టునివేదిక(డీపీఆర్)ను సిద్ధం చేయాలన్నారు. ఇంటి గ్రెటెడ్ కాల్ సెంటరు నెంబరు 155251 దా వ్రా రైతులకు సలహాలు,సూచనలు లభిస్తాయని తెలిపారు.ప్రతి వైఎస్సా ఆర్ రైతు భరోసా కేంద్రంలోను గోదాములు నిర్మించాలని స్పష్టం చేసారు.రైతు భరోసా కేంద్రాల నిర్వహణపై కేంద్రం నేరుగా పార్లమెంటులో ప్రశంసించిన అంశాన్ని దృష్టిలో ఉంచుకుని మరింత సమర్దవంతంగా వాటిని తీర్చిదిద్దాలన్నారు.

# దద్దరిల్లిన 'అమరావతి' ధర్నా

≫ తుందని వ్యాఖ్యానించారు.మూడు రాజధానుల ప్రతిపాదనలను ఏపీ హైకోర్టు తప్పుపట్టిందన్నారు. అమరావతే రాజధానిగా ఉండాలని ఆదేశించిందన్నారు.ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించిందన్నారు.మూడు రాజధానులను తిరిగి అసెంబ్లీలో పెట్టాలని ప్రభుత్వం పెట్టే ఆలోచన చేస్తున్నదన్నారు.,సీఎం జగన్ మొండితనం వలనేరాష్ట్రంలో ఇబ్బందకర ప్రజల మధ్య వ్యత్యాసాలు ఏర్పడుతు న్నాయన్నారు. ఈనెల18న ఇతర రాష్ట్రలకు చెందిన ఎంపీలను కలుసుకుంటామని రైతులు తెలిపారు.రైతులకు అమరావతి రాజధాని ఉండటం వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తామన్నారు. ఈ నెల19న రాంలీలా మైదానంలో జరిగే భారతీయ కిసాన్ సంఘ్ ర్యాలీలో రైతులకు వివరిస్తామన్నారు. తరువాత తిరుగు ప్రయాణం ప్రారంభించి ఈనెల23కు అమరావతికి "చేరుకుంటామన్నారు. అమరావతి రైతులు శుక్రవారం ఢిల్లీ చేరుకున్నారు.వారు రాత్రంతా తమ ఆందళనకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకున్నారు.రేపు అనుమతి లభిస్తే ఎంపీలను కలవడంతో పాటు పార్లమెంటు ఎదుట నిరసన చేసే ఆలోచనలో రైతులున్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:17/12/22

| DAY - SINGAM SERIES Dr No:165 | DAY - KUIL SERIES Dr No:165 |
|---|---|
| 1st Prize Rs.100000/- 236164 | 1st Prize Rs.100000/- 886842 |
| 2nd Prize Rs.7000/- 15160 | 2nd Prize Rs.7000/- 78539 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00802 00908 13681 16372 34142 | 12825 12915 32130 42566 50735 |
| 41187 56137 76564 80048 89062 | 58135 79797 85821 86740 90520 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1378 1913 2063 2335 3204 5561 7970 | 0923 1528 1602 2980 3435 3682 4183 |
| 8749 8874 9164 | 4753 6245 6730 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0491 2145 2419 2536 2935 3049 7210 | 0041 0322 1207 1442 2736 4496 4706 |
| 8000 8563 9367 | 4807 5357 9509 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0169 1237 2908 3939 5455 6901 8768 | 0407 1866 3413 4654 5989 7505 9174 |
| 0295 1328 2931 4089 5492 6982 8936 | 0449 1958 3669 4722 6123 7583 9519 |
| 0460 1472 2988 4106 5517 7160 9359 | 0599 1969 3766 4875 6171 7589 9595 |
| 0488 1544 3005 4244 5597 7199 9503 | 0682 2174 3790 4931 6233 7590 9611 |
| 0539 1619 3109 4268 5741 7294 9539 | 0718 2190 4045 5016 6257 7608 9619 |
| 0574 1676 3153 4524 5793 7349 9578 | 0719 2250 4152 5050 6393 7892 9632 |
| 0652 1887 3164 4550 5837 7447 9620 | 0732 2622 4198 5118 6463 7999 9699 |
| 0701 1903 3185 4868 5955 7793 9673 | 0897 2679 4204 5206 6508 8008 9708 |
| 0734 1992 3212 4918 5991 7796 9898 | 1134 2735 4240 5246 6779 8121 9907 |
| 0783 2001 3216 4993 6016 7931 9994 | 1279 2813 4301 5358 6831 8275 9977 |
| 0799 2030 3223 5026 6153 8104 | 1403 3201 4379 5599 6935 8562 |
| 1020 2107 3276 5128 6160 8391 | 1489 3233 4457 5610 7017 8625 |
| 1129 2364 3312 5216 6632 8459 | 1525 3303 4471 5636 7332 9031 |
| 1165 2756 3673 5331 6679 8732 | 1553 3327 4487 5710 7361 9033 |
| 1202 2759 3726 5446 6755 8747 | 1784 3329 4527 5854 7473 9165 |

**ROSA DEER DIAMOND SATURDAY**
DrawDate on:17/12/22

| DAY - ROSA SERIES Dr No:165 | DAY - DEER SERIES Dr No:165 |
|---|---|
| 1st Prize Rs.100000/- 313798 | 1st Prize Rs.100000/- 783675 |
| 2nd Prize Rs.7000/- 03799 | 2nd Prize Rs.7000/- 48813 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08833 24948 30440 42172 44142 | 06615 11561 23154 26444 34886 |
| 54479 61247 65581 86055 95877 | 38935 62662 70821 90040 94549 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2039 2230 3203 4802 5129 5546 6615 | 0187 0958 1102 1397 1870 2054 4408 |
| 7415 9124 9930 | 4852 9065 9531 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2060 2499 2558 3253 4390 6374 6806 | 1580 3673 3911 4434 6053 6493 7532 |
| 6856 6939 7127 | 8859 9365 9720 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0086 1442 2613 3860 5450 7156 9044 | 0049 1314 2062 3276 5071 7253 8818 |
| 0157 1565 2659 3890 5534 7229 9244 | 0136 1377 2132 3434 5443 7256 8957 |
| 0164 1571 3057 4052 5626 7829 9282 | 0357 1389 2310 3542 5835 7357 9140 |
| 0389 1632 3098 4056 5729 7933 9319 | 0369 1564 2351 3823 5966 7358 9400 |
| 0577 1715 3110 4378 5930 8041 9327 | 0490 1628 2386 3893 6001 7396 9517 |
| 0612 1899 3234 4511 5983 8245 9526 | 0521 1683 2463 4005 6294 7398 9750 |
| 0775 1952 3236 4567 6117 8322 9551 | 0696 1718 2599 4061 6453 7694 9776 |
| 0866 1977 3275 4585 6156 8349 9617 | 0724 1732 2633 4097 6650 8200 9847 |
| 1059 1986 3435 4666 6372 8428 9733 | 0817 1777 2691 4239 6683 8318 9856 |
| 1167 2040 3483 4758 6501 8478 9834 | 0826 1853 2773 4313 6823 8406 9912 |
| 1238 2093 3501 4916 6561 8654 | 0851 1857 2951 4461 6826 8437 |
| 1261 2206 3651 5091 6720 8703 | 0854 1869 3045 4595 6829 8451 |
| 1269 2208 3725 5252 6972 8704 | 0893 1875 3086 4606 6888 8517 |
| 1329 2344 3787 5297 7045 8896 | 0901 1921 3193 4643 7185 8583 |
| 1337 2353 3841 5435 7142 8901 | 1195 1922 3207 4997 7200 8664 |

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:17/12/22

| DAY - THANGAM SERIES Dr No:165 | DAY - VAIRAM SERIES Dr No:24 |
|---|---|
| 1st Prize Rs.100000/- 499527 | 1st Prize Rs.50000/- 176483 |
| 2nd Prize Rs.7000/- 28401 | 2nd Prize Rs.7000/- 20282 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04031 23761 47050 47720 48196 | 27137 32448 37293 45543 47756 |
| 54479 57515 68480 70190 84322 | 48200 78405 84781 89743 98432 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0176 0427 2742 3399 3904 5592 6324 | 0634 1043 2461 3755 4706 4802 6749 |
| 6367 6499 8558 | 7801 8596 9477 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1707 2410 3300 3983 4002 4438 5433 | 1186 1722 2197 6725 7065 7683 8164 |
| 5700 8803 9494 | 8183 8798 8946 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0175 2061 3184 5003 6599 7778 8577 | 0005 1996 3579 5258 6563 8740 9198 |
| 0265 2069 3193 5156 6702 7792 8701 | 0233 2029 3650 5360 6603 8781 9322 |
| 0355 2094 3284 5191 6713 7816 8735 | 0345 2150 3854 5479 6859 8854 9535 |
| 0718 2217 3366 5240 6731 7826 8861 | 0530 2287 3864 5653 7190 8922 9553 |
| 0788 2283 3486 5389 6841 7851 8898 | 0559 2295 3882 5730 7405 8932 9610 |
| 0947 2334 3697 5541 6861 7864 8916 | 0598 2760 4069 5759 7412 8940 9692 |
| 1161 2533 3816 5565 6903 7947 9369 | 0724 2806 4087 5998 7579 8941 9806 |
| 1240 2604 4167 5756 6911 8148 9426 | 1023 2932 4103 6036 7748 8968 9943 |
| 1337 2810 4297 5841 6933 8167 9619 | 1211 2982 4202 6265 7799 9018 9947 |
| 1391 2841 4354 5861 6937 8229 9822 | 1270 3008 4603 6285 7822 9043 9960 |
| 1416 2923 4498 6024 6976 8282 | 1357 3086 4716 6359 7887 9053 |
| 1579 3023 4580 6101 7239 8328 | 1468 3164 4828 6360 8320 9079 |
| 1831 3028 4725 6306 7345 8390 | 1922 3200 4935 6384 8415 9089 |
| 1878 3117 4745 6371 7524 8392 | 1951 3358 4956 6397 8680 9147 |
| 2031 3164 5000 6543 7728 8459 | 1967 3468 5181 6497 8684 9150 |

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:17/12/22

| DAY - NALLANERAM SERIES Dr No:165 | DAY - MANI SERIES Dr No:24 |
|---|---|
| 1st Prize Rs.50000/- 178581 | 1st Prize Rs.50000/- 256843 |
| 2nd Prize Rs.7000/- 16709 | 2nd Prize Rs.7000/- 53785 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 20426 33174 36544 56326 62403 | 10444 23634 29863 32407 50903 |
| 71128 78460 91406 93412 98032 | 59187 75131 79293 87021 89165 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1952 3003 3938 4088 5642 7025 7432 | 1056 2968 5987 6326 6607 6625 6706 |
| 7764 8364 9196 | 9454 9695 9875 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0039 0225 0619 1869 3252 5098 6626 | 1002 1663 2204 2920 3790 4184 4354 |
| 6643 7357 9407 | 5977 8694 9443 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0103 0980 2533 4181 5858 7269 9430 | 0292 1594 3048 5278 6429 7968 9106 |
| 0283 0991 2559 4268 6001 7460 9483 | 0323 1598 3139 5280 6431 8147 9208 |
| 0298 1099 2622 4375 6208 7655 9491 | 0412 1718 3290 5354 6575 8263 9239 |
| 0310 1287 2626 4492 6241 7769 9499 | 0418 1807 3292 5398 6637 8297 9365 |
| 0346 1343 2658 4776 6288 7787 9646 | 0489 1981 3338 5464 6702 8307 9578 |
| 0406 1668 2709 4789 6368 7895 9685 | 0496 2018 3354 5523 6744 8340 9589 |
| 0478 1729 2777 4917 6496 8258 9755 | 0564 2191 3383 5551 6768 8516 9760 |
| 0483 1759 3276 4919 6550 8283 9794 | 0634 2230 3473 5569 6797 8543 9851 |
| 0518 1835 3451 4977 6691 8295 9875 | 0662 2249 3483 5663 6844 8603 9916 |
| 0719 1868 3549 5041 6692 8472 9940 | 1099 2251 3541 5729 6967 8822 9999 |
| 0731 1915 3585 5128 6931 8713 | 1138 2487 4148 5847 7089 8854 |
| 0796 1930 3613 5258 6990 8747 | 1292 2507 4398 5993 7226 8905 |
| 0836 2058 3949 5432 7015 8825 | 1320 2696 4455 6238 7271 9056 |
| 0905 2079 4027 5518 7175 9275 | 1417 2851 4981 6343 7366 9094 |
| 0955 2400 4139 5616 7182 9405 | 1561 3042 5073 6408 7419 9098 |

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:17/12/22

| DAY - KUMARAN SERIES Dr No:165 | DAY - VISHNU SERIES Dr No:165 |
|---|---|
| 1st Prize Rs.50000/- 934142 | 1st Prize Rs.50000/- 638413 |
| 2nd Prize Rs.7000/- 45829 | 2nd Prize Rs.7000/- 75718 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03645 25503 25638 32812 41875 | 03052 13319 16660 23206 30886 |
| 42600 58642 68851 69906 82775 | 38557 49182 63352 64316 88327 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1516 5294 5767 6049 6071 7328 7428 | 0378 0678 1005 4744 5197 5954 6126 |
| 7826 9353 9990 | 6739 8638 8912 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0651 1958 2307 3626 4337 6220 7142 | 0782 4113 4711 6429 7116 7168 7188 |
| 8700 9294 9508 | 7850 9065 9690 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0042 1569 3004 4899 6370 7435 9314 | 0232 2226 2849 3980 5680 7401 8631 |
| 0206 1579 3016 4978 6479 7476 9375 | 0544 2243 2891 4008 5805 7520 8769 |
| 0466 1691 3076 5028 6564 7834 9379 | 0600 2287 3209 4285 5889 7643 8792 |
| 0575 1909 3290 5224 6579 7928 9415 | 0870 2329 3378 4516 5918 7688 8807 |
| 0596 1922 3663 5226 6716 8064 9539 | 1050 2388 3454 4527 5967 7798 8958 |
| 0634 1926 3714 5256 6718 8195 9556 | 1078 2417 3499 4541 6088 7841 9001 |
| 0669 1979 3739 5507 6827 8204 9567 | 1202 2450 3524 4850 6419 7947 9031 |
| 0676 2378 3742 5513 6864 8316 9710 | 1247 2545 3599 4864 6450 8027 9502 |
| 0821 2393 3759 5519 6873 8387 9856 | 1510 2649 3638 5094 6465 8111 9514 |
| 0957 2465 3832 5784 6920 8459 9931 | 1647 2684 3721 5096 6649 8129 9823 |
| 0970 2522 3836 6108 7055 8564 | 1987 2703 3828 5119 6686 8240 |
| 1140 2554 4404 6134 7164 8576 | 2025 2731 3844 5125 6785 8398 |
| 1202 2588 4817 6242 7186 8974 | 2051 2748 3860 5331 6921 8424 |
| 1270 2687 4854 6304 7376 8980 | 2118 2759 3884 5501 6973 8466 |
| 1398 2692 4872 6353 7400 9199 | 2180 2790 3935 5565 7099 8478 |

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:17/12/22

| SWARNALAXMI SERIES Dr No:165 | DAY - LION SERIES Dr No:24 |
|---|---|
| 1st Prize Rs.50000/- 514504 | 1st Prize Rs.50000/- 946369 |
| 2nd Prize Rs.7000/- 82920 | 2nd Prize Rs.7000/- 24952 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14791 25574 25889 36724 47142 | 13418 13992 24556 35624 46925 |
| 58549 69611 71347 82570 93534 | 57664 68935 79628 81385 92151 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2826 2828 3017 3343 3478 3903 4267 | 0054 0254 4148 5153 6007 6511 7026 |
| 4623 5964 6973 | 7268 8649 9510 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0764 0786 0843 1814 5749 6357 8374 | 0604 0876 1657 2067 2892 3310 5682 |
| 9121 9149 9666 | 6869 8120 8757 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0056 1668 3092 4276 5352 7336 9069 | 0018 1360 2703 4207 5370 7264 8844 |
| 0183 1678 3106 4490 5530 7344 9136 | 0078 1398 2780 4215 5429 7501 9000 |
| 0217 1900 3107 4492 5837 7385 9144 | 0089 1471 2956 4272 5565 7581 9222 |
| 0219 2043 3229 4518 5884 7424 9332 | 0503 1513 3178 4373 5626 7835 9223 |
| 0345 2082 3245 4533 6168 7428 9336 | 0593 1587 3201 4594 6045 7870 9285 |
| 0417 2211 3261 4539 6254 7640 9404 | 0628 1618 3291 4623 6353 7948 9369 |
| 0644 2396 3368 4543 6269 7727 9437 | 0649 1709 3474 4838 6488 7961 9558 |
| 0733 2410 3373 4589 6302 7782 9604 | 0680 1710 3483 4972 6548 7984 9727 |
| 0958 2426 3382 4647 6434 7786 9756 | 0803 1781 3533 5099 6581 8114 9733 |
| 1061 2501 3618 4706 6587 8407 9896 | 0873 2036 3614 5141 6686 8231 9762 |
| 1079 2531 3865 4901 6659 8494 | 0922 2266 3659 5172 6716 8260 |
| 1120 2532 3963 4914 6683 8615 | 0927 2335 3688 5249 6780 8301 |
| 1123 2853 4097 5053 6900 8800 | 1158 2351 3749 5273 6832 8426 |
| 1278 2907 4174 5115 6975 8808 | 1214 2553 4000 5313 6983 8544 |
| 1649 2924 4208 5213 6992 8836 | 1260 2592 4133 5360 7200 8810 |

# మేనిఫెస్టో 98% పూర్తి

≫ వేసిన పునాది ఇది అని అన్నారు. టిడ్కో టౌన్, అర్బన్ హసింగ్ జగనన్న ప్రభుత్వం చలవేనని రూరల్ ప్రాంతాలలో అభివృద్ధి నిమిత్తం పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ గా ఏర్పాటు చేశామన్నారు. స్వాతంత్రం వచ్చిననాటినుండి 2019 జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేవరకు అన్ని ప్రభుత్వాలు పేదలకు ఇచ్చింది కేవలం 19వేల ఇళ్లు మాత్రమేనని, మూడున్నర సంవత్సరాలలో నియోజకవర్గంలోనే దాదాపు 20వేల ఇళ్లు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇస్తుందని ఇవన్నీ ఇళ్లుకావు,ఊళ్లు అని మంత్రి రజిని చెప్పారు. జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణం అంగీకారం తెలిపిన వారికి నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. విద్యా వైద్య రంగంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెనుమార్పులు తీసుకువచ్చిందని, నాడూనేడుద్వారా స్కూళ్లు, ఆసుపత్రులు కార్పోరేట్ సౌకర్యాలతో ఏర్పాటు అవుతున్నాయన్నారు. పేదలు అనారోగ్యం పాలు కాకుడదని విలువైన,ఉచితమైన వైద్యం అందుబాటులోకి తెచ్చామన్నారు. 17 వైద్య కళాశాలలు తెచ్చామని, వైయస్‌ఆర్ ఆరోగ్యశ్రీలో 3255 ప్రోసీజర్స్ అమలు జరుపుతున్నామన్నారు. ఫ్యామిలి డాక్టర్ ప్రస్తుతానికి పైలట్ ప్రాజెక్ట్ జరుగుతుందని త్వరలో రాష్ట్రమంతటా అమలు చేస్తామన్నారు. ఒక వైద్యుడు ఆసుపత్రిలో ఉంటే ఇంకో వైద్యుడు 104 లో ఉండి వైద్య సేవల అందిస్తారని తెలిపారు. ఉగాది నాటికి ఫ్యామిలి డాక్టర్ వ్యవస్థ పూర్తిగా అందుబాటులోకి వస్తుందన్నారు. నవరత్నాలలో 98శాతం పూర్తిచేశామన్నారు. డిబిటి నాన్‌డిబిటి పద్ధతుల ద్వారా రాష్ట్రంలో 3లక్షల 63వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తుందన్నారు. అనంతరం విద్యుత్ పొదుపు పోస్టర్లను మంత్రి విడదల రజిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, తహసిల్దార్ జి సుజాత, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, డియస్‌పి విజయభాస్కర్, వైసిపి నాయకుడు విడదల గోపి, వైస్ చైర్మన్‌లు కొలిశెట్టి శ్రీనివాసరావు, వలేటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, అన్ని మండలాల అధ్యక్షులు నాదెండ్ల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, కోడె సుధారాణి, దేవినీడి శంకర్రావు, పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బొల్లెద్దు చిన్నా,గుంజి వీరాంజనేయులు, అలీమియా, విద్యుత్ డిఈ ఆర్ అశోక్ కుమార్, టిడ్కో అధికారులు ఎస్ఈ చినకోటేశ్వరరావు, ఈఈ జి ప్రసాదరావు,మెప్మాపిడి వెంకటనారాయణ, ,షేక్ దరియావలి, వైసిపిపార్టీలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 1 నుంచే సిబిఎస్‌ఇ సిలబస్

≫ వస్తోంది.ఇందులో ఏపీ చరిత్ర ఉంటుంది.అదే ఈ పాఠ్యాంశం సీబీఎస్‌ఈని అనుసరించి ఉంటే కేవలం దేశ చరిత్ర మాత్రమే ఉంటుంది.జాతీయ విద్య పరిశోధన శిక్షణా మండలి(ఎన్‌సీఈఆర్టీ) పాఠ్యపుస్తకాలను అనుసరించి సీబీఎస్‌ఈ సిలబస్ ఉంటుంది.సాధారణంగా సీబీఎస్‌ఈ 8వ తరగతి నుంచి ఆ తరగతులకు సిలబస్‌ను ప్రత్యేకంగా రూపొందిస్తుంది.వాటిని ఆ దిశలో విద్యార్థులకు అందిస్తోంది.దిగువ తరగతులుకు సీబీఎస్‌ఈ సిలబస్‌ను నిర్దేశిస్తూ సూచనలను చేస్తోంది.ఇక ప్రభుత్వ పాఠశాలల్లోను ఎన్‌సీఈఆర్టీని సూచనలకు అనుగుణంగా సిలబస్ రూపొందించిన పాఠ్యపుస్తకాలు అందజేస్తారు.వచ్చే విద్యాసంవత్సరం తొమ్మిదవ తరగతికి ఈ విధంగా రూపొందించిన పాఠ్యపుస్తకాలు అందిస్తారు.బోర్డు అనుమతి లేని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు మాత్రం స్టేట్‌బోర్డు ఆధ్వర్యం లోనే పరీక్షలు రాస్తారు.సీబీఎస్‌ఈ సిలబస్‌లో చదువుకున్న రాష్ట్ర పాఠశాలల విద్యార్థులు పరీక్షలను సేట్ ఎగ్జామ్స్ బోర్డు నిర్వహిస్తోంది.ప్రభుత్వం తీసుకున్న ఈ విధానం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఏపీ పాఠశాల విద్యాశాఖ అభిప్రాయపడుతుంది.

# ఉమ్మడి పౌరసత్వ బిల్లు దేశానికే ముప్పు!

≫ ఫ్యాక్టరీ సాధన కోసం సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన మహా పాదయాత్రకు అనూహ్య స్పందన లభించిందన్నారు.ఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం త్వరలో చలో రాయలసీమ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.ఈ పాదయాత్ర చేయడానికి కూడా ప్రభుత్వం నిరాకరించడంతో న్యాస్థానం ద్వారా అనుమతి తెచ్చుకోవలసిన దౌర్భాగ్యం ఏర్పడిందన్నారు.గవర్నర్ల వ్యవస్థ కేంద్రానికి దళారీ వ్యవస్థగా మారిందన్నారు.రాష్ట్రపతి కంటే ముందు ప్రధాని,హోం మంత్రులకు సమాచారం చేరవేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు.ఈనెల 29న గవర్నర్ల వ్యవస్థకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు.హిమాచల్‌ప్రదేశ్‌లో ఓటమికి ధ్రాని మోడీ బాధ్యత వహించకుండా, పార్టీ అధ్యక్షుడు జెపి.నడ్డాను బలిపశువును చేయడం దుర్మార్గమన్నారు.గుజరాత్‌లో ప్రతిపక్షాల ఓట్లు చీలికతోనే బిజెపి గెలిచిందని,దేశమంతా బిజెపి హవా కొనసాగుతోందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.2023 ఫిబ్రవరి 24 నుండి పాండిచ్చేరిలో సిపిఐ జాతీయ సమితి సమావేశాలు నిర్వహించబోతున్నట్లు డా॥నారాయణ తెలిపారు.సమావేశంలో సిపిఐ నేతలు రామానాయుడు, మురళి,రాధాకృష్ణ,నదియా,విశ్వనాథ్ పాల్గొన్నారు.

## బిల్కిస్ బానో రివ్యూ పిటిషన్ కొట్టివేత

≫ అవకాశాలను పరిశీలించాలని గుజరాత్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఈ ఏడాది మే నెలలో అనుమతి ఇచ్చింది. సుప్రీంకోర్టు అనుమతి వల్లే గుజరాత్ ప్రభుత్వం దోషుల విడుదలకు నిర్ణయం తీసుకున్నందున బిల్కిస్‌బానో రివ్యూ పిటిషన్ వేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన అనుమతి విషయంలో వేసిన రివ్యూ పిటిషన్‌ను కొట్టివేసింది. అయితే, ఇదే అంశంలో గుజరాత్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడానికి గల చట్టబద్ధతను ప్రశ్నిస్తూ బిల్కిస్‌బానో సుప్రీంకోర్టులో వేసిన మరో పిటిషన్‌పై ఇంకా విచారించాల్సి ఉంది.

ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...2002లో గోద్రా రైలును తగులబెట్టిన అనంతరం గుజరాత్‌లో అల్లర్లు చెలరేగాయి. ఆ సమయంలో బిల్కిస్‌బానో వయసు 21 ఏళ్లు. ఐదు నెలల గర్భవతి. ఆమె కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేశారు. చనిపోయినవారిలో బిల్కిస్ మూడేళ్ల కూతురు కూడా ఉంది. బిల్కిస్‌పై గ్యాంగ్ రేప్ జరిగింది. ఈ సంఘటన జరిగినపుడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రస్తుత ప్రధాని మోడీ ఉన్నారన్నది గమనార్హం. ఈ కేసులో 11మందికి సిబిఐ ప్రత్యేక కోర్టు 2008, జనవరి 21న జీవితఖైదు విధించింది. ఆ తీర్పును బాంబే హైకోర్టు సమర్థించింది.

## వారం - వర్జ్యం

18-12-2022 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తె మూల
దశమి రా.10-34; చిత్త పూర్తి
వర్జ్యం ఉ.02-27 ల 04-04
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** భూ వివాదాలు తీర లబ్ధి పొందుతారు. సాహితీ సభల్లో పాల్గొంటారు.

**వృషభం:** కోర్టు వ్యవహారాలు అనుకూలం. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**మిథునం:** ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి. ఓర్పుతో ఉండండి.

**కర్కాటకం:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. అన్ని వ్యవహారాల్లో మీదే విజయం.

**సింహం:** ప్రారంభించిన పనులు అర్థాంతంగా వాయిదా పడతాయి. రుణాలు మంజూరు.

**కన్య:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**తుల:** శుభ కార్యాలకు హాజరవుతారు. చిరు వ్యాపారులకు బాగుంటుంది.

**వృశ్చికం:** కుటుంబంలో ఐకమత్యం కొరవడుతుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.


**ధనుస్సు:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. శత్రువులు మిత్రులవుతారు. గృహ యోగం.

**మకరం:** పెట్టుబడులు లభిస్తాయి. అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు.

**కుంభం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మీనం:** హోల్ సేల్ వ్యాపారులకు బాగుంటుంది. మిత్రులను కలుసుకుంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 65.72 కోట్లు
మరణాలు-66.70 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 164
మరణాలు - 1

**తెలంగాణలో**
తాజా కేసులు-5
మృతులు -0

# బిలావల్ బహిరంగ క్షమాపణ

## బిజెపి నేతల డిమాండ్



శనివారం నెల్లూరులో బిలావల్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బిజెపి నేతలు

**నెల్లూరు, డిసెంబరు 17, ప్రభాతవార్త-వెల్లూరు:** ఉగ్రవాదానికి పుట్టినిల్లు అయిన పాకిస్తాన్ విదేశాంగశాఖమంత్రి బిలావల్ జర్దారీ భుట్టో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని ప్రపంచానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని బిజెపి ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.సురేంద్రరెడ్డి, కాకు విజయలక్ష్మి, జాతీయ కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డిలు డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్‌కుమార్ అధ్యక్షతన పాకిస్తాన్ విదేశాంగ శాఖామంత్రి బిలావల్ జర్దారీ భుట్టో ప్రధాని మోడీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసనగా శనివారం శ్రీ పొట్టిశ్రీరాములునెల్లూరు నగరంలోని గాంధీబొమ్మ సెంటర్ నుండి వీఆర్సీ కూడలి వరకు భుట్టో, పాకిస్తాన్‌లకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బిలవల్ జర్దారీ భుట్టో దిష్టిబొమ్మను కాళ్ళతో తంతూ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ భారతదేశ కీర్తిని నలుమూలల విస్తరింప చేస్తున్నారని, అంతర్జాతీయ వేదిక మీద అగ్రస్థానానికి దేశాన్ని తీసుకువెళ్తున్నారని అలాంటి మహోన్నత వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, ఒక ఉగ్రవాదిలా మాట్లాడుతున్నారని తీవ్రస్థాయిలో భుట్టోపై మండిపడ్డారు. బిలావల్ చేసిన వ్యాఖ్యలను భారతదేశ ప్రజలే కాక, ప్రపంచదేశ నాయకులు కూడా ఆ వ్యాఖ్యలను దిగ్భ్రాంతికి గురై ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తుండటం చూస్తుంటే మోడీ ఎంత మనోరంజకంగా ప్రజా పరిపాలన చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చన్నారు. బిన్ లాడెన్‌ చేపుడుతుంటే భుట్టో పోల్చాలంటే ఇతను ఎంత తీవ్రవాదో అర్థం అవుతోందన్నారు. బిలవల్, పాకిస్తాన్ ఖబడ్దార్ అని, ఇలాగే మీరు, మీ ప్రభుత్వం మాట్లాడుతూ భారతదేశ ప్రతిష్టను దిగజార్చాలని చూస్తే మీ అంతు చూస్తామని వారు హెచ్చరించారు. పాకిస్తాన్ ఖబడ్దార్ అంటూ ఇలాంటి మాటలు మరోసారి మాట్లాడితే 1971 నాటి సంఘటనలు మరలా పునరావృత్తం అవుతాయని వారు హెచ్చరించారు. ప్రపంచ దేశాలను నాశనం చేసేందుకు పూనుకున్న బిన్‌లాడెన్, దావూద్‌ఇబ్రహీం లాంటి ఉగ్రవాదులను, సంఘవిద్రోహక శక్తులకు ఆశ్రయం కల్పించి, పెంచి పోషిస్తోంది మీరే కదాని ఆరోపించారు. పాకిస్తాన్‌లోని ప్రజలు కట్టుబట్టలు లేకుండా అల్లాడుతుంటే అది బట్టలను కొనకుండా చేసేందుకు మోడీపై లేనిపోని వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్యన్నారు. మీ దేశం ఉగ్రవాదులను పోషించడం వల్లే నేడు మీ దేశంలోని ప్రజలు తిండి దొరకక ఇతర దేశాలకు వలస పోతున్నారని ఆరోపించారు. పాకిస్తాన్ ప్రజలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతుంటే వారికి సరైన తిండి, కట్టుబట్ట, అందించలేక, భారతదేశంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఇతర దేశాలు ఆర్థిక సాయం చేస్తాయనుకోవడం మీ అసమర్థ పాలన, ఉగ్రవాద కార్యకలాపాలకు నిదర్శనమని దుయ్యబట్టారు. జీ-20 దేశాల్లో ప్రధాని మోడీని కొనియాడుతూంటే ఉగ్రవాద దేశ నేతలైన మీరా మోడీని విమర్శించేది బిజెపి నాయకులు మండిపడ్డారు. అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, ఫ్రాన్స్, బంగ్లాదేశ్, నేపాల్ లాంటి దేశాలు భారత ప్రజలకు చేస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకుని మోడీకి స్వాగతం పలుకుతున్నాయని వారు గుర్తుచేశారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు అంతర్జాతీయ సంస్థలు మోడీ విధానాలు, ప్రణాళికలు, సబ్కాసాత్-సబ్కావికాస్, సబ్కావిశ్వాస్, సబ్కా ప్రయాస్ అనే మంత్రాన్ని ప్రశంసిస్తున్నారన్నారు. నేడు భారత్ ఆర్థిక నిర్వహణ ఉత్తమంగా ఉండటానికి ప్రధాని కారణం మోడీయేనని వివరించారు. దేశాన్ని ఒక క్లిష్టమైన దేశంగా తీర్చిదిద్దుతున్నాడని కొనియాడారు. అన్ని పార్టీల నేతలు, పార్టీల కతీతంగా ప్రధానిపై చేసిన వ్యాఖ్యలను ఖండించాలన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాద దేశంగా ప్రకటించాలని వారు ఐక్యరాజ్యసమితిని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర నవామి గంగ కన్వీనర్ మిడతల రమేష్, రాష్ట్ర నాయకులు మారం విజయలక్ష్మి, రాష్ట్ర నాయకుడు మండ్ల ఈశ్వరయ్య, బిజెపి సీనియర్ నాయకులు రెహమాన్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కరణం.బాస్కర్, వంశీధర్‌రెడ్డి, బి.శ్రీనివాసులు, యర్రబోలు రాజేష్, గడం విజయకుమార్, కెవి సుబ్రమణ్యం, నరసింహులు నాయుడు, కాయల మధు, కుడుములు గిరికుమార్‌గౌడ్, దావాని ప్రసాద్, జీవరత్నం, యశ్వంత్‌సింగ్, అశోక్‌నాయుడు, కోట వెంకటేశ్వరరావు, కృష్ణ, షఫీవుల్లా, కాలం బుజ్జిరెడ్డి, ధనంజయనాయుడు, సుమన్‌ప్రజాపతి, సుబ్బారావు, చిలకా ప్రవీణ్‌కుమార్, శ్రీనివాసులురెడ్డి, జిమిటి ప్రభాకర్, చిన్నారెడ్డి, దాంగెనాయుడు, రవి, మురళీకృష్ణ, దద్దోలు మాల్యాద్రిగౌడ్‌లో నాయకులు పాల్గొన్నారు.



శనివారం బిసి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న నేతలు

## రూ.5.65కోట్ల ఎంపీ నిధులతో బిసి భవన్ నిర్మాణం

**కడప కార్పొరేషన్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, మేయర్ కె.సురేష్‌బాబు, ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌లు ఉన్నారు. శనివారం కడప నగరంలోని పాత రిమ్స్ నందు బీసీ భవన్ నిర్మాణానికి వారితో పాటు జెసీ సాయికాంత్‌వర్మ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.శంకర్‌రావు, బీసీ సంక్షేమ సంఘం యువజన రాష్ట్ర అధ్యక్షులు కమ్మరి క్రాంతి కుమార్‌లు శంకు స్థాపన చేశారు. అనంతరం జరిగిన సభను ఉద్దేశించి మాట్లాడుతూ బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా బలపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు ఉన్నాయన్నారు. బీసీలకు 4 రాజ్యసభ సభ్యులుగా, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలుగా బీసీలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అవకాశం కల్పించారని కొనియాడారు. 56 కార్పొరేషన్లు, డైరెక్టర్లను నియమించారని పేర్కొన్నారు. మొదటి సారి కడపలో బీసీ భవనాన్ని ఏర్పాటు చేయడం చరిత్రాత్మకమన్నారు. ఎంపీలు పరిమళ్ నత్వాని రూ.5 కోట్లు, అవినాష్‌రెడ్డి రూ.65లక్షలు ఎంపీ నిధులతో బీసీ భవన్ ఏడాదిలో పూర్తి చేస్తామన్నారు. గత టీడీపీ పాలనలో బీసీలను చేసిందేమీ లేదని విమర్శించారు. వైఎస్‌పి అధికారంలోకి వచ్చాక బీసీ అంటే బ్యాక్ బోన్‌గా గుర్తించిందన్నారు. కడప నడిబొడ్డున 20 సెంట్లను కేటాయించి బీసీలకు ఇక్కడ ప్రభుత్వ భూమి కేటాయించినట్లు తెలిపారు. బీసీ భవన్‌లో మొదటి అంతస్తులో కమ్యూనిటీహాలు, 2వ అంతస్తులో పేద బీసీ నిరుద్యోగులకు స్టడీ సర్కిల్, లైబ్రరీ, మూడో అంతస్తులో అతిథుల కోసం, విద్యార్థుల కోసం రూములు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, జడ్పీ వైస్‌ఛైర్మన్ బాలయ్య, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తల లింగమూర్తి, గొరవ సలహాదారులు ఏవీఆర్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు బంగారు నాగయ్య యాదవ్, సెంద రవి చంద్రరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పల శివ యాదవ్, గువ్వల మధుసూదన్, వైసీపీ నేతలు పాకా సురేష్, సుబ్బారెడ్డి, మనోజ్, అంజి, టీపీ వెంకట సుబ్బమ్మ, నారాయణమ్మ, విజయకుమార్,కృష్ణవేణి, కమిటీసభ్యులు, బీసీనేతలు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ స్థలాలను ప్రజా అవసరాలకే వినియోగిద్దాం

### మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**రాయచోటి, డిసెంబరు 17 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమయిన రాయచోటి చుట్టు ప్రక్కల గల ప్రభుత్వ భూముల పరిరక్షించడం వాటిని ప్రజా అవసరాలకే వినియోగించేలా చూడటం అందరి బాధ్యత అని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం ఛైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాష అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సాధారాణ సమావేశం జరిగింది. ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయచోటి ప్రజలకు అన్ని వసతులు కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. రాయచోటికి సమీపంలోని దిగువ అబ్బవరం వద్ద 26 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని స్టేడియ నిర్మాణం కొసం సేకరించినట్లు తెలిపారు. స్టేడియం నిర్మాణపనులతో పాటు పలు రకాల వసతులుకోసం అనుమతులు పొందినట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఎగువ అబ్బవరం వద్ద 76 ఎకరాల భూమిలో నగరవనం ఏర్పాటుతో పాటు కంచాలమ్మ చెరువులో పర్యాటకులకు బోటింగ్ వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. షాధీ ఖానా ఏర్పాటుకు అవసరమయిన భూసేకరణ పనులు జరుగుతున్నాయన్నారు. పట్టణంలోని పలు ముస్లీం స్మశాన వాటికల ప్రహరీగోడల నిర్మాణపనులను రూ.42లక్షలతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నారాయణరెడ్డిపల్లి జగనన్న కాలనీ బీటి రోడ్డు నిర్మాణం ఎంఐజి లేఅవుట్‌కు అవసరమయిన ప్రతిపాదనలు సక్రమంగా తయారు చేయడం లేదంటూ మున్సిపల్ డిఈ సుధాకర్‌నాయక్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ పరిదిలోని వీధులలో జరగాల్సిన భూగర్భ డ్రైనేజి పనులు జన సంచారంలేని ప్లాట్లలో చేపడుతున్నారంటూ కౌన్సిలర్ కొలిమిహారూన్‌బాష ఆరోపించారు. లక్షలు పెట్టి కొనుగోలు చేసిన వ్యాక్యూమ్ క్లీనర్ నిరుపయోగంగా ఉందని వెంటనే వినియోగంలోకి తేవాలని కౌన్సిలర్లు సాధక్ అలీ నరసింహారెడ్డి, హారూన్‌బాష, తదితరులు కమీషనర్‌ను కోరారు. ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే వాక్యూమ్ క్లీనర్‌లను మరమ్మత్తు చేయించి పట్టణంలోని ప్రధాన రోడ్లను శుభ్రపరిచేందుకు వినియోగించాలంటూ కమిషనర్ రాంబాబుకు సూచించారు. ప్రజల కోరికమేరకు బండ్లపెంట ప్రాంతాన్ని హజరత్ సయ్యద్ యూసుఫ్ షా వీధిగా ఠాణా ప్రాంతాన్ని ఎంబి చౌక్‌గా పేర్లును మారుస్తూ కౌన్సిలర్‌లు కోరారు. పలు సమస్యలపై చర్చించి తీర్మానాలు చేశారు.

# అల్లరిమూకలను ఉక్కుపాదంతో అణచివేస్తాం

## దౌర్జన్యాలు, హత్యా రాజకీయాలకు చిరునామా టిడిపి: మంత్రి అంబటి

**నరసరావుపేట (పల్నాడుజిల్లా), డిసెంబర్ 17 ప్రభాతవార్త :** దౌర్జన్యాలకు, హత్య రాజకీయాలకు అడ్రస్ టిడిపి అని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్యేలు కాసు మహేష్‌రెడ్డి, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు అన్నారు. జిబిఆర్ హాస్పటల్‌లో మాచర్లలో టిడిపి నాయకుల చేతిలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న శ్రీనివాసరావు, చల్లా మోహన్‌రావు, వీరయ్యలను వారు పరామర్శించారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. మాచర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకట రామిరెడ్డిలను హత్యగావించేందుకు భారీ కుట్ర జరుగుతుందన్నారు. వారి కుటుంబానికి ప్రజల్లో ఉన్న ఆదరణ చూసి ఏం చేయాలో తెలియక చంద్రబాబు ఫ్యాక్షనిస్టులను, మర్డర్లు చేసి శిక్ష పడిన జూలకంటి బ్రహ్మారెడ్డి వంటి వారిని అక్కడ నిలిపారన్నారు. చంద్రబాబు పల్నాడులో అల్లర్లు సృష్టించి రాష్ట్ర వ్యాప్తంగా ఘర్షణలు చేసేందుకు కుట్ర చేస్తున్నారని స్పష్టం చేశారు. అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోవడానికి చంద్రబాబు ప్రభుత్వం కాదని, సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎవరు తప్పు చేసినా వదిలిపెట్టరన్నారు. ప్రశాంతంగా ఉన్న పల్నాడులో చిచ్చు పెట్టేందుకు టిడిపి ప్రయత్నిస్తుందన్నారు. ఇదేమి ఖర్మ పేరుతో టిడిపి వారు రాడ్లు, కర్రలు, కత్తులు తీసుకొని వైకాపా నాయకులు, కార్యకర్తల ఇళ్ళపైకి వెళ్ళడం, దాడులకు పాల్పడటం అన్యాయమన్నారు. 20 కేసులు లేకపోతే టిడిపి నాయకులే కాదని చంద్రబాబు, లోకేష్‌లు సర్టిఫికెట్లు ఇవ్వడం దేనికి సంకేతమన్నారు. చంద్రబాబు తాటతీస్తాం, రాండి చూసుకుందాం అనే మాటలు కార్యకర్తలను రెచ్చగొట్టి శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఏడుగురిని హత్య చేసిన బ్రహ్మారెడ్డిని టిడిపి ఇన్‌ఛార్జిగా బాధ్యతలు అప్పగించిన నాటి నుండి మాచర్లలో విధ్వంసకాండలు ప్రారంభమయ్యాయన్నారు. పల్నాడులో ఫ్యాక్షన్ రాజకీయాలు ప్రారంభించిన వ్యక్తి బ్రహ్మారెడ్డి అని అన్నారు. ఇటువంటి దాడులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. బిసిలు వైకాపా పార్టీ వెంట ఉన్నారని వారిపై దాడులు చేస్తున్నారన్నారు.దాడికి ప్రతి దాడిఖచ్చితంగాఉంటుందని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాం బాబు, ఎమ్మెల్యేలు కాసు మహేష్‌రెడ్డి,డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు హెచ్చరించారు.





శనివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్యేలు కాసు మహేష్‌రెడ్డి, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు, చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శిస్తున్న దృశ్యం



మెగాజాబ్‌మేళాలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ మధుసూధన రెడ్డి

## మెగా జాబ్‌మేళా విజయవంతం

### శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 17 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి సారథ్యంలో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి జగనన్న జన్మదిన వారోత్సవాల్లో భాగంగా సామాజిక కార్యక్రమాలతో పాటు ఉపాధి హామీ కూడా కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం జరిగిన మెజా జాబ్‌మేళాలో 3945మంది హాజరు కాగా వారిలో సాఫ్ట్‌వేర్‌లో 1120 మంది నాన్ ఐటి ఉద్యోగాలకు 1035 మంది ఎంపికైనట్లు నిర్వాహకులు ఎంఎల్ఏ కార్యాలయం ప్రకటించింది, రాష్ట్రంలో ఎక్కడ ఏ నియోజకవర్గంలోనూ నిర్వహించని రీతిలో పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి 'జగనన్న జన్మదిన వారోత్సవాలను' చేపట్టారు. మొదటి రోజు విద్యార్థులకు వితరణలతో ప్రారంభించిన వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించి 520మంది రక్తదానం చేసారు. శనివారం మిని రక్తదాన శిబిరంలో43మంది రక్తదానం చేసి తమ మానవతా హృదయాలను చాటుకున్నారు. ఈ కార్యక్రమాల్లో డిఆర్‌డిఏ పిడి జ్యోతి, డిఇఓ పద్మజ, డిఎస్‌డిఓ శ్యామ్‌మోహన్, డిఎస్‌పి విశ్వనాథం, సిఐ అంజూ యాదవ్, శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, బియ్యపు పవిత్రారెడ్డి,నియోజకవర్గ పర్యవేక్షకులు గిరిధర్‌రెడ్డి పార్టీ ప్రముఖులు హాజరయ్యారు.



మంత్రి కాన్వాయ్‌పై చెప్పులు విసురుతున్న దృశ్యం

## మంత్రి పెద్దిరెడ్డికి నిరసన సెగ

### చెప్పులతో స్వాగతం పలికిన ఎమ్మెల్యే శంకర్‌నారాయణ వ్యతిరేక వర్గం

### మంత్రి కారును అడ్డుకున్న వైసిపి శ్రేణులు

**పెనుకొండ, డిసెంబరు 17 ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వైసిపి వ్యతిరేఖ శ్రేణులు నిరసన సెగ తాకింది. శనివారం పెనుకొండ నియోకవర్గం విస్తృత స్థాయి సమావేశానికి హాజరయ్యేందుకు వచ్చిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి స్వాగతం పలికేందుకు జాతీయ రహదారి సమీపంలో శ్రీ కృష్ణదేవరాయ విగ్రహం వద్ద వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఒక పక్క ఎమ్మెల్యే శంకర్‌నారాయణకు వ్యతిరేకవర్గం నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ఈ సందర్భంగా వ్యతిరేక వర్గం అవినీతి శంకర్‌నారాయణ డౌన్, డౌన్ జగనన్న ముద్దు శంకరన్న వద్దు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మరో పక్క జై జగన్, శంకర్న్న నాయకత్వం వర్ధిల్లాలి, శంకరన్న జిందాబాద్ అంటూ పోటా పోటిగా నినాదాలు చేశారు. దీంతో పోలీసులు ఇరు వర్గాలను నచ్చజెప్పి శాంతింపజేశారు. ఒకానోక దశలో ఏ సమయంలో ఏమి జరుగుతుందోన్న ఉత్కంఠత ఏర్పడింది. మంత్రి పెద్దిరెడ్డి దగ్గరకు వస్తున్నాడని తెలుసుకున్న వ్యతిరేక వర్గం జాతీయ రహదారి రోడ్డుపై భైటాయించి నిరసన చేపట్టారు. ఇంతలో మంత్రి కాన్వాయ్ రావడంతో ఇరు వర్గాలు ఒక్క సారిగా మంత్రి కారు వద్దకు చేరుకుని నినాదాలు చేశారు. ఈ సమయంలో వైసీపీ కార్యకర్త వెనక నుండి చెప్పులు విసిరారు. కార్యకర్తలకు అన్యాయం చేసారని, పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని దూరం పెట్టారంటూ వారు మంత్రికి వివరించేందుకు ప్రయత్నించారు. ఇరు వర్గాల పోటా పోటిగా మంత్రిపై దూసుకెళ్లడంతో మంత్రి ఆగ్రహం వ్యక్తం చేసి సమావేశానికి బయలు దేరారు. కాన్వాయ్ వెళుతున్న సమయంలో మరో కార్యకర్త చెప్పు చూపించి తన నిరసనను వ్యక్తం చేశారు.

## 22నుంచి తిరుమల ఆలయంలో అధ్యయనోత్సవాలు

**తిరుమల,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల22వతేదీ నుంచి 2023జనవరి 15వరకు అధ్యయనోత్సవాలు జరగనున్నాయి. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11రోజులు ముందుగా తిరుమలేశుని సన్నిధిలోదివ్యప్రబంధ అధ్యయంగా పిలిచే ఈ అధ్యయనోత్సవం ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా వైష్ణవ జియ్యంగార్లు స్వామివారి ప్రాశస్త్యంపై 12మంది ఆళ్వారులు రచించిన దివ్యప్రబంధ పాశురాలను గోష్టి గానం చేస్తారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలోని 4వేల పాశురాలను 25రోజులు ఆలయంలోని రంగనాయకుల మండపంలో వైష్ణవులు పారాయణం చేస్తారు. తొలి 11రోజులు పగల్‌పత్తుఅని, మిగిలిన 10 రోజులను రాపత్తు అని వ్యవహరిస్తారు. 22వరోజున కణ్ణినున్ శిరుత్తాంబు, 23వరోజున రామానుజనూత్రాందాది, 24వరోజున వరాహస్వామివారి దివ్యసాత్తుమొర, 25వరోజున అధ్యయనోత్సవాలు పూర్తవుతాయి.

# రెండేళ్ల తరువాత గౌరమ్మ గ్రామోత్సవం

**శ్రీకాళహస్తి,డిసెంబరు 17 ప్రభాతవార్త:** దక్షిణకైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెల నెలా ఓ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ధనుర్మాసం నెల రోజుల పాటు గొబ్బెమ్మను గ్రామోత్సవం నిర్వహించటం ఆనవాయితి. రెండేళ్ళపాటు కోవిడ్ నిబంధనలతో ఊరేగింపు నిర్వహించలేదు. ఈ నేపథ్యంలో శనివారం ధనుర్మాసం సందర్భంగా అమ్మ వారు గొబ్బెమ్మగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. అలంకార మండపంలో దేవేరిని కన్నుల పండువగా అలంకరించి బోయిలు మోసుకుంటూ శివయ్య మండపం నుంచి రాజగోపురం గుండా వాహనాల మండపం వద్దకు చేర్చారు. అక్కడ నుంచి వాహనంపై అమ్మవారిని గ్రామోత్సవం నిర్వహించారు. రెండేళ్ల తరువాత గొబ్బెమ్మ పట్టణంలో గ్రామోత్సవం రావటంతో ఇం టింటా నాలుగుమాడావీధుల్లో అమ్మవారికి హారతులందించి మొక్కులు తీర్చు కున్నారు.ఉత్సవంతోపాటు ఆలయానికిచెందిన ఇన్స్‌పెక్టర్లు హాజరయ్యారు.



ధనుర్మాసం సందర్భంగా పట్టణంలో ఊరేగుతున్న అమ్మవారు

**ముక్కంటీశుని దర్శన వేళలివే:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా దర్శన వేళలు మార్పు చేసినట్లు ఇఓ వికె సాగర్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17 నుంచి వచ్చే నెల 14 వరకు దర్శన వేళలను ఉత్సవాల వివరాల్ని ఆయన ప్రకటించారు. నెల రోజుల పాటు దర్శన వేళలకు సంబంధించి వివరిస్తూ వేకువ జాము 3గంటలకు పురవీదుల్లో జేగంట పంపుట. 4గంటలకు మంగళవా యిద్యాలు,, 4.15 గంటలకు తిరుమంజనం 4.30గంటలకు గోపూజ, పళ్ళియార, తేవారం ఉంది. 5గంటలకు ప్రథమ కాలభికంసేవలుండవు) 6గంటలకు ద్వితీయకాలాభికం(సేవల్లేదు), 7గంటలకు పరివార దేవతలకు నైవేద్యం, 7.30గంటలకు గొబ్బి ఉత్సవం, 10.30 గంటలకు ఉచ్చికాల అబిషేకం, సాయంత్రం 5గంటలకు ప్రదో కాలాభికేం,రాత్రి మంగళవారం, బుధవారం, గురువారం రాత్రి 8.30 గంటలకు పళ్ళియార, శుక్ర,శని,ఆది,సోమవారం రాత్రి 9గంటలకు పళ్ళియార కార్యక్రమాలు ఉంటాయని వివరించారు.

## 19న జైహో రాష్ట్ర సమ్మేళనం!

### హిందూ ముస్లిం ఐక్యతకై సమైక్యతా ప్రదర్శన: లోక్‌నాథ్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,డిసెంబర్ 17 ప్రభాతవార్త:** ఈనెల 19వ తేదీ సోమవారం నాయుడుపేటలో రెండు వేల మందితో జైహో రాష్ట్ర స్థాయి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు జైహో భారత్ జాతీయ కార్యదర్శి లోక్‌నాథ్ తెలిపారు.శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో కార్యక్రమానికి చెందిన కరపత్రాలను జైహో భారత్ ప్రతినిధులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హిందూ-ముస్లిం ఐక్యత కోసం,దేశం కోసం ప్రాణాలర్పించిన వీరుల స్ఫూర్తిని,త్యాగాలను నేటి తరానికి పరిచయం చేస్తూ అన్ని రకాల మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాటం చేయడమే జైహో ఉద్యమం ప్రధాన లక్ష్యమని జైభారత్ జాతీయ కార్యదర్శి లోక్‌నాథ్ స్పష్టం చేశారు.ఆ రోజున ఉదయం 10 గంటలకు గంధీబొమ్మ సెంటర్ నుండి అన్ని మతాలకు చెందిన దేశ భక్తులతో కలిసి సమైక్యతా ప్రదర్శన ర్యాలీ ఉంటుందన్నారు.తరువాత మధ్యాహ్నం 2 గంటలకు అన్ని రాష్ట్రాల నుండి వచ్చిన జైభారత్ ప్రతినిధులతో మహాసభ నిర్వహిస్తామన్నారు.దేశం కోసం ప్రాణాలర్పించిన వీరులు అష్ఫక్,బిస్మిల్‌లను ఉరితీసిన దినం డిసెంబర్ 19 కాబట్టి,ఆ తేదీ నుండి జనవరి 30 వరకు హిందు-ముస్లిం సమైక్యతా దినాలుగా పాటిస్తూ,రెండు తెలుగు రాష్ట్రాల్లో సభలు,సమైక్యతా సమావేశాలు,ర్యాలీలు నిర్వహిస్తున్నామని చెప్పారు.జైహో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి త్రిమూర్తులు మాట్లాడుతూ హిందూ-ముస్లిం ఐక్యతకై రెండు తెలుగు రాష్ట్రాల్లో జరగనున్న ఈ ఐక్యతా దినాల్లో ప్రజలందకూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఐక్యత కోసం,దేశం కోసం ప్రాణాలర్పించిన గాంధీజీ,గఫార్ ఖాన్,షోయబుల్లాఖాన్,బిబి అంతుస్సలాం,ఉద్దంసింగ్,స్వామి వివేకానందలు హిందూ-ముస్లిం ఐక్యతకోసం కృషి చేశారన్నారు.మతం వేరు మతోన్మాదం వేరు కాబట్టి..ఆ మతోన్మాదాన్ని దేశంనుండి తరిమివేయడానికి అం దరూ ముందుకు వచ్చి ఈమహాసభను జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జైభారత్ జాతీయకార్యదర్శి సత్యనారాయణగోల,రాష్ట్ర నాయకుడు రాఘవదాస్ పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న జైభారత్ జాతీయ కార్యదర్శి లోక్‌నాథ్

# జాతీయ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు

## రవాణాశాఖ తనిఖీ కేంద్రం సమీపంలో రోడ్డు ప్రమాదం: పులికాట్ జాలరి మృతి

**తడ, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** తడ మండలం భీములవారిపాలెం వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కె.కుప్పన్ (50) అనే పులికాట్ జాలరి మృతిచెందాడు. ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన రవాణా శాఖ తనిఖీ కేంద్రం సమీపంలోనే ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. కారూరు పంచాయతీ పరిధిలోని బాలకృష్ణాపురం కుప్పానికి చెందిన జాలరి రోడ్డు దాటుతుండగా, చెన్నై నుంచి తడ వైపు వేగంగా వస్తున్న కారు ఢీకొనడంతో కుప్పన్ అక్కడికక్కడే మృతిచెందాడు. తడ ఎస్ఐ జెపి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలావుంటే ఇటీవల జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పలువురి ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా వేగనియంత్రణలో రవాణా శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. సూళ్లూరుపేట ఎంవిఐ కార్యాలయం పరిధిలో జాతీయ రహదారి ఎక్కువగా ఉంది. తడ, సూళ్లూరుపేట, దొరవారిసత్రం, నాయుడుపేట, ఓజిలి మండలాలతో పాటు పెళ్లకూరు, చిట్టమూరు మండలాలను కూడా సూళ్లూరుపేట రవాణా శాఖ కార్యాలయం కిందికి చేర్చారు. అయితే ఈ పరిధిలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ఏ ఒక్క సంఘటనలోనూ రవాణా శాఖ అధికారులు తగిన విచారణ చేపట్టడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో వాహనాల రాకపోకలు ఎక్కువయ్యాయని, వేగనియంత్రణ లేకుండా వాహనాలు నడపడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు అంటున్నారు. శుక్రవారం రాత్రి బాలకృష్ణాపురం జాలరి మృతిచెందగా అంతకుముందు ఈ నెల 13న తడ మండలం రామాపురం వద్ద గున్ని వెంకటేష్ (44)ను లారీ ఢీకొనడంతో జాతీయ రహదారిపైనే తల మీద బలమైన దెబ్బలు తగిలి మృతిచెందాడు. ఈ నెల 10న తడ మండలం కాదలూరుకు చెందిన ఐ.శ్రీనివాసులు (52) మోటార్‌సైకిల్‌పై వెళుతూ అక్కడికి దగ్గరలోని సూళ్లూరుపేట మలుపు వద్ద కారు ఢీకొని దుర్మరణం చెందాడు. ఈ నెల 1న కొండూరు పంచాయతీ పరిధిలోని పులివేంద్ర వద్ద అదే గ్రామానికి చెందిన మర్రి మస్తాన్ (55) కంటైనర్ లారీ ఢీకొని మృతిచెందాడు. తాజా సంఘటనలో శనివారం ఉదయం సూళ్లూరుపేట వట్రపాలెం సమీపంలో ట్రాక్టర్ బోల్తాపడి చిట్టమూరు మండలానికి చెందిన నాగమ్మ అనే మహిళ మృతిచెందడంతో పాటు పలువురు గాయపడ్డారు. ఈమధ్యమంచు ప్రభావంతో పాటు వాహనాలు నడిపే యువకులు గంజాయికిబానిసలు కావడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగు తున్నాయని కొందరు అంటున్నారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రహదా రులపై తనిఖీలు చేయడం మరిచిపోయారని, వారు వేరే విధుల్లో ఉంటున్నారు తప్ప రోడ్డు ప్రమాదాలనివారణ వైపుకన్నెత్తి చూడటం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## తిరుమల పెద్దజీయర్‌మఠంలో తిరుప్పావై పారాయణం

**తిరుమల,డిసెంబర్ 17 ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసం ఆరంభ సందర్భంగా కలియుగవైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామికి శనివారం తెల్లవారుజామున తిరుప్పావై ప్రవచనాలు అరంభమయ్యాయి. నెలరోజులపాటు 2023 జనవరి 14వరకు తిరుప్పావైప్రవచనాలు ఆలయంలో పఠిస్తారు. నెలరోజులు ఏకంగా తెల్లవారుజామున ఆలయంలో గోదాదేవి రచించిన తిరుప్పావై ప్రవచనాలతోనే గోవిందుడిని ఆలయ అర్చకులు, పరిచారికలు మేల్కొలుపుతారు. రోజుకో పాశురం వంతున 30 రోజులు పాటు ఈ పాశురాల పఠిస్తూ మేల్కొలుపుతారు. తిరుమలలోని పెద్దజీయర్ మఠంలో తిరుప్పావై పారాయణం శనివారం ప్రారంభమైంది. ఉదయం 7గంటల నుంచి 8గంటలవరకు ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి ,జీయర్లు పాల్గొని గోదాదేవి తిరుప్పావై మొదటి భాగం ప్రవచనం చేశారు.



# కొత్త రేషన్ కార్డులకు మోక్షం ఎప్పుడో?

రేషన్ కార్డులకు సంబంధించి కేంద్ర మార్గదర్శకాలతో పాటు సుప్రీంకోర్టు ఆదేశాలు సైతం ఉన్నాయి. కానీ వాటి విషయంలో ప్రభుత్వం అశ్రద్ధ చూపి స్తుంది. ఇలాంటి పరిస్థితులు అర్హులైన వారిని రేషన్ ఇవ్వకపోవడంతో దారిద్య్ర రేఖకు దిగువన ఉన్న వారి పరిస్థితి దయనీయంగా మారుతుంది. వారి స్థితిగతులు మారుస్తామంటూ ఆర్భాటపు ప్రకటనలు తప్ప,ఆచరణలో మాత్రం శూన్యం. సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్న రేషన్ కార్డులకు ఎప్పుడు మోక్షం వస్తుందో వేచిచూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తే రాష్ట్రవ్యాప్తంగా బిపిఎల్ లబ్దిదారుల సంఖ్య రెండు కోట్లకు చేరే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో 564480 అంత్యోదయ అన్న యోజన కార్డులు ఉండగా, దీని ద్వారా 15,32,456 మంది లబ్దిపొందుతున్నారు.



అదేవిధంగా ఆహార భద్రత కార్డులు 53,92,958 కార్డుల ద్వారా 1,91,29,691 మంది లబ్ది పొందుతున్నారు. ఈ సంఖ్య కొత్త కార్డుల జారీ ద్వారా రెండుకోట్లు దాటే అవకాశం ఉంది. ఈ కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని సూచించింది. ఈక్రమంలో ఆధార్ నెంబర్ లేని వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీరందరికి సరిపడ బియ్యాన్ని ప్రభుత్వమే సేకరించి ఇస్తుంది. కేంద్రం ఐదు కిలోల బియ్యం ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం దానికి మరోక కిలో కలిపి మొత్తం ఆరు కిలోల బియ్యాన్ని అందిస్తుంది. ఈ బియ్యాన్ని కూడా రూ.1కిలో చొప్పున అందిస్తున్నారు. కోవిడ్ సమయంలో ఈ బియ్యాన్ని అందరికి ఉచితంగా అందించింది.

**తిరుమలరావు**

రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులకు మోక్షం రావడం లేదు. ఎన్నికలు వస్తున్నాయంటే చాలు రేషన్ కార్డులు ఇస్తున్నామంటూ హాల్‌చల్ చేయడం తప్ప ఒరిగేది ఏమి కనిపించడం లేదు. రేషన్ కార్డులకు అర్హులైన వారు చాలా మంది ఉన్నారు. కానీ వారికి రేషన్ కార్డులు అందడం లేదు. అదేవిధంగా గతంలో రద్దయిన వాటిని పునరుద్ధరణ చేయాల్సి ఉండగా, అదీ కనిపించడం లేదు. రద్దయిన రేషన్ కార్డులతో పాటు, అర్హులకు రేషన్ కార్డులను అందిస్తామంటూ ప్రజాప్రతినిధులు ఆర్భాటంగా ప్రకటనలు జారీచేస్తున్నారే ఉన్నారు. కానీ ఒక్క అడుగు ముందుకు, పది అడుగులు వెనక్కు అన్నరీతిలో కార్డుల ప్రక్రియ సాగుతున్నాయి. హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలో రేషన్ కార్డులకు సంబంధించి హాల్‌చల్ చేశారు. ఆ తరువాత ఆ సంగతే మరిచి పోయారు. రేషన్ కార్డులను జారీ చేస్తున్నామంటూ క్షేత్ర స్థాయిలో సర్వేలను సైతం నిర్వహించారు. కానీ కార్డులు ఇచ్చింది 10శాతానికి మించి లేకపోవడం గమనార్హం. 2014 లో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ నుంచి సుమారు 22 లక్షల రేషన్‌కార్డులను రద్దు చేసింది. దీనిపై సుప్రీంకోర్టులో పిల్ దాఖలు అయింది. దీనిపై విచారణ నిర్వహించిన సుప్రీంకోర్టు ప్రభుత్వం నుంచి వివరణ కోరింది. సుమారు 22 లక్షల మంది రేషన్ కార్డులను తొలగించడం మంచిది కాదు, దీనిపై సమగ్ర విచారణ నిర్వహించి అర్హులకు కార్డులు ఇవ్వాలని ఆదేశించింది. అయితే తెలంగాణ ప్రభుత్వం మాత్రం 2016నాటి కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా 17 అంశాల్లో పరిశీలన జరిపి, నోటీసులు నోటీసులు ఇచ్చినట్లు తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది. కొందరు రేషన్ డీలర్ల వద్ద 200 నుంచి 300 కార్డులు ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా తొలగించడం సమంజసం కాదని సూచించింది. కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో సర్వే చేసి, అర్హులను గురించి, రీ వెరిఫికేషన్ చేయాలని ఆదేశించింది. ఆ తరువాత ఉప ఎన్నికలు రావడంతో ప్రభుత్వం రేషన్‌కార్డులకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేసింది. ఈక్రమంలో అర్హులైన వారిని గుర్తించాలని జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులకు సూచించింది. అధికారులు జారీ చేసిన నోటిఫికేషన్ సర్వే అంతా పూర్తి చేశారు. కానీ ఫలితం లేదు. ఇప్పటి వరకు దాదాపు 22లక్షల పాత రేషన్ కార్డులతో పాటు మరో 10లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న వారు ఎదురు చూస్తున్నారు. కొత్త రేషన్‌కార్డుల జారీ అటుంచి పాత రేషన్




కార్డులలో మార్పులు, చేర్పుల విషయంలో సైతం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నాయి. రేషన్‌కార్డు మార్పుకోసం పోతే రేషన్‌కార్డు ఉంటుందా? పోతుందా అన్న అనుమానం ప్రజలను వెంటాడుతుంది. రేషన్ కార్డుకు సంబంధించి మార్పులు కొత్తగా పెళ్లయిన వారు వారి భార్య పేరుగానీ, పిల్లల పేర్లు గానీ చేర్చాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. రేషన్ కార్డులో మార్పు కావాలంటూ దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య మూడు నుంచి నాలుగు లక్షల వరకు ఉంది. నగరంలోని ఒక్క జిల్లాలో 11 వేల నుంచి 15వేల వరకు దరఖాస్తులు ఉన్నాయి. మరోవైపు రేషన్‌కార్డులకు అర్హులైన వారికి అందివ్వాలంటూ సుప్రీంకోర్టు పలుసూచించింది. అయినప్పటికీ తెలంగాణలో మాత్రం రేషన్‌కార్డుల ప్రక్రియ సజావుగా సాగిన దాఖలాలులేవు రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకుని సంవత్సరాల తరబడి లక్షలాది మందిఎదురు చూస్తున్నారు. ఈ కార్డులకు ఎప్పుడు మోక్షం కలుగుతుందో తెలియడం లేదు. ఉప ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం మరిచిపోవడం ఆనవాయితీగా మారింది. లక్షలాది మంది అర్హులైన వారు ఉన్నప్పటికీ వారికి రేషన్ అందడం లేదు. రేషన్ కార్డులు లేకపోవడంతో ప్రధానంగా ప్రభుత్వం అందించే వివిధ రకాల ప్రయోజనాలను అందుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. రేషన్ దుకాణాల అందించే రేషన్ అందడం లేదు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఫలితం అందడం లేదు. అనర్హులు ఉన్నారని తీసేసిన కార్డులతో కొత్తగా ఎంతోమంది దరఖాస్తులు చేసుకున్నారు. వారికి కూడా రేషన్ కార్డులు ఇప్పటి వరకు అందలేదు. రేషన్ కార్డులు లేకపోవడంతో కోవిడ్ సమయంలో చాలా మంది నిరుపేదలకు ఇబ్బందులు అందలేదు. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అందించిన వివిధ పథకాలను అందుకోలేకపోయారు. రేషన్ దుకాణాలలో ప్రభుత్వం అందిస్తున్న బియ్యం, ఇతర రేషన్ తీసుకోవడంలో విఫలమవుతున్నారు. మరోవైపు ఎన్నికల సీజన్‌లో హల్ చేయడం ఆ తరువాత రేషన్‌కార్డుల మరిచిపోవడం ఆనవాయితీగా మారింది. రేషన్ కార్డులకు సంబంధించి కేంద్ర మార్గదర్శకాలతో పాటు సుప్రీంకోర్టు ఆదేశాలు సైతం ఉన్నాయి. కానీ వాటి విషయంలో ప్రభుత్వం అశ్రద్ధ చూపిస్తుంది. ఇలాంటి పరిస్థితులు అర్హులైన వారిని రేషన్ ఇవ్వకపోవడంతో దారిద్య్ర రేఖకు దిగువన ఉన్న వారి పరిస్థితి దయనీయంగా మారుతుంది. వారి స్థితిగతులు మారుస్తామంటూ ఆర్భాటపు ప్రకటనలు తప్ప, ఆచరణలో మాత్రం శూన్యం. సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్న రేషన్ కార్డులకు ఎప్పుడు మోక్షం వస్తుందో వేచిచూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తే రాష్ట్రవ్యాప్తంగా బిపిఎల్ లబ్దిదారుల సంఖ్య రెండు కోట్లకు చేరే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో 564480 అంత్యోదయ అన్న యోజన కార్డులు ఉండగా, దీని ద్వారా 15,32,456 మంది లబ్ధిపొందుతున్నారు. అదేవిధంగా ఆహార భద్రత కార్డులు 53,92,958 కార్డుల ద్వారా 1,91,29,691 మంది లబ్ధి పొందుతున్నారు. ఈ సంఖ్య కొత్తకార్డుల జారీ ద్వారా రెండుకోట్లు దాటే అవకాశం ఉంది. ఈ కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని సూచించింది. ఈక్రమంలో ఆధార్ నెంబర్ లేని వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీరందరికి సరిపడ బియ్యాన్ని ప్రభుత్వమే సేకరించి ఇస్తుంది. కేంద్రం ఐదు కిలోల బియ్యం ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం దానికి మరోక కిలో కలిపి మొత్తం ఆరు కిలోల బియ్యాన్ని అందిస్తుంది. ఈ బియ్యాన్ని కూడా రూ.1కిలో చొప్పున అందిస్తున్నారు. కోవిడ్ సమయంలో ఈ బియ్యాన్ని అందరికి ఉచితంగా అందించింది.

హిమాచల్‌ప్రదేశ్

# కత్తిమీద సాము!

**ఎ.వి.వి ప్రసాద్**

చాలా కష్టపడి ఒక రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా, కాంగ్రెస్‌కు కష్టాలు తప్పే పరిస్థితి కనిపించడం లేదు. హిమాచల్ ప్రదేశ్‌లో బిజెపి అధికారంలో కొనసాగుతుందా? లేక రాష్ట్ర సంప్రదాయం ప్రకారం ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందా? అనే ప్రశ్నలకు ఎన్నికల ముందు ఎలాంటి సమాధానం వచ్చినా, ఫలితాల్లో కాంగ్రెస్‌కు అనుకూలత లభించడంతో ఓటర్లు సంప్రదాయాన్నే కొనసాగించారన్నది తేలిపోయింది. అయితే అందివచ్చిన అవకాశాన్ని కాంగ్రెస్ సమర్థవంతంగా ఉపయోగించుకోగలదా? అనే సందేహమే ఇప్పుడు అందరిలో కలుగుతోంది. ఎందుకంటే ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రి ప్రమాణం చేసి, కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వారం రోజులు గడుస్తున్నా మిగిలిన మంత్రిమండలిని ఏర్పాటు చేయడంలో ఇంకా సందిగ్ధ వాతావరణమే నెలకొని ఉంది. కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకొనడంలో ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులను ఎదుర్కొనవలసి వచ్చిందో, అదే మళ్లీ మంత్రిమండలి ఏర్పాటులో కూడా కనిపిస్తోంది. ప్రతిభాసింగ్, ముఖేష్‌సింగ్, సుఖ్వీందర్ సింగ్ సుఖు ప్రధానంగా ముఖ్యమంత్రి పదవికోసం పోటీపడ్డారు. మరోఇద్దరు కూడా రేసులోకి రావడానికి ప్రయత్నించారుగానీ ప్రధానంగా ఆ ముగ్గురి మధ్యనే పోటీనడిచింది. అయితే ప్రియాంక గాంధీ జోక్యంచేసుకొని పార్టీలో వర్గపోరు పెల్లుబుకకుండా జాగ్రత్తపడడంతో సిఎం అభ్యర్థి సమస్య పరిష్కారమైందిగానీ లేకుంటే ముఖ్యమంత్రిఎంపిక కూడా మరింత ఆలస్యం జరిగిఉండేది.పార్టీ విజయం సాధించినా, ప్రధాన నేతలు పలువురు పరాజయం పాలవడంతో నాయకత్వ సమస్యను ఆరంభంలోనే ఎదుర్కోవలసి వచ్చింది. అయితే నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన సుఖ్వీందర్ సింగ్‌కే మెజారిటీ సభ్యుల మద్దతు లభించడంతో పార్టీ అధిష్ఠానం ఆయనకే సిఎం అవకాశం ఇచ్చింది. హిమాచల్‌లో కాంగ్రెస్ అంటేనే వీరభద్రసింగ్‌గా చలామణి అయిన రోజులనుండిచాలా ముందుకు రావడం కూడా ఈ ఎన్నికలతో జరిగిందని చెప్పవచ్చు. పిసిసి చీఫ్‌గా ఉన్న ప్రతిభాసింగ్ సిఎం పదవిని ఆశించడమేగాక, నేరుగా వెళ్లి సోనియా గాంధీతో మాట్లాడి వచ్చారు. తనకు కాకపోతే, కుమారుడు విక్రమాదిత్యకైనా కేబినెట్‌లో స్థానం కల్పించాలని పట్టుపట్టారు. అయితే ఆమెని ఒప్పించడంలో కూడా ప్రియాంక గాంధి కీలకపాత్ర వహించడంతో సమస్య తుఫానుగా మారకుండా సద్దుమణిగింది. గత ఆదివారం( 11, డిసెంబరు) సుఖ్వీందర్ ప్రమాణ కార్యక్రమానికి ప్రతిభాసింగ్ హాజరు కాకపోవచ్చనే అంతా భావించారు. కానీ ఆమెను కార్యక్రమానికి రప్పించడంలో కూడా ప్రియాంకే చొరవ తీసుకొని ఒప్పించారు.గతంలో ఆరుసార్లు సిఎం పదవి అలంకరించిన వీరభద్ర సింగ్‌కు భార్య గానే గాక ఎంపిగా కూడా ప్రతిభా సింగ్‌కు పార్టీలో తగిన పట్టుఉంది. ఒక్క సారైనా సిఎం అవ్వాలనే ఆశతో ఈసారి పార్టీ నెగ్గడంతో ఆమె చాలాగట్టిగా ప్రయత్నించారు. ఆ అవకాశం జారిపోవడంతో, ఇప్పుడు తమ కుమారుడు విక్రమాదిత్యకు మంత్రిపదవి కోసం ఆమె ప్రయత్నిస్తున్నారు. ప్రియాంక నుంచి తగిన హామీ లభించినట్లుగానే తెలుస్తోందిగానీ, ఆమె మరికొన్ని డిమాండ్ల విషయంలో పార్టీ అధిష్ఠానం తేల్చకపోవడంతో మంత్రిమండలి ఏర్పాటుజాప్యానికి అది కూడా ఒకారణమని కూడా పరిశీలకులు భావిస్తున్నారు. విక్రమాదిత్యతోపాటు తన వర్గానికి చెందిన మరో నలుగురు ఎమ్మెల్యేలకు మంత్రిపదవులివ్వాలని కూడా ఆమె డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది.అయితే పార్టీ అధిష్ఠానంఅందుకు సుముఖంగా లేదనీ,ఆమెనుఒప్పించడానికి ప్రయత్నిస్తున్నారనీ చెబుతున్నారు. ప్రతిభా సింగ్ గ్రూపుతోసర్దుకుపోవడం సుఖ్వీందర్‌కు ఇప్పుడు ప్రధాన సమస్య. ముఖ్యమంత్రి ఎంపిక సమయంలోనే ప్రతిభ మద్దతుదారులు పెద్ద ఎత్తున ఆందోళనలు జరిపారు.సిఎం పదవి తమకే దక్కాలనీ, తమ కుటుంబాన్ని పక్కన పెడితే ఉపద్రవమేనంటూ ప్రతిభ హెచ్చరిక కూడా చేశారు.కానీ పార్టీ అధిష్ఠానంమాత్రం రాజకుటుంబానికి చెందిన ప్రతిభాసింగ్‌కు గాక ఒక సాధారణ బస్‌డ్రైవర్ కుటుంబానికి చెందిన సుఖ్వీందర్‌ను సిఎం పదవికి ఎంపిక చేయడంతో అసమ్మతి జ్వాలలు మంత్రిమండలి ఏర్పడకుండానే వ్యాపించడం మొదలుపెట్టాయి.డిప్యూటీ సిఎంపదవి మరో ముఖ్య నేత ముఖేష్ అగ్నిహోత్రికి లభించడంతో విక్రమాదిత్యకు ఏపదవి ఇస్తారనే విషయంపైప్రస్తుతం తర్జనభర్జనలు జరుగుతున్నాయి.గెలిచిన 40మంది ఎమ్మెల్యేలలో 25మంది సుఖ్వీందర్‌కు మద్దతు పలుకగా,పదిమంది మద్దతు మాత్రమే ప్రతిభకు లభించింది. అయితే వీరభద్రసింగ్‌కు ఉన్న పెద్ద గ్రూపు మద్దతు ఆమెకే లభిస్తుండడంతో ఆమెనుంచి లేదా కుమారుని నుంచి గానీ ముందుముందు సుఖ్వీందర్‌కు సవాళ్లు ఎదురు కావచ్చనే అభిప్రాయమే వ్యక్తమవుతోంది. ఒక డిప్యూటీగా ముఖేష్‌ను నియమించినా, మరో డిప్యూటీగా విక్రమాదిత్యను నియమించే అవకాశం ఉన్నదనీ,ఆ విషయం తేలగానే మిగిలిన మంత్రులను కూడా భర్తీ చేయవచ్చనీ అంటున్నారు. ముఠాసంస్కృతిని ప్రోత్సహించకుండా అందరు నాయకులు,కార్యకర్తలతో కలిసి మెలసి పనిచేస్తారనే మంచిపేరు సుఖ్వీందర్‌కు ఉంది. అయితే పార్టీలో ఉన్న రెండుమూడు ప్రధాన గ్రూపులను ముఖ్యంగా ప్రతిభాసింగ్ గ్రూపును కలుపుకొని పోవడంపైనే ఆయన సామర్థ్యంఆధారపడి ఉంటుంది. దివంగత వీరభద్రసింగ్‌కు ప్రత్యర్థిగా నిలబడగలిగిన సామర్థ్యం సాధించినా,ఇప్పుడు అధికారంలోకి రావడం జరిగింది గనుక దానిని నిలబెట్టుకొనేందుకు చాలా సంయమనంతో ఆయన వ్యవహరించ వలసి ఉంటుంది.మంత్రిమండలి కూర్పులోఅది ప్రస్ఫుటమవుతుంది. కేబినెట్‌లో అసమతూకం కనిపిస్తే అది ఆయన పదవికి ప్రమాదం తెస్తుందనడంలో సందేహం లేదు. హిమాచల్ కాంగ్రెస్ రాజకీయాలు అటువంటివి మరి.



సుఖ్వీందర్ సింగ్

చైనా

# ఈశాన్య భారత్‌పై 'డ్రాగన్' ఫోకస్!

**గన్ని మోహన్**

సరిహద్దుల దురాక్రమణ చైనాకు కొత్తేమీ కాదు. కేవలం భారత్‌పైనే కాకుండా అటుపక్క నేపాల్, మరోపక్క ఏకంగా దేశాలే తమ భూభాగంలో అంతర్భాగమని చెపుతున్న చైనా తాజాగా అరుణాచల్‌ప్రదేశ్‌పై కన్నేసింది. ఇందుకు ఈశాన్య రాష్ట్రంలోని అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని వాస్తవాధీన రేఖకు సమీపంలోనే ఉన్న తవాంగ్ సెక్టార్‌ను ఎంపిక చేసుకుంది. ఈ ప్రాంతంపై పట్టుసాధించడం ద్వారా చైనా భారత్‌లోకి సులువుగా ప్రవేశించవచ్చన్న కుట్రతోనే ఏకంగా 300 మందికిపైగా సైనికులను భారత భూభాగంలో చొంబాట్లను ప్రోత్సహించింది. అయితే డ్రాగన్‌సైనికులు ముళ్లకంచెతో ఉన్న కర్రలు, ఇనుపరాడ్లతో వచ్చినా భారత సైన్యాన్ని తక్కువగా అంచనావేయడం వారి పొరపాటయింది. మూకుమ్మడిగా వచ్చినా, గ్రూపులుగా వచ్చినా కంచెను నిర్మించి అప్పటికప్పుడు వారిని సాహసోపేతంగా ప్రతిఘటించడంతో తోకముడిచింది. 2020 నుంచి అటుసిక్కిం, ఇటు అరుణాచల్‌ప్రదేశ్, భారత్ భూటాన్ సరిహద్దుల్లోను, సిలిగురి మీదుగా భారత్‌లోకి ప్రవేశించేందుకు అనువైన మార్గాలను చైనా ఎప్పటికప్పుడు గుర్తించి మ్యాపింగ్‌చేసుకుంటూ ముందుకువస్తోంది. ఇందుకుకారణం తనవద్ద భారీ ఎత్తున ఆయుధ సంపదకలిగి ఉండటమే. సరిహద్దుల్లో మౌలికవసరులు పెంచుకుంటున్న చైనా ఇపుడు గ్రామాలకు గ్రామాలే నిర్మిస్తోంది. భారత్‌లోని ఉత్తరాఖండ్, సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్‌ల వెంబడి గ్రామాలు నిర్మిస్తోంది. చుంబీ లోయప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని తన కార్యకలాపాలు సాగిస్తోంది. ఈ లోయ ప్రాంతం సిలిగురి కారిడార్‌కు అత్యంత కీలకమైనదనే చెప్పాలి. వీటికితోడు ఆయుధ సంపత్తిని డంప్‌చేయడం, రోడ్లు, విద్యుత్, రైలు, వాయుసేనకు వీలైన మార్గాలు ఏర్పాటు చేయడం వంటివి వేగంగా పూర్తి చేస్తోంది.వీటన్నింటినీ చూస్తుంటే చైనాకు యుద్ధకాంక్ష పెరుగుతోందని సూచిస్తోంది. చుంబీ లోయలోని పాంగ్డా ప్రాం తంలో గ్యియావోకాంగ్ అనే గ్రామం ఏర్పాటయింది. మరో రెండు క్లస్టర్లు కొత్తగా నిర్మిస్తోంది. మరింతగా ముందుకు ఆక్రమించుకుంటూ వచ్చి సరిహద్దులు చెరిపేయడమే లక్ష్యంగా పని చేస్తోంది. వీటికంతటికీ కారణం చైనా సరిహద్దు సుమారు నాలుగువేల కిలోమీటర్ల వెంబడి ఖచ్చితమైన గుర్తింపు లేకపోవడమేనని తెలుస్తోంది. ఎవరికి వారు మాదంటే మాదంటూ దొరికినంత ఆక్రమిస్తున్నారు. ఇందులో చైనాదే పైచేయిగా ఉందని చెప్పక తప్పదు. ఇపుడు ఈకొత్తగా నిర్మిస్తున్న గ్రామాల్లో వాహనాలు రాకపోకలు రద్దీపెరిగింది. ఈ క్లస్టర్‌ను సత్వరమే ఆక్రమిం చేస్తుందని భారత్ నిఘా వర్గాలు చెపుతున్నాయి. శాటిలైట్ చిత్రాలు కూడా భారత్‌కు అందినా దౌత్యపరంగా పరిష్కరించుకునేందుకు భారత్ మొగ్గు చూపిస్తోంది. సరిహద్దుకు సమీపంలో ఏడుకిలో మీటర్ల దూరంలో బుమ్‌లా ప్రాంతం వద్దరోడ్డును కూడా చైనాసిబ్బంది చదునుచేయడంకనిపించింది. అదేవిధంగా ఉత్తరాఖండ్‌లో కూడా చైనా ఇదేవిధంగా రెండు గ్రామాలను ఏర్పాటు చేసింది. చురూప్ ప్రాంతంలో వాస్తవాధీనరేఖకు 11కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి.ఇవి ఇపుడు పూర్తయ్యేదశలో ఉన్నాయి.మరో మోడల్ గ్రామాన్ని 35నుంచి 36 చిన్నచిన్న కుగ్రామాలను ఒకటిచేసి నిర్మిస్తోంది.వాటిని క్యాంగ్జేప్రాంతంలో నిర్మిస్తోంది.వాస్తవాధీనరేఖకు 52 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రాంతం ఉంది.ఈ వారంలో ఘర్షణ జరిగిన యాంగ్‌త్సే ప్రాంతానికి అత్యంత చేరువగా ఈ చైనా బేస్ ఏర్పాటుచేయడం కేవలం కవ్వింపు చర్యల కోసమేనని తెలుస్తోంది.వాస్తవా ధీనరేఖ వెంబడి ఇపుడు 628 గ్రామాలున్నాయి. ఈ గ్రామాల భూభాగాన్ని ఆక్రమిం చుకోడానికే చైనా తన సరిహద్దు వెంబడి కుట్రలుచేస్తోంది. ఇటీవలికాలంలో పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ భారీసంఖ్యలో ఇక్కడ సైనికులను మోహరించింది. త్సేథాంగ్ స్థావరం వదనద సైనిక కదలికలు పెరిగాయి. టిబెట్‌లోని లాసాప్రాంతానికి 150 కిలోమీటర్ల దూరంలో మొత్తం సైనికబలగాలను డ్రాగన్ మోహరించిందని భారత నిఘావర్గాలు కేంద్రానికి నివేదిక కూడాఅందించాయి. ఈప్రాంతం అరుణాచల్ ప్రదేశ్ వాస్తవాధీనరేఖకు అభిముఖంగా ఉంటుంది. ఈప్రాంతంలోని ఆర్మీ4కార్ప్స్‌కు అభిముఖంగా ఉంటున్నది.పాంగ్తా ఎయిర్‌ఫీల్డ్‌వద్ద టన్నెళ్లను కూడా నిర్మిస్తోంది.ఒక రైల్వేలైన్‌కూడా ఉందని సమాచారం. అరుణాచల్ కు తూర్పువైపు ఉన్న ప్రాంతంలో 160కిలోమీటర్ల దూరంలో ఈ రైల్వేలైను నిర్మిస్తోంది. అంతేకాకుండా రోడ్లను అప్‌గ్రేడ్ చేస్తోంది. సుబాన్‌సిరి ప్రాంతంకు చేరువగా అభిముఖంగా ఉన్న ప్రాంతంలో రోడ్ల నిర్మాణం కూడా ప్రారంభించింది.రోంగ్తోచులులోయలో కూడా కొత్తరోడ్లు శరవేగంగా నిర్మిస్తోంది. మొత్తం 3488 కిలోమీటర్ల వాస్తవాధీనరేఖ పశ్చిమం లడక్, మధ్యప్రాంతం హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, తూర్పు వైపు అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల వెంబడి ఉన్న ఈ సరిహద్దులను చెరిపేసి భూభాగాన్ని లాగేసుకునే కుట్రలనుభారత్ ధీరోధాత్తంగాఎదుర్కొనకపోతే అత్యంత సమీపంలోనే యుద్ధముప్పు ఉందని చెప్పవచ్చు. చైనా దుశ్చర్యలను గుర్తించిన భారత్ కూడా ఈప్రాంతంలో రోడ్లు, టన్నెళ్లు,గుహలు,భూగర్భంలో ఆయుధ నిల్వల గోదాములు నిర్మిస్తోంది. తొమ్మిది టన్నెళ్లు ఉన్నాయి.13వేల అడుగుల ఎత్తున ఉన్న కొండ ప్రాంతంలో 11టన్నెళ్ల నిర్మాణం నిర్మించే ప్రతిపాదనలు చేపట్టింది. రెండువేల కిలోమీటర్ల మేర అరుణాచల్ ఫ్రాంటియర్ హైవేను నిర్మిస్తోంది.మెక్‌మోహన్ లైన్‌కు సమాంతరంగా ఈ రోడ్డునిర్మిస్తారు. మాగో, తింగ్బు విజయనగర్ సరిహద్దు హైవేగా చెపుతున్న ఈ హైవే వ్యయం సుమారు40వేలకోట్లు. ఎంతగాచేసినా, ప్రతిఘటనలు తీవ్రస్థాయిలో ఉన్నా చైనా తన వక్రబుద్ధిని మార్చుకోదు. సరికదా యుద్ధంవైపే చకచకా వేస్తున్న అడుగులకు భారత్‌గుణపాఠం చెప్పకపోతే భవిష్యత్తులో ఈశాన్యభారత్‌కు కష్టకాలమేనని చెప్పకతప్పదు.●



ఇండో–చైనా సరిహద్దు

# కాంగ్రెస్‌కు గుజరాత్ చెబుతున్న గుణపాఠాలు!



మన్నారం నాగరాజు

భారతదేశ రాజకీయ చరిత్రలో ప్రధాన మంత్రి హోదాలో ఒక్కసారి కూడా ప్రెస్ కాన్ఫరెన్స్ కూడా నిర్వహించని నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది మన ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ మాత్రమే. ఈ విషయంపై ఆయన విమర్శకులు సైతం దెప్పిపొడుస్తారు. కానీ ఆయన మద్దతుదారులు మాత్రం ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోరు. ఎందుకంటే దాన్ని ఎత్తి చూపడంలో అపోజిషన్ పార్టీలు కూడా భారీ స్థాయిలో విఫలమయ్యాయని అర్థం అవుతున్నది. కనీసం ఒక్కసారి కూడా మీడియా ముందుకు వచ్చి ప్రశ్నలు ఎదుర్కొని వ్యక్తిని.... ప్రగతి చేస్తానని ఢిల్లీ ప్రయాణం ప్రారంభించిన వ్యక్తి నాయకత్వంలో బిజెపి అధికార విస్తరణ పెద్ద ఎత్తున కొనసాగడం కొంత ఆశ్చర్యకరమైన అంశమే. ఇటీవల వెలువడిన గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో నరేంద్రమోడీని ఖ్యాతిని మరింత పెంపొందించాయని చెప్పడంలో ఎటువంటి సంశయం అక్కర్లేదు.ఈ విషయంలో ప్రధానిని కొందరుగుజరాత్ సింహంగా చిత్రీకరించడం కూడా ప్రారంభించారు. గుజరాత్‌లోని మధ్యతరగతి ప్రజలు మోడీని సింహంగానే చూస్తున్నారు. ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ ఎలాంటి సవాళ్లు ఎదుర్కొంటున్నారన్న వంటి అంశాలు వారికి అక్కర్లేదు. ఇప్పటికీ మధ్యతరగతి ప్రజలు, పట్టణ ప్రాంతాల్లో మోడీకి మంచి ప్రజాదరణ ఉంది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం పార్టీది కాదు నరేంద్రమోడీదని అక్కడి జనం చెప్పుకుంటున్నారు మరి.ప్రధాన అపోజిషన్ పార్టీగా ఉన్న కాంగ్రెస్ పరిస్థితి ఏమైంది. ఎందుకంత దిగజారిపోయింది. హిమాచల్‌ప్రదేశ్‌లో చూపించిన తెగువ గుజరాత్‌లో గుర్తురాలేదా? గుర్తించాల్సిన అవసరం లేదని వదిలేశారా? తప్పు కేవలం ఆ పార్టీ అధినాయకత్వానిది మాత్రమే. గుజరాత్ ఎన్నికలు జోరుగా సాగుతున్న నేపథ్యంలో రాజకీయాలతో సంబంధం లేదని, దేశాన్ని కలిపేందుకు యాత్ర చేస్తున్నట్లు ఒక భారత్ జోడో యాత్రను చేస్తున్నారు. అసలు రాజకీయాలతో సంబంధం లేకుండా దేశాన్ని ఏమైనా చేయగలరా. అప్పటి స్వాతంత్ర్య ఉద్యమం కూడా రాజకీయాలతోనే వచ్చింది కదా. అంతదాకా ఎందుకు తెలంగాణ ఉద్యమం కూడా రాజకీయ నాయకులు ఏకమై చేస్తేనే కదా ఉవ్వెత్తున ఎగసి రాష్ట్రం ఏర్పడింది. మరి రాహుల్ గాంధీ ఏంటో రాజకీయాలతో సంబంధం లేకుండా దేశాన్ని కలుపుతానని అర్థం లేని వ్యాఖ్యలు చేయడం సగటు కాంగ్రెస్ కార్యకర్తకు కూడా సముచితంగా అనిపించడం లేదు. రాహుల్ గాంధీ మంచి వ్యక్తిగా ముద్ర ఉన్నప్పటికీ, రాజకీయాల్లో రాజకీయాలే చేయాలి. రాజకీయాలే మాట్లాడాలి. ఆ పని రాహుల్ చేయడం లేదు. అందుకే ఈ రోజు బిజెపి, ఇతర ప్రాంతీయ శక్తులు వారి పరిధికి మించి ఎదుగుతున్నాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల ఫలితాలు ఒక గుణపాఠం అవ్వాలి. అవుతాయని ఆశిద్దాం. ఇటీవల గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ రికార్డుస్థాయిలో విజయం సాధించింది. ఇలాంటి విషయాన్ని 1985లో మాధవ్‌సింగ్ సోలంకి నేతృత్వంలో కాంగ్రెస్ చూసింది. ఆనాడు పార్టీకి 149 సీట్లు వచ్చాయి. అప్పటికది చరిత్రాత్మక విజయం కాంగ్రెస్‌కి. ప్రస్తుతం కాంగ్రెస్ నాయకుడు మాధవ్‌సింగ్ సోలంకి రికార్డును బిజెపి బద్దలు కొట్టింది. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఇక్కడ మొదట్నుంచీ ఎలాంటి అనిశ్చితి రావడంలేదని పొలిటికల్ పండితులు చెబుతున్నారు. 1995 నుంచి గుజరాత్ ఎన్నికల్లో బిజెపి వరుసగా గెలుస్తూ వస్తోంది. అయితే కాంగ్రెస్ ఓటింగ్ శాతం కూడా 40కి అటూఇటూగా ఉండేది.కానీ, ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటింగ్ శాతం 27.3 శాతానికి పడిపోవడం గమనార్హం. మరోవైపు మొదటిసారి బరిలోకి దిగిన ఆమ్ ఆద్మీపార్టీ ఓటింగ్ శాతం 12.9 శాతం పొందగలిగింది. ఈ ఆమ్ ఆద్మీపార్టీ, కాంగ్రెస్ ఓటు బ్యాంకును దారుణంగా దెబ్బతీసిందని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. నేడు బిజెపి విజయంలో ఆప్ ప్రధాన పాత్ర పోషించిందని చెబుతున్నారు. 2017 గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఓటింగ్ శాతం 49.1. తాజాగా ఇది 53కు అటూఇటూగా ఉంది. గతసారి 49 శాతం ఓట్లతో



బిజెపి గెలుచుకొంది 99సీట్లు. కానీ ప్రస్తుతం 150కి పైగా సీట్లలో పార్టీ విజయం సాధించింది. మూడు శాతం ఓటింగ్ తేడాతో బిజెపి భారీ విజయం నమోదు చేసింది.మూడు శాతమేనా? గత అసెంబ్లీ ఎన్నికల్లో 41.4 శాతం ఓటింగ్‌తో 77 సీట్లను కాంగ్రెస్ గెలుచుకుంది. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ఓటింగ్ శాతం 27కు పడిపోయింది. ప్రస్తుతం కాంగ్రెస్ ఓటింగ్‌కు ఆప్ ఓటింగ్‌ను కూడా కలిపినా కూడా 2017లో కాంగ్రెస్ ఒక్కటే సంపాదించిన ఓటింగ్ శాతం కంటే తక్కువగా ఉంది. 2019లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడ 26 సీట్లనూ బిజెపి గెలుచుకుంది. అప్పుడు బిజెపి ఓటింగ్ శాతం 62.21.కాంగ్రెస్ 32.11 శాతం ఓట్లు సంపాదించినప్పటికీ, ఒక్కసీటు కూడా గెలుచుకోలేదు. ప్రస్తుతం మాత్రం కాంగ్రెస్ ఓటమిలో ఆప్‌దే ప్రధాన పాత్ర అని మరికొందరు రాజకీయ నిపుణులు కూడా విశ్లేషణలు చేస్తున్నారు.1995 నుంచి కాంగ్రెస్ ఓటింగ్ శాతం 40 శాతానికి అటూఇటూగా ఉంటూవస్తోంది. కానీ, ప్రస్తుతం ఇది 30 శాతం కంటే తక్కువకు పడిపోయింది. అంటే బిజెపి వ్యతిరేక ఓటు బ్యాంకుకు ఆప్ గండి కొట్టింది. అదే సమయంలో బిజెపి ఓటు బ్యాంకును కేజ్రీవాల్ చీల్చలేకపోయారు. కానీ ఇక్కడ ముఖ్యమైన విషయం ఏమిటంటే ఆమ్ ఆద్మీ రాష్ట్ర అధ్యక్షుడు గోపాల్ ఇటాలియా, పార్టీనాయకుడు అల్పేశ్ కతారియా గెలుస్తారని భావిం చాం. కానీ వారు గెలువలేదు. ఆమ్ ఆద్మీ నిజంగా బలమైనదైతే దాని నాయకుడు గెలవాలి కదా. మరోవైపు ప్రచారంలోనూ కాంగ్రెస్ నాయకులు పెద్దగా కనిపించలేదు. కేవలం బిజెపి, ఆప్ నాయకులే కనిపించారు. కాంగ్రెస్‌ను దెబ్బతీయడంలో కేజ్రీవాల్ విజయవంతం అయ్యారు. బిజెపిని మాత్రం ఆయన ఏమీ చేయ లేకపోయారు. గుజరాత్‌కు నరేంద్రమోడీకి విడదీయరాని అనుబంధం ఉంది. దాన్ని విడదీయడం అంత తేలిక కాదని చెబుతున్నారు. కానీ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉత్తరప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్‌కు వ్యతిరేకత భారత్‌లోని ఇతర రాష్ట్రాల కంటే ముందే వచ్చాయన్న విషయం మర్చిపోకూడదు. అపోషిజన్ పార్టీగా కాంగ్రెస్ ఆ దిశగాఎత్తులు వేయలేకపోయింది. సరైన పంథాలో ఆ పార్టీ వ్యూహాలు రచించి ఉంటేగెలుపు పెద్ద కష్టం కాకపోయేది. సరైన వ్యూహాలు రచిస్తే అధికార బిజెపిని దెబ్బకొట్టడం పెద్ద కష్టమేమీ కాదు. ఎందుకంటే బిజెపికి బలం, బలహీనత రెండూ ప్రధాని నరేంద్రమోడీయే. ఇండియాలో ప్రతి మూడు ప్రభుత్వాలలో రెండు ఎన్నికల తర్వాత అధికారం కోల్పోతుంటాయి. అదే అమెరికాలో అయితే దీనికి పూర్తిగా విరుద్ధంగా జరుగుతుందన్న విషయం తెలిసిందే. మూడింట రెండు ప్రభుత్వాలను ప్రజలు మళ్లీ ఎన్నుకుంటుంటారు. అయితే భారతదేశంలో ప్రజల నుంచి వ్యతిరేకత ఎదురుకావడానికి బిజెపి నేత నరేంద్ర మోడీ మినహాయింపుగా చెప్పుకోవచ్చు. నరేంద్రమోడీ గుజరాత్‌కు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వరుసగా మూడుసార్లు బిజెపిని గెలిపించి ప్రభుత్వం ఏర్పాటు చేశారు. ఏడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయం. ప్రస్తుత గుజరాత్ ఎన్నికలను మోడీ తనకు రిఫరెండమ్ అన్నట్లుగామార్చేశారు. ఆయన అక్కడ 30కిపైగా ఎన్నికల ప్రచార ర్యాలీలలో మాట్లాడారు. ఒక ప్రధాన మంత్రి ఇలా అసెంబ్లీ ఎన్నికకు ఇంత సమయం కేటాయిస్తారని ఎవరూ అనుకోరని ప్రజలు అభిప్రాయపడ్డారు. హిందూ జాతీయ వాదం, ఆర్థికాభివృద్ధి ప్రణాళికలు రెండింటినీ కలిపి మోడీ ఇచ్చే హామీలు ఓటర్లను ఆకట్టుకోగలుగుతున్నాయి. పెట్టుబడులను ఆకర్షించడం, తలసరి ఆదాయం విషయంలో భారత్‌లోని అనేక రాష్ట్రాల కంటే గుజరాత్ ముందుంది. దేశంలోనే తమది నాలుగో అతిపెద్ద ఎకానమీ అని కూడా గుజరాత్ ప్రభుత్వం చెబుతుంది. అయితే మిగతా అన్ని రాష్ట్రాల మాదిరిగానే గుజరాత్‌లోనూ నిరుద్యోగం, ధరలు పెరుగుతున్నాయి. మరోవైపు గుజరాత్ కంటే పేద రాష్ట్రాలు కూడా మాతాశిశుమరణాల నివారణలో గుజరాత్ కంటే మెరుగ్గా ఉన్నాయి. గుజరాత్‌ను మూడుసార్లు పాలించిన మోడీ తరువాత ఆ పార్టీ నుంచి ముఖ్యమంత్రులైన వారు మోడీ స్థాయిలో ఓటర్ల అండదండలు సంపాదించలేకపోయారు. 2014లో మోడీ వారణాసిలో పోటీ చేసినప్పుడు కేజ్రీవాల్ ఆయనపై పోటీచేసి ఓటమి పాలయ్యారు. జాతీయస్థాయిలో బిజెపికి ప్రత్యామ్నాయంగా ఎదుగుతోందన్న వాతావరణం కనిపిస్తోంది. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ స్థానాన్ని ఆక్రమిస్తున్నట్లు అగుపిస్తోంది. బిజెపి గెలుపు సమీకరణం నుంచి మోడీని వేరు చేసి చూడండి ఏమవుతుంది. బిజెపి చాలా బలహీనంగా కనిపిస్తుంది కదా. మరి కాంగ్రెస్ పరిస్థితి? దాన్ని ఏ విధంగానూ అంచనా వేయలేనిస్థితి చేరుకోవడం శోచనీయం. ●



## తాజంగిలో మెగా వాలీబాల్ టోర్నీ

చింతపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈనెల 21న, 50వ వసంతం (గోల్డెన్ జూబ్లీ)లోకి అడుగిడుతున్న సందర్భంగా 19న ఉచిత మెగా వాలీబాల్ టోర్నీ నిర్వహిస్తున్నామని పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి శనివారం తెలిపారు. మండలానికి చెందిన యువకులకు మాత్రమే తాజంగి గ్రామంలో నిర్వహించే వాలీబాల్ టోర్నీలో పాల్గొనటానికి అర్హులన్నారు. దీనికి ఎటువంటి ప్రవేశ ఫీజు లేదని వాలీబాల్ టోర్నీ విజేతలకు ప్రథమ బహుమతి రూ.15 వేలు, ద్వితీయ బహుమతి రూ.10 వేలు, ఆటలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 3 టీంలకు వాలీబాల్ కిట్లు ఇవ్వబడునన్నారు. మరిన్ని వివరాల కొరకు ఆసక్తి గల యువత ఎంపీపీ అనుషాదేవిని సంప్రదించాలని పేర్కొన్నారు.

## మాదిగల దినోత్సవాన్ని విజయవంతం చెయ్యండి

చింతపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త



ఈనెల 29న ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం గణపవరంలో జరిగే ప్రపంచ మాదిగ దినోత్సవం విజయవంతం చేయాలని మాదిగ దండోరా నాయకుడు గుర జాల వెంకటేశ్వర్లు కోరారు. శనివారం ఆయన చింతపల్లి అంబేద్కర్ కోలనీవాసులతో సమావేశం అయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 29న మాదిగల దినోత్సవం జరుగుతుందన్నారు. మొదటి, రెండవది, విజయవాడ కేంద్రంలో జరిగిందని తెలిపారు. మూడవది కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో జరిగిందని, నాలుగవ ప్రపంచ దినోత్సవం రాజమండ్రిలో జరిగిందని గుర్తు చేశారు. ఐదవ ప్రపంచ మాదిగ దినోత్సవం గణపవరంలో జరుగుతుందని, ఈ కార్యక్రమానికి మాదిగలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. చింతపల్లి ఎంపీటీసీ చిందాడ జయలక్ష్మి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ముసురు పాము దారబాబు చిందాడ చిన్న, పెద పూడి నాగేశ్వరరావు, చిందాడ అప్పారావు, త్రిమూర్తులు, సోమరాజు, దానియేలు, శివశంకరు పాల్గొన్నారు.

## నేడు పర్యాటక మంత్రి చేతుల మీదుగా లంబసింగిలో రిసార్ట్ ప్రారంభం

పాడేరు, డిసెంబర్ 17,ప్రభాతవార్త

చింతపల్లి మండలం లంబసింగిలో నూతనంగా నిర్మించిన హరిత రిసార్ట్‌ను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖ మంత్రి ఆర్.కే.రోజా ఈ నెల 18న ప్రారంభించనున్నారు. మంత్రివర్యులు 18వ తేదీ ఉదయం 8 గం.కు నర్సీపట్నం నుండి బయలు దేరి 9గం.కు లంబసింగి చేరుకుంటారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రూ.3కోట్ల అంచనాతో నిర్మించిన హరిత రిసార్ట్‌ను ప్రారంభించిన అనతరం మంత్రివర్యులు 11గం.కు తిరుగు ప్రయాణం అవుతారు. మధ్యాహ్నం ఒంటి గంటకు విశాఖపట్నం చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో మంత్రి పాల్గొంటారు.


## హైడ్రోపవర్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా నిర్వహించిన బంద్ విజయవంతం

పాడేరు, డిసెంబర్17,ప్రభాతవార్త

హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన అటవీ, పర్యావరణ అనుమతులు రద్దు చేయాలని, కార్పొరేట్ కంపెనీలకు హైడ్రో పవర్ ప్రాజెక్టు అప్పగించాలని రాష్ట్ర క్యాబినెట్ చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ గిరిజన సంఘం బంద్‌కు పిలుపునిచ్చిన వెంటనే గిరిజన ప్రజానీకం, అఖిలపక్ష రాజకీయ పార్టీలు, వర్తక సంఘాలు మోటార్, వాహనదారులు పాల్గొని చింతపల్లి, కొయ్యూరు, జికె వీధి మండలంలో నిర్వహించిన బంద్‌లో పాల్గొని విజయవంతం చేశారని వారందరికీ గిరిజన సంఘం తరపునుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అప్పలనర్స పేర్కొన్నారు. భవిష్యత్తులో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా నిర్వహించే ఉద్యమం పోరాటంలో భాగస్వామ్యం కావాలని గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి అప్పలనారద పిలుపునిచ్చారు.

## నేడు పాడేరులో సింహగర్జన

పాడేరు, డిసెంబర్17,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో ఆంధ్రప్రదేశ్ సి.పి.ఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 18న జరగనున్న సింహగర్జన కార్యక్రమానికి అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముఖిశేషాద్రి పేర్కొన్నారు. ఈ సింహగర్జనకు జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగ ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా తరలిరావాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి కోరారు. పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు ఐదు సంవత్సరాలు ఉండే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకే పెన్షన్ సదుపాయం ఉంటే ముప్పై ఐదు సంవత్సరాలు ఉద్యోగం చేసిన ఉద్యోగులకు పెన్షన్ నిరాకరించడం దురదృష్టకరమైన విషయమని కావున ప్రభుత్వం వెంటనే ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్ సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. సింహగర్జనకు అన్ని మండలాల నుంచి అధిక సంఖ్యలో ఉద్యోగ ఉపాధ్యాయులు సింహగర్జన సభకు తరలిరావాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముఖి శేషాద్రి, ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం, ట్రెజరర్ వంతాల రామారావు, జిల్లా సీపీఎస్ఈఎ అధ్యక్షుడు మానాడ ఈశ్వరరావు కోరారు.

## ఓటర్ల జాబితా పరిశీలనకు ప్రత్యేక కమిటీ

పాడేరు, డిసెంబర్ 17,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం పట్టభద్రుల నియోజకవర్గం ముసాయిదా ఓటర్ల జాబితా పరిశీలనకు సంయుక్త కలెక్టర్ చైర్మన్ గా పాడేరు సబ్ కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి సభ్యులుగా కమిటీని నియమిస్తూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. డూప్లికేట్ ఎంట్రీలు, ఇతర అవకతవకల్ని బూత్ స్థాయి అధికారి పరిశీలన చేసిన వాటిని కమిటీ క్రాస్ చెక్ చేసి తుది నిర్ణయం తీసుకొని నివేదిక అందించాల్సిందిగా ఉత్తర్వులలో సూచించారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కారం కోసం కృషి

యలమంచిలి, డిసెంబర్ 17 ప్రభాతవార్త



స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్.సోమేశ్వరరావు తెలిపారు. అఖిలభారత పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ఎన్జీవోస్ హోమ్‌లో ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ల అసోసియేషన్ స్థాపించిన నాటి నుండి నేటి వరకు పెన్షనర్ల అనేక సమస్యలు పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. పెన్షనర్ల, ఫ్యామిలీ పెన్షనర్లకు అన్నివిధాల అసోసియేషన్ ఆదుకుంటుందని వెల్లడించారు. 20 మంది 75సం.లు నిండిన విశ్రాంతి ఉద్యోగులకు సన్మాన నిర్వహించారు. బ్యాంక్ అధికారులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## స్వీప్ నోడల్ అధికారిగా జేసి శివ శ్రీనివాసు

పాడేరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశముల మేరకు స్వీప్ కార్యక్రమాల (క్రమబద్ధమైన ఓటరు అవగాహన, ఎన్నికల భాగస్వామ్యం) నోడల్ అధికారిగా సంయుక్త కలెక్టర్ జె.శివ శ్రీనివాసును నియమిస్తూ కలెక్టర్ సుమిత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

## సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం

పీఎం పాలెం, డిసెంబర్ 17 ప్రభాతవార్త

ఈనెల 19వ తేదీ నుండి జీ తెలుగు నందు రాజేశ్వరి విలాస్ కాఫీ క్లబ్ - కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు సంస్థ రీజనల్ ప్రతినిధి తెలిపారు. వినోదంతో పాటు కుటుంబ సమేతంగా ఆనందించే విధంగా కార్యక్రమాలను అందించడంలో జీ తెలుగు ముందుంటుందని తెలిపారు. ఇందులో భాగంగానే ఈనెల 19వ తేదీ నుండి సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.


## నేడు శిల్పారామంలో శాస్త్రీయ, జానపద నృత్య ప్రదర్శన

పీఎం పాలెం, డిసెంబర్ 17 ప్రభాతవార్త

శిల్పారామం, విశాఖపట్నం నందు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం 18వ సాయంత్రం 6గం.కు సిద్ధేంద్ర యోగి నాట్యాలయం విశాఖపట్నం వారిచే శాస్త్రీయ, జానపద నృత్యములు ప్రదర్శించబడునని శిల్పారామం పరిపాలనాధికారి టి.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు.

## అంగన్వాడీ కార్యకర్త, ఆయాల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

జి.మాడుగుల, డిసెంబర్ 17 ప్రభాతవార్త



జి.మాడుగుల మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఐసిడిఎస్ పిఓ సువర్ణమ్మ తెలిపారు. జి.మాడుగుల మండలంలోని సోలభం పంచాయితీ ఎస్.వెదుళ్ళబంద, నుర్మతి పంచాయితీ చెరువువీధి మెయిన్ అంగన్వాడీ కేంద్రాలకు ఆయాలు (హెల్పర్లు), గడుతురు పంచాయితీ బర్సింగిమెట్ట మినీ అంగన్వాడీ కార్యకర్త పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఎస్టి కేటగిరికి చెందిన మహిళ అభ్యర్థులు ఈనెల 17 నుంచి 27వ తారీకు సాయంత్రం ఐదు గంటల లోపు జి.మాడుగుల ప్రాజెక్టు కార్యాలయానికి దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు స్థానికంగా స్థిరనివాసం కలిగి, వివాహిత మహిళ అభ్యర్థుల నుంచి మాత్రమే సదరు పోస్టుల ఎంపిక కొరకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. సదరు పోస్టుకు 21 సం.లు నిండి 35 సం.ల లోపు వయసుగల వారై ఉండాలని తెలిపారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు స్థానిక వివాహిత మహిళ అభ్యర్థులై ఉండాలని, పదవ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు లేనిచో తదుపరి ఎక్కువ విద్యార్హత కలిగిన వారి దరఖాస్తులను పరిశీలిస్తామని, ఎస్టీలకు కేటాయించిన అంగన్వాడీ కేంద్రంలో 21సం.లు నిండిన అభ్యర్థులు లభ్యం కాని ఎడల 18సం.ల అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించబడునని తెలియజేశారు. అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో దరఖాస్తుతో పాటు కులం, నివాసం ధృవపత్రాల నకలు గెజిటెడ్ అధికారిచే సంతకాలు చేయించి జతపరచవలెనని తెలిపారు.

## ఏటికొప్పాకలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

యలమంచిలి, డిసెంబర్ 17 ప్రభాతవార్త



యలమంచిలి మండలం మేజర్ పంచాయితీ ఏటికొప్పాక గ్రామంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని శనివారం యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎమ్మెల్సీ మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ప్రధానంగా ప్రపంచంలోనే గుర్తింపు పొందిన ఏటికొప్పాక చెక్కల బొమ్మల తయారీ కార్మి కుల కష్టాలు ఈ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అని ప్రగడ నాగేశ్వరావు అన్నారు. అనంతరం ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా రచ్చబం డ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏటికొప్పాక మాజీ సర్పంచ్ కాంద్రకోట చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పప్పల చలపతిరావు, ప్రగతి నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రజలు జగన్ ప్రభుత్వం ద్వారా ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ తప్పక అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సమస్యలన్నింటిని నెరవే స్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు, యలమంచిలి మండల పార్టీ ప్రెసిడెంట్ రాజు టిడిపి సీనియర్ నాయకులు అన్నం వెంకటరావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ మొత్తం సెట్ సన్యాసినాయుడు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గొన్నబత్తుల నాగేశ్వరరావు ఏటికొప్పాక సర్పంచ్ భజంత్రీల లక్ష్మి, ఉపసర్పంచ్ కర్రి సింహాచలం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షులు ఓడి పుష్పలత మాజీ సర్పంచ్ జీ.శ్రీనివాసరావు యలమంచిలి మండల ప్రధాన కార్యదర్శి సన్యాసినాయుడు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు ఏటికొప్పాక గ్రామ యువత, మహిళలు పాల్గొన్నారు.

## 18 లక్షలతో సిమెంటు రహదారి పనులు ప్రారంభం

### సచివాలయానికి ముగ్గురు కన్వీనర్లు, గృహ సారధుల నియామకం

గూడెంకొత్తవీధి, డిసెంబర్ 17 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలం పెదవలసలో శనివారం సుమారు 18 లక్షల అంచనా వ్యయంతో సిమెంటు రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ కృష్ణ వంశీ అధ్యక్షతన వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోతదేముడు, దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ, దేవరపల్లి ఎంపీటీసీ పోతురాజు కృష్ణమూర్తి వైసిపి మండలాధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్ ఉప సర్పంచ్ కుమారి కొబ్బరికాయ కొట్టి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గూడెంకొత్తవీధి మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి సచివాలయానికి ముగ్గురు కన్వీనర్లు, ప్రతి 50 కుటుంబాలకు గృహ సారథులుగా బీమా కల్పించడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆదేశాల మేరకు పెదవలస సంకడా పంచాయితీలలో గ్రామ కన్వీనర్లు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, అలాగే ప్రతి 50 కుటుంబాలకు ఒక గృహ సారధిని నియమించాలని పార్టీ తరపున తెలియజేస్తున్నామని అన్నారు. ఒకపక్క సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా కల్పిస్తున్నందుకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని రానున్న ఎన్నికల్లో 175కు 175 స్థానాలు వైసిపి కైవసం చేసుకుని తీరుతుందని పాడేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిని మళ్లీ అత్యంత మెజార్టీతో గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. సర్పంచ్ కృష్ణవంశీ మాట్లాడుతూ 18 లక్షల వ్యయంతో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మంజూరు చేసిన సిసి రోడ్డు పనులు ప్రారంభించటం ఆనందంగా ఉందని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. పిఎసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్ లంబసింగి రమేష్, పీరోజి కృష్ణమూర్తి, మవూరి రామారావు, వంతల ఆనందరావు, గుంట త్రినాథ్, దేశెట్టి రాంబాబు, నేతల ప్రసాద్ పాల్గొన్నారు.

## విద్యార్థి మృతిపై పలువురిపై కేసు నమోదు

జి.మాడుగుల, డిసెంబర్ 17 ప్రభాతవార్త

జి.మాడుగుల గురుకుల పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థి మృతి చెందిన సంఘటనపై పోలీసులు పలువురిపై కేసు నమోదు చేశారు. పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం, అలాగే తోటి విద్యార్థులు దాడి చేయడం వల్లనే తమ కుమారుడు మృతి చెందాడని మృతుడు కొండబాబు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. విద్యార్థి మృతదేహానికి శనివారం పోస్ట్ మార్టం నిర్వహిం చారు. అనంతరం విద్యార్థి పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. విద్యార్థి మృతి ఘటనపై పాఠశాలకు చెందిన సుమారు ఆరు మందిపై కేసు నమోదు చేసినట్టు తెలి సింది. సెక్షన్ 304 పార్ట్ 2, రెడ్ విత్ 34, 506, ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ, వంటి సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు విశ్వసనీయంగా సమాచారం. ఈ కేసును డిఎస్పీ స్థాయి అధికారి విచారిస్తున్నట్లు తెలుస్తుంది.

## గిరిజన విద్యార్థుల మృతికి అధికారుల నిర్లక్ష్యమే కారణం : టిఎన్ఎస్ఎఫ్

జి.మాడుగుల, డిసెంబర్ 17 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల పాఠశాలలో గిరిజన విద్యార్థులు వరస మృతులకు అధికారుల నిర్లక్ష్యమే కారణమని టిఎన్ఎస్ఎఫ్ అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపల్లి నితిన్ కుమార్, సోమేలి రామరాజు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దాదాపు రెండు నెలల కాల వ్యవధిలో విద్యార్థులు వరుసగా చనిపోతున్నారని ఆరోగ్యం బాగోలేక ఉన్న పరిస్థితులో ఆసుపత్రికి తీసుకెళ్లి మెరుగైన వైద్యం అందించకుండా తమ గ్రామాలకు, తల్లిదండ్రుల వద్దకు విద్యార్థులను పంపించి వేస్తున్నారని అక్కడ సరైన వైద్య సదుపాయాలు లేక అతి చిన్న వయసులోనే వారు ప్రాణాలు విడుస్తున్నారని అన్నారు. జి.మాడుగుల ఏపీఆర్ స్కూల్‌లో విద్యార్థుల కొట్లాటలో కొండబాబు అనే విద్యార్థి విషయంలో కూడా అలాగే జరిగిందని దీనికి అధికారుల నిర్లక్ష్య మే కారణమన్నారు. ఈ మధ్య కాలంలో పాడేరు, డోకులూరు, ఇప్పుడు జి.మాడుగులలో జరిగిందని చనిపోయిన విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం రూ.26 లక్షల ఆర్థిక సహాయం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని టిఎన్ఎస్ఎఫ్ డిమాండ్ చేస్తుందన్నారు.

## కాఫీ రైతుల దళారుల బారిన పడి మోసపోవద్దు

జి.మాడుగుల, డిసెంబర్ 17 ప్రభాతవార్త

మండలంలో గిరిజన ప్రైమరీ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (జీపీసీఎంఎస్-జీసీసీ) ద్వారా 2022-23 సం.కుగాను పాచిమెంట్ కాఫీ 50,800 కిలోలు, చెర్రీ కాఫీ 84,300 కిలోలు, కాఫీ పళ్లు 52,000కిలోలు సేకరణ లక్ష్యమని జీపీసీఎంఎస్ బ్రాంచి మేనేజర్ కొండన్న తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాఫీ రైతులు దళారీల బారిన పడి మోసపోవద్దని కాఫీ రైతులకు జీసీసీ గిట్టుబాటు ధర కల్పిస్తుందని, పాచిమెంట్ కాఫీకు కిలో రూ.270, చెర్రీ కాఫీకు రూ.135 రోబస్టాకు రూ.60 చొప్పున ధర నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో విస్తృతంగా జీసీసీ సిబ్బంది కాఫీ పూలింగ్ అధికారులు కాఫీ రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా కాఫీ జీసీసీకు విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని తెలియజేశారు. పాడేరు ఇండియన్ గ్యాస్ గోడౌన్‌లో జి.మాడుగుల మండలానికి సంబంధించిన 13000 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని, అవి జి.మాడుగుల జీసీసీకు గ్యాస్ కనెక్షన్లు బదిలీ అయితే ఇళ్లవద్దకే గ్యాస్ సిలెండర్లు వినియోగదార్లకు అందిస్తామని బ్రాంచి మేనేజర్ కొండన్న తెలిపారు. ఇక్కడ గ్యాస్ గొడౌన్ నుంచి అందిస్తే కొంత ఆర్థిక భారం తగ్గుతుందని ఆయన చెప్పారు.

## రెండు ద్విచక్రవాహనాలు ఢీ.. ఐదుగురికి స్వల్పగాయాలు

హుకుంపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త



రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఐదుగురుకి స్వల్ప గాయాలైన సంఘటన మండలంలో చోటుచేసుకొంది. మండలంలోని పాతుకోట గ్రామం నుంచి రణంకోట గ్రామాల నుంచి వస్తున్న బైకులు కొట్నాపల్లి గ్రామం వద్దకు రాగానే ఢీ కొన్నాయి. అదే సమయంలో అరకు నుంచి పాడేరు వస్తున్న ఆర్టీసీ బస్సు ప్రమాదాన్ని గుర్తించి బస్సును నిలుపుదల చేయకపోతే భారీ ప్రమాదం జరిగేదని తోటి ప్రయాణీకులు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో వంతాల సన్యాసిరావు, లక్ష్మి, జ్యోతి, సింహాచలం, కాంతమ్మలకు స్వల్పగాయాలు కావటంతో స్థానికులు 108కు సమాచారం అందించారు. వైద్య సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను వైద్య సేవల నిమిత్తం హుకుంపేట ఆసుపత్రికి తరలించారు.

## నిబంధనలు పాటించని వాహనాలపై కేసులు నమోదు

మాధవధార, డిసెంబర్ 17 ప్రభాతవార్త



ఎన్ఏడి ఫ్లైఓవర్ బ్రిడ్జిపైకి నిబంధనలకు వ్యతిరేకంగా ప్రయాణం చేయుచున్న ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లుపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వారికి జరినామాలు విధించడం జరిగింది. కంచరపాలెం ట్రాఫిక్ సిఐ మల్ల అప్పారావు ఆధ్వర్యంలో సిబ్బందితో కలసి ఎన్ఏడి బ్రిడ్జిపై నిబంధనలను అతిక్రమించి ఫ్లైఓవర్ పైకి వచ్చి ప్రయాణం చేస్తున్న ఆటోలు, టూవీలర్, కార్లు మొదలగు వాటికి కౌన్సిలింగ్ నిర్వహించి నిబంధనలు అతిక్రమించిన వాహనాలకు జరినామాలు విధించడమైనది. ఇప్పటికే ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లును పైనుంచి ప్రయాణించకుండా నిబంధనలు విధిస్తూ దానికి సంబంధించిన సూచిక బోర్డులను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కానీ కొంతమంది నిబంధనలకు అతిక్రమించి ఎన్ఏడి బ్రిడ్జిపై నుండి ప్రయాణం చేయుచున్నందున, ఎన్ఏడి బ్రిడ్జి క్రింద నిబంధనలకు వ్యతిరేకంగా ఆటోలను నిలిపి ఉంచినందున స్పెషల్ డ్రైవ్ ద్వారా వారిపై కేసులు నమోదు చేశారు. నిబంధనలు పాటించని ద్విచక్రవాహనాలు, ఆటోలపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు.

## ముంచంగిపుట్టులో కందిపప్పు పట్టివేత


ముంచంగిపుట్టు, డిసెంబర్ 17 ప్రభాతవార్త



ప్రభుత్వం పౌర సరఫరా సంస్థ పేరుతో ఉన్న 100కేజీల కందిపప్పును శనివారం స్థానిక గిరిజనులు పట్టుకున్నారు. వీటిని మండల వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులకు అప్పగించారు. ముంచంగిపుట్టులో ప్రైవేటు జీపులో ప్రభుత్వ పౌర సరఫరా సంస్థ పేరుతో ఉన్న 100 ప్యాకెట్ల కందిపప్పును లోడు చేసి జోలాపుట్టుకు తరలించేందుకు వెళ్తూ దశరిపుట్టు పెట్రోల్ బంకు వద్ద ఆయిల్ వేసుకోవాలని ఆగి ఉండగా జీపులో ప్రభుత్వం సరఫరా చేసే కందిపప్పు ప్యాకెట్లను మండలంలో గల జర్జుల పంచాయితీ గుర్రాలబైలు గ్రామస్తులు బి. రామచందర్, కె.ఉద్రరావు, బి.జగన్నాధంలు చూసి పట్టుకున్నారు. పట్టుకున్న సమాచారం స్థానిక వినియోగదారుల సంఘం మండల అధ్యక్షులు ఎస్.ప్రసన్నకుమార్ తెలియజేసి అతని సహకారం తో తహశీల్దార్ నర్సమ్మకు అప్పగించారు. దీంతో పాటు కందిపప్పును పక్కదారి పట్టిస్తున్న జోలాపుట్టు వ్యాపారి పి.శంకర్‌రావును సైతం రెవెన్యూ అధికారులకు అప్పగించారు. పట్టుకున్న గుర్రాలబైలు గ్రామస్తుల స్టేట్‌మెంట్‌ను తీసుకుని ఉన్నత అధికారులకు తెలియజేసి వారి ఆదేశాల ప్రకారం స్థానిక జీసీసీ గోడౌన్‌కు తరలించి కందిపప్పును తూకం వేయించి, గోడౌన్ ఇన్‌చార్జి కుమార్‌స్వామికి ఆర్ఐ రవికుమార్, విఆర్వో రమేష్, గుర్రాలబైలు గ్రామ గిరిజనులు అప్పగించడం జరిగిందని, ఈ విషయాన్ని స్థానిక పోలీసు స్టేషన్‌కు తెలియజేసి వారి ద్వారా ఈ కందిపప్పు ఎక్కడిది అన్నదానిపై పూర్తి స్థాయి విచారణ చేసి అనంతరం చర్యలు తీసుకోబడుతుందని కేసు నమోదు చేయడం జరిగిందని తహశీల్దార్ నర్సమ్మ తెలిపారు.

## అడ్డురోడ్డులో దొంగల హల్ చల్

ఎస్.రాయవరం,డిసెంబర్ 17ప్రభాతవార్త



మేజర్ పంచాయితీ తిమ్మాపురం అడ్డురోడ్డులో దొంగలు హల్ చల్ చేశారు. శనివారం ఉదయం తిమ్మాపురం గ్రామానికి చెందిన కిరాణా వ్యాపారి కుసుమంచి నాగేశ్వరావు తన వీరాంజనేయ కిరాణా దుకాణం యధావిధిగా తెరచినపుడు సామాన్లు చిందర వందరగా పడి వుండడాన్ని గమనించాడు. తన తోటి వర్తకులకు సమాచారమందించగా వారు వచ్చి చూడగా దుకాణం వెనుక వైపునుండి పెంకులు తొలగించి దొంగలు లోపలికి ప్రవేశించినట్లు గుర్తించారు. లోపలికి వెళ్ళిన దొంగ తనకు కావలసిన ఐదు కేజీల జీడిపప్పు, ఐదు కేజీల బాదంపప్పు, వివిధ కంపెనీల ఖరీదైన చాక్లెట్లతో పాటు మూడు బాక్సుల సిగిరెట్లను దొంగిలించినట్లు బాధితుడు నాగేశ్వరావు తెలిపారు. ఈ విషయమై పోలీసులకు సమాచారం ఇవ్వాలా వద్దా అని వర్తకులు మీమాంసలో పడ్డారు.

## నర్సీపట్నం ఆర్డీవోగా భవానీశంకర్ బాధ్యతల స్వీకరణ

నర్సీపట్నం, డిసెంబర్ 17 ప్రభాతవార్త



నర్సీపట్నం నూతన ఆర్డీవోగా మళ్లీ బిహెచ్.భవానీశంకర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి బదిలీపై నర్సీపట్నం వచ్చారు. ఇక్కడ అతి తక్కువ రోజులు పాటు ఆర్డీవోగా పని చేసిన జయరాం సుజల స్రవంతి ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మళ్లీ భవాని శంకర్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీనో భవానీశంకర్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న భూముల రీసర్వే, జగనన్న గృహాలు వేగవంతంగా పూర్తి అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. రెవెన్యూ సిబ్బంది ప్రజలకు జవాబుదారుతనంగా పనిచేయాలని, ఏ ఒక్కరు నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు. పలువురు సిబ్బంది ఆర్డీవోను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## అడ్డతీగలలో ఘనంగా పెన్షనర్స్ దినోత్సవం

అడ్డతీగల,డిసెంబరు17, ప్రభాతవార్త



జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రం అడ్డతీగలలో గల విశ్రాంత ఉద్యోగుల భవనంలో శనివారం పెన్షనర్స్ దినోత్సవమును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అసోసియేషన్ కార్యదర్శి ఆకిరి రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు, వారి జీవిత భాగస్వామికి శేష జీవితం గడుపుతున్న సమయంలో అందించే పెన్షన్ సకాలంలో ఒకటో తేదీన వారి ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. పెన్షనర్లకు ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ భిక్ష కాదని హక్కు అని పేర్కొన్నారు. మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ సూర్యకాంతం, ఉపాధ్యక్షులు బొంకు కుటుంబరావు, సహాయ కార్యదర్శి ఎం.వి.రమణ, ఏ.సూర్యనారాయణ, కోశాధికారి బాలయోగి తదితరులు పాల్గొన్నారు.

## వెలమల వన సమారాధనకు ఆహ్వానం

మాధవధార, డిసెంబర్ 17 ప్రభాతవార్త

ఈ నెల 18వ తేదీ ఆదివారం ఉదయం 9గం.ల నుంచి సాయంత్రం 5 గం.ల వరకు మాధవధార ఆలయం సమీపంలో మామిడితోటలో మురళీనగర్- మాధవధార వెలమల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉత్తర నియోజక వర్గం వెలమల ఆత్మీయ కలయికలో భాగంగా వెలమల వన సమారాధన భారీ ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి బూడి ముత్యాలు నాయుడు, రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు పాల్గొంటారు. కావున వెలమ సోదరులు హాజరై విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు.

## దళితుడిని హతమార్చిన వాడికి పాలాభిషేకాలు

### పాడేరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

పాడేరు,డిసెంబర్17,ప్రభాతవార్త



వైసిపి ప్రభుత్వానిది నీచమైన సంస్కృతి ఒక దళితుడిని నిర్దాక్షిణీయంగా హతమార్చి సుమారుగా మూడు నెలల పైబడి జైలు జీవితం అనుభవించి బెల్‌పై విడుదలైన అనంతబాబుకి రంపచోడవరం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గజమాలలు వేసి ఊరేగింపుల తాళామేళాలతో డప్పు వాయిద్యాలతో పాలాభిషేకలు చేస్తూ జైలు నుండి తీసుకురావడం సిగ్గుచేటుగా ఉందని పాడేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి అన్నారు. ఆమె మాట్లాడుతూ పేద ప్రజల్ని దళితుల్ని కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే అధికారంలో ఉన్న ఒక ఎమ్మెల్సీ ఈ విధమైనటువంటి దుర్భర్యానికి పాల్పడితే ప్రజల గోడు వినేదెవరని ఎవరని ఆమె అన్నారు. ఏది ఏమైనా అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధి చేయడంలో చేతకాక అరాచక పాలన హత్యల పాలన కొనసాగిస్తుందని ఆమె ధ్వజమెత్తారు. ఈ తరుణంలో మాచర్ల నియోజకవర్గంలో వైసీపీ మూకలు ఎంతకి తెగించారో ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ చూశారని ఆమె తెలిపారు. ఇటువంటి అరాచక అణిచివేత కక్ష సాధింపులు పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్‌కుమార్ జి.మాడుగుల మండల అధ్యక్షులు వంతల కొండలరావు, జి.మాడుగుల క్లస్టర్ ఇన్‌చార్జి వంజరి చిరంజీవి నాయుడు, చింతపల్లి క్లస్టర్ ఇన్‌చార్జ్ వంతల భీమన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైక్ దొంగతనం చేసిన వ్యక్తికి రిమాండ్

యలమంచిలి, డిసెంబర్ 17 ప్రభాతవార్త

పట్టణంలో మిలిటరీ కాలనీకి చెందిన వ్యక్తి యొక్క ద్విచక్రవాహనం పోయిందని వచ్చిన ఫిర్యాదుతో పట్టణ పోలీసులు వెంటనే స్పందించి విచారణ చేయగా యలమంచిలి పట్టణం ధర్మవరంకి చెందిన వ్యక్తి దొంగిలించడాని నిర్ధారించి అతనిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కి తరలించినట్లు టౌన్ ఎస్సై కె.సాపినాయుడు శనివారం తెలిపారు.

## హైవే పెట్రోలింగ్ చిల్లర వ్యాపారుల దుకాణాలను తొలగింపుపై ఆందోళన

భీమునిపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త



జీవీఎంసీ పరిధి సంగివలస అనిట్స్ కాలేజ్ రోడ్డు హైవే సర్వీస్ రోడ్డు పక్కగా వ్యాపారం చేసుకుంటున్న చిల్లర వ్యాపారులపై హైవే పెట్రోలింగ్ అధికారులు తొలగింపుపై శనివారం సాయంత్రం ఆందోళన చేపట్టారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు అక్రమాన్ని మంగరాజు వ్యాపారుల పరంగా అధికారుల వైఖరిని నిరసించారు. వ్యాపారస్తులు ఫుట్‌పాత్ వదిలి వ్యాపారం చేసుకుంటున్నారని, హైవే పెట్రోలింగ్ అధికారులు ప్రైవేట్ స్థల యజమానికి అండగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సర్వీస్ రోడ్ మొత్తం దుకాణాలు ఉం డగా కేవలం ఒక ప్రైవేట్ స్థలం ముందు ఉన్న ఈ ఆరు దుకాణాలకి రావడం ఖాళీ చేయుటకు ప్రయత్నించడం అధికారులు అమ్ముడు పోయారన్నారు. వ్యాపారులు స్థలంకు సంబంధించి కేవి యట్ ఉండగా ఖాళీ చేయించడం చట్టారీత్య నేరం అన్నారు. చిల్లర వ్యాపారం చేసుకునే వీరిపై అధికారులు ప్రతాపం సరికాదని మంగరాజు హెచ్చరించారు.



## శేఖర్ మాస్టర్‌కు సత్కారం

నక్కపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త

పాస్టర్ల సంక్షేమానికి కృషి చేస్తున్న విశ్రాంత ఉపాధ్యాయులు శేఖర్ మాస్టర్‌లో రీజినల్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సత్కరించారు. శేఖర్ మాస్టర్ సేవలను కొనియాడారు. రీజినల్ అధ్యక్షులు ఏసురత్నం, చార్లెస్ పిన్ని, జాన్ డేవిడ్ ఆయన సేవలు కొనియాడి అభినందించారు.



## ధనుర్మాస తిరువీధి సేవలు ప్రారంభం

నక్కపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాచల పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసిఉన్న శ్రీకల్కివేంకటేశ్వరస్వామివారి ఆలయంలో శనివారంనుండి ధనుర్మాసతిరువీధి సేవలు ప్రారంభ మయ్యాయి. దీనిలో భాగంగా శుక్రవారం రాత్రి ధనుర్లగ్న ప్రవేశంతో ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవంలో భాగంగా శనివారం ఉదయం ఆలయంలో నిత్యకార్యక్రమాలు తిరుప్పావై సేవాకాలం నిర్వహించిన తరువాత ప్రధానఅర్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు భాగవతం గోపాలాచార్యులు ఆధ్వర్యంలో లక్కగరుడ వాహనంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామివారి ఉత్సవమూర్తులను చిన్నపల్లకీ వాహనంలోనూ గోదాదేవి అమ్మవారి ఉత్సవమూర్తులను అధిష్టింపచేసి స్వామివారి తిరువీదిసేవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారు మూలవిరాట్ సన్నిధిలో ప్రత్యేక ప్రసాదనివేదనలు నీరాజన మంత్రపుష్పాలు గోదాదేవి అమ్మవారి ధనుర్మాస వ్రతంలో భాగంగా తిరుప్పావైలో వేయత్తువాల్ వీర్కాల్ రెండవ పాశురంతో ప్రత్యేక నీరాజన మంత్రపుష్పాలు భక్తులు మిగతా11లో

### భూహక్కు పట్టాలను అట్టహాసంగా

## అక్కచెల్లెమ్మలకు అందజేయడం ఒక వరం

-రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఒక హక్కుని కల్పించడం చరిత్రలో చిరస్థాయిగా వుంటుంది : రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



అనకాపల్లి డిసెంబర్ 17, ప్రభాతవార్త

భూ హక్కు పట్టాలను అట్టహాసంగా ఒక పండుగ వాతావరణంలో జగనన్న అక్క చెల్లెమ్మలకు అన్నదమ్ములకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఒక హక్కుని అధికారంగా కల్పించడం చరిత్రలో చిరస్థాయిగా ఉంటుందని రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. కోటపాడు మండలం, భీమవరం గ్రామంలో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు పత్రి, పట్టాదారు పాసు పుస్తకం పంపిణీ కార్యక్రమంలో 183 మందికి హక్కు పత్రం, పాసు పుస్తకాలును ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, జాయింట్ కలెక్టర్ కల్పనకుమారి పంపిణీ చేశారు. అనంతరం కల్పన కుమారి మాట్లాడుతూ రెవెన్యూ డిపార్ట్మెంట్, సర్వే వారు చాలా కష్టపడి పట్టాల పంపిణీ పనిని పూర్తి చేశారని అన్నారు. మండలంలోని ఎనిమిది గ్రామాల్లో ఈ సర్వే పూర్తి అయిందని ఇంకా తొమ్మిది గ్రామాల్లో ఈ సర్వే జరుగుతుందని సర్వేలకు ప్రజలందరూ సహకరించాలని అలాగే తమ దృష్టికి ఎటువంటి వచ్చిన సమస్యలను వెంటనే పరిస్కారం చేస్తామని, జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో ఎంపిపి, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







### ఏయూ ప్రగతిని ప్రత్యక్షంగా వీక్షించిన

## ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి

- ఇంజనీరింగ్ కళాశాలలో సుడిగాలి పర్యటన - ఖర్చును నియంత్రించండి, వేగాన్ని పెంచండి, నాణ్యతను నిలుపుకోవాలి

- విద్యార్థులకు స్ఫూర్తిని నింపే విధంగా డ్రీమ్ వాల్ ఆవిష్కరణ

అల్లిపురం (ఏయూ), డిసెంబర్ 17, ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రగతిని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు ఎన్ఆర్ నారాయణమూర్తి ప్రత్యక్షంగా దర్శించారు. ఏయూ పూర్వవిద్యార్థుల వార్షిక సమావేశానికి హాజరైన ఆయన ఉదయం ఏయూలో కొద్దిసేపు సుడిగాలి పర్యటన చేశారు. ఉదయం ఏయూ పరిపాలనా భవనం వద్దకు చేరుకున్న నారాయణమూర్తిని ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి సాదరంగా స్వాగతించారు. నారాయణమూర్తిని ఏయూ పూర్వవిద్యార్థి, జీఎంఆర్ సంస్థల చైర్మన్ జిఎం రావు స్వయంగా తీసుకువచ్చారు. అక్కడ వర్సిటీ వ్యవస్థాపక ఉపకులపతి కట్టమంచి రామలింగారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి వర్సిటీ వ్యవస్థాపక విశిష్టతలను తెలుసుకున్నారు. అనంతరం ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా ఏర్పాటైన ఆ-హబ్ ఇంక్యుబేషన్ సెంటర్‌ను సందర్శించారు. ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు, అంకుర పరిశ్రమలను ప్రోత్సహిస్తున్న విధానం భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలను ఇంక్యుబేషన్ సెంటర్ సీఈఓ రవి ఈశ్వరపు వివరించారు. అనంతరం ఏయై-నాన్‌కామ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌నను పరిశీలించారు.విదా ్యర్థులకు స్ఫూర్తిని నింపేలా డ్రీమ్ వాల్...కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డ్రీమ్ వాల్‌ను ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు ఎన్ఆర్ నారాయణ మూర్తి ప్రారంభించారు. ప్రపంచదేశాలలో ప్రముఖ సంస్థ స్థాపించిన నడిపిస్తున్న మహెూన్నత వ్యక్తులు ఫోటోలతో దీనిని ఏర్పాటు చేశారు. గోడ మధ్యలో ఒక అద్దం ఏర్పాటు చేశారు. విద్యార్థులు రెండు మెట్లు ఎక్కితే అద్దంలో వారి ఫోటో కనిపించే విధంగా దీనిని ఏర్పాటు చేశారు. ప్రపంచంలో ప్రముఖ వ్యక్తుల సరసన ఏయూ విద్యార్థి ఫోటో వచ్చేవిధంగా ప్రత్యేకంగా దీని నిర్మాణం జరిగింది. విద్యార్థులు భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సీఈఓలుగా ఎదగాలనే స్ఫూర్తిని నింపే దిశగా ఈ డ్రీమ్ వాల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ నారాయణమూర్తి మాట్లాడుతూ ఏయూలో చదువుకున్న అంతర్జాతీయ ప్రమాణాలతో విమానాశ్రయాలు నిర్మించిన జిఎంఆర్ ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఖర్చున నియంత్రించడం, చేసే పనిలో వేగాన్ని పెంచడం నాణ్యతను నిలుపుకుంటూ సాగడం ఎంతో అవసరమన్నారు. క్రమశిక్షణకు ప్రాధన్యత ఇవ్వాలని అన్నారు. జిఎంఆర్ గ్రూప్ చైర్మన్ జిఎం రావు మాట్లాడుతూ విజయానికి విద్య దోహదపడుతుందన్నారు. అనంతరం రూ. 45 లక్షల వ్యయంతో నూతనంగా ఆధునికరించిన ఇంజనీరింగ్ కళాశాల డా.బిఆర్ అంబేద్కర్ ఆడిటోరియంను జియో ఇంజనీరింగ్ విభాగంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన ప్రయోగశాలను ప్రారంభించారు. విద్యార్థులకు నైపుణ్యతలతో సుసంపన్నంచేస్తూ ఏర్పాటైన సీమెన్స్ నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని నారాయణమూర్తి సందర్శించారు. ఇక్కడ మిగతా 11లో

## సీఎం సహాయ నిధి చెక్‌లను లబ్ధిదారుని ఇంటికి వెళ్లి అందజేసిన డిప్యూటీ సీఎం బూడి



అల్లిపురం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

దేవరాపల్లి మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన ఎంపిటిసి పంచాడ సింహాచలం నాయుడు బోన్ టిబి అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందారు. దీని నిమిత్తం అయిన ఖర్చును వివరాలతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా డిప్యూటీ సీఎం ప్రత్యేక చొరవతో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రిలీఫ్ ఫండ్ దృష్టికి తీసుకెళ్లి ఆ మేరకు సింహాచలం నాయుడుకి వైద్యానికి అయిన రూ.4,94,000/- లక్షల రూపాయలు పూర్తి నగదు మంజూరు చేశారు. ఈ చెక్ ను సింహాచలం నాయుడు ఇంటికి ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు స్వయంగా వెళ్లి తన చేతులతో అందజేశారు.



## ఆనందంగా గడప గడపకు మన ప్రభుత్వం

- గాజువాకలో నిర్విరామంగా కొనసాగింపు - గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇన్‌చార్జి దేవన్‌రెడ్డి

గాజువాక, డిసెంబర్ 17, ప్రభాతార్త

జీవీఎంసీ 70వ వార్డులో శ్రామిక్‌నగర్-4 సచివాలయం పరిధిలో ప్రతీ గడపకు గడపకు వెళ్లి ఈ మూడేళ్ళ పాలనలో ప్రజలకు ఎంత లబ్ధి చేకూర్చామో వివరిస్తూ ఎంత లబ్ధిచేకూర్చామో వివరిస్తూ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు, ముందుకు సాగుతున్నారు. స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికారులకు గాజువాక ఎమ్మెల్యే ఆదేశాలిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చందు, నాయకులు, మహిళలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, శానిటరీ సిబ్బందితో పాటు స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## న్యూ ఇయర్ వేడుకలకు మాల్

- విశాఖ కేంద్రంగా భారీఎత్తున డ్రగ్స్ విక్రయాలు - టాస్క్ ఫోర్స్ పోలీసుల నిఘా- ఓ హోటల్ సమీపంలో డ్రగ్స్ విక్రయిస్తున్న వైనం

- పోలీసులు అదుపులో ముగ్గురు డ్రగ్ విక్రయదారులు: క్రిస్టల్ మేథ్ 'ఎం' డ్రగ్‌గా గుర్తింపు



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

స్మార్ట్ నగరాల్లో జరిగే న్యూ ఇయర్ వేడుకల్లో మాదక ద్రవ్యాలదే హవా.. అందులోనూ విశాఖ నగరంలో అయితే చెప్పనవసరమే లేదు.. ఇక్కడ పబ్‌లు, రిసార్ట్స్, ఫామ్‌హౌస్‌లు, హోటళ్లు అధికంగా ఉండటం విందు, వినోద పార్టీలకు ఇక్కడ ఉన్న క్రేజ్‌తో మత్తుపదార్థాల విక్రయానికి స్మగ్లర్లు విశాఖను కేంద్రంగా చేసుకొన్నారు. ఇప్పటికే విశాఖలో గంజాయిపై ఉక్కుపాదరం మోపి గంజాయి నేరస్తులను అరెస్టు చేస్తూనే ఉన్నారు. తాజాగా నగరంలో ఆరిలోవ, టూటౌన్, ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి రవాణా విక్రయాలు జరుపుతున్న పది మందిని అరెస్ట్ చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే విశాఖలో మత్తు పదార్థాల విక్రయాలు రవాణాపై పోలీసులు నిఘా పెట్టారు. పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాలతో టాస్క్ ఫోర్స్ పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బీచ్ రోడ్లో శుక్రవారం అర్ధరాత్రి నిఘా వేసి భారీగా డ్రగ్స్‌ను పట్టుకున్నారు. కామత్ హోటల్ సమీపంలో డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు యువకులను సిటీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. క్రిస్టల్ మేథ్ ఏం డ్రగ్స్‌గా పోలీసులు గుర్తించారు. బెంగళూరులో కొనుగోలు చేసి విశాఖలో అమ్ముతుండగా యువకులు పట్టుబడ్డారు. లక్షలో విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ కేసుల్లో ఇప్పటి వరకు అధిక స్థాయిలో డ్రగ్స్ దొరకడం ఇదే ప్రథమం ఇప్పటికే నగరంలో డ్రగ్స్ ముఠాలను జల్లేడు పెట్టేవిధంగా సీపీ శ్రీకాంత్ వ్యూహాలు రచ్చించారు. కొత్త సంవత్సరం వేడుకుల వేదికగా యువతను టార్గెట్‌గా అమ్మకాలు జరుగుతున్నట్టు గుర్తించారు. దీనిపై పూర్తి వివరాలు మీడియా సమావేశంలో పోలీసులు తెలియజేయనున్నారు.

## మామిడిలోవ పంచాయితీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

### భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు



అల్లిపురం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

భీమిలి నియోజవర్గం ఆనందపురం మండలం మామిడిలోవ పంచాయితీలో పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మామిడిలోవలో అమూల్ మిల్క్ సెంటర్‌కు 16 లక్షలు, అంగన్వాడి స్కూల్‌కి 10 లక్షలు, సీసీ రోడ్డుకు 4 లక్షలకు శంకుస్థాపన శనివారం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేశారు. ఈ నేపథ్యంలో సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే విషయంలో రాజీపడకుండా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలు పొందాలని భావించిన సీఎం ఆ కారణంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవాలని ప్రతి కుటుంబంతో 4 నిమిషాలు గడిపి వారి సమస్యలు తెలుసుకోవాలని సిఎం తెలియపరిచారని వార్డు మెంబర్ దగ్గర నుంచి సర్పంచ్ యంపిటిసి నా వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకోవాలని సీఎం తెలియజరిచారని వార్డు మెంబర్ దగ్గర నుంచి సర్పంచ్ యంపిటిసి నా వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేయ్యాలని ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎదురులేని శక్తిగా ఎదుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఇంచార్జి ముత్తంశెట్టి మహేష్, యం పి పి మజ్జి, ప్రియాంక, జడ్పీటీసీ కోరాడ వెంకటరావు, మండలం పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, వైస్ ఎంపీపీ బొట్ట రామకృష్ణ, ప్రెసిడెంట్స్, ఎంపీటీసీలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## సచివాలయం కన్వీనర్లు, గృహసారధులు పార్టీ విజయానికి కృషి చేయాలి

### అక్కరమాని విజయనిర్మల పిలుపు

అల్లిపురం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలో గల జీవీఎంసీ 16వ వార్డులో కార్పొరేటర్ మొల్లి లక్ష్మీ అప్పారావు కార్యకర్తలు, ముఖ్య నాయకులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్యఅతిథులుగా విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల, విశాఖ తూర్పు నియోజకవర్గం పరిశీలకులు సత్యనారాయణ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సచివాలయం కన్వీనర్లు, గృహ సారధులు సంక్షేమ పథకాల అందించేందుకు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ కమిషనర్ నాగన్నను మర్యాదపూర్వకంగా కలిసిన శివదత్



నక్కపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త

విశాఖపట్నం డిప్యూటీ కమిషనర్ జినాగన్నను జనసేన రాష్ట్రకార్యదర్శి బోడపాటి శివదత్ మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం చేతికి అందించారు. శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా అవిశ్రాంతంగా శ్రమిస్తున్న డిప్యూటీ కమిషనర్ జినాగన్న సేవలు బహుప్రశంసనీయంగా శివదత్ తెలియజేశారు.

## మద్యం సేవిస్తున్న ఐదుగురిపై కేసుల నమోదు

వార్త ప్రభావం

పాయకరావుపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త

మందుబాబులకు అడ్డా.. పంపుహౌస్‌గడ్డ అన్న శీర్షికన ప్రభాతవార్తలో శుక్రవారం కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. ఈమేరకు పాయకరావుపేట అరటికాయలమార్కెట్ పంప్‌హౌస్ వద్ద మద్యం సేవిస్తున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారిపై పెట్టికేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా జాతీయరహదారి వైజంక్షన్‌వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా లైసెన్సులు లేకుండా వాహనాలను నడుపుతున్న 20 మందిపై నిభందనలప్రకారంకేసులు నమోదు చేసినట్టు పోలీసులు తెలియచేసారు.

## రాష్ట్రస్థాయి సాఫ్టుబాల్ పోటీలకు శ్రీప్రకాష్ విద్యార్థుల ఎంపిక

పాయకరావుపేట రూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త



స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్‌ఆఫ్ ఇండియావారి ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన ఆ౦ధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల విశాఖపట్నంనందు జరిగిన సాఫ్‌బాల్‌అండర్-14 అలాగే అండర్-17రా ష్ట్రస్థాయి ఎంపికల ప్రక్రియలో భాగంగా శ్రీప్రకాష్ విద్యార్థులు అండర్-17లో 10వ తరగతి విద్యార్థులుపిశివరామగణేష్, పిధరణిప్రియ అండర్-14 విభాగంలో 9వతరగతి విద్యార్థులు ఆర్‌కుమార్,ఎల్ దిలీప్‌కుమార్ వీరు ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయులు డివిశ్రీనివాస్ తెలిపారు. వీరు ఈనెల21 నుంచి శ్రీకాకుళం జిల్లా పలాసలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు విశాఖపట్నం జిల్లా తరుపున ఆడనున్నట్లు తెలిపారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులను సంస్థ యాజమాన్యం నరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, ప్రిన్సిఫాల్ మూర్తి, కోచ్ విశివ తదితరులు అభినందించారు.

## పేట ఆర్టీసీ కాంప్లెక్సులో బాత్రూంలు ఉన్నా... సౌకర్యాలు సున్నా

**- వాటర్‌లేక దుర్గంధంతో ఉన్న బాత్రూంలు - ప్రయాణికుల ఇబ్బందులు**







పాయకరావుపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త

పాయకరావుపేట ఆర్టీసీ కాంప్లెక్సులో వాటర్‌లేక బాత్రూంలు కంపుకొడుతున్నాయి. వందలాదిమందిప్రయాణికులు బాత్రూంలు లేక నరకం చూస్తున్నారు. ముఖ్యంగా మహిళా ఆర్టీసి కండక్టర్లుమరింతగా ఇబ్బందులకు గురవుతున్నారు. లిట్రన్‌కు వెళ్ళాలన్నా అలాగే టాయిలెట్‌కు వెళ్ళాలన్నావాటర్ కంప్లసరీ కావాల్సిందే. వాటర్ లేకపోతే బాత్రూకంకు ఎలా వెళ్తారు. షుగర్ పేషెంట్లకు నిత్యం బాత్రూం అవసరం ఉంటుంది. ప్రయాణికులు బాత్రూంలేక మరింత ఇబ్బందులకు గురవుతున్నారు. పాయకరావుపేట ఆర్టీసీ కాంప్లెక్సుకు రాజమండ్రి కాకినాడకు వెళ్ళే బస్సులు అలాగే అనకాపల్లి డిపోకు సంభందించిన బస్సులు వస్తుంటాయి.దీంతో కాంప్లెక్సుఎప్పుడూ నిత్యం వందలాదిమంది ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది. కొంతమంది ప్రయాణికులు టాయిలెట్ అర్జెంట్‌తో బాత్రూంలోనికి వెళ్ళి వచ్చేస్తున్నారు. అక్కడ నీళ్ళువేయకపోవడంతో బాత్రూం అంతా దుర్వాసన వెదజల్లుతుంది. ఇలా కొంతమంది అర్జెంటైన వాళ్ళు కంపుకొడుతున్నబాత్రూంలోనికి తప్పనిసరిపరిస్థితులలో ఆపుకోలేక టాయిలెట్‌కు వెళుతున్నారు. సుమారు నెలరోజుల నుంచి బాత్రూమ్‌లకు నీళ్ళుసౌకర్యం సదుపాయం లేక పాయకరావుపేట ఆర్టీసీకాంప్లెక్సులో బాత్రూంలకు వెళ్ళేందుకు ప్రయాణికులకు దారిలేకుండా పోయింది. బాత్రూంలకు వాటర్‌సప్లై చేసే మోటార్ మరమ్మత్తులకు గురికావడంతో వాటర్‌సప్లై ఆగిపోయిందని బాత్రూం నిర్వాహకులుతెలిపారు. ఆర్టీసీ అధికారులు మోటార్‌ను రిపేరుచేస్తే వాటర్‌సప్లై వస్తుందని బాత్రూంలనుయధావిధిగా క్లీన్‌చేసుకోవచ్చునని నిర్వాహకులు అంటున్నారు. పాయకరావుపేట ఆర్టీసీకాంప్లెక్సు మెయింటినెన్సు అంతా తూర్పుగోదావరి జిల్లా తుని ఆర్టీసి డిపో చూసుకుంటుంది.చర్యలు తీసుకుంటాం... ఆర్టీసీ డిపో మేనేజర్ కిరణ్ వివరణ బాత్రూంల మెయింటినెన్సు ఒక కాంట్రాక్టర్‌కు ఇచ్చామని కరెంటు, వాటర్ అన్ని సౌకర్యాలు అతడే చూసుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజర్ కిరణ్ అన్నారు. మోటార్ రిపేరువచ్చి వాటర్‌నిలిచిపోయిన విషయం డిపో మేనేజర్ దృష్టికి తీసుకువెళ్ళగా మోటార్‌రిపేరు చేసుకుని నీళ్ళు బాత్రూంలోనికి అందించాల్సిన బాధ్యత కాంట్రాక్టర్‌దే అన్నారు. మోటార్‌రిపేర్ అయినవిషయం తనదృష్టికి వచ్చిందని నిర్వాహకులతో మాట్లాడి తక్షణమే మోటార్ రిపేర్ చేసేవిధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాత్రూంల విషయంలో ప్రయాణికులను ఇబ్బందిపెడితే బాత్రూం నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని డిపోమేనేజర్ కిరణ్ తెలియజేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థికసహాయం

పాయకరావుపేట రూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త



పాయకరావుపేట శెట్టిబలిజపేటకు చెందిన కురుమళ్ళనేస్తాలమ్మ ఇటీవల విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన సంఘటన తెలిసిందే. ఈ నేపథ్యంలో మండలంలో శ్రీరామపురం గ్రామంలో ఉన్న ప్రేమ్‌స్వ రూపిమినిస్ట్రీస్20వేలు ఆర్థికసహాయంగా మృతురాలి కుటుంబానికి శనివారం అందచేసారు.

## నిధులు దుర్వినియోగం చేశారంటూ సర్పంచ్‌కు నోటీసు

**ఇది దారుణమంటూ సర్పంచ్ అప్పలనర్స ఆవేదన**




పాయకరావుపేట రూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త

కోతుల నిర్మూలనకు కృషిచేస్తుంటే నిదులు దుర్వి నియోగం చేసారంటూ లాయర్‌నోటీసు ఇవ్వడం దారుణంగా పాయకరావుపేట మండలం అరట్లకోట సర్పంచ్ పులగల అప్పలనర్స ఆవేదన వ్యక్తంచేసారు. శనివారం ఈ సంధర్భంగా స్థానిక విలేఖరులతో ఆమె మాట్లాడుతూ పంచాయితీ జనరల్‌ఫండ్‌నుండి 2లక్షలు నిదులను గ్రామంలో రైతులపంటలను నాశనంచేస్తూఅలాగే గ్రామస్తులను భయాందోళనలకు గురిచేస్తున్న కోతులను నిర్మూలించేందుకు తీర్మానంచేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై ఒకకమిటీని కూడా ఏర్పాటుచేసినట్లు చెప్పారు. ఇప్పటికేఅనేక కోతులను పట్టుకుని అటవీశాఖ అధికారుల సహాయంతో ఏజన్సీలో విడిచిపెట్టడం జరిగిందన్నారు.కోతుల నిర్మూలనకు చిత్తశుద్ధితో పనిచేస్తు న్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయితీకార్యదర్శి విజయరాజు,ఉపసర్పంచ్ తూమురమణ, వార్డు సభ్యులు అప్పారావు, బాబూరావు, రాజశేఖర్, నారాయణ, నానాజీ, శ్రీలక్ష్మి, రమేష్‌బాబు, వైఎస్సార్‌సిపి నాయకులు గుణశీల, నూకరాజు, టిడిపినాయకులు కుందూరి కుమార్, బీజేపీనాయకులు వేముల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలను దిక్కరించి, సమాజాన్ని ఎక్కిరించి..

## 'హైడ్రోపవర్'పై అఖిలపక్షం'ఫైర్' - ఏజన్సీ బంద్ సంపూర్ణం

కొయ్యూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త



గిరిజన చట్టాలను దిక్కరించి, గిరిజనుల మనోభావాలను ఎక్కిరిస్తూ కొయ్యూరు,చింతపల్లి మండలాల పరిధిలోని గ్రామాల్లో ప్రభుత్వం హైడ్రోపవర్‌ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం విడ్డూరంగా ఉందని గిరిజనసంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర విస్మయం వ్యక్తంచేసారు. హైడ్రోపవర్‌ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వడాన్ని నిరశిస్తూ గిరిజనసంఘం శనివారం ఏజన్సీబంద్‌కు పిలుపునివ్వగా దానికి టిడిపి,సిపిఎం,సిపిఐ,జనసేనపార్టీలు మద్దతుప్రకటించాయి. ఈమేరకు శనివారం మండలంలో బంద్ విజయవంతమైంది. ఈ సంధర్భంగా గిరిజనసంఘం నేతృత్వంలో అఖిలపక్షనేతలు మండలకేంద్రంలో ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దుకాణాలు మూతబడ్డాయి. ఈ సంధర్భంగా నేతలు మాట్లాడుతూ 1/70 చట్టాన్ని, పీసాచట్టాన్ని కాదని అనుమతులు ఎలా ఇచ్చారో? చెప్పాలని డిమాండ్ చేసారు. పవర్‌ప్రాజెక్టుకై ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దుచేయాలని, లేదంటూ అల్లూరి సీతారామరాజుబాటలో పయనించి ప్రభుత్వంపై ఉద్యమంచేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నేతలు ఎస్.సూరిబాబు, వై.అప్పలనాయుడుతోపాటు టిడిపి మాజీఎంపిపి గొలిసింగి సత్యనారాయణ, తోటదొరబాబు, కొర్రురామమూర్తి, జనసేననేతలు సాగినబుజ్జిబాబు, జి.లక్ష్మణ్, సిపిఐనేతలు నాగరాజు, నూకరాజు, ఆదివాసీజెఎసినేతలు మాకాడబుర్గులయ్య, గిరిజనసంఘంనేతలు ప్రభాకర్, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## కాళికానగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గాజువాక, డిసెంబర్17, ప్రభాతవార్త



జీవీఎంసీ 68వ వార్డు కాళికాంబనగర్‌లో పలు అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన జరిగాయి. ముఖ్య అతిథిగా గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి హాజరయి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 18.20లక్షల రుపాయలతో జిఐ త్రాగునీరు సరఫరా పైప్‌లైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసామన్నారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష, వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్, పార్టీ నాయకులు సంద్రాన నూకరాజు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## 67వ వార్డులో పైపులైన్ నిర్మాణానికి శంకుస్థాపన

గాజువాక, డిసెంబర్17, ప్రభాతవార్త



జీవీఎంసీ 67వ వార్డులో మంచినీటి పైపులైను నిర్మాణానికి ముఖ్య అతిథిగా గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి హాజరయి శంకుస్థాపన చేశారు. వార్డులో పాత లైను ద్వారా మంచినీటి సరఫరా సరిగ్గా జరగకపోవడం వలన స్థానిక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దీంతో డీసీఎంఎస్ ఛైర్మన్ పల్లా చినతల్లి ఎమ్మెల్యే నాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పల్లా పెంటారావు, చిత్రాడ అప్పారావు, ఈపు అప్పలరాజు, అన్నపూర్ణ, వాటర్ ఏఈ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కార్పొరేటర్ గులవిందల లావణ్య

గాజువాక, డిసెంబర్17, ప్రభాతవార్త.



జీవీఎంసీ 58వ వార్డు ములగాడ గ్రామంలో నిర్మించిన ఆరోగ్య కేంద్రంను శనివారం వార్డు కార్పొరేటర్ గులివిందల లావణ్య సందర్శించారు. కేంద్రంలో ప్రజలకు చేస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఆరోగ్య కేం ద్రాలను ప్రజలకు ఉత్తమ సేవలు అందించు విధముగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గులివిందల కృష్ణ, ఎదురురాజు, ముకుంద, శ్రీను పాల్గొన్నారు.

## పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలాల్ బుట్టో జర్దారీ ఖబడ్దార్ : కెఎన్‌ఆర్

గాజువాక, డిసెంబర్17, ప్రభాతవార్త




గాజువాక జీవీఎంసీ కార్యాలయం వద్ద బిజెపి ఆధ్వర్యంలో పాకిస్తాన్ విదేశాంగ మంత్రి బిలావల్ బుట్టో జర్దారీ దేశ ప్రధాని నరేంద్ర మోడీ పై జేసిన అనుచిత వ్యాఖ్యలు పై నిరసన తెలియజేస్తూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా గాజువాక బిజెపి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ ఉగ్రవాదుల పుట్టినిల్లు పాకిస్థాన్ అని అటువంటి దేశాని విదేశాంగ మంత్రిగా ఉన్న బిలావల్ బుట్టో జర్దారీ ప్రపంచం మెచ్చి నేత అయిన భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని భారతీయ జనతా పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకర్‌రావు, జిలకర్ర రమణ, భువనేశ్వరి, నాగేశ్వరరావు, కృష్ణంరాజు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ పేదవాడికి సొంత ఇల్లు ఉండాలి : వంశీరెడ్డి

గాజువాక, డిసెంబర్17, ప్రభాతవార్త.



ప్రతీ పేదవాడికి ఒక్క సొంత ఇల్లు ఉండాలన్నదే సీఎం జగన్మోహన్‌రెడ్డి అక్ష్యమని 74వ వార్డు వార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి అన్నారు. వార్డు పరిధి టీఐసీ పాయింట్ సచివాలయం పరిధిలో ఆ వార్డు కార్పొరేటర్ వంశీరెడ్డి ఆధ్వర్యంలో శనివారం అర్హులైన లబ్దిదారులకు రెండో విడత ఇళ్ల పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వంశీ ఒడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో చాలా మంది నిరుపేదలకు సొంతిల్లు కూడా లేక అవస్థలు పడుతున్నారని వారి కష్టాలు చూసి చలించిపోయి రాష్ట్రంలో ప్రతీ పేదవాడరికి ఒక సొంతిల్లు ఉండాలనే కృతనిశ్చయంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్ని హంగులతో ఇల్లును నిర్మించి పట్టాలను కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సచివాలయం ఎడ్మిన్ విజయ్, ఆర్పీలు, సిబ్బంది, వాలంటీర్లు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## 62వ వార్డు త్రినాధ్‌పురంలో ఇదేమి ఖర్మ కార్యక్రమం

గాజువాక, డిసెంబర్17, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఇదేమి ఖర్మరా రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమం పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు 62వ వార్డు త్రినాధ్‌పురంలో శనివారం ఏర్పాటు చేశారు. ప్రతీ ఒక్కరితో ముఖాముఖీ మాట్లాడి సమ్య తెలు సుకున్నారు. ఇచ్చిన పథకాలు కంటే రద్దు అయిన పథ కాలు గణబాబు దృష్టికి గ్రామ ప్రజలు ఎక్కువుగా తీసుకువచ్చారు. టిడ్కో హౌసింగ్ సంభందించి ఈ వార్డులో అధిక సంఖ్యలో రద్దు చేసారని ఇదేం కర్మ మాకు అని వాపోయారు. కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షులు మజ్జి మాలినాయుడు, సీనియర్ నాయకులు రాజమణి, డిప్ప సన్యాసిరావు, జూరెడ్డిగంగరాజు, చంద్రశేఖర్, నర్సింగరావు, దుర్గారావు, రాజు, శ్రీధర్, సేనాపతి రాము, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేతన సవరణలో గుర్తింపు యూనియన్. సీఐటీయూ విఫలం

గాజువాక, డిసెంబర్17, ప్రభాతవార్త.



ఉక్కు ఉద్యోగుల వేతన సవరణ విషయంలో ప్రస్తుత గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, గత గుర్తిం పు సంఘం సీఐటీయూ పూర్తిగా విఫలమ య్యాయని ఇంటక్ జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. ప్లాంట్‌లో శనివారం జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఎన్‌జెసీఎస్‌లో గత ఏడాది అక్టోబర్‌లో ఉద్యోగుల వేతన సవరణ పై ఒప్పందం జరిగిందని అప్పుడు యాజమాన్యం పై ఒత్తిడి తెచ్చి సీఐటీయూ చేయలేదని తరువాత అధికారంలోకి వచ్చిన ఏఐటీయూసీ కూడా ఏమీ చేయలేదని ఆరోపించారు. వేతన సవరణ విషయం లో ఇప్పుడు కార్మిక వర్గాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయన్నారు. కార్మికులకు ఏ మాత్రం అన్యాయం జరిగినా సహించేది లేదని హెచ్చరించారు. కార్మికుల పక్షాన ఇంటక్ పోరాటాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు, కారు రమణ, కొవిరి అవతారం, ఎస్‌ఏ నాయుడు, కొమ్ము ప్రసాద్, గొందేశి ప్రభాకర్‌రెడ్డి, మంత్రి గోపినారాయణ, మొల్లి ఈశ్వరరావు, మద్ది అప్పల రాజు, డి.మోహన్, త్రిమూర్తులు, వేణువర్మ, మింది దేముడు, యల్లాజీరావు, గంగవరం గోపి పాల్గొన్నారు.

## లోదొడ్డి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సస్పెన్షన్ : ఏటిడబ్ల్యుఓ హాసిని

రాజవొమ్మంగి, డిసెంబరు 17, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లోదొడ్డి గిరిజన సంక్షేమ ఆశ్రమ యుపిస్కూల్ (ప్రస్తుత ప్రాధమిక పాఠశాల) ప్రధానోపాధ్యాయులు యం.సువర్ణకుమార్‌ను సస్పెండ్ చేస్తూ రంపచోడవరం ఇన్‌చార్జి గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరక్టర్ సిహెచ్.శ్రీనివాసరావు ఆదేశాలను ఈనెల 16 తేదీన జారీచేసినట్లు ఏటిడబ్ల్యుఓ హాసిని శనివారం తెలిపారు. ఆశ్రమపాఠశాల విధులు పట్ల ప్రధానోపాధ్యాయులు నిర్లక్ష్యంగా ఉంటున్నారని లోదొడ్డి పంచాయతీ సర్పంచ్ లోతా రామారావు, వార్డుమెంబర్లు కలిసి రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి పిర్యాదు చేయడంపై తాను విచారణ చేసినట్లు ఏటిడబ్ల్యుఓ అన్నారు. ఐటిడిఏ పిఓ ఆదేశాలు ప్రకారం ఇన్‌చార్జి డిడి సస్పెన్షన్ ఉత్వర్వులను జారీ చేసారన్నారు. అదే పాఠశాలలో సీనియర్ ఉపాద్యాయులకు ప్రధానోపాధ్యాయులు బాధ్యతలను ఇవ్వనున్నట్లు హాసిని అన్నారు. కాని సస్పెన్షన్ ఆర్డరు కాఫీని సంబందిత ప్రదానోపాధ్యాయులు తీసుకోలేదని ఆమె తెలిపారు.

## 19న మారేడుబాకలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం

**మండల వైసిపి కన్వీనర్, సొసైటీ ఛైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ**

రాజవొమ్మంగి, డిసెంబరు 17, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీలో గల ఉర్లాకులపాడు, కోసూరివారివీధి, జి.శరభవరం గ్రామాల్లో 19 తేదీ సోమవారం గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం జరుగుతుందని మండల వైకాపా కన్వీనర్, సొసైటీ ఛైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని రామకృష్ణ కోరుతున్నారు.

## ఫార్మాసిటిలో ఉద్యోగాల కోసం నిరాహారదీక్షలకు అనుమతులు ఇవ్వండి

**వైసిపి మండల మాజీ అధ్యక్షులు చిన్నారావు**

పరవాడ, డిసెంబర్17, ప్రభాతవార్త



ఫార్మాసిటిలో ఇటీవల నిర్వాసితులు, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా స్థానికేతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న కొందరి తీరుకు నిరసనగా ఫార్మాసిటి గేటు వద్ద తమ హక్కుల సాధనకు రిలే నిరాహార దీక్షలు చేయడానికి అనుమతులు కావాలంటూ వైసిపి మాజీ మండల అధ్యక్షులు బొద్దపుచిన్నారావు డిఎస్‌పిని కోరారు. ఈమేరకు శనివారం పోలీసు స్టేషన్‌లో సిఐ ఈశ్వరరావుకు రిలే నిరాహాల దీక్షలకు సంభందించి అనుమతులు ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా బొద్దపు మాట్లాడుతు ఫార్మాసిటిలో ఉన్న పరిశ్రమల్లోను, ఫార్మా డవలపర్ రాంకీలోను ఇటీవల ఉద్యోగ ఉపాది అవకాసాల్లో మొదటి ప్రాధాన్యత ఫార్మా నిర్వాసితులు, స్థానికులుకు కాకుండా స్థా నికేతురులు నియమించారని వీటిపై తమ ఎమ్మెల్యే అదీప్‌రాజ్ దృష్టికి తీసుకువచ్చిన వారు స్పందించలేదని అన్నారు. దింతోనే తాను పార్టీ అధ్యక్షపదవికి రాజీనామా చేశానని అన్నారు. ఫార్మాలో నిర్వాసితులు, స్థానికులకు ఉద్యోగ నియామకాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వని పరిశ్రమల మాజమాన్యాలు దిగివచ్చేవరుకు తమ పోరాటం వివిధ రకాలుగా చేయనున్నామని వీటిలో మొదటిగా రిలేనిరాహార దీక్షలకు చేయడానికి ఎస్ఇజెడ్ గేటు వద్ద టెంట్ వేయడానికి దీక్షలు చేపట్టడానికి పోలీసు శాఖ నుండి అనుమతులు కోసం డిఎస్‌పికి సిఐ ద్వారా తమ లేఖను అందజేశామని అన్నారు. సిఐని కలిసిన వారిలో చిన్నారావుతో పాటు బొద్దపు శ్రీనువాసరావు, కంచిపాటి భాస్కరరావు, నెల్లి శ్రీనువాసరావు, బొద్దపు అప్పలరాజు, రామ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## నేడు భవానీలు విరుముడితో విజయవాడ యాత్ర : గురుభవాని తోట సూరిబాబు

రాజవొమ్మంగి, డిసెంబరు 17, ప్రభాతవార్త



భవానీ మండల, అర్థమండల దీక్షలను పూర్తి చేసుకున్న భవానీలు ఆదివారం విరుముడితో విజయవాడ ఇంద్రకీలాద్రి యాత్రకు బయలు దేరనున్నట్లు రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గురుభవానీలు తోట సూరిబాబు, లబ్బర్తి గురుభవాని కళ్యాణం తెలిపారు. ఆదివారం ఉదయం నుండే లబ్బర్తి, జెడ్డంగి దుర్గాదేవి ఆలయాల్లో భవానీలకు పూజలు తదుపరి విరుముడిని ఏర్పాటు చేస్తారు. అనంతరం విజయవాడ యాత్రకు విరుముడితో బయలుదేరి వెళ్ళి సోమవారం చండీయాగం తరువాత దీక్ష విరమణ చేయడం జరుగుతుందని గురుభవాని సూరిబాబు అన్నారు. దీక్షలో మద్యం, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ప్రతీ రోజూ రెండు పూటలా చన్నీటి స్నానం, ఒకపూట బోజనం, ఒక రోజు మౌనదీక్ష వంటి కార్యక్రమాలు మనిషి సత్ప్రవర్తనకు దోహదపడతాయని సూరిబాబు భవాని వెల్లడించారు.

## బడదనాంపల్లిలో జోరుగా ప్రభుత్వ ధాన్యం కొనుగోలు

రాజవొమ్మంగి, డిసెంబరు 17, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి పంచాయతీలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు జోరుగా సాగుతోంది. 51.64 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు బడదనాంపల్లి సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ శివకుమార్ తెలిపారు. ఈపంచాయితీలో బడదనాంపల్లి, చినరెల్లంగిపాడు, లక్కవరప్పాడు, కిమ్మలగడ్డ, అమ్మిరేకుల, కొత్తవీధి గ్రామాల్లో 324 ఎకరాల్లో వరినాటు వేయగా 270 ఎకరాల్లో వరిని కోసి, 75 ఎకరాల్లో వరి నూర్పిడి పూర్తి అయ్యిందని శివకుమార్ అన్నారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని అమ్మి గిట్టుబాటు ధరను పొందాలని శివకుమార్ రైతులకు తెలియజేస్తున్నారు.

## 22న విద్యార్థుల సదస్సును విజయవంతం చేయండి

చోడవరం, నవంబరు 17, ప్రభాతవార్త



విద్యా ఉపాది రంగాలపై విశాఖలో డిసెంబరు 22వ తేదీన జరిగే ఉత్తరాంధ్ర విద్యార్థుల సదస్సును విజయవంతం చేయాలని చోడవరంలో బస్సు కాంప్లెక్స్ వద్ద పీడీఎస్‌వో ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌వో జిల్లా నాయకులు సియాద్రి రుద్రి మాటా్లడుతూ సమస్య సాధనకు విద్యార్థులు పోరాడుతూనే వుండాలని పిలుపునిచ్చారు. జాతీయ విద్యావిధానం 2020ను రద్దు చేయాలి. విలీనాల పేరుతో జరుగుతున్న పాఠశాలల మూసివేతను ఆపాలి. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ మరియు ఇతర ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణ విరమించుకోవాలని, డిగ్రీ వరకు తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలి. తదితర 12 అంశాలపై ఈ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలి

చోడవరం, నవంబరు 17, ప్రభాతవార్త



చోడవరం ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా చోడవరం సీఐ బీ.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చోడవరం ప్రాంతంలో ఆటోలు రోడ్లపై దుకాణాలు వారికి అవగాహన కల్పించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే చోడవరం మెయిన్ రోడ్డు కొత్త ఊరు సెంటర్ పాత బస్టాండ్ ఆర్టీసీ కాంప్లెక్స్ ఏరియాలలో ఆటోలో మైక్ ప్రచారం చేశారు. అదే విధంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహన చోదకులు అందరికి కూడా అలాగే త్రిబుల్ రైడింగ్ వాహన చోదకులను లైసెన్స్ లేనివారిని స్టేషన్‌కు పిలించి కౌన్సెలింగ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ అప్పలనాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు సీజ్



చోడవరం, నవంబరు 17, ప్రభాతవార్త

చోడవరం గౌరీపట్నం గ్రామంలో తెల్లవారుజామున రెండు ఇసుక ట్రాక్టర్లు అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుండగా పట్టుకుని సీజ్ చేయడం జరిగిందని ఎస్ఐ అప్పలనాయుడు తెలిపారు. ఏపీ 39 టీకే 3991, ఏపీ 31 సీఎక్స్ 3782 నెంబర్ల గల ఇసుక ట్రాక్టర్లు పట్టుకోవడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి కొరపాల యాదయ్య, బొబ్బిలి సంతోష్‌కుమార్‌లను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ అప్పలనాయుడు తెలిపారు.


## చోడవరంలో వరుస దొంగతనాలు

చోడవరం, నవంబరు 17, ప్రభాతవార్త



చోడవరం పట్టణంలో మళ్లీ దొంగతనం జరిగింది. స్థానిక గునిశెట్టి వారి వీధిలో దగ్గు పార్వతమ్మ ఇంట్లో ఎవరూ లేని సమయంలో చోరీ జరిగింది. పార్వతమ్మ కుమారుడు జగదీష్, కోడలు శ్రీదేవి, పిల్లలతో కలిసి విజయవాడ దుర్గాదేవి ఆలయంలో చండీయాగం చేయించుకునేందుకు వెళ్లారు. అయితే శనివారం ఉదయం తలుపు తెరిచి వుండటంతో పక్కనే వున్న కుటుంబీకులు పార్వతమ్మకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీంతో ఇంటికి వచ్చి చూడగా బీరువా తలుపులు తెరిచి అలందులో వున్న ఏడున్నర తులాల బంగారం, 30 తులాల వెండి సామాగ్రి అపహరణకు గురయ్యాయి. పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ శ్రీనివా సరావు ఆధ్వర్యంలో ఎస్ఐ అప్పలనాయుడు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఇటీవల కాలంలో చోడవరం పరిసర ప్రాంతాల్లో వరుస దొంగతనాలు జరుగుతుండటంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నార

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన



చోడవరం, నవంబరు 17, ప్రభాతవార్త

స్థానిక ఉషక్షదయ విద్యాసంస్థలు జె.రమణాజీ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన వచ్చింది. కార్యక్రమంలో సుమారు 90యూనిట్ల రక్తం సేకరించామని విశాఖ ఏఎస్‌రాజు వాలంటీర్స్ బ్లడ్‌బ్యాంకు కోఆర్డినేటర్ రవిశంకర్ తెలియజేశారు. రక్తదాన శిబిరాన్ని ఉద్దేశించి రమణాజీ మాట్లాడుతూ యువత ఇటువంటి కార్యక్రమంలో మరింద ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉషోదయ అద్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## వైస్‌ఎంపిపి అర్హతపై విచారణ చేయాలి

గొలుగొండ డిసెంబర్ 17,ప్రభాతవార్త



మండల వైస్‌ఎంపిపి సుర్ల అదినారాయణకు ఏర్హతతో జగనన్న కాలనీ కేటాయించారో అధికారులు చెప్పాలని చోద్యం టిడిపి నాయుకులు ప్రశ్నించారు. చోద్యం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎంపిటీసి నాతిరెడ్డి అప్పలనాయుడు,మాజీ సర్పంచ్ అదపురెడ్డి ప్రభాకరావు స్థానిక నాయుకులతో కలసి వైస్‌ఎంపిపికి కేటాయించిన ఇంటి స్థలం,కాలనీ ఇల్లు ఏఅర్హతతో ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేసారు. ఇదిరమ్మ కానీ,నేడు జగనన్న కాలనీను అప్పటి నుండి ఇప్పటివరకు సుర్ల భవాని పేరు మంజూరు చేస్తు వస్తున్నారని వివరాలు వెల్లడించారు. పేదలకు అందాల్సి న పదకాలు అధికారంతో తమకు అనుకూలంగా మార్చుకోని అర్హులకు మెడిచేయి చూపుతున్నారని అరోపించారు.ఇదేనా ప్రభుత్వ తీరు అంటూ.. సోంత ఇల్లు,భూములు కల్గిన వైస్‌ఎంపిపికి ప్రభుత్వ స్థలం ఏఅర్హతతో ఏలా కేటాయించారో చెప్పాలన్నారు. అలాగే నేడు జగనన్న కాలనీలో ఇంటి స్థలం కోసం అంతోమంది నిరుపేదలు ధరఖాస్తు చేసుకుంటే వాని ప్రక్కను పెట్టి సోంత ప్రయెజనాలకు పథకాలను వినియెగించుకోవడం విడ్డూరమన్నారు. తక్షణం విచారణ చేపట్టి అర్హులకు న్యాయం చేయాలని అధికారులను డిమాండ్ చేసారు. ఈవిషయంపై స్పందనలో జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేస్తామన్నారు. వీరివెంట టిడిపి నాయుకులు నాతిరెడ్డి అప్పలనాయుడు,కోరుప్రోలు జోగిరాజు తదితరులు పాల్గొన్నారు.

## వాడ్రాపల్లి గొల్లలపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

### యలమంచిలి శాసనసభ్యులు కన్నబాబురాజు

యలమంచిలి, డిసెంబర్ 17, ప్రభాతవార్త



మునగపాక మండలం వాడ్రాపల్లి సచివాలయం పరిధి గొల్లలపాలెం వాడ్రాపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని యలమంచిలి శాసనసభ్యులు యువి రమణమూర్తిరాజు (కన్నబాబు) మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్‌వర్మ



(తేజ) నిర్వహించడం జరిగింది. జగనన్న మూడేళ్ల పాలనలో వారి కుటుంబాలకు అందిన లబ్ధి గురించి వివరిస్తూ అర్హత ఉండి ఇంకా ఏమైన పథకాలు అందలేదా అని అడిగి తెలుసుకున్నారు. కొంతమంది గ్రామస్తులు తెలియజేసిన వివరాల ప్రకారం తక్షణమే వారి సమస్యలను



పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం, మునగపాక మండలాల నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు సచివాలయం సిబ్బంది గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్థాన్ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి బిలావల్ భుట్టో జర్దారి మీద చర్యలు తీసుకోవాలి

### భారతీయ జనతా పార్టీ డిమాండ్



అల్లిపురం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

ప్రపంచ నేత భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ మీద అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానకరంగా, పరుషంగా మాట్లాడిన పాకిస్తాన్ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి బిలావల్ భుట్టో జర్దారి, మీద తగు చర్యలు వెంటనే తీసుకోవాలని కోరుకుంటూ శనివారం కేంద్ర రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆదేశానుసారం విశాఖపట్నంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసనలు తెలియపుతున్న దక్షిణ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ నాయకులు ఎన్ విజయానంద్‌రెడ్డి, రూపాకుల రవికుమార్, ఓ ఆల్బర్ట్ బుద్ధ లక్ష్మీనారాయణ, సిహెచ్ రాజబాబు, డి బాలాజీ, ఎల్లాజీ ఓ సూర్యనారాయణ, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని బిలావల్ భుట్టో జరాదరి, నీ మంత్రివర్గం నుంచి తొలగించాలని అతనిపై తగు చర్యలు తీసుకోవాలని అతని దిష్టిబొమ్మను దహనం చేశారు.

## సాగర్ తీరాన వైజాగ్ ఆటో ఎక్స్‌పో ప్రారంభించిన పోర్టు చైర్మన్, మేయర్

### -కొలువుతీరిన కొత్త బ్రాండ్ కార్లు, బైకులు

### - సంవత్సరాంతపు ఆఫర్లకు అద్భుత స్పందన



అల్లిపురం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

విశాఖ సాగర తీరాన ఆటో ఎక్స్‌పో ఘనంగా ప్రారంభమైంది. శనివారం ఉదయం విశాఖ పోర్టు ఆధారిటీ చైర్మన్ కె.రామ్మోహనరావు, నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారిలు సంయుక్త ఈ ఆటో ఎక్స్‌పోను ప్రారంభించారు. ఈ సందర్భంగా పోర్టు చైర్మన్ రామ్మోహన్‌రావు మాట్లాడుతూ ప్రతి ఏడాది సంవత్సరాంతపు సేల్స్‌లో భాగంగా ప్రత్యేక ఆఫర్లతో కొనుగోలుదారులకు డిస్కౌంట్ ఆఫర్‌లు ఇస్తూ ఆటో మొబైల్ రంగంలో అన్ని బ్రాండ్ల కార్లు బైకులు కంపెనీలు ముందుకు రావడం కొనుగోలుదారులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. 20 కంపెనీలు తమ కొత్త ఉత్పత్తులను అమ్మకాలు జరుపుతుండడం వాహన కొనుగోలుదారులకు మంచి అవకాశం అని అన్నారు. అనంతరం నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ ముంబై, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, కోల్‌కత్తా, వంటివ నగరాల్లో ఆటో ఎక్స్‌పోలు విశాఖలో జరగడం అభినందనీయన్నారు. శని, ఆదివారాల్లో సాగరతీరానికి వచ్చే వేలాది మంది ఈ ఎక్స్‌పో సందర్శించడం ద్వారా మంచి మంచి ఆఫర్లను సొంతం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నెరెడ్ కో రాష్ట్ర అధ్యక్షుడు నగేష్, ఏపి టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయ్‌మోహన్, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు, రేస్ ఎంటర్టైన్మెంట్స్ ఈవెంట్ మేనేజర్ దాడి రవికుమార్, ఆయా ఆటోమొబైల్ కంపెనీల డీలర్లు, సీఈవోలు, జిఎంలు తదితరులు పాల్గొన్నారు.

## గొడవకు దారితీసిన పార్కింగ్

### పెదవి కొరికేసిన నిందితుడు





ఆరిలోవ, డిసెంబర్ 17, ప్రభాతవార్త

ఎండాడ లలిత నగర్ జన్సిసిస్ అపార్ట్‌మెంట్‌లో ఓ వ్యక్తి పై మరో వ్యక్తి దాడి చేసి పెదవి కొరికేసిన ఘటన చోటుచేసుకుంది. ఆరిలోవ స్టేషన్ రైటర్ చిన్నమ్మనాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎండాడ లలిత నగర్ జెన్సిసిస్ అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్న శ్రీనివాసరావు పార్కింగ్ స్థలంలో అదే అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న భగవాన్ చౌదరి అనే వ్యక్తి బైక్ పార్కింగ్ చేశాడు. తన పార్కింగ్ స్థలంలో ఎందుకు మీరు పార్కింగ్ చేశారని శ్రీనివాసరావు అడగగా వారిద్దరి మధ్య వాగ్వాదం పెరిగి ఒకరిపై ఒకరు దాడికి పాల్పడ్డారు. భగవాన్ చౌదరి కోపంతో శ్రీనివాసరావుపై దాడికి చేసి పెదవి కొరికేశాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో శ్రీనివాసరావు ఆరిలోవ పోలీసులకు పిర్యాదు చేసి ఆసుపత్రిలో చేరారు. విచారణ చేపట్టిన పోలీసులు భగవాన్ చౌదరిని అదుపులో తీసుకొని కేసు నమోదు చేశారు. ఈ కేసు సీఐ ఇమ్మాన్యుయేల్‌రాజు ఆధ్వర్యంలో శాంతిభద్రతల ఎస్.ఐ. అప్పారావు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.


స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 21-12-2022 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ నెంబర్ 9848306312, 8500297996


## ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు

అల్లిపురం, డిసెంబర్ 17, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు



శనివారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకు స్వయంగా వచ్చి విన్నవించారు. వారి వద్ద నుంచి సంబంధిత వినతిపత్రాలను దరఖాస్తులు తీసుకుని అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ గ్రాండ్ క్రిస్మస్ గోడ పత్రిక ఆవిష్కరణ

అల్లిపురం, డిసెంబర్ 17, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రాండ్ క్రిస్మస్ గోడ పత్రికను విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ భీమిలి నియోజకవర్గం ఇంచార్జి కోరాడ రాజబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో క్రైస్తవులకు చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. ఈనెల 20వ తేదీన విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగే గ్రాండ్ క్రిస్మస్ వేడుకను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ వేడుకను నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం అధ్యక్షులు ఉరుకూటి డేవిడ్ చేస్తున్న పార్టీ కార్యక్రమాలను అభినందించి క్రైస్తవుల పక్షాన పోరాడాలని ఆ పోరాటంలో నేను కూడా భాగస్వామ్యం అవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు ఉరుకుటి డేవిడ్, పాత్ర పల్లి రాజ్‌కుమార్, బర్రి రాజ్‌కుమార్, చిన్న కృష్ణరాజు, జయరాజ్, ప్రభాకర్ అబ్రహం పద్మకుమార్, హనొక్, డానియల్, రాజా జోసెఫ్, కృపాకర్, ఇమ్మనుయేల్, నోయాల్ తదితరులు పాల్గొన్నారు.

## 51వ వార్డులో గడప గడపకు కార్యక్రమంలో కె కె రాజుతో పాటు పేడాడ రమణికుమారి





అల్లిపురం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

51వ వార్డులో గాంధీనగర్-2లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమంలో 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీను, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, బూత్ కన్వీనర్లు, సభ్యులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్న వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి.

## మాడుగుల నియోజకవర్గ పరిధిలో రోడ్లకు ప్రత్యేక మరమ్మత్తులు

### -జిల్లాస్థాయిలో ఆర్‌అండ్‌బి అధికారులతో సమీక్షా సమావేశం

### -పలు సూచనలు చేసిన డిప్యూటీ సీఎం బూడి



అల్లిపురం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

అనకాపల్లి దేవరాపల్లి, మాడుగుల నియోజకవర్గ పరిధిలోని రోడ్ల ప్రత్యేక మరమ్మత్తులకు సంబంధించి 12 రకాల పనులను 83 కి.మీ మేర 16.2 కోట్ల రూపాయల పనులకు సంబంధించి జిల్లా స్థాయి ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష సమావేశం శనివారం ఉదయం తారువలోని ఉపముఖ్యమంత్రి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో 57 పిరియాడికల్ మెయింటన్స్ పనులపై అధికారులకు పంచాయితీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఈఈ రమేష్, డిఈ ధనుంజయ్ మండలాల జెఈలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు డిస్కౌంట్తో కూడిన పాలసీ

అల్లిపురం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

మహిళలను ప్రోత్సహించాలనే సంస్థ ప్రయత్నంలో భాగంగా కుటుంబ ఫ్లోటర్ పాలసీలో అమ్మాయిలకు బీమా కోసం ఐదు శాతం డిస్కౌంట్ రిలయన్స్ హెల్త్ ఇన్ఫినిటీ పాలసీ అందిస్తుంది. ఒకవేళ ప్రపోజర్ మహిళ అయితే మరొక ఐదు శాతం డిస్కౌంట్ ను కూడా అందిస్తుంది. ఈ పాలసీని ఆన్లైన్‌లో కొనుగోలు చేయడం ద్వారా వినియోగదారులు 10శాతం డిస్కౌంట్ ను పొందవచ్చు. వినియోగదారుల ప్రయోజనం కోసం పాలసీ అనేక ఇతర డిస్కౌంట్స్‌ను కూడా అందిస్తుంది, రిలయన్స్ హెల్త్ ఇన్ఫినిటి పాలసీని డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. రిలయన్స్ జనరల్.కో.ఇన్‌లోనూ రిర్పజెంటేటివ్ ద్వారా పొందవచ్చున్నారు.

## అట్టహాసంగా గీతం పూర్వవిద్యార్థుల హోమ్ కమింగ్

రుషికొండ, డిసెంబర్ 17, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 2001 సంవత్సరం నుంచి 2007 సంవత్సర కాలంలో వివిధ కోర్సులు అభ్యసించి దేశ, విదేశాలలో ఉన్నత స్థానాలలో నిలిచిన పూర్వవిద్యార్థులకు హోమ్ కమింగ్ 2022 పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పండుగ వాతావరణంతో అట్టహాసంగా నిర్వహించిన ఈ ఆ పూర్వ విద్యార్థి సమ్మేళనానికి వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థుల కుటుంబ సభ్యులతో సహ హాజరుకావడం మరింత వన్నె తెచ్చింది. పూర్వ విద్యార్థుతో ప్రత్యేక సమావేశంతో పాటు క్రీడా, సాంస్కృతిక పోటీలు, గీతం సందర్శన, అధ్యాపకులతో ముఖాముఖి, భవిష్యత్ ప్రణాళికలపై చర్చలు, హెమ్‌కమింగ్ -2022లో భాగంగా ఏర్పాటు చేశారు. దాదాపు వేయి మంది పూర్వవిద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. శనివారం పూర్వ విద్యార్థుల రాకతో గీతంలోని పలు విభాగాలలో మేళతాళాలతో ఆహ్వానం పలికి ఆశ్చర్యంతో ముంచెత్తారు. విభాగాలలో పూర్వవిద్యార్థులు సమావేశమై తమకు చదువు చెప్పిన అద్యాపకులను సన్మానించారు. అనంతరం సాయంత్రం నిర్వహించిన వేడుకలలో గీతం అధ్యక్షుడు




ఎం.శ్రీభరత్ ముఖ్యఅతిధిగా హాజరై పూర్వవిద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. 2040 సంవత్సర నాటికి ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా గీతంను తీర్చిదిద్దే ప్రణాళికతో పనిచేస్తున్నామన్నారు. దీనికి పూర్వవిద్యార్థుల సహాయ సహకారాలు అవసర మన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, రిజిస్ట్రార్ డి గుణశేఖరన్, గీతం కార్యదర్శి ఎమ్ భరద్వాజ, ప్రొవైస్ ఛాన్సలర్‌లు ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, ప్రొఫెసర్ జయశంకర్ వారియర్, డాక్టర్ గీతాంజలి, పూర్వవిద్యార్థుల విభాగం డిప్యూటీ డైరెక్టర్ పి.నవీన్, సహాయ డీన్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్, వివిధ కళాశాలల డీన్‌లు, డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల తమ స్పందన తెలియజేశారు.

## క్రికెట్ క్రీడా పోటీలకు క్రీడా జట్లను ఆహ్వానం పలికిన ఆడారి ఆనంద్‌కుమార్




అల్లిపురం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

ఈనెల డిసెంబర్ 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల ప్రియతమ నాయకుడు, ప్రియతమ నేత రాజన్న తనయుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా చేపట్టబోవు క్రికెట్ క్రీడా పోటీలకు పశ్చిమ నియోజకవర్గం పరిధిలో గల 14వ వార్డుల నుంచి క్రికెట్ క్రీడా జట్లను సాదరంగా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆహ్వానించారు. క్రీడాకారులు సంబంధిత వార్డులో వారు మాత్రమే ఉండవలెను దాని కొరకు ఆధార్‌కార్డు జెరాక్స్ ఇవ్వవలెను, పోటీలు హాట్ టెన్నిస్ బాల్‌తో నిర్వహించబడునని ఆయన తెలిపారు గెలిచిన వారికి ప్రైజ్ మనీ ఫస్ట్ ప్రైజ్ 50,000/- సెంకడ్ ప్రైజ్ 30,000/-, థర్డ్ ప్రైజ్ 20,000/- వుంటాయని ఆయన తెలిపారు.

## ధనుర్మాస ప్రాశస్త్యం ఆధ్యాత్మిక ప్రసంగం



అల్లిపురం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

భక్తకోటికి ప్రీతికారం తిరుప్పావై ధనుర్మాసం రోటరీ క్లబ్ విశాఖ పోర్టు సిటీ ఆధ్వర్యంలో జగదాంబ జంక్షన్ వద్ద గల కార్యాలయం ప్రాంగణంలో సంస్థ అధ్యక్షులు యు యస్ శర్మ అధ్యక్షతన ధనుర్మాస ప్రాశస్త్యంపై ఆధ్యాత్మిక ప్రసంగం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ అధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ సభికులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగంచేస్తూ శ్రీవైష్ణవ క్షేత్రాలలో ధనుర్మాస వైభవం కోటి కాంతులతో ప్రకాశిస్తుందని అన్నారు. ఎంతో ప్రీతికారమని ముఖ్యంగా 30 పాశురములుగా ఏర్పడినటువంటి తిరుప్పావైవి మననం చేసుకుంటే ఆండాళ్ తల్లి యొక్క భక్తి శ్రద్ధ ఏకగ్రాత దీక్ష శ్రీమన్నారాయణ మూర్తిని సేవించే విధానం తెలుస్తుందన్నారు. శ్రీ స్వామివారి పరిపూర్ణ కటాక్షం లభిస్తుందని అన్నారు. ఈ భూమిపై జన్మించిన ప్రతి ఒక్కరూ పరమాత్ముడు అయినటువంటి విష్ణువుని సంకీర్తనలతో పరిపూర్ణంగా సేవిస్తే చింతలు లేని జీవితం ఏర్పడడమే కాకుండా అధ్యాత్మిక చైతన్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుధీర్, చౌదరి, పూర్వ గవర్నర్ జి.విశ్వనాథ్ ఉప గవర్నర్ రాథోడ్ రోటరీ క్లబ్ విశాఖ పోర్టు సిటీ, రోటరీక్లబ్ విశాఖ వ్యాలీ రోటరీక్లబ్ వైజాగ్ ఎలైట్, రోటరీక్లబ్ విశాఖ స్మార్ట్ సిటీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు సంక్షేమం - కె కె రాజు

అల్లిపురం, డిసెంబర్ 17, ప్రభాతవార్త



గడప గడపకు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. ఈమేరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణతో గాంధీనగర్-2 భీమనగర్ అప్పయ్యనగర్లో కలిసి శనివారం పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అభివృద్ధిని వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ కె కె రాజు పర్యటించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఒక అద్భుతమైన ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని అందులో మమేకమై వారి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రూపొందించారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికల సమయంలోనే ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో దర్శనమిచ్చే వారిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రరెడ్డి అధికారం చేట్టిన మూడేళ్లకే ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకున్నారని గుర్తుచేశారు. ప్రజలకు మెరుగైన సుపరిపాలన అందిచడమే లక్ష్యంగా భరోసా కల్పించే విధంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అవినీతి రహిత సంక్షేమ పథకాలు అమలు చేయడమే వైసీపీ ప్రభుత్వం నియోజకవర్గంలో వార్డుల వారీగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచే విధంగా ప్రజల హృదయాల్లో ముఖ్యమంత్రి కొలువై ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు, కిరణ్, రాజు పేడాడ రమణికుమారి, డైరెక్టర్ పైడి శ్రీను, రాయుడు శ్రీను, దిడ్డి రమేష్, అంబటి శైలేష్, నమ్మి నాగేశ్వరావు, తిరుమలరావు, షేక్ బాబి, కె చిన్న, వసంతల అప్పారావు, పుపచ్చ చంద్రశేఖర్, రెడ్డి, రత్నం, దయయతి, లత, వరలక్ష్మి, ధర్మవతి, రాణి, మసినమ్మ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## ఎర్నిమాంబ అమ్మవారి హుండీల లెక్కింపు

అల్లిపురం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

జ్ఞానాపురంలోని శ్రీ ఎర్నిమాంబ అమ్మవారి దేవస్థానం హుండీలను శనివారం లెక్కించారు. అక్టోబర్ 26 నుంచి డిసెంబర్ 17 వరకు 52 రోజులకు గాను హుండీల ద్వారా అమ్మవారికి రూ. 15,29,566 రూపాయల ఆదాయం లభించింది. ఈ కార్యక్రమంలో ఈఓ ఎస్ ప్రసన్నలక్ష్మి పర్యవేక్షకులుగా హాజరాయ్యరు ఆలయ కార్యనిర్వహణాధికారి డీవీఈ సురేష్ బాబా, శ్రీహరి సేవ సంఘం, గోపాలపట్నం వారు లెక్కించగా కానిస్టేబుల్ వరహాలు పాల్గొన్నారని ఈఓ సురేష్ బాబా తెలిపారు.




యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం-530001. ఫోన్ నెంబర్: 0891-2537792/82, మొబైల్ నెంబర్: 9441409063, 8074858053, ఇ-మెయిల్: ubin0817295@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్) అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): 1) శ్రీమతి సింగవరపు సావిత్రి, డి.నెం.53-16-61/3(3), జ్యోతి నర్సింగ్ హోమ్ దగ్గర, మద్దిలపాలెం, విశాఖపట్నం-530013. 2) శ్రీ సింగవరపు శ్రీనివాసరావు, డి.నెం.53-16-61/3(3), జ్యోతి నర్సింగ్ హోమ్ దగ్గర, మద్దిలపాలెం, విశాఖపట్నం-530013 నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు తేది. 30.11.2022 నాటికి చెల్లించవలిసిన బకాయి రూ. 46,87,071/- (అక్షరాల నలభై ఆరు లక్షల ఎనభై ఏడు వేల డబ్బై ఒక్క రూపాయలు) దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 25.01.2023 న విక్రయించబడుతుందని ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది.

సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

| స్థిరాస్తి వివరములు | రిజర్వు ధర / ధరావత్తు / బిడ్ పెంపుదల |
|---|---|
| గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ యొక్క లిమిట్స్, యల్లపువారితోట, భానునగర్, మద్దిలపాలెం గ్రామము, సర్వే నెం.46/3, పాత డోర్ నెం.55-18-82/1, న్యూ డోర్ నెం.54-12-34/2 నందు 85 చ॥గ॥ లేదా 71.20 చ॥మీ॥ విస్తీర్ణము గల స్థలము మరియు అందులోని గ్రౌండ్, ఫస్ట్ మరియు సెకండ్ ఫ్లోర్స్ కలిగిన ఆర్‌సిసి భవనమునకు సంబంధించిన యావత్తు. హద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు; దక్షిణం: కె.వెంకటేశ్వరరావుకు చెందిన ఇల్లు; పడమర: అబ్దుల్ రహమాన్‌కు చెందిన ఇల్లు; ఉత్తరం: కెయస్ ప్రకాష్‌రావుకు చెందిన ఇల్లు. | రిజర్వు ధర: రూ. 85,00,000/- (అక్షరాల ఎనభై ఐదు లక్షల రూపాయలు). ధరావత్తు: రూ.8,50,000/- (అక్షరాల ఎనిమిది లక్షల యాభై వేల రూపాయలు) బిడ్ పెంపుదల: రూ. 85,000/- (అక్షరాల ఎనభై ఐదు వేల రూపాయలు) |

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.

1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ www.mstcecommerce ద్వారా నిర్వహించబడును.

2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp దర్శించండి మరియు బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ & రిజిస్ట్రేషన్ దయచేసి క్లిక్ చేయండి.

3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లో రూలు 8 (6) / రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకం ప్రకటన పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8 (6)/ రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది : 15.12.2022

స్థలం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్, విశాఖపట్నం

## విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యుడిగా మరువాడ



**మాడుగుల డిసెంబరు 17 (ప్రభాతవార్త)**
మాడుగుల గ్రామానికి చెందిన దళిత సంఘ నాయకుడు మరువాడ ఈశ్వరరావు అనకాపల్లి జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యునిగా నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు తయారు చేశారు. కలెక్టర్ అధ్యక్షుడు గల ఈ కమిటీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలపై జరుగుతున్న దాడులపై విచారణ జరిపి తొందర తీసుకుంటుందని ఈ కమిటీలో పలు అధికారులతోపాటు ప్రజాప్రతినిధులు కూడా సభ్యులుగా ఉంటారు. మరువాడ ఈశ్వరరావు దళిత ఉద్యమంలో చురుగ్గా పాల్గొనడంతో పాటు దళితుల హక్కుల కోసం వారి సంక్షేమం కోసం అనేకసార్లు పోరాటం చేశారు. ఇది గుర్తించిన ప్రభుత్వం జిల్లా మోనిటరింగ్ కమిటీలో సభ్యత్వం కల్పించారు. ఇందుకు ఆయన జిల్లా కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## పల్లె ప్రజలకు చేరువలో కుటుంబ డాక్టర్ విధానం



**ఆనందపురం, డిసెంబర్ 17 (ప్రభాతవార్త)**
పల్లె ప్రజలకు చేరువలో మెరుగైన వైద్యం అందించడానికి కుటుంబ డాక్టర్ విధానం దోహద పడుతుందని ఆనందపురం సర్పంచ్ చందక లక్ష్మి పేర్కొన్నారు. శనివారం ఆనందపురం గ్రామంలో కుటుంబ డాక్టర్ విధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లక్ష్మీ మాట్లాడుతూ పల్లె ప్రజలకు వైద్యం మరింత చేరువ చేయాలనే తలంపుతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేస్తుందన్నారు. 14 రకాల పరీక్షలు, 67 రకాల మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ షేక్ షూనాజ్ సాధియా ఆధ్వర్యంలో 3వ శని వారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారుగా 98 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. బాలింతలు, మధుమేహం, రక్తపోటు ఉన్నవారికి పరీక్షలు జరిపారు. గర్భిణీ స్త్రీలకు ఈసీజీ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతూ ఇంటి వద్ద చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి యోగ క్షేమాలు అడిగి తెలుసు కున్నారు. వారు తీసుకుంటున్న చికిత్స, వాడుతున్న మందులు వివరాలు అడిగి తెలుసుకుని సూచనలు సలహాలు అందజేశారు. అంగన్వాడీ, స్కూల్ తనిఖీలు చేసి పిల్లల ఆరోగ్య క్షేమం అడిగి తెలుసుకున్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు నెలకు సరిపడే మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి పంచాయితీ కార్యదర్శి గొరపాటి శ్రీరామ్మూర్తి, డిపిఎమ్ ప్రసాద్‌రావు, సిహెచ్ఓ నమ్మి సాయి గౌతమి, గంట సూర్యకల అడపాక పైడిరాజు, ఆశాలు లక్ష్మీ రావు, సురేంద్ర, ఆశా కార్యకర్తలు లంక పద్మ, పొట్నూనూర అన్నపూర్ణ, మామిడి పద్మ, దొంతల వెంకటలక్ష్మి, పైలెట్ షేక్ కాసిం పాల్గొన్నారు.

## హైడ్రోపవర్ ప్రాజెక్ట్ అనుమతులు రద్దు చెయ్యాలి : అఖిలపక్ష నేతలు



**చింతపల్లి డిసెంబరు 17 (ప్రభాతవార్త)**
చింతపల్లి మండలం ఎర్రవరం గ్రామంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదించడం వ్యతిరేకిస్తూ గిరిజన సంఘం, అఖిలపక్ష నేతలతో చింత పల్లి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి హనుమాన్ జంక్షన్లో బైఠాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంపీలు రాజీనామాలు చేయాలని తక్షణ మే హైడ్రో ప్రాజెక్ట్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని పలు నినాదాలు చేశారు. మండల కేంద్రంలో గిరిజన సంఘం పిలుపుమేరకు వ్యాపార సంస్థలు మూతపడ్డాయి బస్సులు నిలిచి పోయాయి. గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ ఎర్రవరం హైడ్రో ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీచేసిన అటవీ పర్యావరణ అనుమతులు రద్దు చేయాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం జగన్ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని చెప్పి డిమాండ్ చేశారు. ఐదవ షెడ్యూల్ ఏరియాలో గ్రామ సభ తీర్మానం అవసరం ఉందని 1/70 చట్టం అమలులో ఉందని పీసా కాదని హైడ్రో ప్రాజెక్టులు అదానికి, శిరిడీ సాయి కంపెనీకి అప్పజెప్పడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం తక్షణమే గిరిజనులకు సానుకూలమైన నిర్ణయం తీసుకోకపోతే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఈసందర్భంగా హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ పార్టీలకతీతంగా అల్టిమేటం జారీ చేస్తున్నామని తక్షణమే హైడ్రోపవర్ ప్రాజెక్టు ఉత్తర్వులను రద్దు చెయ్యాలన్నారు. గిరిజన హక్కులను కాలరాస్తే ఎవరు వచ్చి చేసినా ఊరుకోవాలని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక గిరిజనులను నమ్మించి మోసం చేశారన్నారు. హైడ్రోపవర్ ప్రాజెక్టుకు ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంఘం జాతీయ నాయకులు అప్పల నరసయ్య, దీసరి గంగరాజు బోనంగి చిన్నయ్యపడాల, ధనుంజయ్, చిరంజీవి, కాంగ్రెస్ కు చెందిన వంతల సుబ్బారావు, బాబులు, గురుమూర్తి, రమణ, సూరిబాబు, తెలుగుదేశం పార్టీకి చెందిన చల్లంగి లక్ష్మణరావు, జ్ఞానేశ్వరి, సోమేష్, భూషణం, అఖిలపక్ష నేతలు పాల్గొన్నారు.

## గ్రామల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



**హుకుంపేట, డిసెంబర్ 17 (ప్రభాతవార్త)**
గిరిజనుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పాతకోట పంచాయితీ పెద్దపుట్టు, మంగళిమామిడి, వనసపుట్టు, పాలెం గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో గిరిజనులు డప్పు వాయిద్యాలు, థింసా నృత్యాలు చేస్తూ పూలమాలలు వేస్తూ సందడి వాతావరణంలో ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో 424 గడపలకు వెళ్లి ఆప్యాయతంగా పలకరిస్తూ గ్రామ సమస్యలు అడుగుతూ సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే ఆరా తీశారు. పాతకోట పంచాయితీ కేంద్రంలో డ్రైనేజీలు, చెక్ డ్యామ్ మంజూరు చేయాలని గిరిజనులు విన్నవించగా సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అన్ని గ్రామాలలో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని, త్వరలోనే గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కానుందని అన్నారు. ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు అందిస్తూ పేదవాడికి అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అన్నారు. జెడ్పిటిసి రేగం మత్స్యలింగం, ఎంపీపీ కూడా రాజా బాబు, మండల వైస్ ఎంపీపీ ఓంటబు ప్రియాంక, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పొట్టి వెంకటేశ్వరరావు, జిల్లా యువజన విభాగం కార్యదర్శి వైసీ సత్తిబాబు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు బొంజు బాబు, కో-ఆపరేటివ్ చైర్మన్ కే రామకృష్ణ సచివాలయ డిడిఒ పూర్ణచందర్, డిజిటల్ అసిస్టెంట్ బాలన్న, వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకట్రావు, ఎనిమల్ హస్బెండ్రీ అసిస్టెంట్ సింహాచలం, ఇంజినీరింగ్ అసిస్టెంట్ అబీ, వీఆర్వో వరణ్, స్థానిక సర్పంచ్ పాటి లక్ష్మి, హుకుంపేట సర్పంచ్ పూర్ణిమ, ఎంపీటీసీలు కొండమ్మ, సుశీల, వైసిపి మండల అధ్యక్షులు కొండబాబు, నాయకులు ఓ శామ్యూల్, చిన్నయ్య, బాలన్న, అనిల్, అనిల్, రమేష్‌నాయుడు, శాంతి, అనిల్, పాల్గొన్నారు.

## పక్కాగా భూముల రీ సర్వే చేయాలి : జాయింట్ కలెక్టర్

**రంపచోడవరం/ దేవీపట్నం, డిసెంబర్ 17 (ప్రభాతవార్త)**



దేవీపట్నంలోని ప్రభుత్వ, ప్రైవేట్ భూములు అన్నింటికీ పక్కాగా రీ సర్వే చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం దేవీపట్నం మండలం దేవారం, శరభవరం గ్రామాలలో రీసర్వే ఏ విధంగా జరుగుతున్నది జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూహక్కు, భూరక్ష పథకం ద్వారా సర్వే చేసిన భూములు అన్నిం టికీ రైతులకు హక్కు పత్రాలు అందజేసే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ భూహక్కు భూ రక్ష పథకం ద్వారా సర్వే చేసే సమయంలో ముందుగా రైతులకు నోటీసులు అందజేయాలని అదేవిధంగా సర్వే చేసే సమయంలో సంబంధిత రైతులకు సంబంధించిన భూములకు హద్దులు చూపించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశిం చారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ భూములకు కూడా హద్దులు ఆయా గ్రామ ప్రజలకు తెలియ జేయాలని ఆయన అన్నారు. ఈ సర్వేకు సంబంధించిన సర్వే పరికరాలు, ఎంతమంది సర్వేలు, ఎంతమంది టెక్నికల్ సిబ్బంది, ఎంతమంది వీఆర్వోలు పనిచేయుచున్నది తదితర వివరాలు ఆయన అడిగి తెలుసుకున్నారు. దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు పండించిన ధాన్యాన్ని అమ్మే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా దళారుల మాటలు నమ్మి మోసపోకుండా తగుచర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అదేవిధంగా రైతుల దగ్గర కొనుగోలు చేసిన ధాన్యానికి లారీలలో లోడు చేసిన వెంటనే సంబంధిత రైతులకు రసీదులు ఇవ్వాలని అదేవిధంగా సంబంధిత రైస్ మిల్లర్లతో కూడా ఎప్పటికప్పుడు టచ్‌లో ఉండాలని ఆయన అన్నారు, అనం తరం రంపచోడవరం సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో అన్ని మండలాలకు సంబంధించిన సచి వాలయాల సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. భూహక్కు భూరక్ష రీసర్వే ద్వారా కొరిలేష న్ డేటా ఎంట్రీ, సర్వే ఏవిధంగా చేయుచున్నది తగు సూచనలు సంబంధిత సర్వేర్లకు సూచిం చారు. సర్వేకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉన్నయెడల తమ దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం కె.గణేష్ కుమార్, డివిజనల్ సివిల్ సప్లై అధికారి సి.శ్రీహరి, వీఆర్వోలు శివకుమార్, ఆనంద్, సీనియర్ అసిస్టెంట్ త్రిమూర్తులు, మం డల సర్వేయర్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ ప్రభుత్వంపై బీజేపీ నిరసన

### పాకిస్తాన్ విదేశాంగ మంత్రి బిలవాల్ బుట్టో దిష్టి బొమ్మ దహనం



**పాడేరు, డిసెంబర్17,ప్రభాతవార్త**
అల్లూరి సీతారామరాజు జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు అధ్యక్షతన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్), భారత ప్రధాని నరేంద్రమోడీ మీద పాకిస్తాన్ విదేశాంగ మంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసనగా బిలాల్ గాడి దిష్టిబొమ్మను అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు అంబేద్కర్ జంక్షన్ వద్ద శనివారం దగ్ధం చేసి పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ న్యూయార్క్‌లోని ఐక్య రాజ్య సమితి సమావేశంలో భారత ప్రధానిపై పాకిస్తాన్ విదేశాంగశాఖ మంత్రి బిలవాల్ బుట్టో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 130 కోట్ల భారత ప్రజలకు పాకిస్తాన్ ప్రభు త్వం తక్షణమే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి మఠం శాంత కుమారి, ఎస్టి మోర్చా రాష్ట్ర నాయకులు కురుస రాజారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు లకే భాస్కర్‌రావు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ ఉమా మహేష్, ఏం.గోపాల పాత్రుడు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండబాబు, బీజేపీ మండల అధ్యక్షులు పాంగి రవిచంద్ర, బీజేవైఎం మండల అధ్యక్షులు పాంగి సూర్యరావు, మహిళనేతలు తాంగుల సత్యవతి, బీజేవైఎం హుకుంపేట మండల అధ్యక్షులు గెమ్మెలి కొండ బాబు, బీజేవైఎం డుంబ్రిగూడ మండల అధ్యక్షులు వైఎస్ బోస్, ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకర చిన్నయ్య, బీజేపీ నాయకులు రమణమూర్తి, అబ్బులు, పాంగి కృష్ణ, కొర్ర ఆనంద్ పాల్గొన్నారు.

## 23 నుంచి కర్నూలులో జరిగే ఏబీవీపీ 41వ రాష్ట్ర మహాసభల పోస్టల్ విడుదల

**పాడేరు, డిసెంబర్17,ప్రభాతవార్త**



ఈ నెల 23,24,25వ తేదీలలో కర్నూలులో జరిగే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 41వ రాష్ట్ర మహాసభలకు సంబంధించి గోడ పత్రికలు పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హాస్టల్ ఆవరణలో ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు గోడ పత్రికలు విడుదల చేశారు. ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే రాష్ట్ర మహాసభలలో రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత విద్యారంగ సమస్యలపైన చర్చించి సమస్యపైన తీర్మానం చెయ్యడం జరుగుతుందని, అలాగే వివిధ జిల్లాలో ఉన్న విద్యారంగ సమస్యలపై చర్చించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అనేక మంది పెద్దలు పాల్గొని విద్యార్థులకు ప్రస్తుత దేశ సమాజ పరిస్థితులపైన మార్గ నిర్దేశం చేస్తారని వారు అన్నారు. ఈ రాష్ట్ర మహాసభలకు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలనీ ఆనంద్ కోరారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గెమ్మెలి కళ్యాణ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అల్లంగి మహేష్ బాబు, పాంగి మోహన్ బాబు, విద్యార్థి పరిషత్ కార్యకర్తలు బి.సాయి కామరాజు, సిదరి వంశీ, రాము, పరమేష్, అప్పారావు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రేమసమాజం యువతి వివాహానికి మార్వాడీ సమ్మేళన్ బాసట



**విశాఖపట్నం, డిసెంబర్ 17 ప్రభాతవార్త**
నగరంలోని ప్రేమసమాజం యువతి వివాహానికి ఆంధ్రప్రదేశ్ ప్రాదేశిక్ మార్వాడీ సమ్మేళన్ (ఏపీపీఎంఎస్) బాసటగా నిలిచింది. సమ్మేళన్ అధ్యక్షులు చాంద్‌మల్ అగర్వాల్ నేతృత్వంలో సభ్యులు తమ సహకారాన్ని అందించారు. ప్రేమ సమాజంలో పెరిగిన జి.వెంకట జ్యోతి పైడా మహిళ కళాశాలలో బి.ఎస్.సి. కంప్యూటర్స్ డిగ్రీ పూర్తి చేశారు. ప్రస్తుతం బాలికల సంక్షేమ కమిటీలో ఉన్న ఆమెకు అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం తరువ గ్రామానికి చెందిన యువకునితో వివాహం నిశ్చయమైంది. ప్రేమ సమాజం అభ్యర్ధన మేరకు మార్వాడీ సమ్మేళన్ ఆర్థిక సహాయం చేసింది. ఈ మేరకు ప్రేమ సమాజంలో జరిగిన కార్యక్రమంలో బంగారు మంగళసూత్రం, ముక్కుపుడక, కాలిమట్టెలు, వధువరులకు పెళ్లి వస్త్రాలు, పెళ్లికి ఇతర సంబంధించిన దుస్తులు, దుప్పట్లు, గడియారం, వంట సామగ్రి, పాత్రలు తదితర రూ.75 వేల విలువ గల వస్తువులు, కొంత నగదును సమకూర్చింది. మార్వాడీ సమ్మేళన్ అధ్యక్షులు చాంద్‌మల్ అగర్వాల్ సారథ్యంలో కార్యదర్శి పొడేశ్వర్ పురోహిత్, బి.కె.గుప్తా, పవన్ కుమార్ కన్సారియా, హనుమాన్ ప్రసాద్ గుప్తా, సంగం టాటియా, ప్రేమలతా అగర్వాల్, లతా పొడేశ్వర్, పుష్ప కన్సారియా కుటుంబ సభ్యులతో కలసి ప్రేమసమాజానికి వెళ్లి వధువరులను ఆశీర్వదించి బహుమతులు అందజేశారు. ప్రేమ సమాజం అధ్యక్షులు పైడా కృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షులు బుద్ధ శివాజీ, కె.నరసింహమూర్తి, కార్యవర్గ సభ్యులు డాక్టర్ పి.విశ్వేశరరావు, కార్యదర్శి కె.జగదీశ్వరరావు, కోశాధికారి ఎం.హనుమంతరావు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాదేశిక్ మార్వాడీ సమ్మేళన్ చేసిన సహకారానికి ప్రేమ సమాజం అధ్యక్షులు పైడా కృష్ణప్రసాద్ ధన్యవాదాలు తెలియజేశారు. నిర్భాగ్యులకు బాసటగా నిలిచి ప్రేమ సమాజం చేపట్టే కార్యక్రమాలలో మార్వాడీ సమ్మేళన్ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## పురుషోత్తపురం పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

**పీఎం పాలెం, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం శనివారం 95వ వార్డు పరిధిలో గల పురుషోత్తపురం పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యులను, సిబ్బందిని సమీక్ష చేశారు. ఆరోగ్య సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని, బయోమెట్రిక్ హాజరు వేయాలని ఆదేశించారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష చేసి తగు సలహాలు, సూచనలు చేశారు. రిజిస్టర్‌లు, రికార్డులు తనిఖీ చేశారు. రివైజ్డ్ ఎంసీహెచ్ ఇండికేటర్స్, ఓపీ డ్రగ్స్ అందుబాటులో ఉన్నవోలేవో తెలుసుకున్నారు. ఈసీ డేటా, సకాలంలో గర్భిణి నమోదు, వైద్యుని పరీక్షలు, 5 గర్భిణీ టెస్టింగ్ కిట్స్, హెచ్‌బి కిట్స్, ప్రతీ ఆశా దగ్గర ఉండాలని, స్పెషలిస్ట్ సేవలు ప్రదర్శించాలని, గర్భిణీ స్త్రీల వివరాలు అందుబాటులో ఉండాలని, హైరిస్క్ గర్భిణులను గుర్తించి వారికి సత్వర వైద్యం అందించాలని తెలిపారు. స్టాఫ్ అందరూ బయోమెట్రిక్, ఫిషియల్ అప్ హాజరు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.బి.ఉమావతి, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు బి.నాగభూషణం పాల్గొన్నారు.

## ఎర్రవరం, గాంధీనగరం సచివాలయాల పరిధిలో శానిటేషన్ పనులు



**యలమంచిలి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**
యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో ఐఇసి ఇన్సెంటివ్ యాక్టివిటీస్‌లో భాగంగా ఆరవ రోజు శనివారం పురపాలక సంఘ పరిధిలో సిడిఎంఏ ఆదేశాల ప్రకారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎర్రవరం, గాంధీనగరం సచివాలయాల పరిధిలో కోర్టుపేట నందు గ్యాంగ్ వర్క్‌ను కాలవలు యందు డిసిల్టేషన్ తీయుట, స్ప్రేయింగ్, స్విపింగ్ చేయించడం వంటి శానిటేషన్ పనులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్, సచివాలయాల శానిటరీ సెక్రటరీలు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమం ప్రధాన ఉద్దేశం ప్రజలకు శానిటేషన్ కార్యక్రమాలపై అవగాహన, తమవంతు బాధ్యతను తెలియజేయుట, చుట్టూ ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యతను అందరికీ ఉందని తెలియజేయడమే ప్రధాన ఉద్దేశం అని శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు.

## వరిగెలపాలెం గ్రామాన్ని సందర్శించిన ఐటిడిఎ పీఓ

**జి.మాడుగుల, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



ఇటీవల జరిగిన శిశు మరణాలను స్పందిస్తూ జి.మాడుగుల మండలం, గెమ్మెలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి గెమ్మెలి సచివాలయం, వరిగెలపాలెం గ్రామాన్ని ఆర్.గోపాలకృష్ణ ప్రాజెక్టు అధికారి, ఐ.టి.డి.ఏ పాడేరు ఆకస్మిక సందర్శించడం జరిగిందని గ్రామంలో మృత శిశువు తల్లిదండ్రులు మాతే సోములమ్మ, భర్త రవి కుమార్, గ్రామస్తులతో మాట్లాడి అన్ని వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.జమాల్ భాషా తెలిపారు. జి.మాడుగులలో పిహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసి, మందుల నిల్వలను తెలుసుకున్నారు. కాన్పుకు సిద్ధంగా ఉన్న గర్భిణులను గుర్తిం చి సుఖప్రసవాలు జరుగునట్లు చర్యలు తీసుకోవాలని, వైద్య సిబ్బంది సకాలంలో ఆర్.సి.హెచ్ పోర్టల్లో వివరాలను విధిగా నమోదు చెయ్యాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకం (పి.ఎం.ఎం.వి.వై) ద్వార సాయం అందించుటకు గర్భిణుల వివరాలను పోర్టల్‌లో నమోదు చెయ్యాలని తెలిపారు. ఎన్.సి.డి. సి.డి కార్యాక్రమం ద్వార బి.పి, షుగర్ వ్యాధి గ్రస్తులను గుర్తించి మందులను అందించాలని జ్వర లక్షణాలతో బాధపడుతున్న రోగులను గుర్తించి వారినుండి రక్తపుతలను సేకరించాలని మలేరియా నిర్ధారణ అయిన వారికి సకాలంలో వైద్య సేవలు అందించాలని తెలిపారు. స్కూల్ విద్యార్థులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. విధులపై నిర్లక్ష్యం వహించిన, సమయపాలన పాటించని సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాడేరు అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె.లీలాప్రసాద్, వైద్యాధికారులు డా.సోము దొర, డా.రవి చంద్ర శేఖర్, పాడేరు ఎపిడమిక్ సెల్ ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి, పి.హెచ్ సి ఆరోగ్య విస్తరణ అధికారి ఎన్.ప్రకాష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రోపవర్ ప్రాజెక్ట్‌కు వ్యతిరేకంగా నిరసన సెగలు

### జీకేవీధి ర్యాలీతో వ్యతిరేకత చూపిన అఖిలపక్ష నాయకులు



**గూడెంకొత్తవీధి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**
అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి, కొయ్యూరు మండలాల సరిహద్దు ప్రాంతమైన గొంది పాకల పంచాయితీ ఎర్రవరం, సమగిరి అటవీ ప్రాంతంలో ప్రభుత్వం హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలన్న నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టిన బందు జీకేవీధి మండలంలో ప్రశాంతంగా ముగిసింది. అఖిలపక్షం నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. బంద్ సందర్భంగా స్థానిక వర్తకులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి మద్దతు తెలిపారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అంపురంగి బుజ్జిబాబు, ఏపీ గిరిజన సంఘం మండల కార్యదర్శి సత్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి సత్తిబాబు, తెలుగుదేశం పార్టీ జీకే వీధి మండల అధ్యక్షుడు ముక్కలి రమేష్, జిల్లా మాజీ కార్యదర్శి ముక్కలి మహేష్, టీఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు గుంట బుజ్జి బాబు, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు కోన ఎల్లారావ్, జేఏసీ మండల నాయకులు నీలకంఠం తెలుగుదేశం పార్టీ మాజీ జడ్పిటిసి గంట నళిని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి వితరణ

**నక్కపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



నక్కపల్లి పట్టణంలో గల జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న వీవర్స్ కాలనీ నందు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడుతున్న విఘ్నేశ్వర ఆలయ నిర్మాణానికి తనవంతు సాయంగా నక్కపల్లి పట్టణానికి చెందిన అద్దాలవీధికి నున్న బాలాజీ రూ.10వేలు విరాళంగా అందజేశారు. మామిడి వరహాలబాబు, బద్రి, మహేష్, రాజబాబు, వెంకటరమణ, రాధాకృష్ణ త్రిమూర్తులు అభినందించారు.

## వారాహి వాహన రంగుపై రాజకీయాలు ఏంటి..?

### జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి సూర్యచంద్ర



**నర్సీపట్నం, డిసెంబర్ 17 ప్రభాతవార్త**
జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన రాష్ట్ర వ్యాప్త పర్యటన కోసం సిద్ధం చేసిన వారాహి వాహనం రంగు విషయంలో అధికార పార్టీకి చెందిన మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు రాజకీయాలు చేయడం సిగ్గుచేటని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి రాజాన వీరసూర్యచంద్ర ఆరోపించారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అధికారంలో ఉన్నామనే అహంకారంతో మంత్రులు అంబటి రాంబాబు, గుడివాడ అమర్నాథ్, మాజీ మంత్రులు పేర్ని నాని, అవంతి శ్రీనివాస్ తదితరులు పవన్ కళ్యాణ్‌ను అగౌరవపరుస్తూ పలు విధాల విమర్శలు చేస్తున్నారన్నారు. పవన్‌కళ్యాణ్ విషయంలో ప్రధానంగా అగ్రవర్ణాలలోని కాపు సామాజిక వర్గానికి చెందిన నేతలు చెలరేగిపోతున్నారని, సదరు నేతలకు రానున్న ఎన్నికల్లో కాపు కులస్తులతో పాటు జనసేన నాయకులు, కార్యకర్తలు, అన్ని వర్గాలకు చెందిన ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారన్నారు. సీఎం జగన్ దగ్గర పరపతిని కోల్పోయిన నేతలే తమ నాయకుడు పవన్ కళ్యాణ్‌ను పరుష పదజాలంతో మాట్లాడుతూ వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారన్నారు. పవన్‌కళ్యాణ్‌ను విమర్శిస్తున్న వైసిపి నేతలకు రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఎదుర్కొనేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని, రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ విజయం సాధించడం ఖాయమన్నారు. టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, టౌన్ ప్రధాన కార్యదర్శి కొప్పాక కళ్యాణ్, గొలుగొండ మండలం సీనియర్ నాయకులు రేగుబల్ల శివ, మాకవారిపాలెం మండల నాయకులు సంతోష్, మాకవరపాలెం మండల అధ్యక్షులు సేనాపతి శేషు తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

### నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

**నర్సీపట్నం, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన రెడ్డి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 21న క్యాంపు కార్యాలయంలో నిర్వహించే మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కోరారు. శనివారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ శిబిరానికి మున్సి పాలిటీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు భారీగా హాజరై రక్తదానం చేసి కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, వైస్ చైర్మన్లు గొలుసు నరసింహమూర్తి, తమరాన అప్పలనాయుడు, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి(చిన్ని), బోడపాటి సుబ్బలక్ష్మి, కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి శ్రీనివాసరావు, వైసిపి యూత్ విభాగం అధ్యక్షులు ధనిమిరెడ్డి ప్రసాద్, కోఆప్షన్ మెంబర్ లగుడు స్వామి, గణేషన్న ఆర్మీ అధ్యక్షులు తమరాన శ్రీను, దేవత అరుణ, ముస్లిం మైనార్టి డైరెక్టర్ చోటీ, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలగలను బీసీలో చేర్చాలి

**మాధవధార, డిసెంబర్ 17 ప్రభాతవార్త**
47వ వార్డు కప్పరాడ డా.లక్ష్మీనరసింహ బడుగు బలహీన జన జాగృతి పాదయాత్రలో తెలగలను బీసీలో చేర్చాలని తెలగలకు రిజర్వేషన్ లేక ఆర్థికంగా ఉద్యోగం పరంగా వెనుకబడి ఉన్నారని అలాగే ఎప్పుడు నుంచో ఉన్న డిమాండ్స్ ఎస్సీ వర్గీకరణ చెయ్యాలని, సబ్‌ప్లాంట్స్, సబ్సిడీ చేయాలని ఉత్తర నియోజకవర్గం నాయకులు డా.లక్ష్మీనరసింహ డిమాండ్ చేశారు. 46వ వార్డు ప్రెసిడెంట్ కాశీ వరలక్ష్మి, 50వవార్డు ప్రెసిడెంట్ మాస్టర్ అప్పారావు పాల్గొన్నారు.

## బూత్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు నియామకంపై వార్డు నాయకుల సమీక్ష సమావేశం

**భీమునిపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**



మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రెండో వార్డ్ ఇన్‌చార్జి శిల్లా కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బూత్ కన్వీనర్లు, సచివాలయాల కన్వీనర్లును నియమించడంపై వార్డు నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శిల్లా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ మరో 15 నెలల్లో సార్వత్రిక ఎన్నికలు రానున్నాయని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మనం సిద్ధంగా ఉండాలని, ఎన్నికల సమయంలో బూత్ కన్వీనర్లు సచివాలయ కన్వీనర్లు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో రెండో వార్డులో ఓడినా.. మనమే గెలిచాము అనడంలో సందేహమే లేదని, విశాఖ జిల్లాల్లో 98 వార్డులకు 2వ వార్డు ఆదర్శం అని, కావున ఈ కొన్ని నెలలు మరింత కష్టపడి ప్రజల్లో తిరిగి, జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను, అవంతి కృషితో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికల్లో మన వార్డు నుండి అవంతికి భారీ మెజారిటీ ఇవ్వాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. వార్డ్ సెక్రటరీ చిప్పాడ వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశి రెడ్డి, పట్నాల రాము, సత్యనారాయణ స్వామి ఆలయ చైర్మన్ సరగడ నాగిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు పీతల వెంకట అప్పారావు, బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కంచు బోయిన వెంకట్రావు, బీసీ సెల్ సెక్రెటరీ తెడ్లపు అప్పలరాజు, యువజన అధ్యక్షుడు కొండపు సూరిబాబు, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఊడికల శ్రీరామ్ మూర్తి, చిల్లా సూర్యనారాయణ, చేట్ల శ్రీను జగన్నాథ్ ఎల్లాజీ, బోర రామారావు, మహిళా నాయకురాలు దబిరు ప్రశాంతి పీతల రాజారావు, సీరపు శ్రీరాములు, చిల్లా గణేష్ రెడ్డి, కొసన శ్రీనివాస్ రెడ్డి, మునకాల ఆదినారాయణ, నమ్మి భాష, గంగాధర్, వాసుపల్లి నరేంద్ర, చెట్ల నర్సి, సీరపు నర్సింగ్, మహిళా అధ్యక్షురాలు చిల్లా ప్రమీల, చేట్ల అప్పల సూరమ్మ జీరు పద్మ, మద్ది లక్ష్మి కొయ్య వెంకటలక్ష్మి, దుర్రి రామయ్యమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు.

## వ్యక్తికి తీవ్ర గాయాలు



**నక్కపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**
మండలంలోని వెదుళ్లపాలెం జాతీయ రహదారిపై శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తిని తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని న్యాయంపూడి గ్రామానికి చెందిన గోరింట చిన్నారావు తన బైకుపై జాతీయ రహదారిపైకి వస్తుండగా నక్కపల్లి వైపు వస్తున్న లారీ ఢీకొట్టడంతో తలకి బలమైన గాయమైంది. గాయపడిన వ్యక్తిని మెరుగైన చికిత్స కోసం విశాఖలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎస్ఐ శిరీషా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పదిమంది పేకాట రాయుళ్ల అరెస్ట్

**నక్కపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



నక్కపల్లి గ్రామానికి శివారులో పేకాట ఆడుతున్న శిబిరంపైన నక్కపల్లి ఎస్ఐ జి.శిరీషా తన సిబ్బందితో దాడి చేసి పదిమందిని అదుపులోకి తీసుకున్నట్లు శనివారం తెలిపారు. పదిమందిని అరెస్ట్ చేసి వారివద్దనున్న రూ.25,600 నగదు స్వాధీనపర్చుకోవడం జరిగిందని చెప్పారు.

# ధనుర్మాస తిరువీధి సేవలు ప్రారంభం



7వ పేజీ తరువాయి

అందరికీ తీర్థగోష్టి ప్రసాదవినియోగం నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆలయంలో నిత్యకార్యక్రమాలు యధావిధిగా నిర్వహించారు. ఈరోజునుండి వచ్చేనెల 14వ తేదీ వరకూ స్వామివారి అమ్మవారి ఉత్సవ మూర్తులతో గ్రామతిరువీదిసేవలు నిర్వహించడం జరుగుతుందని ప్రసాదాచార్యులు తెలిపారు. ధనుర్మాసం రెండవరోజు శనివారం కూడా కలిసిరావడంతో సుదూరప్రాంతాలనుండి భక్తులు అధికసంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నందూరివెంకటరాజగోపాల్ ఆచార్యులు సిద్దాపత్తుల కృష్ణ,దేవస్థానం సిబ్బంది నవీన్ మహేష్ పలువురు భక్తులు పాల్గొన్నారు.

# ఏయూ ప్రగతిని ప్రత్యక్షంగా వీక్షించిన ఇన్ఫోసిస్ నారాయణమూర్తి

7వపేజీ తరువాయి

విద్యార్థులకు అందిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె సుమత, రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్, పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షులు ఆచార్య బీల సత్యనారాయణ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు, పూర్వవిద్యార్థుల సంఘం కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ చార్జీలు బాదుడు ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి

## మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్

**అనకాపల్లి, ప్రభాతవార్త**



వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 2020-21 లో విద్యుత్ చార్జీలు స్లాబులు మార్చి ప్రజలపై భారం వేశారని దీని ప్రకారం కొత్త స్లాబ్‌లో నిర్ణయించారని అంతే కాకుండా సరాసరి వినియోగం ఆధారంగా ఉన్న కేటగిరేజేషన్‌ను రద్దు చేసి నెలవారి వాడకం ఆధారంగా కేటగిరీని నిర్ణయించే కొత్త విధానాన్ని 2020-21ను తీసుకొచ్చారని ఈ రెండు విధానం ద్వారా వినియోగదారుడిపై ప్రత్యేకించి పేద విలువ మధ్యతరగతి వినియోగదారులపై మోయలేని భారం వేసి 42వేల కోట్లు ప్రజల నెత్తిన వేసి సామాన్య మధ్యతరగతి ప్రజలు నడ్డి విరిచారని టీడీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్‌రావు వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రభుత్వ కేటగిరి ఏ 75 యూనిట్లు కేటగిరి బి 76-225 కేటగిరి సి 226 నుంచి ఆపైన నిర్ణయించి వినియోగదారుల నుంచి చార్జీలు వసూలు చేస్తున్నారని మరల ఈఆర్‌సి ఆర్డర్ ప్రకారం మూడు కేటగిరీలను రద్దు చేశారని ప్రతిరోజు వినియోగదారులు ఒక ఫ్యాను లైటు ఉపయోగిస్తే 70యూనిట్లకు పైగా ఖర్చు అవుతుందని కానీ రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా 50 యూనిట్లు వరకు ఉన్న కేటగిరీని 30 యూనిట్లు కి కుదించి పేద ప్రజలపై పెనుభారం మోపారని అన్నారు పేద ప్రజల ప్రభుత ం మని చెబుతూ పెత్తందారులకు కొమ్ముకాస్తున్నారని 400 యూనిట్లు పైబడి వినియోగించే సంపన్న వర్గాలకు 6శాతం పెంచి 125 యూనిట్లు లోపు ఉండే పేద మధ్యతరగతి వారిపై 57 శాతం పెంచారని వివరించారు. ప్రభుత్వం మార్కెట్లో తక్కువ ధరకు కరెంటు కొని అధిక ధరకు సరఫరాల చేస్తున్నాయని నష్టాలకు ఆస్కారం ఎక్కడ ఉందని ప్రభుత్వాన్ని నిలదీశారు. డిస్కములు తమ ఏఆర్ ఆర్‌లో విద్యుత్ కొనగోలు ధరను 4,65గా పేర్కొన్నాయని గత ఏడాది రూ.4.24 అంటే 41పైసలు అధికంగా ఉందని ప్రచార నష్టాలు తగ్గించుకుంటున్నాయని డిస్కములు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటివరకు పెంచిన డీటెయిల్స్ 1.500 యూనిట్లు దాటితే 90పైసలు చొప్పున 1300 కోట్లు 2 స్లాబులు పెంచి 1500 కోట్లు 3. కిలోవాటుకు రూ.10రూపాయలు పెంచినందుకు 2600కోట్లలు ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ సర్దుబాటు ట్రూ ఆఫ్ చార్జీలు, 3669కోట్లు గృహ విద్యుత్ చార్జీలు పెంపు, సర్దుబాటు చార్జీలు 4300 మొత్తం 16,611 కోట్లు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అప్పులు 26,261 కోట్లు ఇప్పటివరకు జగన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలపై వేసిన భారం మొత్తం 42,872 కోట్లు సంక్షేమ ముసుగులో వైసీపీ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటుందని తగిన రీతిలో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని బంగాళాఖాతంలో కలపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఐదు సంవత్సరాలు కాలంలో కరెంటు చార్జీలు పెంచలేదని నాణ్యమైన విద్యుత్ సరఫరాల చేశారని కోతలు లేకుండా 24గంటలు సరఫరా చేశారని వాస్తవ పరిస్థితులు ప్రజలు ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నారని జగన్ మాయలు గారడీలను గుర్తించారని అన్నారు. విలేకరుల సమావేశంలో మాడుగుల ఇంచార్జి పివిజి కుమార్ మాడుగుల పరిశీలకులు రాష్ట్ర తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి లోగడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పొమ్మనలేక 'పొగ'.. తమపై ఎందుకో అంత'పగ'

## మాజీ ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి తీరుపై 19న టిడిపి సమావేశం



**కొయ్యూరు, డిసెంబర్17, ప్రభాతవార్త**

మాజీఎమ్మెల్యే, టిడిపి పాడేరునియోజకవర్గ ఇన్‌చార్జి గిడ్డిఈశ్వరి తమను పార్టీనుండి పొమ్మనిచెప్పలేకనే పొగబెడుతున్నారని, ఆమె తీరుకు నిరశనగా ఈనెల19న మండలకేంద్రంలో టిడిపి అసమ్మతినేతలంతా అత్యవసరసమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ చేయనున్నట్లు టిడిపిసీనియర్‌నేత గోమం రామకృష్ణంరాజు అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావంనుండి పార్టీకోసం పనిచేసిన ఎంతోమంది సీనియర్‌నేతలు పార్టీలో ఉన్నప్పటికీ ఇటీవల పార్టీలోచేరిన మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి మాత్రం సీనియర్లను పట్టించుకోకుండా అవమాన పర్చుతున్నారన్నారు. ఇటీవల జరిగిన ఏ కార్యక్రమానికి తమను ఆహ్వానించలేదన్నారు. పార్టీలో మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి, జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్‌ల నడుమ మనస్పర్ధలు ఉంటే వారు సరిచేసుకోవాలితప్పా, పార్టీకోసం శ్రమించే కార్యకర్తలు, నేతలను పార్టీకి దూరంచేయడం సమంజసంకాదన్నారు. మాజీఎమ్మెల్యే తీరుతో తాము విసిగి వేసారి పోయామని, అందుకే పార్టీని వీడే ఆలోచనకు వచ్చామన్నారు. ఈ సమావేశానికి మండలంలోని అసంతృప్తిగాఉన్న టిడిపినేతలంతా హాజరుకావాలని కోరారు.

# అధికారుల తీరుతో అర్హులకు దక్కని పింఛన్లు

## బాలారం సర్పంచ్ అప్పన అప్పలనర్స ధ్వజం



**కొయ్యూరు, డిసెంబర్17, ప్రభాతవార్త**

అధికారుల నిర్లక్ష్యధోరణితీరుతోనే మండలంలో ఎంతోమంది అర్హులు ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లకు నోచుకోలేకపోతున్నారని మండలంలోని బాలారం టిడిపి సర్పంచ్ అప్పన అప్పలనర్స ధ్వజమెత్తారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యంగా వితంతువులు పెన్షన్లకునోచుకోక లబోదిబోమంటున్నారన్నారు. గ్రామంలో మృతిచెందిన వ్యక్తిపేరును తమరేషన్‌కార్డు నుండి తొలగించాలని బాధితులు చేసుకున్న అర్జీతో వాలంటీర్‌లు, వెల్ఫేర్‌అసిస్టెంట్లు, వీఆర్వోలు తమతమ లాగిన్‌లలో తొలగించినప్పటికీ పైఅధికారులు మాత్రం తమ లాగిన్‌లలో మృతులపేర్లు తొలగించకపోవడంతో ఈ ఏడాదిజూన్‌లో పెన్షన్‌లు పొందలేక అనేకమంది వితంతువులు దురదృష్టవంతులుగా మిగిలిపోయారన్నారు. ఇప్పటికైనా అధికారులు తమ లాగిన్‌లలోని మృతుల పేర్లు తొలగించకపోతే జనవరినెలలో పింఛన్లు రావాల్సి ఉన్నప్పటికీ మండలంలో సుమారు 1000 మంది వితంతువులు కోల్పోనున్నారన్నారు. దీనిపై అధికారులు ఇప్పటికైనా దృష్టిసారించాలని సర్పంచ్ అప్పన అప్పలనర్స కోరారు.



ఏడాదిన్నర కాలంలో 1522 శస్త్ర చికిత్సలు పూర్తి చేసిన సందర్భంగా శనివారం జిల్లా ఆసుపత్రిలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ (ప్రభాతవార్త, పాడేరు)

4.5 లక్షల లీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్‌ను శనివారం వాల్తేర్ డీఆర్ఎం అనూప్ సత్పతి ప్రారంభించారు. దీనిని సింహగిరి కాలనీలోని ఖైదీలకు అంకితం చేశారు. (ప్రభాతవార్త-విశాఖపట్నం)



# జాతీయస్థాయి పురస్కారం



**పద్మనాభం, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

ప్రతి ఏటా జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళ సామాక్యులకు 2022 సంవత్సరం గాను ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి సంస్థ ద్వారా సుమారుగా 320 సంస్థల నుండి వచ్చిన నామినేషన్లను పరిశీలించి పిదపా పద్మనాభం మండలం మహిళా సమీక్షకు ద్వితీయ స్థానాన్ని ప్రకటించారు. ఈ అవార్డు ప్రకటించినప్పుడు కమిటీ సభ్యులు సంస్థ పరిపాలన అందుబాటు ఆస్తులు సేకరించడం పని తీరు పరిశీలన లాభాలు, సంఘాల పనితీరు ఆధారంగా విజేతలను ప్రకటించడం జరుగుతుం దని 2020 సంవత్సరానికి గాను ఎస్‌హెచ్‌జి బ్యాంక్ లింకేజ్, ఎస్‌హెచ్‌జి ఫెడరేషన్ అవార్డును పద్మనాభం మండల మహిళా సామిక్యకు జాతీయస్థాయిలో ద్వితీయ బహుమతిని శనివారం డా. మర్రి చెన్నారెడ్డి మానవ అభివృద్ధి, పంచాయితీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదగా మండల సాంఖ్య ప్రతినిధి, డిఆర్డిఏ పదకసంచాలకులు శోభారాణి ఏపిఎం ప్రభా కర్ తీసుకున్నారు. ఏపీఎం మాట్లాడుతూ మండల సాంఖ్య ఈ అవార్డుకు ఎంపిక కావడం సం తోషంగా ఉందని మరింత బాధ్యత మరింత పెరిగిందని సంఘాలన్నిటిని ఏ గ్రేడ్‌లో తీసుకు రావ డానికి కృషి చేస్తామని తెలియజేశారు. పదక సంచాలకులు డిఆర్డిఏ శోభారాణి సర్ఫ్ డైరెక్టర్ లావ ణ్య డీపీఎం అరుణ ఏబీఎన్ ప్రభాకర్ మహిళా సామక్య ప్రతినిధులు లక్ష్మీ హేమ పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న సరస్వతి విజ్ఞాన విహార్ సాంస్కృతిక ప్రదర్శనలు

**ఆనందపురం, డిసెంబర్ 17 ప్రభాతవార్త**




మండలంలోని గుడిలోవ సరస్వతీ విజ్ఞాన విహార్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఫైర్ జంపింగ్, బైక్ జంపింగ్, పిరమిడ్స్ ట్యూబ్ లైట్లు పలు విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఎంఈఓ ఎస్.పద్మావతి మాట్లాడుతూ గుడిలోవ సరస్వతి విజ్ఞాన విహారం విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరు అన్నారు. విద్యతోపాటు, శారీరిక మానసిక ఉల్లాసానికి సాంస్కృతి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు నైతిక విలువలను నేర్పి ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దితారన్నారు. విజ్ఞాన విహార్ చైర్మన్ పి.వి.నారాయణరావు, వైఎస్ఆర్సిపి నాయకులు మజ్జి వెంకట్రావు పంచాయితీరాజ్ ఏఈఈ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# వైకాపా పాలనలో భ్రష్టుపట్టిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ..!

## ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**భీమునిపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రూపకల్పన చేసిన ఇదేమి ఖర్మ- మన రాష్ట్రానికి కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపుమేరకు, భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అధ్యక్షతన, భీమిలి జోన్ 3వ వార్డు తెలుగు యువత అధ్యక్షులు, యూనిట్ ఇన్‌చార్జ్ కనకల అప్పలనాయుడు ఆధ్వర్యంలో అప్పికొండ వీధిలో శనివారం జరిగింది. గంటా నూకరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని దుయ్యబట్టారు. ఎన్నడూ ఏ రాష్ట్రంలో లేని నిరంకుసత్వ పాలన ఈ రాష్ట్రంలో నడుస్తుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలనెత్తిన భస్మాసుర హస్తాలు వేసి అధికారంలోకి వచ్చి, నిరంకుసత్వ పాలనతో చుక్కలు చూపిస్తున్నారని అన్నారు. యూనిట్ ఇన్‌చార్జ్, తెలుగు యువత అధ్యక్షులు కనకల అప్పలనాయుడు మాట్లాడుతూ ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా అప్పికొండ వీధిలో 56 కుటుంబాలతో మమేకమై రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ద్వంద్వ వైఖరిని వారికి వివరించామని అన్నారు. ప్రజల నుండి అనూహ్య స్పందన వచ్చిందని అన్నారు. ప్రజా వ్యతిరేక పాలనకు అడ్డాగా వైకాపా ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరుగుతాయా వైసిపీని ఇంటికి పంపిద్దామా..? అని ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఉండే సామాన్యుడు దగ్గర నుండి మేధావుల వరకు ఇప్పుడు రాష్ట్రంలో ఉండే పరిస్థితిని బట్టి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది సస్యశ్యామలం అవుతుందని భావిస్తున్నారని కనకల అప్పలనాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. 3వ వార్డు బిసి సెల్ అధ్యక్షులు సంకురుబుక్త జోగారావు, నాయకులు కందుల సుందర్‌రావు, అప్పికొండ నర్సింగరావు, జరజాపు చంటి, కాళ్ళ లలిత మనోహర్, అప్పికొండ శ్రీను, మాదాసు మహేష్, కండుబోతు ఎర్నికుమార్, బోర ప్రవీణ్ కుమార్ రెడ్డి, అప్పికొండ సురేంద్ర, మొకర శ్రీను, కండుబోతు శ్రీనివాసరావు, చెల్లా లక్ష్మణ్ కుమార్, అప్పికొండ సంతోష్, ఎర్నింటి దేవుళ్ళు, దేవినేని కుమార్ కార్తీక్, ఇతర నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# జుత్తాడలో దేశం ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం

**చోడవరం డిసెంబర్ 17ప్రభాతవార్త**



చోడవరం మండలం జుత్తాడ గ్రామంలో రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. ప్రతి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. వైఎస్సార్ ప్రభుత్వం చూస్తున్నా అరాచకాలను ప్రజలందరికీ వివరించారు. ఈ సందర్భంగా చోడవరం నియోజకవర్గంలో ఇన్‌చార్జ్ భక్తులు తాతయ్యబాబు తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు ఎక్స్ ఎంపీపీ పెదబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పెరుగుతున్న నిత్యావసర సరుకులు ధరలు విద్యుత్ చార్జీలు విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే నిరుద్యోగులకు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లన్నీ అభిమాన స్థితిలో ఉన్నాయని రాష్ట్రంలో పూర్తిగా అభివృద్ధి శూన్యమైందని రాబోయే రోజుల్లో రాష్ట్రం అంధకారంలో పోతుందని ఇప్పటికే మూడున్నర సంవత్సరాలలో 20సం.కు వెనక్కి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు మాయ మాటలు చెప్పి వైఎస్ఆర్ ప్రభుత్వం పబ్బం గడుపుతోందని తెలిపారు. కాబట్టి రానున్న రోజుల్లో నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీని గెలిపించి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఎక్స్ జెడ్పిటిసి మతిరాజు టిడిపి మండల పార్టీ అధ్య క్షులు బొడ్డేడ నాగ గంగాధర్ కార్యకర్తలు మహిళలు జొత్తాడ గ్రామపంచాయితీ పెద్దలు పాల్గొన్నారు.

# చోడవరంలో చోరీ



**చోడవరం డిసెంబర్ 17 ప్రభాతవార్త**

చోడవరం పోలీస్ స్టేషన్ పరిధిలో సాయి సిరి మాక్స్ థియేటర్ పక్కనఉన్న ఇంట్లో శనివారం చోరీ జరిగింది. ఉదయం 8.30ని.కు దొంగతనం జరగగా ఇంటిలో ఉన్న ఐదు తులాల బంగారం, 15 తులాలు వెండి దొంగిలించబడినది. ఈ విషయమై ఇంటి యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దొగ్గ శ్రీదేవి ఆమె భర్త కలసి ఈనెల 15న విజయవాడ కనకదుర్గ టెంపుల్‌కి వెళ్లి శనివారం ఉదయం వచ్చి చూడగా ఇంటిలో దొంగతనం అయినట్లు గుర్తించారు. ఈ మేరకు అందిన ఫిర్యాదుపై పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బెండవోలులో హౌసింగ్ డే



**చోడవరం డిసెంబర్ 17 ప్రభాతవార్త**

చోడవరం మండలం బెన్నవోలు గ్రామంలో సర్పంచ్ మూడెడ్ల శంకరరావు ఆధ్వర్యంలో శనివారం హౌసింగ్ డే కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా జగనన్న లేఅవుట్‌లో హౌసింగ్ లబ్ధిదారులు అందరితో అవగాహన కార్యక్రమం నిర్వహించి విధివిధానాలు తెలియజేశారు. ఎంపిపి గాడి కాసులమ్మ, తహశీల్దార్ తిరుమలబాబు, ఎంపిడిఓ శ్యాంసుందర్, హౌసింగ్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, వార్డ్ మెంబర్ మొల్లి గోవింద్, వైఎస్సార్సీపీ యువనేత మూడెడ్ల సుధీర్, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# 381వ రోజుకు చేరిన మత్స్యకారుల ఆందోళన



**నక్కపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

ఔషధ పరిశ్రమ వ్యర్థ జలాలను విడిచిపెట్టేందుకు సముద్రంలోకి వేసే మూడడుగుల పైపు లైన్లు నిర్మాణాలను విరమించుకోవాలని కోరుతూ మత్స్యకారులు చేపట్టిన శాంతియుత ధర్నా శనివారం నాటికి 381వ రోజుకు చేరింది. ధర్నా శిబిరంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పల రాజు, విద్యార్థి విభాగపు రాష్ట్ర కార్యదర్శి వాసుపల్లి నూకరాజు, మైలపల్లి జాన్, శివాజీ, బాజ్జీ, పిక్కిరాజు, కారే సతీష్, నవీన్‌లు ఉన్నారు.

# గ్రామ ప్రణాళికపై చర్చ

**నక్కపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



మండలంలోని గొడిచెర్ల గ్రామ సచివాలయం పరిధిలో పంచాయితీ రాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను సచివాలయం పరిధిలో చేపట్టే అభివృద్ధిపై కార్యదర్శి సాయిలక్ష్మి ఆధ్వర్యంలో సర్పంచ్ అల్లుపార్వతి సమక్షంలో వార్డు సభ్యులు, గ్రామస్తుల పర్యవేక్షణలో ప్రణాళికలు తయారు చేశారు. ఇదిలా ఉండగా గొడిచెర్ల గ్రామానికి అవసరమైన పనులకు సంబంధించి ప్రణాళికలను తయారు చేశారు. ఈ మేరకు శనివారం ఎండివో దెందుకూరి సీతారామరాజు హౌసింగ్ అధికారులు, సచివాలయ సిబ్బంది, సర్పంచ్ అల్లు పార్వతి, రమణలు ఇంటింటికి వెళ్లి జగనన్న గృహ నిర్మాణాలపై అవగాహన కల్పించారు.

# పంట కొత్త ప్రయోగాల వలన అధిక దిగుబడి

**మాడుగుల, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



వరి పంటలో పంట కోత ప్రయోగాల ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి బి. మోహన్‌రావు చెప్పారు. శనివారం మాడూగుల మండలం శంకరం గ్రామంలో కొట్టనంగి రాజులు వరిపొలంలో పంట కొత్త ప్రయోగం నిర్వహించారు. ఈ పొలంలో ఆర్ జీఎల్ 0587 రకం గల వరిపంట వేయగా 5/5 సైజులో పంట కోత ప్రయోగం చేపట్టగా 27.13 కేజీల దిగుబడి లభించింది. దీంతో ఎకరాకి 36 బస్తాలు దిగుబడి రాగలదని అంచనా వేసినట్టు చెప్పారు. మండల వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు సహాయ గణాంక అధికారి చంద్రమౌళి డి.సత్యనారాయణ బి.జగన్నాథరావు పాల్గొన్నారు.

# ముకుందరాజు పేటలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి -మారాలి

**నక్కపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అంటూ రాష్ట్ర ప్రభుత్వం తీరుపై టీడీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండలంలోని ముకుందరాజుపేటలో టీడీపీ నిరసన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో టీడీపీ రాష్ట్ర మమిళాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యేతో పోలిట్ బ్యూరో సభ్యురాలు, ఇన్‌చార్జి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ప్లేకార్డు చేత పట్టుకుని నిరసన తెలిపారు. ఇంత దుర్మార్గమైన పాలన ఎక్కడా చూడలేదంటూ జిల్లా యువత కార్యనిర్వాహణ కార్యదర్శి కృష్ణ, నాగరాజు, పూర్ణచంద్రరావులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేశారు.

# లబ్ధిదారులకు అవగాహన- గృహనిర్మాణాలు ప్రారంభం



**నక్కపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

జగనన్న గృహ కల్ప విషయంలో ముందుకు రాని లబ్దిదారులకు గృహ నిర్మాణాల విషయమై శనివారం తహశీల్దార్ సుబ్రహ్మణ్యం శాస్త్రి, ఎండివో దెందుకూరి సీతారామరాజులు అవగాహన కల్పించారు. సర్పంచ్ సాదిరెడ్డి శ్రీను ఆధ్వర్యంలో మండలంలోని రేబాక లే అవుట్లను పరిశీలించి ఎవ్వరెవరైతే ఇల్లు కట్టుకోలేదో వారిని గుర్తించి వారిచే ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించేటట్లు అవగాహన కల్పించి శనివారం పనులు ప్రారంభ మయ్యేటట్లు చేశారు. అనంతరం లే అవుట్లను పరిశీలించిన అనంతరం లబ్దిదారులతో చర్చించారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో మండలంలోని సకాలంలో గృహ నిర్మాణాలు పూర్తి చేసేటట్లు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎండివో సీతారామరాజు సూచించారు. హౌసింగ్ డిఇ విజయకుమార్, ఎఇ రామకృష్ణ, ఎంపీటీసీ, పంచాయితీ కార్యదర్శి కిరణ్, లచ్చబాబు ఉన్నారు.

# ప్రేమను పంచుదాం... ఐక్యత చాటుదాం...

## క్రిస్మస్ మహోత్సవంలో సోనివుడ్, వీసం

**నక్కపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



మన చుట్టూ ఉన్న సమాజాన్ని ప్రేమిస్తూ ఆ ప్రజలకు క్రీస్తు చేపించిన ప్రేమను పంచుదామని ా దశలో ఐక్యత చాటుదామని, ఇది మన మధ్యనున్న ఏకైక కర్తవ్యమని రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు డా.నాసా సోనీవుడ్ అన్నారు. ఏపి పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో జిల్లా కమిటి పర్యవేక్షణలో పాయకరావుపేట పాస్టర్స్ ఫెలోషిప్ రీజియన్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.ఏసురత్నం, కిషోర్ కుమార్, జాన్ డేవిడ్, డానియేలు, చార్లెస్ పిన్నీ, ఎల్ఎంపిఎస్ కుమార్, పి.ప్రకాష్, శేఖర్ మాస్టార్‌ల ఆధ్వర్యంలో నక్కపల్లి శేఖర్ మాస్టార్ గృహం వద్ద ఘనంగా శనివారం జరిగింది. ఈ సందర్భంగా సోనివుడ్ మాట్లాడుతూ దేవుడు ఆశీర్వదించి కుటుంబ రాష్ట్ర ప్రభుత్వంలో ఉండడం మనందరి అదృష్టమని, వారి నుంచి ప్రజలు పొందుతున్న ప్రేమను ప్రజలకు దైవ సేవకులుగా పంచాలన్నారు. అటువంటి కుటుంబం నుంచి ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రధానిగా చూడాలన్నదే నా ఆశ అన్నారు. పాస్టర్స్ ఐక్యతగా సమాజ అభివృద్ధి ప్రార్థనలు చేయాలన్నారు. ఈ క్రిస్మస్ సందర్భంగా పేద ప్రజలకు అండగా నిలబడాలని, మన కోసం ఉదయించి యేసయ్య రాజ్యావాప్తికి కృషి చేయాలన్నారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ మాట్లాడుతూ ఫాస్టర్స్‌కు అండగా ఉంటామని, ఇప్పటికే కార్పొరేషన్ పెట్టి అభ్యున్నతకు ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. జిల్లా ఫెలోషిప్ అధ్యక్షులు డా.కె.జీవన్‌రామ్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా ప్రజల అభివృద్ధి కోసం ప్రతీ ఒక్కరం ప్రార్థన చేయాలని, క్రీస్తును తెలియని వారికి తన ప్రేమను పంచే విధంగా మనం ధైర్యంతో ముందడుగు వేయాలన్నారు. రాష్ట్ర ఫెలోషిప్ అండగా ఉంటాదని, భవిష్యత్తులో ప్రజలకు మనం ఉన్నామనేది గుర్తించేటట్టు ప్రార్థనలు చేయాలన్నారు. అనంతరం ఫాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో డా.సోనివుడ్, వీసం రామకృష్ణ, డా.జీవన్‌రామ్, శేఖర్ మాస్టార్స్‌లను ఘనంగా సత్కరించి, క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ ప్రకాష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్స్ జాన్‌సుందర్, స్టీవెన్‌పాల్, రత్నరాజు, గంటా రాజు, వి.జయరాజు, వినయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి : పైలా ప్రసాదరావు



**మాడుగుల డిసెంబర్ 17 ప్రభాతవార్త**

దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న పెన్షనర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాద రావు అన్నారు. శనివారం జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా కే కోటపాడు ఐటిఐ ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేశారు. పైలా ప్రసాదరావు మాట్లాడుతూ పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లపై తెలుగుదేశం పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని అన్నారు. అంతకుముందు మండల పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బండారు సత్యనారాయణ మాట్లాడుతూ 2018 నుండి పిఆర్‌సి, డీఏ బకాయిలు అందించాలన్నారు. షరతులు లేని హెల్త్ ఇన్సూరెన్స్ ఏర్పాటు చేయాలని, నగదు రహిత హెల్త్ కార్డులు అందించాలని అన్నారు. ప్రతి నెల మొదటి తేదీనే పెన్షన్ బ్యాంక్ అకౌంట్‌లో జమ చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మొత్తం తొమ్మిది రకాల డిమాండ్లతో రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు పైలాను సత్కరించారు. అసోసియేషన్ ప్రతినిధులు జి.అప్పలనాయుడు, కే సరోజినీబాయి, మల్లు నాయుడు, భత్తి వెంకటరమణ, సన్ని బాబు పాల్గొన్నారు.

# యువతి అదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు

**ఆరిలోవ, డిసెంబర్ 17, ప్రభాతవార్త**



కాలేజీకి వెళ్ళిన తన కుమార్తె సాయంత్రామైన ఇంటికి రాలేదని తండ్రి ఆరిలోవ పోలీసులకు పిర్యాధి చేశారు. వివరాల్లోకి వెళ్తే స్థానిక 12వ వార్డు సాలిపేట, పెదగదిలిలో బి.అప్పలరాజు అనే వ్యక్తి తన కుటుంబంతో కలిసి నివాసముంటున్నాడు. ఇతనికి ఇద్దరు కుమార్తెలు, చిన్న కూతురు బి.త్రివేణి(19) ఆంధ్రా యునివర్శిటీలో ఇంజనీరింగ్ మొదటి సంవత్స రం చదువుతుంది. కాలేజీకి వెళ్ళిన త్రివేణి సాయంత్రమైన ఇంటికి రాకపోవడంతో కంగారుపడి తన బంధువులు, కుటుంబసభ్యులు ఇల్లులకు వెళ్ళి వెతికిన యువతి ఆచూకీ తెలియలేదు. దీంతో తండ్రి అప్పలరాజు ఆరిలోవ పోలీసులను ఆశ్రయించారు. తన కుమార్తె అదృశ్యంపై అదే ప్రాంతంలో ఉంటున్న ముకేష్ అనే యువకుడిపై అనుమానం ఉందని పిర్యాధిలో పేర్కొన్నారు. ఆరిలోవ సీ.ఐ. ఇమ్మాన్యుయేల్‌రాజు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# విశాఖలో టాకోబెల్ రెస్టారెంట్ ప్రారంభం

**అల్లిపురం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

ప్రపంచంలోని ప్రముఖ మెక్సి కన్-ప్రేరేపిత రెస్టారెంట్ బ్రాండ్ అయిన టాకోబెల విశాఖపట్నంలో తన మొదటి రెస్టారెంట్‌ను ప్రారంభించేంది. టాకోబెల్ యొక్క క్రేవ్-ఎబుల్ టాకోస్‌ను రుచి చూడవచ్చాని నిర్వహకులు చెప్పారు. అసిల్మెట్టా జంక్షన్ ఎదురుగా ఆర్టీసి కాంప్లెక్స్ దరి వైజాగ్, బ్రాండ్ సరికొత్త రెస్టారెంట్‌లో టాకోస్ బర్రిటోస్ నుంచి ఎపిక్ స్పెషాలిటీలు కాంబోల వరకు మెక్సి కన్ ప్రేరేపిత ఇష్టమైన వాటి కోసం ఒక స్టాప్ గమ్యస్థానంగా ఉంటుంది. అన్ని మెను ఐటెమ్‌లను రూ. 149కి మాత్రమే ప్రత్యేకంగా ప్రారంభించింది. తాజా రెస్టారెంట్ ప్రరారంభోత్సవం గురించి బర్మన్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సౌరభ్‌కుమార్ మాట్లాడుతూ ఏపీలోని విశాఖ నగరంలో మా మొదటి రెస్టారెంట్‌ను ప్రారంభించడం మాకు చాలా ఆనందంగా వుందన్నారు.

# రీజనల్ స్టాక్‌యార్డ్‌ను ప్రారంభించిన టయోటా కిర్లోస్కర్ మోటర్

**అల్లిపురం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

ప్రపంచ శ్రేణి ఉత్పత్తులు సేవలను తమ వినియోగదారులకు అత్యంత సులభంగా అందించాలనే తమ కస్టమర్ ఫస్ట్ ఫిలాసఫీకి అనుగుణంగా టయోటా కిర్లోస్కర్ మోటర్ నేడు హర్యానాలోని ఫారూఖ్ నగరంలో ప్రాంతీయ స్టాక్‌యార్డ్‌ను ప్రారంభించనున్నట్టు వెల్లడించారు. ఈ స్టాక్‌యార్డ్ గణనీయంగా డెలవరీ సమయాన్ని ప్రస్తుత 6, 8 రోజుల నుంచి గరిష్టంగా రెండు రోజులకు పంజాబ్, హర్యానా, రాజస్తాన్ ఉత్తర్‌ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, కాశ్మీర్‌లోని డాలర్లకు తగ్గిసుంది. తమ అభిమాన టయోటా వాహనాలను అత్యంత వేగంగా చేరుకోవడంతో పాటుగా అతి తక్కువ సమయంలో తమ వాహనాలు డెలివరీ తీసుకోగలమనే హామీ పొందగలరు. అన్ని మోడల్స్ వాహనాలకు సంబంధించి విస్తృత శ్రేణిలో స్టాక్ లభ్యత ఇక్కడ ఉందనుంచి టీకెఎంకు తరహా స్టాక్‌యార్డ్‌లలో ఇది రెండవది. అంతకు ముందు అంటే 2020లో గౌహతీలో తమ మొదటి ప్రాంతీయ స్టాక్‌యార్డ్‌ను టీకెఎం ఏర్పాటు చేసింది.

# చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి



**విజయనగరం (ప్రభాత వార్త) :**

చంద్రబాబు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు అశోక్ గజపతిరాజు, కళా వెంకటరావు పిలుపునిచ్చారు. ఈ నెల 22 నుంచి మూడు రోజుల పాటు చంద్రబాబు పర్యటన నేపథ్యంలో కార్యక్రమాల నిర్వహణపై నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, ముఖ్య నేతలతో చర్చించారు. దాదాపు గంట పాటు సమావేశమయ్యారు. రూట్ మ్యాప్‌పై చర్చించారు. ఈ నెల 22న రాజాం, 23న బొబ్బిలి, 24న విజయనగరం నియోజకవర్గాల్లో చంద్రబాబు పర్యటించనున్నారని వెల్లడించారు. విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు కిమిడి నాగార్జున అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పొలిట్ బ్యూరో సభ్యులు గుమ్మిడి సంధ్యారాణి, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు కావలి ప్రతిభ భారతి, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు కోళ్ల లలితకుమారి, డా.కొండపల్లి అప్పలనాయుడు, కోండ్రు మురళీమోహన్, బొబ్బిలి చిరంజీవులు, అదితి గజపతిరాజు, బేబీ నాయన, తోయక జగదీశ్వరి, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు ఆర్.పి.భంజ్‌దేవ్, రాష్ట్ర అధికార ప్రతినిధులు ద్వారపురెడ్డి జగదీష్, కావాలి గ్రీష్మ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, తెంటు లక్ష్మునాయుడు, కోళ్ల రాంప్రసాద్, కరణం శివరామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు, కంది చంద్రశేఖర్, కిమిడి రామ్ మల్లిక్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనలో తగ్గేదేలే : డిప్యూటీ సీఎం



**సాలూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో కులం,మతం, పార్టీలు, చూడకుండా అర్హులైన వాళ్ళందరికీ సంక్షేమ పథకాలు అందించడంలో ఏ మాత్రం బేషజాలు చూపెట్టడం లేదని గిరిజన సంక్షేమశాఖ మంత్రి, డిప్యూటీ సీఎం పీడిక.రాజన్నదొర స్పష్టం చేశారు. శనివారం ఉదయం ఆయన చరవాణి ద్వారా విడుదల చేసిన ప్రెస్‌నోట్ వివరాలు ఇలా ఉన్నాయి.ఈ నెల 27వ తేదీన కొత్తగా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ క్యాలెండర్ ను విడు దల చేయనున్నట్లు తెలిపారు.అందులో ఇప్పటి వరకు జగనన్న అమ్మవడి,వాహన మిత్ర, కాపు నేస్తం, నేతన్న నేస్తం, చేయూత, ఈ బీసీ నేస్తం, చేదోడు, వైయస్సార్ మత్స్యకార భరోసా, వసతి విద్యా దీవెన, రాష్ట్రం మొత్తం మీద 2 లక్షల 51 వేల మంది లబ్ధిదారులకు 4 వందల 3 కోట్ల 73 లక్షల రూపాయలు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇవి కాకుండా కొత్తగా 2,63,255 మందికి పింఛన్లు, క్రొత్తగా 44543, మందికి రేషన్ కార్డులు,14000 మందికి ఆరోగ్యశ్రీ కార్డులు, 14500 మందికి ఇళ్ల పట్టాలు అర్హులైన వారి అందరికీ మంజూరు చేయనున్నట్లు తెలియజేశారు.

# రసాయన ఎరువులపై రైతులకు అవగాహన



**బాడంగి, డిసెంబర్ 17 ప్రభాతవార్త :**

మండలంలో భీమవరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ అధికారి ఆర్.శ్రీని వాస్ రైతులకు వ్యవసాయ రసాయన ఎరువులు, పురుగుమందులపై వాడకంపై శనివారం అవగాహన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అందరూ రసాయన ఎరువుల పురుగుమందులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో కసాయాలు, ద్రావనాలతో తక్కువ ఖర్చుతో పంటలు పండించి ఎక్కువ దిగుబడులు సాధించవచ్చు అని రైతులకు వివరించారు. ప్రస్తుతం అపరాలు మినుములు, పెసర పంటలలో వచ్చు రసంపీల్చు పురుగులు నివారణకు వేపాకులు, జిల్లేడు, సీతాఫలం కషాయం సాముహిఖంగా తయ్యారు చెయ్యడం జరిగింది. గ్రామంలో అందరు రైతులు అపరాలుకు రసాయన పురుగు మందులు వాడకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో కసాయాలు వాడాలని యమ్.టీ.ఆర్.శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో యం.టీ.శ్రీనివాస్, వరప్రసాద్, ఐసీఆర్‌పి గౌరి, లీడ్ ఫార్మర్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ పెన్షనర్స్ దినోత్సవం



**బొబ్బిలి, డిసెంబర్ 17 ప్రభాతవార్త :**

జాతీయ పెన్షనర్స్ దినోత్సవంలో స్థానిక నాయుడు కళ్యాణ మండలంలో ఆంధ్ర ప్రదేశ్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశం రిటైర్డ్ ఉగ్యోలు సంఘం అధ్యక్షులు కర్రి సత్యనారాయణ, రౌతు రామమూర్తి నాయుడు ఆధ్యర్యంలో 32 మంది రిటైరైన ఉద్యోగులకు సన్మాణం చేసి మెమొంటోలు అందజేసారు. ముఖ్యఅతిగా విచ్చేసిన ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు మాట్లాడుతూ వృద్ధాప్యం అంటే ముసలితనం కాదని భావి భారతపౌరులకు మార్గదర్శికులని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో వివిద శాఖాల నుంచి విశ్రాంతి ఉద్యోగులు పెద్దఎత్తున వచ్చి కార్యక్రమంలో జయప్రదం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు, పింఛనర్లు పాల్గొన్నారు.

# గడపగడపలో ఎమ్మెల్యే కడుబండి



**శృంగవరపుకోట, డిసెంబర్ 17 ప్రభాతవార్త :**

వైసీపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమానికి సంబంధించి రాష్ట్రంలో వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు ఈ కార్యక్ర మం సక్రమంగా నిర్వహిస్తున్నారో లేదోగాని విజయనగరం జిల్లా ఎస్.కోట నియోజకవర్గంలో మాత్రం ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో సుడిగాలి పర్యటన సాగిస్తున్నారనడంలో ఎటువంటి సందేహం లేదు. గడపగడపకు కార్యక్రమాన్ని ప్రారంభించి దాదాపు 150 రోజులు కావస్తు న్నట్లు తెలుస్తోంది. ఈమేరకు నియోజకవర్గంలోనున్న ఎస్.కోట, జామి, వేపాడ, కొత్త వలస, లకవరపుకోట మండలాల్లో చాలా వరకు గ్రామాల్లో గడపగడపకు కార్యక్రమాలను ఎమ్మెల్యే కడుబండి నిర్వహించినట్లు అందరికీ తెలిసిందే. వైసీపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరిస్తూ నియోజకవర్గంలో వైసీపీ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తూ ప్రజలకు మరింత దగ్గరగా చేరువయ్యేందుకు ఎమ్మెల్యే కడుబండి గడపగడపకు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్నట్లు తెలుస్తోంది.అలాగే ఈకార్యక్రమంలో ప్రజల నుంచి కడుబండికి మంచి స్పందన కూడా వస్తున్నట్లు వినికిడి. అంతేకాకుండా విజయనగరం జిల్లా లోనే గడపగడపకు కార్యక్రమం నిర్వహించడలో కడుబండి ముందు స్థానంలో ఉన్నట్లు సమాచారం.అయితే ఇటీవలే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తాడేపల్లిలో జరిగిన గడపగడపకు మన ప్రబభత్వం కార్యక్రమంపై ఎమ్మెల్యేలు, మంత్రులుకు వర్కషాప్ నిర్వహించడం, గడపగడపకు కార్యక్రమాన్ని ప్రతి నియోజకవర్గంలో పటిష్టంగా నిర్వహించాలని, ప్రభుత్వ పథకాల లబ్ధి గురించి వివరించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేలు, మంత్రులుకు ఆదేశించినట్లు సమాచారం. మరి ఇప్పటికే కడుబండి నియోజకవర్గంలో గడపగడపకు కార్యక్రమంలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు, ఇక సీఎం జగన్ ఆదేశాలతో కడుబండి గడపగడపకు దూకుడు పెంచుతారేమో చూడాల్సిందే.

# అంగరంగ వైభవంగా అకడమిక్ ఎక్స్‌పో కార్యక్రమం



**విజయనగరం కలెక్టరేట్, డిసెంబర్ 17 ప్రభాతవార్త :**

స్థానిక ఫోర్ట్ సిటీ పాఠశాలలో అకడమిక్ ఎక్స్‌పో కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ అకడమిక్ ఎక్స్‌పోలో స్టేట్, సిబిఎస్ఇ విద్యార్థులు కలిసి మొత్తం 800 ప్రాజెక్టులను విద్యార్థులు తమ సృజనాత్మకతతో తయారు చేసి ప్రదర్శించారు. విద్యార్థులందరూ ఈ అకడమిక్ ఎక్స్‌పోలో పాల్గొని వైజ్ఞానిక, సాంస్కృతిక, ఇతర విషయాలను ప్రాజెక్టుల ద్వారా తల్లిదండ్రులకు, ఇతరులకు వివరించారు. పాఠశాల చైర్మన్ కె.ఎ.పి రాజు, విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలించి వాటిపై కొన్ని ప్రశ్నలు వేసి విద్యార్థుల ద్వారా వాటిపై తెలుసుకున్నారు. తెలుగు సబ్జెక్టుకు సంబంధించిన నవ దుర్గలు, జానపదకళలు, కవులు, నృత్యరీతులు సైన్స్‌కు సంబంధించిన సెంటు తయారి యాంటీస్లీపింగ్ అలారమ్, సాంకేతిక వ్యవసాయ పద్ధతులు, ఔషధమొక్కలు, టీస్లీకాయిన్ ఉపయోగాలు, శిలాజాలు ద్వారా మిస్టరీ మేథ్స్‌కు సంబందించిన పైథాగరస్, శంకుస్థూపం నిజజీవితంలో వాటి ఉపయోగం, ఫజిల్స్ తదితర ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ అకడమిక్ ఎక్స్‌పోలో పాఠశాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపల్ గిరిజారాణి, అకడమిక్ అడ్వయిజర్ రోయినా ఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులను ప్రశంసించారు.

# సంక్షేమం..గ్రామాల్లో సమస్యల గుర్తింపు..



**కొత్తవలస, డిసెంబర్ 17 ప్రభాతవార్త :**

మండలంలోని బలిఘట్టం గ్రామ సచివాలయం పరిధిలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు శనివారం గడప గడపను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామసచివాలయవ్యవస్థ దానికి అనుసంధానంగా వలంటీర్ల వ్యవస్థ ప్రభుత్వ పాలనను ప్రజల చెంతకు చేర్చాయని అన్నారు. ఏ గడపకు వెళ్ళినా ముఖ్యమంత్రి పట్ల వారి కృతజ్ఞతాభావం వారి కళ్లల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఈ ప్రభుత్వం పదికాలాల పాటు సుపరిపాలనతో సాగడం ఖాయమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నీలం శెట్టి గోపమ్మ,జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, మండల పార్టీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, కూరకుల సూర్యారావు, వైస్ చైర్మన్ బొంతల వెంకటరావు, కొత్తవలస సర్పంచ్ మచ్చా ఎర్రయ్య రామస్వామి, వైస్ సర్పంచ్ చెల్లయ్య, స్థానిక నాయకులు ఆదిరెడ్డి, నరేంద్ర,లంక వెంకన్న పాత్రుడు, మిడతాన దేముడు నాయుడు,వార్డు సభ్యుడు రఘు, కంటకాపల్లి సర్పంచ్ మదీనా అప్పల రాము, కాటకాపల్లి సర్పంచ్ పీతల కృష్ణ, ఎంపీటీసీ పరదేశి నాయుడు, అడిగర్ల సంతోష్ కుమార్, చిన్నంనాయుడు, కర్రి దేముడు బాబు, మాధవరావు, పోలిపర్తి అప్పారావు, సూరిబాబు,రవి పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**నెల్లిమర్ల, డిసెంబర్ 17 ప్రభాతవార్త :**

రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్య నారాయణ తనయుడు డాక్టర్ బొత్స సందీప్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లిమర్లలో వైసిపి నాయకులు గంటా గౌరీ దేవి, గంటా సతీష్‌ల ఆధ్వర్యంలో గాంధీ నగర్ కాలనీలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి విజయనగరానికి చెందిన తిరుమల మెడికోవర్ ఆసుపత్రికి చెందిన ముగ్గురు వైద్యులు హాజరై రోగులను పరీక్షించారు. ఈ శిబిరానికి సుమారు 239 మంది హాజరయ్యారు. శిబిరానికి హాజరైన వారందరికీ ఉచితంగా ఇసిజి, సుగర్‌పరీక్షలు, బి.పి పరీక్ష చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. గుండె జబ్బులు ఉన్నవారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు గౌరీదేవి, సతీష్ విలేకర్లకు వివరించారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



**గరివిడి, డిసెంబర్ 17 ప్రభాతవార్త :**

ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పెన్షనర్ల సంఘం డిమాండ్ చేసింది. కరువు భత్యంకు బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నూతన పిఆర్‌సి ప్రకటించాలని, ప్రతీ నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ పెన్షనర్ల సంఘం తీర్మానించింది. గరివిడి పెన్షనర్ల సంఘ భవనంలో పెన్షరనర్ల దినోత్సవ వేడుకలు సంఘ అద్యక్షులు యజ్జిపురపు సత్యం అధ్యక్షతన ఘనంగా జరిగాయి. తొలుత డిఎస్ నకరా చిత్రపటానికి పూలమాల వేసిన విశ్రాంతి ఉద్యో, ఉపాధ్యాయులు నకరాకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు పాత పెన్షన్ విధానం, ఇతర డిమాండ్లతో కూడిన తీర్మానం చేశారు ప్రభుత్వం పెన్షనర్ల జీవితాలతో ఆడుకోవద్దని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గరివిడి పెన్షనర్ల సంఘ గౌరవాధ్యక్షులు జమ్ము మహలక్ష్మినాయుడు, అద్యక్షులు వై.సత్యం, వ్యవస్థాపక అధ్యక్షులు పి.విరమణ, ప్రతినిధులు బర్నాల మోహనరావు, కె.పైడినాయుడు, కల్యాణం పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

# స్కానింగ్ కేంద్రాల పరిశీలన



**పార్వతీపురం, డిసెంబర్ 17 ప్రభాతవార్త :**

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, భ్రూణ హత్యలు నిషిద్ధ చట్టం తనిఖీలో భాగంగా శనివారం పార్వతీపురంలో స్కానింగ్ కేంద్రాలను డి ఐ ఒ డాక్టర్ టి. జగన్మోహనరావు, డెమో సన్యాసిరావు సందర్శించి రికార్డులను, స్కానింగ్ యంత్రాలను పరిశీలించడం జరిగింది. శ్రీ సాయిరాం డయాగ్నొస్టిక్ కేంద్రం , శ్రీ సాయి గంగ హాస్పటల్‌లో వీటి పరిశీలన చేసి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ఆసుపత్రిలో లింగ నిర్ధారణ నేరమని సూచించే పోస్టర్స్ ను పరిశీలించి వీటిని ఖచ్చితంగా ప్రదర్శించాలని సూచిస్తూ , ప్రతినెల స్కానింగ్ చేసిన జాబితాను జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయానికి విధిగా పంపాలని , స్కానింగ్ చేయుటకు అనుమతి పత్రం వుండాలని మరియు కారణాన్ని ఆమెకి వివరించాలని తెలిపారు. స్కానింగ్ చేసిన ప్రతివారి నివేదికను ఆన్లైన్ చేయాలని , కేంద్రం యొక్క రిజిస్ట్రేషన్ ప్రతి ఐదు సంవత్సరాలకు తప్పకుండా రెన్యువల్ చేసుకోవాలని అదేవిధంగా స్కానింగ్ కేంద్రాలలో యంత్రాలు , ఉద్యోగులు గానీ మార్చాల్సి వచ్చినప్పుడు 30రోజులు ముందుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి వద్ద తప్పకుండా అనుమతి తీసుకోవాలని సూచించారు.

# 1200 నాటు సారాప్యాకెట్లు పట్టుకున్న పోలీసులు



**పాచిపెంట, డిసెంబర్ 17 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన పాచిపెంట గ్రామానికి కూత వేటు దూరంలో ఉన్న కుమ్మరి వలస, నీళ్ల ట్యాంకు వద్ద శనివారం ఉదయం 1200 ప్యాకెట్లు స్కూటీతో అక్రమ రవాణా చేస్తుండగా పోలీసులు పట్టుకున్నట్లు ఎస్.ఐ ఎం.వెంకటరమణ విలేకరులకు తెలిపారు. పోలీసులు వివరాలు ప్రకారము శనివారం ఉదయం సమాచారం మేరకు ఎర్రడ్లవలస జంక్షన్ లో మాటు కాసి నాటు సారాఅక్రమ రవాణా చేస్తున్న సింహాచలం ఇంద్ర కుమారులను పట్టుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

# పీఏసీఎస్ కాంపౌండ్ వాల్ పనులకు శంకుస్థాపన



**గరుగుబిల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవ సాయ పరపతి సంఘం కార్యాలయం ఆవరణలో కాంపౌండ్ వాల్ నిర్మాణం నిమిత్ శంకుస్థాపన చేశారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు బొబ్బిలి అప్పలనాయుడు గరుగుబిల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో) నడుపూరు గుంపస్వామిలు కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులు ప్రారంభించేందుకు గ్రామ పురోహితులు సరిపల్లి రవిశర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భముగా జరిగిన సమావేశంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు బొబ్బిలి అప్పలనాయుడు మాట్లాడుతూ కాంపౌండ్ వాల్ నిర్మాణంతోపాటు బోరుబావి నిర్మాణం కు దాదాపు 16 లక్షల రూపాయలు నిధులు మంజూరి అయ్యాయని పేర్కొన్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘమును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు త్వరితగతిన కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు ముగిది సింహాచలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ రోగులకు మందులతో పాటు పౌష్టికాహారం అవసరం



**గంట్యాడ, డిసెంబర్ 17 ప్రభాతవార్త :**

క్షయ రోగులకు మందులతో పాటు పౌష్టికాహారం చాలా అవసరమని పెదమజ్జి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జగదీష్ అన్నారు. మండలంలోని కొండ తామరాపల్లి గ్రామంలో ప్రధానమంత్రి క్షయ ముక్త భారత్ అభియాన్ పథకం కింద దాతల సహకారంతో మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను సర్పంచ్ కోడెల ముత్యం నాయుడు, అరిగి దేవుడమ్మ, పిట్ట కృష్ణ, ఎర్ర చంద్రమ్మ, శనివారం అందజేశారు. రోగులకు మందులతో పాటు పౌష్టిగా ఆహారం అందించడం వలన నిరోధక శక్తి పెరిగి తొందరగా కోలుకుంటారని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు దాతలు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని సర్పంచ్ కోడెల ముత్యాల నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది శ్రీను, ఈశ్వరరావు, రామలక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం

వార్త

25 Glorious years

ఆదివారం, 18 డిసెంబర్ 2022

### విద్యార్థులపై పెట్టుబడి

# మానవ వనరుల అభివృద్ధి కోసమే...!

**- విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ**

**- జెఎన్టీయులో రూ.19కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**విజయనగరం కలెక్టరేట్,డిసెంబర్ 17 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో విద్యార్థులపై వెచ్చించే ప్రతి పైసా మానవ వనరుల అభివృద్ధిపై పెట్టుబడిగానే ప్రభుత్వం భావిస్తుందని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ అన్నారు. వివిధ దశలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేసారు. స్థానిక జెఎన్టీయు-గురజాడ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో శనివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, పేద విద్యార్థులందరూ ఉన్నత విద్యను అభ్యసించాలనే ఉద్దేశ్యంతో ఫీజు రీయింబర్స్‌వంటి పథకాలను ప్రవేశపెట్టి బాసటగా నిలిస్తే జగన్మోహనరెడ్డి విద్యాదీవెన, అమ్మఒడి, వసతి దీవెన వంటి పథకాలను అమలు చేసి విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరికీ ఉన్నత విద్య అందుబాటులో ఉండాలనే సదుద్దేశ్యంతో విద్యా రంగంలో పలు విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి అమలు చేస్తున్నామని వాటిని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తాము అమలు చేస్తున్న కార్యక్రమాలు ఎవరి మెప్పు కోసమో,ఓట్లు కోసమో కాదని ఈ విషయాన్ని గమనించాలని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రూ.11కోట్లతో పరీక్షా భవనం, రూ.8కోట్లతో 5వందల మంది సామర్థ్యం గల ఆడిటోరియం భవనాల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేసారు. కార్యక్రమంలో ఎం.పి బెల్లాన చంద్రశేఖర్, రాజాం శాసనసభ్యులు కంబాల జోగులు,శాసనమండలి సభ్యులు సూర్యనారాయణ రాజు, వైస్ ఛాన్సలర్ ప్రొ.ప్రసాదరాజు,రిజిస్ట్రార్ ప్రొ.జి.స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులనుంచి పలు సూచనలను స్వీకరించారు.

# తెగిన టెలికం కేబుల్‌వైర్లు...దెబ్బతిన్న పైపులైను





**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త :**

నగరంలోని మయూరిజంక్షన్ నుంచి బాలాజీ జంక్షన్‌కు వెళ్ళే రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా జెసిబిలతో తవ్వకాలను చేయడంతో మున్సిపల్ వాటర్‌ట్యాంకులతో పాటు వివిధ రకాల కేబుల్ వైర్లు తెగిపోతున్నాయి. ముందుస్తు చర్యలు తీసుకోవడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహించడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ముఖ్యంగా భూభాగంలో ఉన్న టెలికం వైర్లు తెగిపోవడంతో ఆ విభాగం ఉద్యోగులు వాటిని తిరిగి అమర్చడంలో నానా తంటాలు పడుతున్నారు. అదేవిధంగా మంచినీటి సరఫరా జరిగే ప్రధాన పైపులైను కూడా దెబ్బతినడంతో రోడ్డుపై నీరు ప్రవహిస్తుంది. సాధారణంగా రోడ్డు విస్తరణ పనులు జరిగేటప్పుడు రోడ్డు కిరువైపులా పైపులైన్లు గాని, టెలికం,కేబులు వైర్లుగాని ఉంటాయనే ముందుస్తు చర్యలు తీసుకోకుండా జెసిబితో మట్టిని తొలగించడంతో భూభాగంలో ఉన్న కేబుల్‌వైర్లు, పైపులైన్లు దెబ్బతింటున్నాయి. మయూరి జంక్షన్ దగ్గర పైపులైను దెబ్బతినడంతో తోటపాలెం పరిసర ప్రాంతాలకు మంచినీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురయ్యాయి. పైపులైను దెబ్బతిన్న ప్రాంతాన్ని ఆర్ అండ్‌బి డిఇతో పాటు నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.శ్రీని వాసరావు, వాటర్‌వర్క్స్ డిప్యూటీ ఇంజనీరు సబ్బవరపు అప్పారావు సందర్శించారు. ఏమేరకు పైపులైను దెబ్బతిందనే విషయంపై ఆరా తీశారు.

# చిరు వ్యాపారులకు గన్నీబ్యాగులు పంపిణీ



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త :**

నగరంలోని రోడ్లపై కూరగాయలు, పండ్ల వ్యాపారులకు నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.వి.ఎస్.సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం గన్నీ బ్యాగులను పంపిణీ చేశారు. రాజీవ్ స్టేడియం నుంచి గంటస్తంభం వరకు, గణేష్ కోవెల రోడ్డు, మున్సిపల్ కార్యాలయం రోడ్డులో ఇరు వైపులా వ్యాపారాలు చేసుకుంటున్న వారికి వీటిని అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారా యణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్లాస్టిక్‌ను నిషేధించినందున ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. వ్యాపారులు రోడ్లపైగాని, కాలువల్లోగాని చెత్త వేయవద్దని గన్నీబ్యాగుల్లో వేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

# సఖి గ్రూపుల్లో ప్రజాప్రతినిధులకు భాగస్వామ్యం

### యోగా తప్పనిసరిగా చేయాలి : జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి



**విజయనగరం (ప్రభాత వార్త) :**

సఖి గ్రూపుల్లో స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి కోరారు. సఖి గ్రూపుల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో ప్రత్యక్షంగా, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర మండల స్థాయి అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సఖి గ్రూపుల్లో మహిళా ప్రజా ప్రతినిధులందరినీ భాగస్వామ్యం చేయాలన్నారు. జెడ్‌పిటిసి, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లను సఖి సమావేశాలకు ఆహ్వానించాలని చెప్పారు. సఖి గ్రూపు సభ్యుల్లో, కొత్తగా వివాహం అయిన వారిచేత ప్రత్యేకంగా గ్రూపులను ఏర్పాటు చేసి, తల్లి అయ్యేముందు సంపూర్ణ అవగాహన కల్పించాలని చెప్పారు. వారికి గర్భం దాల్చే సమయం, గర్భం దాల్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం, తల్లీ బిడ్డల సంరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలను వివరించాలని సూచించారు. ప్రతీనెలా మొదటి శనివారం మండల స్థాయిలో, మూడో శనివారం జిల్లాస్థాయిలో, 4వ శనివారం గ్రామ, వార్డు స్థాయిలో సఖి గ్రూపు సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలని చెప్పారు. ఈ సమావేశాల్లో గమనించిన సమస్యలను జిల్లా స్థాయిలో నివేదించాలని సూచించారు. మండల స్థాయి సమావేశాలకు మండల ప్రత్యేకాధికారులను ఆహ్వానించాలని చెప్పారు. మండల స్థాయి గ్రూపులకు ఎంపిడిఓలు, మున్సిపాల్టీల్లో మున్సిపల్ కమిషనర్లు కన్వీనర్లుగా వ్యవహరిస్తారని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో సఖి గ్రూపులను మరింత క్రియాశీలం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషించాల్సి ఉందన్నారు. శారీక, మానసిక ధారుడ్యం కోసం సఖి గ్రూపు సభ్యులందరికీ యోగా చేయించాలని సూచించారు. సంక్షేమ వసతి గృహాల్లో కూడా యోగా నేర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఎస్.వి.రమణకుమారి, ఐసిడిఎస్ పిడి బి.శాంతకుమారి, జెడ్‌పి సిఇఓ ఎం.అశోక్‌కుమార్, సిపిఓ పి.బాలాజీ, డిఇఓ లింగేశ్వరరెడ్డి, డిపిఎం బి.పద్మావతి, డిఆర్‌డిఏ ఎపిడి సావిత్రి, జిల్లా బిసి సంక్షేమాధికారి యశోధనరావు, ఇతర సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

# త్వరలో భారత్‌కు పూర్వ వైభవం

**- మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్**
**- మరో ఐదేళ్లలో 5 ట్రిలియన్ డాలర్లకు చేరుకోనున్న భారత్**
**- నైపుణ్యంలో "సెంచూరియన్" దిట్ట**
**- జూంలో రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ హరిచందన్ వెల్లడి**



**నెల్లిమర్ల, డిసెంబర్ 17 ప్రభాతవార్త :** ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుందని రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ హరిచందన్ ఆశాభావం వ్యక్తం చేశారు. మరో ఐదేళ్లలో భారత్ ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లకు చేరుకోవడం ద్వారా భారత్ పూర్వ వైభవం సంతరించుకోనుందన్నారు. శనివారం సెంచూరియన్ విశ్వ విద్యాలయం ద్వితీయ స్నాతకోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన వర్చ్యువల్ విధానంలో ఆయన మాట్లాడుతూ గత పదేళ్లలో విద్య, ఆర్థిక రంగాలలో భారత్ ముందుకు దూసుకుపోతుందన్నారు. 18 శతాబ్దం నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ 25 శాతం సంపద కలిగి ఉండగా, స్వాతంత్రం వచ్చేటప్పటికీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒక శాతానికి దిగజారిందన్నారు. మన ఆర్థిక వ్యవస్థ తిరిగి రెండు ట్రిలియన్ డాలర్లను చేరుకోవడానికి 70 ఏళ్లు పట్టగా, మూడో ట్రిలియన్ డాలర్లు చేరుకోవడానికి మరో ఐదేళ్లు పట్టిందన్నారు. రానున్న ఐదేళ్లలో మన ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అటువంటి ఆర్థిక వ్యవస్థలో పాలుపంచుకోవడానికి నైపుణ్యం కలిగిన విద్యార్థులు అవసరమని అందుకు సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఛాన్సలర్ డాక్టర్ దేబి ప్రసన్న పట్నాయక్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం కలిగిన అతి ప్రాచీనమైన భారత్ జి20 దేశాలకు ప్రాతినిధ్యం వహించడం అభినందించదగ్గ విషయమన్నారు. ఆర్థిక వ్యవస్థలో అవకతవకలు, సాంకేతికత వినియోగం తక్కువగా ఉండటం వల్ల సమాజంలో ఆర్థిక అసమానతలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ దుస్థితి నుంచి బయటపడాలన్నారు. 5జి టెక్నాలజీ రాకతో ఈ అసమానతలు తగ్గుముఖం పట్టవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. స్నాతకోత్సవంలో 149 మంది విద్యార్థులకు డిగ్రీలను ప్రధానం చేస్తున్నామన్నారు. వచ్చే ఏడాది ఎంబిఎ కోర్సులు ప్రవేశపెట్టనున్నామన్నారు. గౌరవ అతిధిగా పాల్గొన్న కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి ముదే సేవల నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు సానుకూల దృక్పథంతో ఉండాలన్నారు. 2030 నాటికీ భారత్ ఆర్థిక రంగం విస్తరించుకోనుందన్నారు. పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయన్నారు. వివిధ విభాగాలలో ప్రతిభ చూసిన పది మంది విద్యార్థులకు పది బంగారు పతకాలను అతిధుల చేతుల మీదుగా అందజేశారు. దాంతోపాటు ప్రోత్సాహక బహుమతి కింద రూ.10వేలు నగదును అందజేశారు. అనంతరం విద్యార్థులకు అతిధుల చేతుల మీదుగా డిగ్రీలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అధ్యక్షులు డాక్టర్ ముక్తికాంత్ మిశ్రా, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డిఎన్ రావు, ఒడిశా క్యాంపస్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సుప్రియా పట్టనాయక్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పిఎస్వీ రమణారావు, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ, గవర్నింగ్ బాడీ సభ్యులు, అకడమిక్ కౌన్సిల్ సభ్యులు, ప్రొఫెసర్ పద్మరాజు, ప్రొఫెసర్ మల్లికార్జున, పలువురు డీన్లు డాక్టర్ సన్నీడియోల్, డాక్టర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, పలువురు విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఈపిఎఫ్ పెన్షన్ తొమ్మిది వేలకు పెంచాలి



**గరివిడి, డిసెంబర్ 17 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు భవిష్య నిధి పింఛన్ కనీసం తొమ్మిది వేలకు పెంచే విధంగా చర్యలు చేపట్టాలని సిఐటియు డివిజన్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు జె.విశ్వ నాథరాజు, ఎ.గౌరినాయుడు డిమాండ్ చేశారు. పెన్షనర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక సిటు కార్యాలయంలో పెన్షనర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన సిటునేతలు అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ఇపిఎఫ్ పన్షన్ పెంచి రిటైర్డ్ కార్మిక, ఉద్యోగులను ఆదుకోవలని కోరారు. ఈపిఎఫ్ పెన్షన్ మూడువేలకి మించి ఏ ఒక్క రిటైర్డ్ కార్మికునికి అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెయ్యి, రెండు వేలు, మూడువేలులోపే పింఛన్ పొదుతున్న కార్మికులు,ర వారి కుటుంబాలు దయనీయ స్థితిలో ఉన్నాయన్నారు. తొమ్మిది వేలకు ఈపిఎఫ్ పెంచాలని విశ్వనాథరాజు, గౌరినాయుడులు కోరారు. కేంద్ర కార్మికశాఖ అనేక అద్యయనాలు చేసిన పలు కార్మిక సంఘాల వినతి పత్రాలు, అందించినా కేంద్ర ప్రభుత్వం ఇపిఎఫ్, పెన్షన్ పెంచేందుకు చర్యలు చేపట్టక పోవడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్డ్ కార్మికుల ఆకలి తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం కనీస పెన్షన్ తొమ్మిది వేలు చేయాలని నాయుడు, రాజులు కోరారు. ఈ సమావేశంలో రిటైర్డ్ కార్మికులు ప్రకాష్, గోపిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# సారా కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలు వేలం



**సాలూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా ప్రత్యేక ఎన్ఫోర్స్మెట్ అడిషనల్ ఎస్పీ దిలీప్ కిరణ్ ఆదేశాల మేరకు పలు నాటు సారా కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలు వేలం వెయ్య డం జరుగుతుందని ఎస్.ఇ.బి. సీఐ ఈశ్వరరావు స్థానిక విలేకరులకు తెలిపారు. శనివారం ఉదయం ఆయన అందించిన వివరాల ప్రకారము ఈనెల 19వ తేదీ న సాలూరు పట్టణ స్పెషల్ ఇన్ఫోర్మెంట్ బ్యూరో స్టేషన్ దగ్గ ర 19 ద్విచక్ర వాహనాలు వేలం వెయ్యడం జరుగుతుం దన్నారు.అందువలన వేలం నిర్వహించిన రోజున ఆసక్తి కలవారు ఉదయం 10 గంటల హాజరు అవ్వాలని తెలియజేశారు. ఎస్ఇబి ఎస్ఐ నాగేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

# వంగర కేజీబీవీ పాఠశాలను విజిట్ చేసిన జిసిడిఓపి



**వంగర, డిసెంబర్ 17 ప్రభాతవార్త :** వంగర కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను విజయనగరం జిసిడిఓ (గర్ల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్) పి.హేమలత శనివారం ఆకస్మికంగా సందర్శించి విజిట్ చేశారు. ముందుగా పాఠశాల సంబంధించిన వివిధ రకాలైనటువంటి రికార్డులను ఆమె పరిశీలించారు. అనంతరం విద్యార్థుల చదువుల పట్ల ఆరా తీశారు. దీంతోపాటు విద్యార్థులకు వండి పెడుతున్న మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కస్తూర్బా గాంధీ పాఠశాలలో ప్రత్యేక అధికారిని బౌరోతు రోహిణి, పాఠశాల సంబంధించిన టీచర్స్ తో సమావేశం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు చక్కనైన విద్యా బోధన అందించాలని, విద్యార్థులు మంచిర్యాంకులతో రిజల్ట్ వచ్చేలా మరింత కృషి చేయాలని ఆమె సూచించారు. విద్యార్థులకు బోధించిన సిలబస్ పట్ల, ఎంతవరకు జరిగిందన్న వాటి పట్ల అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలంటే మీరంతా బాగా కృషి చేసి, మరింత ఉన్నత శిఖరాలకు పాఠశాల పేరు ప్రఖ్యాతలను తెలిసేలా కృషి చేయాలని ప్రత్యేక అధికారిని బి.రోహిని, స్టాఫ్‌కు తెలిపారు.

# చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి



**రేగిడి, డిసెంబర్ 17 ప్రభాతవార్త :** ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా ఈ నెల 22న తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు రాజాం విచ్చేస్తున్న సందర్భంగా, రాజాం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టౌన్ టీడీపీ ప్రధాన కార్యదర్శి శాసపు రమేష్ కుమార్ కోరారు. టౌన్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు టంకాల కన్నంనాయుడు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ రాజాం నియోజకవర్గం ఇన్‌చార్జ్, మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ అధ్యక్షతన నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు, వైసిపి అమలు చేస్తున్న అప్రజాహిత పరిపాలనపై వివరిస్తూ, తెలుగుదేశం పార్టీ పాలనలో జరిగిన ప్రజాహిత పాలనను మరోసారి గుర్తు చేయడానికి వస్తున్నారని తెలిపారు. గురువారం సాయంత్రం 4 గంటలకు రాజాం-పాలకొండ రోడ్డులోని జేజే హోటల్ ముందు ఈ సభ జరుగుతుందని, రాజాం టౌన్ నుంచి కనీసం 15వేల మందికి తక్కువ లేకుండా హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంటరీ బీసీసెల్ ప్రధాన కార్యదర్శి పిల్లా సత్యంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి.. నీభూముల మాటేమిటి..!

**- రీసర్వేతో ఈభూములకు దారిదొరికేనా!**





**బొబ్బిలి, డిసెంబర్ 17 ప్రభాతవార్త :** కోట్లు రూపాయులు విలువ చేసే భూములు ఉన్న బొబ్బిలి వేణుగోపాలస్వామి ఆలయానికి కైంకర్యాలకు దాతల కోసం వేచిచూసే దయనీయ పరిస్థితి నేడు ఏర్పడుతుంది. వేల కోట్ల ఆస్తులు ఉన్నా దూపదీప నైవేద్యాలకు ఇబ్బందులు పడుతున్నారు. ఆలయ భూములు వందల ఎకరాలు ఉన్నా వాటిని పరుల చేతుల్లో సాగువుతున్నాయి. సంబంధిత అధికారులు గుర్తుకొచ్చినప్పుడల్లా దస్త్రాలు పరిశీలించడం తప్ప వాటిని స్వాధీనం చేసుకున్న దాఖలాలు కనిపించట లేదు. రూపాయి ఆదాయం ఆ భూములు నుంచి రాకపోయినా రైతులు దర్జాగా అనుభవిస్తున్నారు. అధికారులు కూడావాటిపై పూర్తిస్థాయి దృష్టి సారించడం లేదు. ఆ భూములకు దస్త్రాలు ఎక్కడ ఉన్నాయో కూడా ఆశాఖ అధికార్లులకు కూడా తెలియదు. వేణుగోపాలస్వామి భూముల 459 ఎకరాలు ఉన్నాయని సంబంధిత శాఖాధికారులు లెక్కలు చెబుతున్నాయి. గత ఏడాది జూన్ నెలలో దేవాలయ ఆస్తులు ఆశాఖ అధికారులు విచారణ చేపట్టారు. అందులో భాగంగానే భూములు ఎంత మేరకు ఉన్నాయని ఆరాతీసాశారు. అప్పట్లో ఉమ్మడి జిల్లా బలిజిపేట మండలం అజ్జాడ గ్రామంలో 459 ఎకరాలు, వంగర మండలం గుల్ల సీతారాంపురం గ్రామంలో రామాలయం 450 ఎకలు బొబ్బిలి రాజవంశాలు వారు అందజేసారు. ఆప్పటి మంత్రి ఇచ్చిన ఆదేశాలతో కమీషనర్‌తో అధికారులను కమిటీగా వేసారు. దీనితో ఉన్న ఆభరణలు సొత్తు పరిశీలించి బ్యాంకు లాకర్‌లో భద్రపరిచారు. భూములకు అజ్జాడ తదితర గ్రామాలకు వెళ్లి భూములపై ఆరాతీయగా రైతులు వ్యతిరేకించారని అధికారులు వెనుతిరిగారు. 16 ఎకరాలు మాన్సాస్ ట్రస్ట్ పరిధిలో అప్పుడు సారిపల్లి గ్రామం వద్ద 16 ఎకరాలకు 20 లక్షలు ఇస్తామన్నారు, సంవత్సరం అయిన ఇంతరవకు చెల్లించలేదని ఆలయ అధికారులు తెలియజేస్తున్నారు. పాలత బొబ్బిలిలో 10 ఎకరాలు, గొల్లపల్లి గ్రామంలో 9.30 ఎకరాలకు శిస్తు ప్రతియాట రైతులు శిస్తుచెల్లిస్తున్నారు.

**రీ సర్వేతో దేవునిభూములకు దారిదొరికేనా..!**

ప్రభుత్వం ఎంతో ప్రతిస్థాత్మకంగా చేపట్టిన జగన్న శాశ్వత భూక్కు, భూరక్ష పథకం ద్వారా ఆలయ భూములకు రక్షణ దొకుంతుందాని పలు ప్రశ్నలు ఉత్పన్నమౌతున్నాయిని గ్రామాలలో జరుగుతున్న డ్రోన్ సర్వేతో భూములకు హద్దులు నిర్ణయించి సాగుధారులకు హుక్కులు కల్పిస్తు పట్టాలు అందజేస్తున్నారు. గతంలో చేసిన సర్వేతో రైతులు మధ్య వివాదాలు ఏర్పాడుతున్నాయని ఆధికారులు చెబుతున్నారు. ఆ సమస్యలు అన్నీ ఓ కొలిక్కి తీసుకువచ్చి సమగ్రంగా సర్వే చేసి హక్కు పత్రాలు రూపొందించామని అంటున్నారు. ఈ సర్వే ద్వారా గ్రామ కంఠాలు, ప్రభుత్వ భూములు డీపట్టా భూములు గుర్తిస్తున్నామని చెబుతున్నారు. మరి దేవాలయ భూములు విషయంలో ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇప్పుడుచాలా ఏళ్ళుగా సాగుచేస్తున్న రైతులకు చెందుతాయా, లేదా అన్ని హక్కులు ఉన్న దేవాదాయశాఖకు చెందుతాయఅనేది ప్రశ్నార్థకంగా మారింది. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం.ప్రసాద్ మాట్లాడుతూ ఈ దేవాలయానికి వెయ్య ఎకరాలు ఇనామీభూములు ఉన్నా అతి కొద్దిమొత్తమే శిస్తురూపంలో వస్యూలవుతుంది. రీసర్వేతో దేవాలయ శాఖ భూములు తమశాఖ పరిదిలో కివస్తాయని ఆశిస్తున్నామని వెల్లడించారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక



**శృంగవరపుకోట, డిసెంబర్ 17 ప్రభాతవార్త :** రాష్ట్ర స్థాయి బాడ్మింటంన్ పోటీలకు ఎస్ కోట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ముగ్గురు విధ్యార్థినీలు ఎంపికైయ్యా రని ప్రిన్సిపాల్ పివి.కృష్ణమూర్తి తెలిపారు. పిడి పి.శ్రీరాములు ఆధ్వర్యంలో ఎంపికైన హరిక, మౌనిక, చాముండేశ్వరిలు శిక్షణ పొందారన్నారు.ఎంపికైన ముగ్గరు ఈనెల21తేది నుంచి 23వరకు కడప జిల్లా ప్రొద్దుటూరులో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటాటరని ఆయన తెలిపారు. ఎంపికైన ముగ్గరు విద్యా ర్థులను ప్రిన్సిపాల్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు ఈ సందర్భంగా అభినందించారు.

# విద్యార్థులకు గణిత ప్రతిభా పరీక్ష : రజనీకాంత్



**సాలూరు ప్రభాతవార్త :** సాలూరు పట్టణంలో ఉన్న 13 హైస్కూల్స్ విద్యార్థులకు అలాగే రూరల్ జోన్‌లో గల 11 హైస్కూల్స్‌లో చదువు తున్న విద్యార్థులకు గణిత ప్రతిభ పరీక్ష నిర్వహించామని రామానుజన్ గణిత క్లబ్ వ్యవస్థాపకులు ఆర్. రజినీకాంత్ స్థానిక విలేకరులకు తెలిపారు. శనివారం ఉదయం ముందుగా రామానుజన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం రజనీ కాంత్ చేతుల మీదుగా గణిత పరీక్ష ప్రశ్న పత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ప్రసాద్, సిహెచ్ సంతోష్, బి.రాజేష్ ,కె.ఉమ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మార్టులు ఏర్పాటుకు చొరవ చూపాలి

**- డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ అధికారి కిరణ్‌కుమార్**



**వీరఘట్టం, డిసెంబర్ 17 ప్రభాతవార్త :** మహిళా సమైక్య ఆధ్వర్యంలో మండ లంలో మహిళ మార్టులు ఏర్పాటుకు విఓఎలు చొరవ చూపాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పెద్దింటి కిరణ్‌కుమార్ ఆదేశించారు. శనివారం స్థానిక మండల మహిళా సమైక్య కార్యాల యంలో వోఎలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఒక్కొక్క సభ్యురాలు రూ.200లు వసూలు చేస్తే రూ.36 లక్షలు అవుతుందని వాటి ద్వారా నిత్యావసర వస్తువులు విక్రయాలు జరిపితే లక్షాధికారులు అవుతారని వీటిపై అవగాహన పెంపొందించుకుని మహిళా మార్టులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వీటిపై గ్రామాల్లో ఎస్‌హెచ్‌జి గ్రూపులతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. వీటి ద్వారాగ్రేడ్ వన్ నిత్యావసర వస్తువులు విక్రయాలు జరుపుతామని స్పష్టం చేశారు. బయట షాపులు కంటే ఈ మార్టలు ద్వారా నాణ్యమైన వస్తువులతో తక్కువ ధరకే విక్రయాలు జరుపనున్నట్లు తెలిపారు. అందరు సభ్యులు కూడా మీ ఆధీనంలో ఉన్నారు కనుక వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చునన్నారు. శ్రమకు తగ్గ ఫలితం కూడా ఉంటుందని ఆర్థికంగా మరింత బలోపేతం కావచ్చని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విఓఎలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం జి.శివునినాయుడు, మండల మహిళా సమైక్య అద్యక్షురాలు పి.సుజాత, పార్వతీపురం ఎపిఎం రాణి రత్నకుమారి, రైతు ఉత్పత్తిదారుల సంఘం సిసి ఆనందరావు, సీసీలు, విఓఎలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు జిల్లా క్రీడాకారులు



**విజయనగరం (ప్రభాత వార్త) :** ఈనెల 18వ తేదీన రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలు కృష్ణా జిల్లాలో జరుగనున్నాయి. ఈ పోటీలకు విజయనగరం జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో పాల్గొనడానికి ఎంపిక జరిగింది. ఎంపికైన క్రీడాకారులకు జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.ఎస్.ఎన్.రాజు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి వేణుగోపాలరావు క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ, విజయాలతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ జట్టుకు శిక్షకులుగా గణేష్ కుమార్ వ్యవహరిస్తున్నారు.

# బొత్స సందీప్‌కు శుభాకాంక్షలు తెలిపిన రేగాన



**నెల్లిమర్ల, డిసెంబర్ 17 ప్రభాతవార్త :** రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్య నారాయణ తనయుడు డాక్టర్ బొత్స సందీప్‌కు రాష్ట్ర టూరిజం కార్పొరేటర్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు శనివారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రేగాన నేరుగా మంత్రి ఇంటికి సందీప్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువతో సత్కరించారు. రాజకీయరంగంలో రాణించాలని రేగాన ఆకాంక్షించారు.

# జగన్‌కి ఇవే ఆఖరు ఎన్నికలు



**విజయనగరం (ప్రభాత వార్త) :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, సీఎం జగన్మోహన్ రెడ్డికి ఇవే ఆఖరు ఎన్నికలని టీడీపీ సీనియర్ నేత కిమిడి కళా వెంకటరావు అన్నారు. మాచర్ల ఘటనపై స్పందించిన ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ జగన్ ప్రభు త్వంపై జనం విసిగెత్తిపోయారని.. నిన్నటి మంత్రులు, ఎమ్మెల్యేల భేటీతో సీఎం సౌండ్ తగ్గిందన్నారు. రానున్న ఎన్నికల తర్వాత జగన్‌రెడ్డి ప్యాలెస్‌కే పరిమితమవుతారన్నారు. అరాచకం, కిరాతకంతో వైసీపీ ప్రభుత్వం కూడినదని.. పుంగనూరు, మాచర్ల వంటి పలు ఘటనలు అందుకు సాక్ష్యాలని కిమిడి కళా వెంకటరావు అన్నారు. టీడీపీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఓటమి భయంతోనే ప్రతిపక్షాలపై దౌర్జన్యాలు, దాడులు చేస్తున్నారని ఆరోపించారు. బీహార్‌ను బీట్ చేసేలా మొన్న పుంగనూరు.. నేడు మాచర్ల ఘటనలు ఉన్నాయన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం దారుణమన్నారు. మాచర్ల అల్లరి మూకలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. విజయనగరం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిడిపి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. కోర్టులు, చట్టాలపై వైసిపికి గౌరవం లేదని విమర్శించారు.

# ప్రతి ఒక్కరూ ప్రజాసేవలో భాగస్వామ్యం కావాలి

**- మాజీ సీఎస్, ముఖ్యమంత్రి చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి సమీర్ శర్మ**
**- పూసపాటి రేగ, భోగాపురం సచివాలయాల సందర్శన, సేవలపై సంతృప్తి**



**పూసపాటిరేగ/భోగాపురం (ప్రభాత వార్త) :** క్షేత్ర స్థాయిలో ఉండే సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు మన స్ఫూర్తిగా ప్రజాసేవలో భాగస్వామ్యం కావాలని మాజీ సీఎస్, ముఖ్యమంత్రి చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి సమీర్ శర్మ పేర్కొన్నారు. శనివారం జిల్లాకు వచ్చిన ఆయన పూసపాటిరేగ, భోగాపురం సచివాలయాలను సందర్శించారు. అక్కడ అందుతున్న సేవలపై ఆరా తీశారు. వాలంటీర్ స్థాయి నుంచి మండల స్థాయి వరకు అందుతున్న సేవలపై ఈ సందర్భంగా ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పర్యటనలో భాగంగా పాఠశాల విద్యార్థులు, గర్భిణులతో ప్రత్యేకంగా మాట్లాడారు. స్థానికంగా ఉన్న పరిస్థితులపై, ప్రబుత్వం నుంచి అందుతున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. గర్భిణులు, 10 నుంచి 19 ఏళ్ల లోపు బాలికల ఆరోగ్య పరిస్థితి గురించి, బరువు తక్కువగా గల చిన్నారుల గురించి సంబంధిత విభాగాల అధికారులను, సిబ్బందిని ప్రశ్నించారు. ఆరోగ్యపరమైన చర్యల గురించి, అనుసరిస్తున్న విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. రక్తహీనత తక్కువగా ఉండే మహిళలను, చిన్నారులను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. నాడు-నేడు పనులకు సంబంధించి తరచూ కన్వర్జెన్స్ సమావేశాలను నిర్వహించుకోవాలని అన్ని విభాగాల అధికారులకు సూచించారు. అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలను తీర్చాలని, వారికేమైనా సమస్యలుంటే నిర్ణీత కాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. వ్యవసాయ రంగానికి సంబంధించి భూసార పరీక్షలు, ఈ క్రాపింగ్ ఎప్పటికప్పుడు చేయాలని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు, గర్భిణులకు పౌష్టికాహారం అందేయాలని సూచించారు. సఖి గ్రూపులను బలోపేతం చేసి సేవలను మరింత విస్తృతం చేయాలని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనం పథకం ద్వారా బలవర్థకమైన ఆహారాన్ని అందించాలని చెప్పారు. పథకాల అమల్లో, సేవల అందుబాటులో సమాచార లోపం తలెత్తకుండా ప్రత్యేక వాట్సాప్ గ్రూపులను రూపొందించుకోవాలని సూచించారు. ఆయన వెంట సీపీవో, జడ్పీ సీఈవో, డీపీఎం, డీఎం అండ్ హెచ్‌వో, ఐసీడీఎస్ పీడీ, డీఆర్డీఏ పీడీ, మెప్మా పీడీ, డీఈవో, సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్, ఇతర జిల్లా స్థాయి అధికారుల, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా పింఛన్‌దార్ల దినోత్సవ వేడుకలు



**విజయనగరం (ప్రభాత వార్త) :** ప్రభుత్వ పింఛన్‌దారులకు వ్యక్తిగతంగా ఏ సమస్య వచ్చినా తాము అండగా ఉంటామని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. శనివారం నగరంలోని ప్రభుత్వ పింఛనన్‌దారుల సామాజిక భవనం ఆవరణలో అఖిలభారత పింఛన్ దారుల దినోత్సవ వేడుకలు సభలో వారు మాట్లాడారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి డిఎస్ నకర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేడుకలలో తాను పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. పింఛన్‌దారులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఏళ్ల తరబడి జీవితాన్ని వృత్తికి అంకితం చేసిన అనంతరం శేష జీవితాన్ని ఆనందంగా గడిపేందుకు సామాజిక భద్రతగా పెన్షన్ పొందడం మీ యొక్క సామాజిక హక్కు అని అన్నారు. సమాజానికి సేవలందించిన విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులను మరువకూడదన్నారు. సుదీర్ఘ సేవలకు ప్రతిఫలం వృద్ధాప్యంలో అందించి ఒక సదుపాయం, సంక్షేమం పింఛను అని అన్నారు. వ్యక్తిగా చేయలేని పని సంఘటితంగా పని చేస్తే తప్పక ఏ కార్యక్రమమైనా విజయవంతం అవుతుందన్నారు. సమాజంలో గౌరవ భావం కలవారు పింఛనుదారులని కొనియాడారు. పెన్షన్ అనేది వ్యక్తిగతంగా మీ హక్కు అని, ప్రతి పింఛన్‌దారులు ఇది నా హక్కు అని తలెత్తుకునే చెప్పుకునే రోజు అని అన్నారు. డైరెక్టర్ ట్రెజరీస్ రాష్ట్ర సంచాలకులు డాక్టర్ ఎన్.మోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వపరంగా పింఛన్‌దారులకు వచ్చే రాయతీలతో పాటు, హామీలకు సంబంధించి పెండింగ్ సమస్యలను నెరవేర్చే దిశగా తాను బాధ్యత తీసుకుంటానన్నారు. సీనియర్ సిటిజన్స్ సీతారామ రాజు, డాక్టర్ బి.ఎస్.సుబ్రహ్మణ్యంలను వీరి చేతుల మీదుగా ఉచిత రీతిన సత్కరించారు. నిర్వాహ కులు ముఖ్య అతిథులుగా విచ్చేసిన నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, రాష్ట్ర ట్రెజరీ సంచా లకులు డాక్టర్ ఎన్.మోహనరావులకు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేశారు. పింఛన్‌దారుల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దింటి అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు జె.మురళి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వి.రమణ, రాష్ట్ర పింఛన్‌దారుల సంఘం ఉపా ధ్యక్షులు జి.ఆర్.రాఘవ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.నారాయణ, పట్టణ శాఖ అధ్యక్షులు వడ్డాది సూర్యనారాయణ, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి సి.హెచ్.త్రినాథ్ ప్రసాద్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పింఛన్‌దారులు పాల్గొన్నారు.

# అయోధ్య మైదానంలో క్రికెట్ కోలాహలం

**మూడో రౌండ్ విజేతలు పూల్ బాగ్ పైరేట్, డెవిల్ హంటర్స్, దత్తి అజయ్ లెవెన్స్**



**విజయనగరం (ప్రభాత వార్త) :** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవనాపు విక్రమ్, డిసిఎంఎస్ చైర్మన్ డాక్టర్ భావన దంపతుల ఆధ్వర్యంలో అయోధ్య మైదానంలో జరుగుతున్న క్రికెట్ పోటీల్లో కోలాహలం నెలకొంది. బ్యాట్స్‌మెన్లు ఫోర్లు, సిక్సర్లతో అలరిస్తుంటే బౌలర్లు వికెట్లు తీస్తూ అలరిస్తున్నారు. ఫీల్డర్లు విన్యాసాలతో రన్నట్లు చూడముచ్చట గొలిపే క్రికెట్ అభిమానులు సొంతమైయాయి. గత వారం రోజుల నుంచి జరుగుతున్న జగనన్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు మూడో రౌండ్‌కు చేరుకున్నాయి. మూడో రౌండ్‌లో పూల్ బాగ్ పైరేట్స్ డెవిల్ హంటర్స్, దత్తి అజయ్ లెవెన్స్ విజయం సాధించి నాలుగో రౌండుకు చేరుకున్నాయి.

# శాఖాగ్రంధాయంలో చిల్డ్రన్స్ క్లబ్



**పాలకొండ, డిసెంబర్ 17 ప్రభాతవార్త :** పాలకొండ నగరపంచాయతీ శాఖా గ్రంధాలయంలో శనివారం చిల్డ్రన్స్ క్లబ్ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంధాలయాధికారి బబ్బూరు గణేష్‌బాబు పాల్గొని చిన్నారులకు నీతి కథలు చెప్పడం, చదవడం నేర్పించారు. కార్యక్రమంలో చిన్నారులు పాల్గొని నీతకథల వల్ల ఎంతో విలువైన విషయాలు తెలిపేందుకు దోహదపడతాయని, చిన్నారులు ప్రతి రోజు గ్రంధాలయానికి వచ్చి తమకు నచ్చిన నీతికథల పుస్తకం పఠనం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సుమారు 10 మంది చిన్నారులతో పాటు సహాయకులు ఈశ్వరరావు పాల్గొన్నారు.

# కుమ్మరిశాల దగ్ధం.. మట్టికుండలు ధ్వంసం

**సంతబొమ్మాళి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



మండలం పరిధిలోని దండుగోపాలపురం గ్రామంలో గల రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో మలగం లచ్చయ్యకు చెందిన కుమ్మరిశాల పూర్తి దగ్ధమైంది. టెక్కలి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పినప్పటికి దాదాపు 50వేల రూపాయల విలువైన మట్టికుండలు కాలి ధ్వంసమయ్యాయి. సంక్రాంతి పండుగకు ముందు అమ్మడం కోసం తయారు చేసిన కుండలు అన్ని కళ్ల ముందే కాలిపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు లబోదిబోమన్నారు. కాగా ఈ విషయం తెలుసుకున్న మరువా సర్పంచ్, సామాజికవేత్త సూరాడ ధనలక్ష్మి దాసురాజు శనివారం ఆ కుటుంబాన్ని పరామర్శించి బాధితులకు వివరాలు అడిగారు. తన పెద్ద కుమార్తె సంధ్య పుట్టినరోజు సందర్భంగా బాధితకుటుంబానికి బస్తా బియ్యం, నిత్యావసర సరుకులు అందించి దాతృత్వం చాటుకున్నారు. మండలంలో ఎక్కడ ఏ అవసరం ఉన్నా నేనున్నానంటూ ముందుండే దాసురాజు బాధిత కుటుంబానికి ఆదుకోవడానికి ముందుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కోటపాడు మాజీ సర్పంచ్ చాట్ల అప్పలస్వామి, బెండి సూర్యనారాయణ, డొంకి వెంకటరమణ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# కరకట్టలు నిర్మించాలి

**గార, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

మండలంలో వంశధార నదీ పరివాహక ప్రాంతాలైన బురవల్లి, సాలిహుండం, గార, కళింగపట్నం, వమరవల్లి పంచాయతీకి సంబంధించి వంశధార వరదలు వచ్చినప్పుడు పంటపొలాలు ముంపునకు గురవుతున్నాయి. అంతే కాకుండా రైతుల పంటలు మునిగి పాడైపోతున్నందున తీవ్ర నష్టానికి గురవుతున్నారు. దీనిపై అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి కరకట్టలకు ప్రతిపాదించారు. సుమారు పది సంవత్సరాలైనా ఆ పనులు జరగలేదు. ఇప్పటికైనా కరకట్టల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# మాజీ ఉపసర్పంచ్ శ్రీధర్ మృతి



**సంతబొమ్మాళి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ అంట్లవరం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ముద్దాడ శ్రీధర్ (40) శనివారం ఉదయం మృతి చెందారు. గత వారం రోజుల క్రిందట అనారోగ్యం బారిన పడిన శ్రీధర్‌ను కుటుంబ సభ్యులు శ్రీకాకుళం గొలివి ఆసుపత్రిలో చేర్పించారు. శుక్రవారం నాటికి పరిస్థితి విషమించడంతో శనివారం తెల్లవారి జామున ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. అందరితో కలివిడిగా తిరిగే శ్రీధర్ మరణించడంతో అంట్లవరం గ్రామంతో పాటు పంచాయతీ ప్రజలు, యువత శోకసముద్రంలో మునిగిపోయారు. వేలాది మంది అశృనయనాలతో శ్రీదర్ అంతిమ సంస్కరం జరిగింది. మృతునికి భార్య నందిని, చిన్నారులు పాప బాబు ఉన్నారు.

# రాజేశ్వరి కాఫీ క్లబ్ కార్యక్రమం ప్రారంభం

**అరసవిల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

ఈ నెల 19వ తేదీ నుంచి జీ తెలుగు నందు రాజేశ్వరి విలాస్ కాఫీ క్లబ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు సంస్థ రీజనల్ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. వినోదంతో పాటు కుటుంబ సవేతంగా ఆనందించే విధంగా కార్యక్రమాలను అందించడంలో జీ తెలుగు ముందుంటుందని తెలి పారు. ఇందులో భాగంగానే ఈ నెల 19వ తేదీ నుంచి సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు

# పిల్లలకు బండి ఇస్తే మీరే జైలుకెళ్తారు

**పాతపట్నం, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



దేశంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త రూల్స్‌ను అమలు చేయడంలో ట్రాఫిక్ పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. అతివేగం, హెల్మెట్, లైసెన్స్ లేకుండా వాహనం నడపడం చేస్తే భారీ మొత్తంలో జరిమానా విధిస్తున్నారు. ఇక పిల్లలకు వాహణం ఇచ్చి ముచ్చటపడుతున్నారంటే జైలుకు వెళ్లే ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నట్లేనని హెచ్చరిస్తున్నారు. మైనర్లు వాహనం నడపడం ప్రమాదాలకు దారి తీస్తుందనే ఉద్దేశంతో దీనిపై ప్రభుత్వం కఠిన నిబంధనలను తీసుకొచ్చింది. వాహనం నడుపుతూ మైనర్లు పట్టుబడితే సదరు వాహనదారుడికి 25వేల రూపాయల వరకు జరిమానా విధిస్తారు. మైనర్ వాహనం నడుపుతూ యాక్సిడెంట్ చేస్తే మూడేళ్ల జైలుశిక్ష విధించే అవకాశం ఉంది. వాహన యజమానికి జరిమానా, మూడేళ్ల జైలు విధించే అవకాశం కూడా ఉంది. అందుకే పిల్లలు పెరిగి డ్రైవింగ్ లైసెన్స్ తెచ్చుకునే దాకా బండి, కారు ఇచ్చి బయటకు పంపొద్దని ట్రాఫిక్ పోలీసులు సూచిస్తున్నారు.

# రైతులు చిరుధాన్యాల సాగుపై ఆసక్తి చూపాలి

**మెళియాపుట్టి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



రబీ కాలంలో రైతులు రాగి పంట సాగుపై ఆసక్తి చూపాలని రాష్ట్ర రిసోర్స్‌పర్సన్ దేవుళ్లు, పలాస సంచాలకులు వెంకట మధుబాబు కోరారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎపిసిఎన్ఎఫ్ యూనిట్ ఇన్‌చార్జ్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా రైతులు రాగి పంటను పండించే విధానం అవగాహన కల్పించాలని ఎపిసిఎన్ఎఫ్ యూనిట్ ఇన్‌ఛార్జ్ ఇన్‌ఛార్జ్‌లకు సూచించారు. పలాస వ్యవసాయ సంచాలకులు వెంకట మధుబాబు మాట్లాడుతూ రబీ 2022 సంవత్సరంలో మూడు రాగి క్లస్టర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాగి పంటను గుళి రాగి పద్ధతిలో సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో అధిక సంఖ్యలో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. పంట మార్పిడి విధానంపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిపి ప్రతినిధి ఉదయ్‌కుమార్, జెడ్పీటిసి గూడ ఎండయ్య మాట్లాడుతూ రైతులకు మరింత చేరువై మేలైన పంట యాజమాన్య పద్ధతులు పాటించే విధంగా చూడాలని సూచించారు. రైతులు ఆర్థికంగా ఎదిగే విధంగా తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రేవతి, ఎంపిపి ప్రతినిధి ఉదయ్‌కుమార్, జెడ్పీటిసి ఎండయ్య, మండల వ్యవసాయాధికారి దానకర్షడు, ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కె.కె.రాజపురం హైస్కూల్‌కు పతకాల పంట

**బూర్జ, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



ఆమదాలవలస మండలం తోగరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఆమదాలవలస నియోజకవర్గ ఫోర్త్‌జోన్ స్థాయి బాలబాలికల (గ్రిగ్స్) క్రీడాపోటీల్లో (అథ్లెటిక్) కె.కె.రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ప్రథమస్థానంలో 15 మంది, ద్వితీయస్థానంలో 12 మంది, తృతీయ స్థానంలో 8 మంది విద్యార్థులు లాంగ్ జంప్, హైజంప్ వంటి అథ్లెటిక్‌లో ఎంపికై పతకాలను, సర్టిఫికేట్లను పొందారు. విజేతలను హెచ్ఎం పద్మావతి, పిఈటి ఈది అప్పన్న, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు అభినందించారు.

# ఐదు లక్షల నుంచి ఐదు కోట్ల వరకు ప్రయోజనాలు

**బలగ, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

ఐదు లక్షల నుంచి ఐదు కోట్ల వరకు ప్రయోజనాలు గల జీవితబీమాతో మీ కుటుంబానికి రక్షణగా ఉంటుందని రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాకేష్ జైన్ తెలిపారు. ఈ రోజు మన ఆసరాలు రక్షణను నిర్ధారించుటకు ప్రాథమిక ఆరోగ్య ప్లాన్ సరిపోవడం లేదన్నారు. ప్రమాద విముఖత కలిగిన వారు పెరుగుతున్న వైద్య ద్రవ్యోల్బణం, ఆధునిక చికిత్స అందుబాటుపై అవగాహన ఉన్నవారు అపరిమిత ప్రయోజనాలు గల రిలయన్స్ హెల్త్ ఇన్ఫినిటి పాలసీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. వినియోగదారులకు ఉత్తమ స్థాయి విశ్వసను, తమ రక్షణను గరిష్టం చేయడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అర్హులైన వారికి మనశ్శాంతిని అందించాలని కోరుకుంటున్నామన్నారు.

# బ్యాంక్ వద్ద గస్తీ అవసరం

**బూర్జ, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

మండలంలోని గుత్తావల్లి ఎపి గ్రామీణ వికాస్ బ్యాంక్‌కు రక్షణ కల్పించాలని మేనేజర్ డి.వీరబాబు శనివారం పోలీసులను ఆశ్రయించారు. ఈ బ్యాంకులో ఖాతాదారులకు సంబంధించిన విలువైన డాక్యుమెంట్లు, బంగారు ఆభరణాలు ఉన్నాయని వీటికి రక్షణ కల్పించేందుకు రాత్రివేళ గస్తీ ఏర్పాటు చేయాలని ఎస్సై ఆశోక్‌బాబుకు రాతపూర్వకంగా విన్నవించినట్లు మేనేజర్ తెలిపారు. బ్యాంక్ విధులు నిర్వహించే భవనంకు రక్షణ కరువైందని వినతిలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

# 53 మందికి వైద్య సేవలు

**బూర్జ, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

మండలంలోని బూర్జ ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఎపిసెంట్ పంచాయతీ కెకిరాపురం గ్రామంలో శనివారం బూర్జ పిహెచ్‌సి డాక్టర్ జి.రాజశేఖర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ రాజశేఖర్, 104 డాక్టర్ పి.సుధీర్‌కుమార్, 53 మందికి వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. షుగర్, బిపి, ఈసిజీ వంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి సహాయం అందించిన వారిలో హెచ్ఎస్ లక్ష్మిభాయి, ఎఎన్ఎం ఆమని, ఎంఎల్‌హెచ్‌పి జి.లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ కె.జగదీష్, కె.వెంకటరమణ, ఆశిరి నాయుడు, కంట అచ్చయ్యమ్మ ఉన్నారు.

# మహిళా రైతులకు ఘనజీవామృతం తయారీ విధానంపై అవగాహన

**కొత్తూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



మండలంలోని పారాపురం గ్రామంలో స్థానిక సర్పంచ్ కుంచాల రత్నాలు సమక్షంలో కొత్తూరు డివిజనల్ యాంకర్ బాబాజీ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయం చేస్తున్న పలువురు మహిళా రైతులకు శనివారం సామూహిక ఘనజీవామృతం తయారీ విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాబాజీ మాట్లాడుతూ ఘనజీవామృతం భూమిలో వేయడం వలన భూముల్లో సూక్ష్మజీవులు, బ్యాక్టీరియా వృద్ధి చెంది మట్టి సారవంతంగా తయారై తద్వారా మొక్కకు కావల్సిన పోషకాలను భూమి అందిస్తుందని బాబాజీ తెలియజేశారు. అలాగే రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకం వలన కలిగే అనర్ధాలను తెలియజేశారు. ఈ మేరకు ప్రతి రైతు రసాయన ఎరువులు తగ్గించి ఘన ద్రవ జీవామృతాలను వాడి భూమి ఆరోగ్యాన్ని, మనిషి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అందుకు ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.రత్నాలు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ పూర్ణిమ, ఐసిఆర్‌పి భూదేవిలతో పాటు మహిళా రైతులు పాల్గొన్నారు.

# సర్పంచ్ సాధుబాబు ఆధ్వర్యంలో కొత్త పనులకు పంచాయతీ తీర్మానం

**కొత్తూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



కొత్తూరు మండలం గూనభద్ర ఆర్అండ్ఆర్ అపోజిట్ కాలనీ సర్పంచ్ పెదకోట సాధుబాబు ఆధ్వర్యంలో ఆయన అధ్యక్షతన శనివారం పంచాయతీస్థాయిలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సాధుబాబు మాట్లాడుతూ గూనభద్ర ఆర్అండ్ఆర్ పంచాయతీ ఏర్పాటయ్యాక జాతీయ ఉపాధిహామీపథకం ద్వారా మొదటి సమావేశం జరిగిందన్నారు. అనంతరం సమావేశం ముఖ్య ఉద్దేశ్యాన్ని ఆయన వివరించారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి కొత్త పనులను ఇదివరకే గ్రామసభల్లో గురి ఒచినట్లు గ్రామస్తులకు తెలిపారు. గుర్తించిన పనులు కోసమై ఈ సమావేశంలో పంచాయతీ తీర్మానం జరిగినట్లు ఆయన స్థానిక విలేకర్లకు వెల్లడించారు. సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఎంపిపి ఎస్‌సావిత్రి, మండల ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్‌కుమార్, ఎస్.రమేష్ పంచాయతీ సెక్రటరీ, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో పాటు యర్లంకి వెంకటరావు, బర్రి ఆనందరావు, పెదకోట ప్రసాదరావు, బర్రి ధనుంజయ తదితరులు హాజరైనట్లు సర్పంచ్ సాధుబాబు తెలిపారు.

# పండగ వాతావరణం తలపించిన ముగ్గుల పోటీలు



**ఆమదాలవలస, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

ఆమదాలవలస మండల పరిధిలో గల అన్ని గ్రామసంఘాల్లో మహిళలు ముమ్మరంగా ముగ్గుల పోటీల్లో పాల్గొని ప్రతి గ్రామంలో పండగ వాతావరణం తలపించేటట్లు సందడి చేశారు. మండల మహిళా సమాఖ్య పిలుపు మేరకు అన్ని గ్రామ సంఘాల్లో మహిళలు భారీగా పాల్గొన్నట్లు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ధనలక్ష్మి తెలిపారు. ఆక్టివరం పంచాయతీ గోపినగర్, వంజంగి సచివాలయ పరిధిలో వైఎస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు పాల్గొన్నారు. గ్రామస్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన వారంతా మండల స్థాయి పోటీలకు అర్హులని తెలిపారు. మండలస్థాయి విజేతలంతా నియోజకవర్గస్థాయిలో డిసెంబర్ 21న ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల సందర్భంగా పాల్గొంటున్నట్లు వివరించారు.

# జలంత్రకోట కొండలో అక్రమ తవ్వకాలు

**కంచిలి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



కంచిలి మండలం జలంత్రకోట కొండలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తవ్వకాలు జరుపుతున్నారని సర్పంచ్ డొక్కరి బ్రహ్మానందం ఆరోపించారు. శనివారం ఆయన జలంత్రకోట కొండను పరిశీలించి అనంతరం విలేకర్లతో మాట్లాడారు. కొండలో తవ్వకాలను కొంత మంది ఎటువంటి అనుమతి లేకుండా జరుపుతున్నారని అన్నారు. ఈ అక్రమ తవ్వకాలపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికి పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ తవ్వకాలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని విలేకర్లతో పేర్కొన్నారు.

# ప్రతి పేదవానికి సొంతింటి కల



**కంచిలి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

నెరవేరుతుందని ఎంపిపి పైల దేవదాసురెడ్డి పేర్కొన్నారు. శనివారం కంచిలి మండలంలో మకరాంపురం గ్రామం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నవరత్నాల్లో భాగమైన పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా జగనన్న కాలనీ నిర్మాణంను రాష్ట్రం మొత్తం మీద డిసెంబర్ నెలలో భారీస్థాయిలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభం కార్యక్రమం ఉన్నందున ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అధికారులతో చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, తహశీల్దార్ హైమావతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఇళ్లు నిర్మాణాల పురోగతిపై సమీక్ష

**కోటబొమ్మాళి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

మండలంలోని నారాయణవలస, తిలారు గ్రామాల్లోని జగనన్న కాలనీల లబ్ధిదారులతో ఎంపిడిఓ కె.ఫణేంద్రకుమార్ ఆధ్వర్యంలో ఇళ్లు నిర్మాణాల పురోగతిపై సంబంధిత అధికారులు సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి శనివారం హౌసింగ్ డే నిర్వహణలో భాగంగా లబ్ధిదారుల యొక్క సమస్యలు తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరిం చేందుకు కావల్సిన సూచనలు అధికారులు చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ సీతారామయ్య, ఎలక్ట్రికల్ ఎఇ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ, సర్పంచ్ ప్రతినిధి చిరంజీవి, అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# ఘనంగా సత్యరాజ్ పుట్టినరోజు వేడుకలు



**కోటబొమ్మాళి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

మండలం శ్రీజగన్నాధపురం సర్పంచ్ ప్రతినిధి వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు పుట్టినరోజు వేడుకలు తన స్వగ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్, ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, పిఎసిఎస్ అధ్య క్షుడు బాడాన మురళి, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, సీనియర్ వైసిపి నాయకులు అన్నెపు రామారావు, గెడ్డవలస నాగుతో పాటు అక్రోడ సురేష్, దండాసి సింహాచలం, తదితరులు ఫోన్‌లో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వీరందరికీ సత్యరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.




# అనుచిత ప్రసంగం సరికాదు

**కోటబొమ్మాళి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

న్యూయార్క్ వేదికగా పాకిస్థాన్ విదేశాంగ శాఖామంత్రి బిలావల్ బుట్టో జర్దారి భారత ప్రధాని నరేంద్రమోడీపై వ్యక్తిగత విషయాలను ఉద్దేశించి అనాగరికమైన అనుచిత ప్రసంగం చేయడం సరికాదని బిజెపి టెక్కలి నియోజకవర్గం కన్వీనర్ మరియు ఆంధ్రప్రదేశ్ బిజెపి పొలిటికల్ ఫీడ్‌బ్యాక్ డిపార్ట్‌మెంట్ మెంబర్ డాక్టర్ హనుమంతు ఉదయ భాస్కర్ అన్నారు. ఈ మేరకు శనివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు పిలుపు మేరకు మండలం కిష్టుపురం కూడలిలో నిరసన జరుపుతూ బలవన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నరేంద్రమోడీ బాటలో యావత్ ప్రపంచం అడుగులు వేస్తూ విశ్వ గురువుగా కొనియాడుతుంటే పాకిస్థాన్, చైనా దేశాలు మాత్రం పెద్ద అడ్డంకిగా కనిపిస్తున్నాయన్నారు. ఐక్యరాజ్యసమితి పాకిస్థాన్ ఉగ్రవాద దేశంగా గుర్తించినప్పటికి ఆ దేశం వైఖరిలో మార్పు లేదు సరికదా ప్రధానిపై వ్యక్తిగత దూషణలకు దిగడం యావత్ భారతీయులే కాకుండా ప్రపంచ మానవాళికి అవమానించారని ఇందుకు తగిన మూల్యం త్వరలో అంతర్జాతీయస్థాయిలో పాకిస్థాన్ చెల్లిస్తుందని ఉదయ్‌భాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిగిరపల్లి సాయిబాబు, నేతింటి రాజారావు, నడుపూరి అడవిరాజు, జగన్నాధం, పిలక రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ బిక్ష కాదు...ఉద్యోగుల హక్కు

**జలుమూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



మండలంలోని శ్రీముఖలింగంలో ఘనంగా పెన్షనర్స్ దినోత్సవంను శనివారం జరుపుకున్నారు. విశ్రాంతి ఉద్యోగుల బుడితిశాఖ అధ్యక్షులు హరిసత్యన్నారాయణ మాట్లాడుతూ పెన్షన్ బిక్ష కాదు ఉద్యోగుల హక్కు పెన్షన్ అనేది వాయిదా వేయబడిన వేతనం అని చారిత్రాత్మక తీర్పును ఇచ్చింది నాటి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ వై.వి.చంద్రచూడ్‌తో కూడిన ఐదుగురి దర్మాసనం. డిఎస్‌నకారా కేసును విచారించి చారిత్రాత్మకమైన తీర్పును పెన్షనర్స్‌కు ఇచ్చారని తెలిపారు. జనరల్ సెక్రటరీ చంద్రశేఖరరావు మాట్లాడుతూ ఈ రోజున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు సకాలంలో పెన్షన్ పొందుతూ వారి సామాజిక ఆర్థిక భద్రతతో గౌరవంగా జీవిస్తున్నారంటే దాని వెనుక ఒక గొప్ప వ్యక్తి ఆయనే డిఎస్ నకారా అని కొనియాడారు. ఉపాధ్యక్షులు వాన కన్నయ్య పెన్షన్ ప్రభుత్వ విచక్షణపై ఆధారపడలేదు. పెన్షన్ గత సేవలకు ప్రతిఫలం మాత్రమే. పెన్షన్ సుదీర్ఘ కాలం పని చేసినందుకు వృద్ధాప్యంలో లేమిని నివారించుటకు ఇచ్చే ఆర్థిక సహాయం అని తీర్పులో పేర్కొన్నారని తెలిపారు. పెన్షనర్స్ దినోత్సవంగా ఒక పండగలా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కోటబొమ్మాళి, నరసన్నపేట, పాతపట్నం ట్రెజరీ అధికారులను సీనియారిటీ ప్రాతిపదికపై విశ్రాంతి ఉద్యోగులు 12 మందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కాంతారావు, కోశాధికారి శివాజీ, చల్లపల్లి సింహాచలం, డాక్టర్ వై.నాగరాజు, మిగతా కార్యవర్గ సభ్యులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# శ్రీముఖలింగేశ్వరస్వామిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి

**జలుమూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



మండలంలోని శ్రీముఖలింగేశ్వరస్వామిని దర్శించుటకు శనివారం హైకోర్టు జడ్జి వి.సుజాతను ఆలయ ఇఓ ప్రభాకరరావు, పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వారి గోత్రనామాలను చదివి పసుపు కుంకుమలతో పూజలు చేసి తీర్థప్రసాదాలను ఆమెకు అందజేశారు. ఆలయ విశిష్టతను పురోహితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ శ్రీనివాసరావు, నరసన్నపేట సిఐ డి.రాము, స్థానిక ఎస్సై పారినాయుడు, సిబ్బంది, విఆర్వో, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాన్ని సందర్శించిన ఎంపిడిఓ

**సోంపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



సోంపేట మండలం ఉప్పలాం పంచాయతీ నడుమూరు సచివాలయాన్ని ఎంపిడిఓ సందర్శించి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. గ్రామ సచివాలయంలో సిబ్బందితో సమావేశమై స్థానికులకు అందుతున్న సేవలు, చలనాలు, ధాన్యం సేకరణ, జెఎస్ఎస్ పిఎంజెవై, విద్యార్థుల కుల, ఆదాయ ధృవపత్రాలు మొదలైన వాటి గూర్చి సమీక్షించారు. ప్రజల నుంచి వచ్చే ధరఖాస్తులను పరిశీలించి వెంటనే తగు సేవలు అందించాలని సూచించారు. అనంతరం నడుమూరు ఉన్నత పాఠశాలను సందర్శించి నాడు నేడు పనులను మరియు మధ్యాహ్న భోజనాల గూర్చి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.కామరాజు మాస్టారుని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓతో పాటు ఎఓ నర్సింహమూర్తి పాల్గొన్నారు.

# పెరిగిన ధరలతో ప్రజలకు ఇక్కట్లు

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



పెరిగిన ధరలతో ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదని పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు కాళ్ల ధర్మారావు అన్నారు. 17 మరియు 23 వార్డుల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మూడున్నరేళ్ల వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆశి లీలారాణి, జన్నెల సంతోష్‌యాదవ్, కొండ శంకర్‌రెడ్డి, నందిగాం కోటి, సంతోష్ రథో, లోపింటి తారకేష్, కాళ్ల జయదేవ్‌యాదవ్, సాలిన జగదీష్, కర్రి నాగరాజు, గేదెల శేఖర్, రెయ్యి జానకిరావు, నారాయణ బెహరా, నందికి జాని, సదానంద పండా, బచ్చు శంకర్, బత్తిన కృష్ణయ్య, వూనా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# క్షతగాత్రునికి నర్తు పరామర్శ

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



కవిటి మండలం గొర్లెపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కర్రి హరిబంధుపై దాడి జరిగింది. క్షతగాత్రుడు ఇచ్ఛాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ నర్తు రామారావు పరామర్శించారు. ప్రభుత్వ భూమి ఆక్రమణను అడ్డుకున్నందుకు తెలుగుదేశం నాయకులు దాడి చేశారని నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని రామారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంచిలి వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు ఇప్పిలి కృష్ణారావు, కడియాల ప్రకాష్, వల్లభరావు, వైస్ ఎంపిపి దువ్వు వివేకానందరెడ్డి, యువజన నాయకులు నర్తు ప్రేమ్‌కుమార్, జోగల దిలీప్‌యాదవ్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సనపల అనూషతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అనంతరం నిందితులపై చర్యలు తీసుకోవాలని సిఐ డివివి సతీష్‌కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడారు.

# కొత్త మెనూపై విద్యార్థుల సంతృప్తి

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నూతన మెనూపై విద్యార్థులు సంతృప్తిగా ఉన్నారని ఎపిఎం ప్రసాదరావు చెప్పారు. హరిపురం పాఠశాలను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం పరిసరాల పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్లు వినియోగం, నాడునేడు పనులు, తల్లిదండ్రుల కమిటీ తదితర అంశాలతో పాటు ఈ నెల 21 నుంచి అందిస్తున్న నూతన మెనూపై పరిశీలించారు. అకడమిక్, నాన్ అకడమిక్ కార్యక్రమాలు, ఐరన్‌మాత్రలు, ఉపాధ్యాయుల హాజరు తదితర అంశాలపై చర్చించారు.

# కొత్తూరులో ఘనంగా విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం

**కొత్తూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన కొత్తూరులో స్థానిక భారతీయ స్టేట్‌బ్యాంక్ మేనేజర్ మురళి ఆధ్వర్యంలో శనివారం విశ్రాంత ఉద్యోగుల దినోత్సవాన్ని ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శెట్టి భానోజీరావు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల దినోత్సవ మూల కారకుడైన డిఎస్ నకరా సేవలను గుర్తు చేశారు. సదా స్మరణీయులని కొనియాడారు. 1977కు ముందు ఉద్యోగ విరమణ పొందిన వారంతా అతి తక్కువపెన్షన్‌తో జీవనం గడిపేవారని తెలిపారు. అలాగే 1979లో కేంద్ర ప్రభుత్వం సరళీకృత పింఛను పథకాన్ని ప్రవేశపెట్టిందని గుర్తు చేస్తూ ఈ పథకం 1979 నాటికి సర్వీసులో ఉన్న వారికి మాత్రమే వర్తిసుందన్న ఉత్తర్వులు జారీ అయినట్లు తెలిపారు. అయితే ఇది 1979 ముందు విరమణ పొందిన ఉద్యోగులకు శాపంగా మారిందన్నారు. ఇదిలా ఉండగా విశ్రాంత ఉద్యోగుల దయనీయ పరిస్థితిని గమనించిన మానవతామూర్తి డిఎస్ నకరా సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వాజ్యాన్ని దాఖలుచేయడంతో 1982 డిసెంబర్ 17న సుప్రీంకోర్టు చారిత్రాత్మక ప్రకటన చేసిందని గుర్తు చేశారు. ఈ మేరకు డిఎస్ నకరా జ్ఞాపకార్థం దేశంలోని అన్ని రాష్ట్రాల్లో డిసెంబర్ 17న విశ్రాంత ఉద్యోగుల దినాన్ని ఘనంగా జరుపుకుంటున్నారన్నారు. అనంతరం 13 మంది విశ్రాంత ఉద్యోగులకు దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించడం విశేషం. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షులు శెట్టి భానోజీరావు, ఎద్దు గోపాలదాసునాయుడు, దారపు కృష్ణారావు, ఎం.సీతారాంతో పాటు కొత్తూరు ఎస్‌బిఐ మేనేజర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నకిట్టాలపాడు హైస్కూల్ పరిశీలించిన సర్వశిక్ష ఎపిఓ

**సారవకోట, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



సారవకోట మండలం చిన్నకిట్టాలపాడు హైస్కూల్‌ను శ్రీకాకుళం సర్వశిక్ష ఎపిఓ నళిని కాంతారావు శనివారం పరిశీలించారు. మధ్యాహ్న భోజనం పాఠశాలలో పారిశుధ్యం, విద్యార్థుల విద్యా నైపుణ్యాలను ఆయన పరిశీలించారు. ఈయనతో పాటు ఎంఇఓ ఎం.వి.రమణ, ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అమ్మవారికి రెండు కేజీల వెండి కవచం అలంకరణ

**సారవకోట, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



చీడిపూడి గ్రామంలో వేంచేసియున్న కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి ప్రాంగణంలో ఉన్న గోదాదేవి అమ్మవారికి భక్తులు సహాయ సహకారాలు అందజేయగా ఈ సంవత్సరం రెండు కేజీలు వెండితో కవచం తయారు చేయించి అమ్మవారికి అలంకరించినట్లు ఆనువంసు ధర్మకర్తలు గేదెల వంశీయులు తెలియపరిచారు. నేటి నుంచి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అర్చకులు తెలిపారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**ఆమదాలవలస, డిసెంబర్ 17 ప్రభాతవార**

మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమంలో భాగంగా ఈ నెల 18 ఆదివారం ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు తొగరాం, జికె.వలస, నిమ్మతొర్లాడ, ఎంకె.వలస, చీమలవలస, కొర్లకోట, నెల్లిపత్రి, కట్టాచార్యులపేట, వెదుర్లవలస, హనుమంతుపురం తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని, ప్రజలు సహకరించాలని శ్రీకాకుళం విద్యుత్ శాఖ ఎఇ ఎస్.బయ్యనాయుడు కోరారు.



# అంధుల టి20 క్రికెట్ విజేత టీమిండియా!

**బెంగళూరు, డిసెంబరు 17:** అంధుల క్రికెట్‌లో భారత్ జట్టు హ్యాట్రిక్ కప్పు కొట్టేసింది. తొలి సారిగా 2012లో అంధుల టి20 ప్రపంచకప్ టోర్నీనిర్వహించారు. తర్వాత ఐదేళ్లకు 2017లో ఈ టోర్నీని నిర్వహించారు. తాజాగా ఈ ఏడాది నిర్వహించిన అంధుల టి20 ప్రపంచకప్ టోర్నీలో మూడోసారి కూడా టీమిండియా టైటిల్ గెలిచింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను భారత జట్టు 120 పరుగులతేడాతో ఓడించింది. టాస్ గెలిచిన భారత కెప్టెన్ అజయ్‌కుమార్‌రెడ్డి మరో ఆలోచనలేకుండా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. జట్టునిర్ణీత20 ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 277 పరుగులుచేసింది. అదిలోనే రెండు వికెట్లుకోల్పోయినా భారీ స్కోరు చేసింది. డి వెంకటేశ్వరరావు 10 పరుగులుచేసి వెనుదిరిగాడు. లలిత్‌మీరా డకౌట్ అయ్యాడు. 29 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన భారత జట్టునుసునీల్‌అమేష్, కెప్టెన్ అజయ్‌కుమార్‌రెడ్డిలు ఆదుకున్నారు. మూడో వికెట్‌కి రికార్డుస్థాయిలో 248 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. ఈ క్రమంలో ఇద్దరూ సెంచరీలుచేసి నాటౌట్‌గా నిలి చారు. సునీల్‌రమేష్ 63బంతుల్లో 136 పరుగులు చేయగా కెప్టెన్ అజయ్‌కుమార్‌రెడ్డి 50 బంతుల్లో 100 పరుగులుచేసాడు. ఎక్స్‌ట్రాలరూపంలో 31 పరుగులు అదనంగా లభించాయి. 278 పరుగుల టార్గెట్‌తో బరిలో దిగిన బంగ్లాదేశ్‌జట్టు నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లనష్టానికి 157 పరుగులే చేసింది. జట్టులో సల్మాన్ 66 బంతుల్లో 77 పరుగులుచేసాడు. సెమీఫైనల్‌లో దక్షిణాఫ్రికాను భారత్‌జట్టు 207 పరుగుల భారీతేడాతో ఓడిం చింది. ఫైనల్‌లో బంగ్లాను 120 పరుగులతేడాతో ఓడించింది.

# నాలుగు వికెట్లు తీస్తే భారత్‌దే విక్టరీ



**ఛతోగ్రామ్:** భారత్ బంగ్లాదేశ్‌లమధ్య జరుగుతున్న తొలిటెస్టు నాలుగోరోజు ఆటముగిసింది. టీమిండియా నిర్దేశించిన 513 పరుగుల లక్ష్యఛేదనలో బంగ్లా నాలుగో రోజు ఆట ముగిసేసరికి 102 ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 272 పరుగులుచేసింది. చివరిరోజు ఆదివారం బంగ్లా విజయానికి ఇంకా 241 పరుగుల

## తొలిటెస్టులో తడబడుతున్న బంగ్లా

అవసరం కాగా భారత్‌మరో నాలుగు వికెట్లు తీస్తే విజయం సాధిస్తుంది. ప్రస్తుతం క్రీజులో కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ 40 పరుగులు, మెహీదీ హసన్‌మిరాజ్ తొమ్మిదిపరుగులతో ఉన్నారు. తొలిటెస్టుమ్యాచ్ ఆడుతున్న బంగ్లా ఓపెనర్ జకీర్‌హసన్ 100 పరుగులుచేసి తొలిసెంచరీకొట్టాడు. మరో ఓపెనర్ నజ్ముల్ షాంటో 67తో కలిసి తొలివికెట్‌కు 124పరుగులు జోడించాడు. అయితే భారత బౌలర్లు స్వల్ప వ్యవధిలో నజ్ముల్‌తోపాటు యాసిర్ ఆలీ ఐదు వికెట్లను నష్టపోయాడు. కాసేపు లిటన్‌దాస్ 19, ముష్ఫికర్ 23 ఆదుకునే ప్రయత్నం చేసినా టీమిండియా బౌలర్లదెబ్బకు పెవిలియన్‌కు చేరారు. నరుల్‌హసన్‌మూడు పరుగులకే ఘోరంగా విఫలం అయ్యాడు. భారత బౌలర్లలో అక్షర్‌పటేల్ మూడు, ఉమేష్, కుల్దీప్, అశ్విన్‌లు తలోవికెట్‌తీసారు. తొలిటెస్టులో భారత్ విజయానికి చేరువయింది. నాలుగు వికెట్లు తీస్తే టీమిండియాదే గెలుపు. శనివారం 14 ఓవర్ల ఆట మిగిలి ఉంది. స్వల్పవ్యవధిలో ముష్ఫికర్ రహీమ్ 23తోపాటు నురుల్‌హసన్‌లు పెవిలియన్‌కు చేరడంతో బంగ్లాదేశ్ 88 ఓవర్లు ముగిసేసరికి ఆరువికెట్లనష్టానికి 238 పరుగులుచేసింది. ఇంకా 275 పరుగులు సాధించాల్సి ఉంది. అందుకే భారత్‌కు విజయావకాశాలుపెరిగాయి.

# ఐపిఎల్ అన్‌సోల్డ్ హీరోలకు పాక్‌లో డిమాండ్!




**న్యూఢిల్లీ:** ప్రపంచంలోనే అత్యంత క్యాష్‌రిచ్‌లీగ్ అయిన ఐపిఎల్‌లో ఎవరూ వద్దనుకున్న ఆటగాళ్లు పిఎస్‌ఎల్‌లో హాట్‌కేకుల్లా అమ్ముడుపోతున్నారు. గత ఏడాది ఐపిఎల్ వేలంలో అమ్ముడుపోని ఆటగాళ్లు పిఎస్‌ఎల్‌లో మాట్‌కేకుల్లా అమ్ముడుపోయారు. వయసు మీదపడుతున్నా తనలో పదును తగ్గలేదని నిరూపిస్తున్న స్పిన్నర్ ఇమ్రాన్ తాహిర్‌ప్రస్తుతం ఆతని వయసు 43 సంవత్సరాలు గత ఏడాది ఐపిఎల్‌వేలంలో తాహిర్‌ను ఎవరూ కొనుగోలు చేయలేదు. సాధారణంగా సీనియర్లను కొనుగోలుచేసే చెన్నై కూడా ఆసక్తి చూపించలేదు. అయితే పిఎస్‌ఎల్‌లోమాత్రం ఆతడిని కరాచీ కింగ్స్ ప్లాటినం కేటగిరీలో తీసుకుంది. ఈ జట్టులో షోయబ్‌మాలిక్, హైదర్ ఆలీ, ఇమాద్ వాసిం తదితరులతో కలిసి తాహిర్ ఆడుతున్నాడు.ఐర్లాండ్ లెఫ్ట్‌హ్యాండ్ పేసర్ జోష్ లిటిల్‌ను కూడా ఐపిఎల్‌లో గత ఏడాది అన్‌సోల్డ్ హీరోగానే మిగిలాడు. అయితే 2023 పిఎస్‌ఎల్ డ్రాఫ్ట్‌లోమాత్రం ఆతడిని ప్లాటినం విభాగంలో ముల్తాన్ సుల్తాన్స్‌జట్టు తీసుకుంది. ఇదే విభాగంలో దక్షిణాఫ్రికా స్టార్ డేవిడ్‌మిల్లర్‌ను కూడా ఈజట్టు తీసుకుంది. ఐపిఎల్‌లో ఎవరూ కొనుగోలు చేయకపోయినా చెన్నై జట్టులో జోష్ లిటిల్‌నెట్‌బౌలర్‌గా సేవలందించాడు. టి20 ప్రపంచకప్‌లో కూడా రాణించడంతో ఐపిఎల్‌మినీ వేలంలో మంచి ధర లభించే చాన్స్‌ఉంది. టి20 క్రికెట్‌లో జేమ్స్ విన్స్ రాణిస్తున్నాడు. ఇంగ్లండ్ బ్యాటర్‌పై ఐపిఎల్ ఫ్రాంచైజీలు ఆసక్తిచూపించలేదు. అయితే పిఎస్‌ఎల్‌లో మాత్రం మంచి డిమాండ్ ఉంది. కరాచీ కింగ్స్‌జట్టు ఆతడిని డైమండ్ కేటగిరీలో తీసుకుంది. జేమ్స్‌ఫుల్లర్‌ను కూడా ఇదేవిభాగంలో జట్టులోకి తీసుకుంది. ఆఫ్ఘనిస్తాన్ లెగ్‌స్పిన్నర్ ముజీబుర్ రెహ్మాన్ అంతకు ముందు ఐపిఎల్‌లో ఆడాడు. పంజాబ్‌కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లతరపున పర్వాలేదనిపించాడు.

అయితే 2022మెగావేలంలో ఆతడిని ఎవరూకొనుగోలుచేయలేదు. పిఎస్‌ఎల్‌లో మాత్రం పెషావర్ జల్మీజట్టు ఆతడిని డైమండ్ కేటగిరీలో తీసుకుంది. జట్టులో బాబర్ ఆజమ్ వాహబ్ రిజాయ్‌వంటి పాక్‌స్టార్లుకూడా ఉన్నారు. రహ్మానుల్లా గుర్బాజ్‌నుకూడా ఐపిఎల్‌లో ఎవరూ కొనుగోలు చేయలేదు. చివరిక్షణంలో గుజరాత్ టైటాన్స్ గుర్బాజ్‌నుతీసుకుంది. ఒక్కమ్యాచ్‌కూడా ఆడలేదు. బెంచ్‌కే పరిమితం అయ్యాడు. టి20 వరల్డ్‌కప్‌లో పర్వాలేదనిపించాడు. పిఎస్‌ఎల్ డ్రాఫ్ట్‌లో ఆతడిని ఇస్లామాబాద్ యునైటెడ్ జట్టు ప్లాటినం కేటగిరీలో తీసుకుంది.



### ఫైనల్స్‌కు ముందు

# ఫ్రాన్స్‌కు భారీ షాక్

## వైరల్ ఫ్లూతో మరో ముగ్గురు ఆటగాళ్లు దూరం

**దోహా:** ఖతార్‌లో జరుగుతున్న ఫిఫా ప్రపంచకప్ ఫైనల్స్‌కు చేరేముందు ఫ్రాన్స్‌కు షాక్‌మీద షాక్‌లు తగులుతున్నాయి. సెమీఫైనల్‌కు ముందే కొందరు ఆటగాళ్లు అనారోగ్యంతో జట్టుకు దూరం అయ్యారు. ఇపుడు అర్జంటీనాతో ఫిఫా వరల్డ్‌కప్ ఫైనల్ ఆడేందుకు ముందే జట్టులోని మరో ముగ్గురు అనారోగ్యం పాలయ్యారు. దీనితో ఆ జట్టు అభిమానులు ఆందోళన చెందుతున్నారు. ఫ్రాన్స్ ఆటగాళ్లలో రఫేల్ వారానే, ఇబ్రహీం కొనాటే, కింగ్స్‌లీ కొమన్‌ముగ్గురిలో వైరల్‌ఫ్లూ లక్షణాలు కనిపించాయి. దీనితో వాళ్లప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదు. వైరల్‌ఫీవర్ లక్షణాలతో కోమన్ ఇప్పటికే ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదని ఫ్రెంచ్‌ఫుట్‌బాల్ ఫెడరేషన్ వెల్లడించింది. మొరాకోతో ఫ్రాన్స్ ఆడిన సెమీఫైనల్‌లోకూడా కోమన్‌ను సబ్‌స్టిట్యూట్‌గా పంపాలని మేనేజర్ డిడియర్ డెస్‌ఛాంప్స్ అనుకున్నాడు. కానీ ఈ సబ్‌స్టిట్యూషన్‌ను ఉపయోగించుకోలేదు. అయితే వరానే కొనాటేల ఆనారోగ్యం మాత్రం డెస్‌ఛాంప్స్‌కు తలనొప్పిగా మారింది. వీళ్లిద్దరూ ఫ్రాన్స్ మిడ్‌ఫీల్డ్‌లో కీలకమైన ఆటగాళ్లు. మరో ప్లేయర్ డాయట్ ఉపామెకానో కూడా అనారోగ్యంతో జట్టుకు దూరం కావడంతో సెమీఫైనల్‌లో ఆతనిస్థానంలో కొనాటే రంగంలోకి దిగి అద్భుతంగా రాణించాడు. అంతకుముందే ఫ్రాన్స్ మిడ్‌ఫీల్డ్‌లో కీలకమైన ఆటగాడు ఆడ్రియన్ రాబియాట్‌కూడా అనారోగ్యంతో జట్టుకుదూరం అయ్యాడు. దీనిపై ఫ్రాన్స్ ఫార్వార్డ్ రాండల్ కోలోలోమోనీ మాట్లాడుత జట్టు ఆటగాళ్ల మధ్య ఫ్లూ వంటి వ్యాధి వ్యాపిస్తున్నట్లు తెలుస్తోందన్నాడు. కీలకమైన ఆటగాళ్లు అనారోగ్యం పాలుకావడంతో ఫ్రాన్స్ విజయావకాశాలపై ప్రభావంచూపిస్తోంది. అర్జంటీనావంటి బలమైనజట్టుతో ఫైనల్స్‌కుముందు ఫ్రాన్స్‌కు ఈ సమస్య పెద్ద భూతంలా కనిపిస్తోంది.

## భారత్‌నుంచి తరలిపోనున్న వన్డేప్రపంచకప్?




**న్యూఢిల్లీ:** వన్డే ప్రపంచకప్ 2023 వచ్చే ఏడాది అక్టోబరు నవంబరుమధ్య జరగాల్సి ఉంది. ఈ మెగా టోర్నీకి భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. మ్యాచ్‌లను ప్రత్యక్షంగాచూసే అవకాశం లభిస్తోం దని ఫ్యాన్స్ హర్షం వ్యక్తంచేస్తుంటే ఐసిసి మాత్రం వన్డేప్రపంచకప్ ఆతిథ్యం భారత్‌నుంచి తప్పిస్తోందని తెలుస్తోంది. భారత ప్రభుత్వానికి పన్నులచెల్లింపు విషయమై ఇందుకు కారణమని తెలుస్తోంది. భారత ప్రభుత్వంనుంచి ఈ టోర్నీకి పన్ను మినహాయింపు పొందాలని ఐసిసిసి భారత్‌లోని బిసిసిఐని కోరింది. టోర్నీకి ఆతిథ్యం ఇచ్చేదేశాలు ఆదేశ ప్రభుత్వంనుంచి పన్ను మినహాయింపులు పొందాలనిగతంలో ఐసిసి నిర్ణయం తీసుకుంది. పన్ను చెల్లింపుల్లో తాము ఏమీ చేయలేమని, అవసరమైతే టోర్నమెంట్‌ను భారత్‌లోకాకుండా ఇతరత్రా నిర్వహించుకోవచ్చని ఐసిసికి బిసిసిఐ తెలియజేసిందని వినిపిస్తోంది. 2016 టి20 ప్రపంచకప్ భారత్‌లోజరిగింది. అప్పుడుకూడా భారత ప్రభుత్వం ఐసిసికి పన్ను మినహాయింపులివ్వడానికి తిరస్క రించింది. భారత్‌లో చివరిగా వన్డేప్రపంచకప్ 2011లో జరిగింది. ధోనీ సారథ్యంలోని టీమిండియా విశ్వవిజేతగా నిలిచింది. ఈ వివాదం సత్వరమే పరిష్కారం జరిగితే భారత్‌లోనే ప్రపంచకప్ జరుగు తుంది. లేదంటే వన్డే వరల్డ్‌కప్‌టోర్నీ మరోచోటికి తరలింపు తప్పదు.



# గోల్‌కీపర్‌పై మెటల్‌బకెట్‌తో దాడి

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియాలో జరుగుతున్న ఎలీగ్ మెన్‌సాకర్‌లీగ్‌లో అపశృతి దొర్లింది. లీగ్‌లోభాగంగా మెల్‌బోర్న్‌సిటీ, మెల్‌బోర్న్ విక్టరీ జట్లమధ్య జరిగిన మ్యాచ్‌లో ఘర్షణ జరిగింది. గ్రౌండ్‌లోకి చొచ్చుకొచ్చిన అభిమానులు మెల్‌బోర్న్‌సిటీ గోల్‌కీపర్ టామ్ గ్లోవర్‌పై బకెట్‌తో దాడికి పాల్పడారు. దానితో టామ్‌గ్లోవర్‌తలనుంచి రక్తం కారింది. నిర్వాహకులు మ్యాచ్‌ను రద్దుచేయాల్సివచ్చింది. మ్యాచ్ 1:0తో మెల్‌బోర్న్‌సిటీ ఆధిక్యంలో ఉన్న దశలో ఈ ఘటన జరిగింది. 20 నిమిషాల్లోనే మెల్‌బోర్న్‌సిటీ గోల్‌చేయడంతో ప్రత్యర్థిజట్టు ఫాన్స్‌కు నచ్చలేదు. గోల్‌కీపర్ టామ్‌గ్లోవర్ తొండిగా ఆడుతున్నాడంటూ మొదటినుంచి అరుస్తూవచ్చారు. ఇంతలో గోల్ నమోదుకావడంతో మెల్‌బోర్న్ విక్టర్స్ అభిమానుల్లో ఆగ్రహావేశాలు చెలరేగాయి. రిఫరీ అడ్డుకుంటున్నా తోసి మెటల్ బకెట్‌తో గోల్‌కీపర్ టామ్‌గ్లోవర్‌పై దాడిచేసారు. తలకు గట్టిగా తగలడంతో రక్తం కారింది. వెంటనే అప్పటికప్పుడు మ్యాచ్‌ను రద్దుచేసి గోల్‌కీపర్‌ను ఆసుపత్రికి తరలించారు. గోల్‌కీపర్‌పై దాడిని ఫుట్‌బాల్ ఆస్ట్రేలియా తీవ్రంగా ఖండించింది. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# టెక్ కంపెనీల్లో పెట్టుబడులపై ఇన్వెస్టర్ల మీనమేషాలు!

**ముంబై, డిసెంబరు 17:** ఈ ఆర్థిక సంవత్సరంలో అత్యంత గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నది ముఖ్యంగా ఐటి రంగమనే చెప్పుకోవాలి. ఈ రంగంలోని చాలా కంపెనీలు భారీ పతనాన్ని చూస్తున్నాయి. ఉద్యోగుల కోత, రాజీనామాల నుంచి ఆదాయం పడిపోవడం వరకు అనేక కష్టాలు ఒక్కసారిగా చుట్టుముట్టాయి. అయితే ఈ ట్రెండ్ ఎంతకాలం ఉంటుంది, టెక్ కంపెనీల భవితవ్యం ఏమిటీ అనేది ఇప్పుడు ఇన్వెస్టర్ల ముందున్న ప్రశ్న. ఇలాంటి గందరగోళం మధ్య దేశంలోని ప్రముఖ టెక్ కంపెనీలైన విప్రో, ఇన్ఫోసిస్, టిసిఎస్ కూడా ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. విప్రో కంపెనీ షేర్లు గత సంవత్సరం డిసెంబర్ 3న రూ.715.20 వద్ద ఉండగా, వాటి విలువ ఈ సంవత్సరంలో దాదాపు 45 శాతం పడిపోయింది. దీంతో ప్రస్తుతం స్టాక్‌ధర దాదాపుగా రూ.394.95 వద్ద ఉంది. అలాగే టిసిఎస్ షేర్ 11.45శాతం, ఇన్ఫోసిస్ షేరు ధర 18.19శాతం మేర క్షీణించి ఇన్వెస్టర్లకు ఆందోళన కలిగిస్తున్నాయి. టెక్ షేర్లకు అంతర్జాతీయ రాజకీయ గ్రహణం పట్టిందని చెప్పుకోవాలి. దీని కారణంగా ఏర్పడిన ద్రవ్యోల్బణంతో అమెరికా, యూరప్ మార్కెట్లు మాంద్యం బారినపడ్డాయి. ఇది భారత్‌తో పాటు అనేక వర్ధమాన దేశాల అభివృద్ధిని, ఆదాయాలను ప్రభావితం చేసింది. ప్రాజెక్టులు తగ్గడం, అధిక అట్రిషన్ కారణంగా మానవ వనరులపై చేస్తున్న పెట్టుబడులు కంపెనీలకు అధిక భారాన్ని మోపుతున్నాయి. ఇది నేరుగా కంపెనీల ఆదాయంపై ప్రభావాన్ని చూపుతోంది. మరీ ముఖ్యంగా అమెరికా, యూరప్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ప్రస్తుత సంవత్సరం ఐటి ఇండెక్స్ చాలా పేలవమైన పనితీరును కనబరిచింది. బిఎస్‌ఇ ఐటి ఇండెక్స్ 22.58శాతం, నిఫ్టీ ఐటి ఇండెక్స్ 24.54శాతం తగ్గడం దాని పనితీరుకు అద్దం పడుతోందని నిపుణులు అంటున్నారు. అయితే ఇలాంటి సమయంలో ఐటి రంగంలోని షేర్లపై అసలు పెట్టుబడులు పెట్టాలా?వద్దా? అనే గందరగోళంలో రిటైల్ ఇన్వెస్టర్లు ఉన్నారు. కానీ చాలా మంది మాత్రం మాంద్యం కారణంగా పడిపోయిన ఐటి షేర్లను తక్కువ ధరలకు కొనుగోలుచేయడంపై నిశితంగా పరిశీలిస్తున్నారు. డాలరుతో మారకంలో రూపాయి విలువ పడిపోవడం ఐటి రంగానికి కొంత ఆర్థికంగా ఆదాయాన్ని పెంచుతోంది. ప్రస్తుతం పరిస్థితులు ఆందోళనకరం స్థాయిలకు పడిపోలేదు కాబట్టి దేశీయ ఐటి స్టాక్స్ తిరిగి పుంజుకుంటాయని నిపుణులు భావిస్తున్నారు. అయితే విప్రో, టిసిఎస్, ఇన్ఫోసిస్ కంపెనీలు మంచి పోర్ట్‌ఫోలియో స్టాక్స్ కావడంతో నూతన సంవత్సరం ఇవి తిరిగి గాడినపడవచ్చని ప్రాథమికంగా మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఇన్ఫోసిస్‌కు రూ.1,750 టార్గెట్ ధర, టిసిఎస్‌కు రూ.4,650-5,050వరకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.



# ఫ్లిప్‌కార్ట్‌కు నోటీసులు..

**ముంబై, డిసెంబరు 17:** ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌కార్ట్‌లో యాసిడ్ అమ్మకాలను సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సిసిపిఎ) ప్రశ్నించింది. దీనికి సంబంధించి వచ్చే ఏడు రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని స్పష్టం చేసింది. రెండు రోజుల క్రితం ఢిల్లీలోని ద్వారకలో బాలికపై యాసిడ్ దాడి జరిగింది. యాసిడ్ దాడికి పాల్పడిన యువకుడు ఫ్లిప్‌కార్ట్ నుంచి యాసిడ్‌ను కొనుగోలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. గతంలో ఫ్లిప్‌కార్ట వేదికపై ఓ యువకుడికి యాసిడ్ విక్రయించినందుకు ఢిల్లీ మహిళా కమిషన్ నోటీసులు జారీచేసింది. ఫ్లిప్‌కార్ట్‌లో యాసిడ్ విక్రయిస్తున్నట్లు విన్న ఢిల్లీ పోలీసులు నోటీసు కూడా జారీచేశారు. "ఢిల్లీలో యాసిడ్ దాడి జరిగింది. ఈ దాడి కోసం ఫ్లిప్‌కార్ట్ నుంచి యాసిడ్ కొనుగోలు చేసినట్లు సమాచారం అందింది" అని నోటీసులో పేర్కొన్నారు. ఫ్లిప్‌కార్ట్‌లో యాసిడ్ తక్షణమే, ఎటువంటి పరిమితి లేకుండా అందుబాటులో ఉందని సమాచారం వెలుగులోకి వచ్చింది. ఈ యాసిడ్ సులభంగా లభ్యం కావడం వినియోగదారులకు చాలా ప్రమాదకరం, సురక్షితం కాదు అని సిసిపిఎ నోటీసుల్లో పేర్కొంది.




ఏడు రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని స్పష్టం చేసింది. అందుకు సంబంధించిన పత్రాలను కూడా అందించాలని కోరింది. ముసుగులు ధరించిన ఇద్దరు యువకులు బాలికపై యాసిడ్ దాడి చేసిన ఘటన ఢిల్లీలో చోటు చేసుకుంది. బాలిక ఇంటి నుంచి పాఠశాలలకు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు.

# వాణిజ్యం

## సిఎన్‌జి ధర మరోసారి పెంపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** దేశ వ్యాప్తంగా కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సిఎన్‌జి) ధరలను పెంచుతున్నట్లు ఇంద్రప్రస్థ గ్యాస్ లిమిటెడ్ పేర్కొంది. పెరిగిన ఈ ధరలు శనివారం నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించింది. పెరిగిన ఇన్‌పుట్ ఖర్చులను భరీ చేయడానికి ఈ ధరల పెంపు నిర్ణయం తీసుకున్నట్లు ఇంద్రప్రస్థ గ్యాస్ లిమిటెడ్ ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది. దీంతో ఢిల్లీకి కేజీ సిఎన్‌జి ధర రూ.78.61 నుంచి రూ.79.56కి చేరింది.




రెండు నెలల తర్వాత ధరలు మళ్లీ ఇప్పుడు పెరిగాయి. ఇంతకు ముందు అక్టోబర్ నెలలో సిఎన్‌జి ధర కిలోకు రూ.3 పెరిగింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా పశ్చిమ దేశాల మధ్య భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల వలన ప్రపంచవ్యాప్తంగా గ్యాస్ ధరలు ఎక్కువగా ప్రభావితమవుతున్నాయి. అలాగే నోయిడా, ఘజియాబాద్‌లలో కిలో సిఎన్‌జి ధర రూ.81.17 నుంచి రూ.82.12కి పెరిగింది. గురుగావ్‌లో సిఎన్‌జి ధరలు ప్రస్తుతం కిలోకు రూ.87.89గా ఉంది. హైదరాబాద్‌లో సిఎన్‌జి ధర రూ.95గా ఉంది.

# పన్ను పరిమితి పెంచాలన్న అసోచామ్

**ముంబై, డిసెంబరు 17:** మరి కొద్ది నెలల్లో కేంద్రం కొత్తబడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. దీనికి సంబంధించిన పనులు ఆయా విభాగాల అధికారులు ప్రారంభించారు. ఆయా రంగాలు తమ బడ్జెట్




రికమండేషన్స్‌ను తెలుపుతున్నాయి. ఈ క్రమంలోనే ఇన్‌కం టాక్స్ ఎగ్జమ్షన్ లిమిట్‌ను కనీసం రూ.5 లక్షలకు పెంచాలని ఇండస్ట్రీ బాడీ అసోచామ్ తన ప్రీ-బడ్జెట్ రికమండేషన్స్‌లో ప్రభుత్వాన్ని కోరింది. దీంతోప్రజల వద్ద డిస్పోజబుల్ ఇన్‌కం మిగిలిపోతుందని, వినియోగం పెరిగి ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని పేర్కొంది. ప్రస్తుతం యేడాదికి రూ.250లక్షల వరకు మొత్తం ఆదాయంపైఆదాయ పన్ను ఎగ్జమ్షన్ ఉంది. అయితే ఒక సంవత్సరంలో మొత్తం ఆదాయం రూ.5 లక్షల వరకు ఉంటే ఆదాయం రూ.5 లక్షలకుపైగా ఎగ్జమ్షన్ పొందవచ్చు. ఆదాయం రూ.5 లక్షలకు మించితే, రూ.2.50 లక్షలు మినహా మిగతా మొత్తంపై పన్ను విధిస్తారు. అసోచామ్ ప్రెసిడెంట్ సుమంత్ సిన్హా విలేకరులతో మాట్లాడుతూ, ఆదాయ పన్ను ఎగ్జమ్షన్ పరిమితిని పెంచడానికి ప్రభుత్వానికి ప్రత్యక్ష, పరోక్ష పన్నులు రెండింటిలో అవకాశం ఇవ్వాలన్నారు. భారత దేశం మేజర్ ఎనర్జీ ప్రొడ్యూసర్‌గా నిలవాలని చూస్తోందని చెప్పారు. దీంతో గ్రీన్ హైడ్రోజన్ ప్రొడక్షన్‌కు సపోర్ట్ చేసేందుకు ఇతర దేశాలు తీసుకుంటున్న చురుకైన చర్యలను భారత ప్రభుత్వం పరిశీలించాలని సూచించారు. ఉద్యోగాల కల్ప, గ్రీన్ ఎకానమీని ప్రోత్సహించడానికి స్థిరమైన, గ్రీన్ ఇండస్ట్రీలపై దృష్టిపెట్టాలని సుమంత్ సిన్హా అన్నారు. మాన్యుఫాక్చరింగ్ సెక్యూరిటీ కంటే ఎకానమీ సెక్యూరిటీ పెద్దదని తెలిపారు. వినియోగంతోపాటు సుస్థిర వృద్ధికి మరో మార్గం పెట్టుబడులను ప్రోత్సహించడమని ఛాంబర్ పేర్కొంది. మాన్యుఫాక్చరింగ్‌లో కొత్త పెట్టుబడులపై విధిస్తున్న 15శాతం కార్పొరేట్ టాక్స్‌ని అన్ని రంగాలకు విస్తరించవచ్చని అసోచామ్ తెలిపింది. అదే విధంగా జిఎస్‌టి లేట్ పేమెంట్‌పై 18 శాతం వడ్డీని 12శాతానికి తగ్గించాలని పేర్కొంది. జరిమానా కింద 18 శాతం వడ్డీరేటు ఎంఎస్‌ఎంఇలకు చాలా ఎక్కువని అభిప్రాయపడింది. 13 సెక్టార్‌లలో సుమారు రూ.2లక్షల కోట్లతో ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్‌ను 2021లో లాంచ్ చేసినట్లు గుర్తుచేసింది. ఈ స్కీమ్‌పై ప్రభుత్వం దృష్టిసారించాలని సూచించింది.

# కళ తగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, డిసెంబరు 17:** వరుసగా రెండో రోజు బంగారం, వెండి ధరలు తగ్గాయి. శనివారం ఉదయం వరకు నమోదైన ధరల ప్రకారం, దేశంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.49,700లుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.54,220గా ఉంది. 22క్యారెట్ల బంగారంపై రూ.290 మేర తగ్గగా, 24 క్యారెట్లపై రూ.310 మేర తగ్గింది. వెండి కిలో ధర రూ.1300 మేర తగ్గి ఊ.72,500లకు చేరింది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.49,850లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర 10 గ్రాములకు రూ.54,380గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.49,700, 24 క్యారెట్ల ధర రూ.54,220లుగా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.50,450గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.55,040గా కొనసాగుతోంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.49,700లు ఉండగా,



24 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.54,220గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.49,750 ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,280గా ఉంది. కేరళలో 22 క్యారెట్ల ధర రూ.49,700లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,220గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.49,700లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,220గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.49,700లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,220లుగా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర రూ.49,700లుగా నమోదు కాగా, 24 క్యారెట్ల ధర రూ.54,220లుగా ఉంది. అదేవిధంగా ఢిల్లీలో కిలో వెండి ధర రూ.69,500లుగా ఉండగా, ముంబైలో కిలో వెండి రూ.69,500లుగా ఉంది. చెన్నైలో కిలో వెండి ధర రూ.72,500, బెంగళూరులో రూ.72,500, హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.72,500, విజయవాడలో 72,500 రూపాయలుగా, విశాఖపట్నంలో 72,500 రూపాయలుగా నమోదయ్యాయి.

# అక్రమ వ్యాపారాలతో ప్రభుత్వానికి నష్టం

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** అక్రమ వ్యాపారాల వలన కేంద్ర ప్రభుత్వ ఖజానా భారీ ఎత్తున నష్టపోయిందని ఒక నివేదిక పేర్కొంది. ముఖ్యంగా పొగాకు ఉత్పత్తులు, ఆల్కహాల్, మొబైల్ ఫోన్లు, ఎఫ్‌ఎంసిజి మొదలగు కీలక రంగాల నుంచి ప్రభుత్వానికి భారీ ఎత్తున నష్టం వాటిల్లుతుంది. ఈ రంగాల్లో అక్రమ వ్యాపారం కొన్నేళ్లుగా జోరుగా సాగుతోంది. ఫిక్కీ-కాస్కేడ్ 2022 నివేదిక ప్రకారం, ప్రభుత్వానికి పన్ను నష్టాలు మూడు రెట్లు పెరిగాయి. చట్టవిరుద్ధమైన, నిషేధిత సిగరెట్ల వ్యాపారం కొన్ని సంవత్సరాలుగా విపరీతంగా వృద్ధి చెందడంతో పాటు, ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద అక్రమ సిగరెట్ మార్కెట్‌గా మారింది. భారత్‌లో అక్రమ సిగరెట్‌ల మొత్తం మార్కెట్ రూ.22,930 కోట్లుగా ఉంటుందని నివేదిక అంచనా వేసింది. అలాగే పొగాకు పరిశ్రమలో అక్రమ మార్కెట్ల కారణంగా ప్రభుత్వ ఖజానా నష్టం 2012లో రూ.6,240 కోట్ల నుంచి 46శాతం పెరిగి ప్రస్తుతం రూ.13,331కి చేరుకుంది. ఇంతకు ముందు 2019-2020లో కేంద్ర ప్రభుత్వం రూ.58,521 కోట్లు నష్టపోయిందని ఫిక్కీ నివేదిక తెలిపింది. ఫిక్కీక్యాస్కేడ్ సలహాదారు పిసి ఝా మాట్లాడుతూ, అంతర్జాతీయంగా లేదా దేశీయంగా అక్రమ రవాణాలు భారీగా పెరిగాయి. దీంతో జిఎస్‌టి, ఇతర పన్ను చెల్లింపుల నుంచి రాబడులు నష్టపోవాల్సి వస్తుంది. అక్రమ



వ్యాపారం వల్ల కలిగే భారీ ఆదాయ నష్టాలను ప్రభుత్వం గుర్తించి త్వరగా చర్యలు తీసుకోవాలన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14 Air Surcharge: Delhi : 40 Ps.